ఈనాడు హైదరాబాద్

HMDA

గురువారం 4 జనవరి 2018 | 24 పేజీలు




జనవరి 6న దిల్‌సుఖ్‌నగర్ లో శుభప్రారంభం
KEEP LOVING MORE
Lowest Prices Guaranteed
అబ్బురపరిచే అంతర్జాతీయ ఫ్యాషన్స్,
2 లక్షలకు పైగా వెరైటీలు
ఇప్పుడు కేవలం రూ. 250 నుండే.
KLM FASHION MALL ™
AMEERPET | KUKATPALLY



ఈనాడు
హైదరాబాద్
HMDA
గురువారం 4 జనవరి 2018 | 24 పేజీలు

కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పూర్తయ్యాక పళ్లేలను శుభ్రం చేసుకునేందుకు విద్యార్థులు ఇలా బారులు తీరారు. అక్కడి సంపులోని నీటిని పిల్లలే తోడుకోవాల్సిన పరిస్థితి. వీరంతా పని పూర్తి చేసుకునే సరికి దాదాపు గంట సమయం వృథా అవుతోంది. ఇది తరగతుల నిర్వహణపై ప్రభావం చూపుతోంది. గతంలో ఆయా ఉండేదని, ప్రస్తుతం లేదని, సమస్యను అధికారులకు విన్నవించినా పరిష్కారం కాలేదని బుజ్జాయిలు వాపోయారు.

అక్రమార్కుల ఎత్తుగడ...

కొనుక్కుంటే గుండెదడ!





- పుట్టగొడుగుల్లా అక్రమ లేఅవుట్లు
- 4 వేలకు పైగానే ఉన్న వైనం
- కఠిన చర్యలకు సిద్ధమైన హెచ్‌ఎండీఏ

ఈనాడు, హైదరాబాద్

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా వేలాది అక్రమ లేఅవుట్లు వివిధ ప్రాంతాల్లో వెలిశాయి. రాత్రికి రాత్రే పుట్టుకురావడం, అనుమతులు ఉన్నాయంటూ మాయ చేసి విక్రయించడం పెరిగిపోయింది. వెరసి వాటిని కొన్న సామాన్యుడి పరిస్థితి అయోమయంలో పడుతోంది. ఈ తరహా లేఅవుట్లు ఏకంగా 4 వేల నుంచి 5 వేల వరకు ఉంటాయని హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండీఏ) అంచనా వేసింది. అప్పుడప్పుడు 'ప్రత్యేక డ్రైవ్'లు చేపట్టడం కాకుండా నిరంతరం నిఘా పెట్టి కొరడా ఝుళిపించాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించారు.

దారి తప్పుతున్నారు

హెచ్‌ఎండీఏ పరిధిలోకి వచ్చే ఏడు జిల్లాల్లో లేఅవుట్లను వేయాలంటే కచ్చితంగా అనుమతులు తీసుకోవాలి. పచ్చదనం, రోడ్లు, అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ, ఖాళీ స్థలం తదితర నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించాలి. అలా చేస్తే తమకేం మిగలదంటూ స్థిరాస్తి వ్యాపారులు 'దారి' తప్పుతున్నారు.. నిబంధనలతో పని లేకుండా రాత్రికి రాత్రే అనధికార లేఅవుట్లు వేస్తున్నారు. చదును చేయడం.. ప్లాట్లుగా విభజించి అమ్మేయడం చేస్తున్నారు. వ్యవసాయ, ...మిగతా 2లో

> శామీర్‌పేట, ఘట్‌కేసర్, ఇబ్రహీంపట్నం, కీసర, యాదగిరిగుట్ట, శంకర్‌పల్లి, శంషాబాద్, కుత్బుల్లాపూర్, భువనగిరి, మేడ్చల్, షాద్‌నగర్, సరూర్‌నగర్, రాజేంద్రనగర్, హయత్‌నగర్ తదితర మండలాల్లో అక్రమ లేఅవుట్లు అధికంగా ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఒక్క శామీర్‌పేట్ మండలంలోనే 100కు పైగా ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

స్కైవేకు సై సై!

- శిల్పారామం సౌందర్యం దెబ్బతినకుండా డిజైన్‌లో మార్పులు
- తుది నివేదిక రాగానే టెండర్లు

న్యూస్‌టుడే, మాదాపూర్

సాఫ్ట్‌వేర్ సంస్థలు, ఇతర అంతర్జాతీయ సంస్థలకు నిలయం.. నగరంలోని ప్రాధాన్యమున్న ప్రాంతం హైటెక్‌సిటీ చెంతన ఉన్న శిల్పారామం దగ్గర స్కైవే నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. శిల్పారామం సహజత్వానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఈ ఎలివేటెడ్ రోటరీ(స్కైవే) నిర్మాణం చేపట్టనున్నారు. రూ.225 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఈ స్కైవే కారణంగా శిల్పారామానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని స్వయంగా మంత్రి కేటీఆర్ స్పష్టం చేయడం గమనార్హం.

హైటెక్‌సిటీ పక్కనే పల్లె అందాలు సింగారించుకున్న శిల్పారామం మీదుగా ఎలివేటెడ్ రోటరీ నిర్మించేందుకు ఏడాది కిందట బల్దియా అధికారులు ప్రతిపాదన చేశారు. సైబర్‌టవర్స్ కూడలిలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఈ స్కైవే నిర్మాణం తప్పనిసరి అని అధికారులు ...మిగతా 2లో

భద్రతతో పరాచికం 2లో

'ఘనంగా' వద్దు... మనంగానే బతుకుదాం 3లో

సాంకేతిక వారధి



...వివరాలు మధ్య పేజీల్లో



త్వరలో నగరంలో మిఠాయిల పండుగ జరుగనుంది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాలకు చెందిన తీపి వంటకాల్ని బుధవారం సచివాలయంలో ప్రత్యేకంగా ప్రదర్శించారు.

స్వచ్ఛ చార్మినార్

అరగంటకోసారి చెత్త తొలగించేలా బల్దియా ఏర్పాట్లు

హైదరాబాద్, న్యూస్‌టుడే: దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా పేరొందిన చార్మినార్ పరిసర ప్రాంతాలు ఇకపై పరిశుభ్రంగా ఉండబోతున్నాయి. 'స్వచ్ఛ చార్మినార్'గా తీర్చిదిద్దడానికి బల్దియా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేక ఐకానిక్ ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టేందుకు ఎన్‌టీపీసీ ప్రత్యేక నిధులను అందించనుంది. వీటి కోసం వేచి చూడకుండా బల్దియా ప్రతి వీధి వ్యాపారికి రెండేసి చొప్పున చెత్త డబ్బాలను అందించి ముందస్తుగానే అక్కడి దుకాణదారులు, వీధి వ్యాపారులకు స్వచ్ఛతపై చైతన్య, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి 20-30 దుకాణాలకు ఒక పారిశుద్ధ్య కార్మికుడిని నియమించి బహిరంగంగా చెత్త వేయకుండా పర్యవేక్షించే బాధ్యతలను అప్పగించారు. చెత్త డబ్బాలు నిండిన వెంటనే ప్రతి అరగంటకు ఒక సారి తొలగించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రహదారులపై కాగితపు ముక్క, ప్లాస్టిక్ కవర్ కనిపించకుండా నిరంతరం పర్యవేక్షణకు నలుగురు సీనియర్ అధికారులను నియమించారు. షి శౌచాలయాలు, ఇతర శౌచాలయాలు పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.



పండ్ల దుకాణాల దగ్గర చెత్త డబ్బాలు

భద్రతతో పరాచికం!

- ఆదిభట్ల గ్రామీణ బ్యాంకు ఘటనతో తేటతెల్లం
- చోరీలు జరుగుతున్నా తీరు మారని బ్యాంకర్లు
- ప్రజాభద్రత చట్టం ప్రయోగంలో పోలీసులు విఫలం



బ్యాంకుకు దొంగలు వేసిన కన్నం

ఈనాడు, హైదరాబాద్

అది ఆదిభట్ల ఠాణా పరిధిలోని రాగన్నగూడ తెలంగాణ గ్రామీణ బ్యాంకు. మూడు రోజుల క్రితం రాత్రి రెండు గంటల తర్వాత దుండగులు బ్యాంకు చోరీకి యత్నించారు. కాపలాదారు దగ్గర ఎలాంటి ఆయుధం లేకపోవడంతో అతడిని బెదిరించి మూలన కూర్చోబెట్టారు. బ్యాంకు గోడ పగలగొట్టేందుకు ప్రయత్నించినా సాధ్యం కాకపోవడంతో చోరీ యత్నాన్ని విరమించుకొని పారిపోయారు. శివారు ప్రాంతాల్లోని బ్యాంకుల్లో దొంగలు చోరీలకు పాల్పడటం కొత్త విషయం ఏమీ కాదు. తరచూ ఈ తరహా చోరీలు, యత్నాలు సాగుతూనే ఉన్నా... బ్యాంకర్లలో చలనం కానరావడం లేదు. దుండగుల్ని నిలువరించేందుకు సాయుధ కాపలాతోపాటు సీసీ కెమెరాల్ని ఏర్పాటు చేయాలని పోలీసులు పదేపదే హెచ్చరిస్తున్నా వారు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ప్రజల సొమ్ముతో పరాచికాలాడటం సర్వసాధారణమైంది. ప్రజాభద్రత చట్టం కఠినంగా ప్రయోగించడంలో పోలీసులు విఫలమవుతుండటం వల్లే ఇలా జరుగుతోందనే విమర్శలున్నాయి.

కష్టపడి సంపాదించిన సొమ్మును ఇంట్లో దాచుకుంటే దొంగలు ఎత్తుకెళ్తారనే భయంతో సామాన్యజనం బ్యాంకుల్లో భద్రపరుస్తారు. ఆ బ్యాంకులకే భద్రత లేకపోతే ఎలా అనేది సమస్యాత్మకంగా మారింది. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు బరి తెగించి బ్యాంకుల్లో సొత్తు కొల్లగొట్టేందుకు ఎప్పటికప్పుడు కొత్త ప్రణాళికలు రచిస్తూ ఉంటే.. బ్యాంకర్లు మాత్రం మూసధోరణిని వీడటం లేదు. ఆర్‌బీఐ ప్రమాణాలకు అనుగుణంగా బ్యాంకుల దగ్గర భద్రత చర్యల్ని కట్టుదిట్టం చేయాలని ఓవైపు పోలీసులు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నా.. చలనం రావడం లేదు. జనం సొమ్ముతో ముడిపడి ఉన్నందున బ్యాంకుల్లో, ఏటీఎంల్లో పటిష్ఠమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని గతంలో సైబరాబాద్ ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. రెండుమార్లు బ్యాంకు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఆర్‌బీఐ మార్గదర్శకాల గురించి సమీక్షించారు. అయినా వారిలో మార్పు రాలేదు. ఈ నేపథ్యంలో ఘట్‌కేసర్ ఆంధ్రా బ్యాంకులో చోరీ జరిగింది. బ్యాంకు ఉన్నతాధికారులపై ప్రజాభద్రత చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఈ పరిణామం తర్వాతైనా బ్యాంకర్ల వైఖరిలో మార్పు రావడం లేదని తాజా ఘటనతో వెల్లడవుతోంది.

గార్డుల్లేరు.. చీకటే తోడు

సైబరాబాద్, రాచకొండ జంట కమిషనరేట్ల పరిధిలో చాలా విస్తీర్ణం గ్రామీణ ప్రాంతమే కావడంతో అక్కడ ఉన్న బ్యాంకులు, ఏటీఎంల భద్రత సవాల్‌తో కూడుకున్న వ్యవహారంగా మారింది. ఇదే దొంగల ముఠాలకు కలిసివస్తోంది. గతంలో తమిళనాడుకు చెందిన బాలమురుగన్ ముఠా గ్రామీణ బ్యాంకులే లక్ష్యంగా చోరీలకు పాల్పడింది. ఇదేక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌తోపాటు అప్పటి సైబరాబాద్ పరిధిలోని ఘట్‌కేసర్, జోడిమెట్ల గ్రామీణ బ్యాంకుల్లోనే చోరీ చేసింది. ఇబ్రహీంపట్నం గ్రామీణ బ్యాంకులో చోరీకి యత్నించింది. అతి కష్టమ్మీద తొమ్మిది నెలలపాటు వెంబడించి ఈ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. అదే క్రమంలో బ్యాంకులు, ఏటీఎంల భద్రత చర్యలపై నోటిఫికేషన్ జారీ చేశారు. సమావేశాలు, సమీక్షలు నిర్వహించి ఫలితం లేక పోలీసులు చేతులెత్తేశారు. ఇప్పటికీ చాలా బ్యాంకులు, ఏటీఎంల దగ్గర రాత్రి సమయంలో భద్రత సిబ్బంది ఉండటం లేదు. సీసీ కెమెరాల జాడే కనిపించదు. దీనికితోడు పలు ఏటీఎంలు, బ్యాంకుల పరిసరాలు చీకట్లోనే ఉంటుండటం ఆందోళన కలిగించే అంశం. ఇంత జరుగుతున్నా పోలీసులు ఏదైనా ఘటన జరిగినప్పుడే హడావుడి చేస్తూ తర్వాత బ్యాంకర్ల నిర్లక్ష్యంపై దృష్టి సారించక పోవడం విమర్శలకు తావిస్తోంది.



భద్రత ప్రమాణాల జాడేదీ?

నగర పోలీస్ మెట్రో పాలిటన్ చట్టం కింద బ్యాంకులు, ఏటీఎంల్లో భద్రత చర్యల గురించి జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం...

- బ్యాంకులు, ఏటీఎంల దగ్గర 24 గంటల పాటు తప్పనిసరిగా భద్రత సిబ్బంది ఉండాలి. అనుమానిత వ్యక్తులు వాటి పరిసరాల్లో తచ్చాడితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. అత్యవసర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేయడంతోపాటు సైబరాబాద్ పోలీసుల వాట్సప్ నంబరుకు సమాచారమివ్వాలి.
- అన్నింటిలో నాణ్యత గల సీసీ కెమెరాలు బిగించాలి. లోపల, బయటి పరిసరాల్ని వీడియో తీసేలా అమర్చాలి. కనీసం మూడు నెలలకు సంబంధించిన దృశ్యాల్ని నిక్షిప్తం చేసే ఏర్పాటుండాలి.
- సీసీ కెమెరాలు కనీసం 5 మెగా పిక్సెల్ సామర్థ్యం కలిగి ఉండాలి. నైట్‌విజన్ మోడ్, ఐఆర్ కెమెరాల సౌలభ్యం ఉండాలి.
- అలారం వ్యవస్థ తప్పనిసరి. బ్యాంకులోపల అనుమానాస్పద పరిస్థితులు తలెత్తితే బ్యాంకు ఉన్నతాధికారులతోపాటు, స్థానిక పోలీసుల్ని ఫోన్ సందేశం ద్వారా అప్రమత్తం చేసేందుకు ఈ వ్యవస్థ దోహదం చేస్తుంది.
- గోడల్ని, తలుపుల్ని, యంత్రాల్ని మేకులతో కొట్టినా, డ్రిల్లింగ్ చేసినా, గ్యాస్ కటింగ్ చేసినా పసిగట్టే సెన్సర్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
- అన్ని బ్యాంకులు తమ శాఖల దగ్గర అమర్చిన సీసీ కెమెరాల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసుకోవాలి.
- ఏటీఎంల ప్రధాన ద్వారాలకు మాగ్నెటిక్ తాళాలుండాలి.
- ఏటీఎంను నిర్మానుష్య ప్రాంతంలో కాకుండా జనసమ్మర్థం కలిగిన చోట్ల ఏర్పాటు చేయాలి. ఏటీఎం కేంద్రాల్లో తగినంత వెలుతురు ఉండాలి.

ఇంటితాళం పగులగొట్టి కారు, బంగారు ఆభరణాల చోరీ



వేలి ముద్రలను పరిశీలిస్తున్న నిపుణులు

హయత్‌నగర్, న్యూస్‌టుడే: ఇంటి తాళం పగులగొట్టి బంగారు నగలతోపాటు కారును అపహరించుకుపోయిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం బీఎన్‌రెడ్డినగర్ సమీపంలోని సాగర్‌కాంప్లెక్స్ రోడ్ నంబరు 6లో నివాసం ఉండే విశ్రాంత ఉద్యోగి సోమనాథ్ మంగళవారం సాయంత్రం ఇంటికి తాళంవేసి నగరంలో నివసించే తనకుమార్తె వద్దకు వెళ్లాడు. బుధవారం ఉదయం ఆయన ఇంటి తాళం పగులగొట్టి ఉండడాన్ని గమనించిన స్థానికులు ఆయనతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. దుండగులు ఇంటి వెనుకవైపున తలుపు తాళాన్ని పగులగొట్టి బీరువా తెరిచి అందులోని తులంన్నర బంగారు ఆభరణాలను అపహరించారు. దీంతో పాటు అక్కడే ఉన్న ఫోర్డ్‌కారు తాళంచెవిని తీసుకుని ఇంటి ముందున్న కారును సైతం తీసుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

- పక్కనే ఉన్న రోడ్డునెంబరు 5లోని మరో మూడిళ్ల తాళాలను సైతం దుండుగులు పగులగొట్టారు. వాటిలో విలువైన వస్తువులు లేకపోవడంతో ఏవీ అపహరించలేదని పోలీసులు పేర్కొన్నారు.

స్కైవేకు సైసై!

(మొదటి పేజీ తరువాయి) నిర్ణయించారు. ట్రిడెంట్ హోటల్ నుంచి శిల్పారామం మీదుగా హైటెక్స్ కమాన్, సైబర్‌టవర్స్ ఫ్లైఓవర్ వరకు స్కైవేను నిర్మించనున్నారు. దీని నిర్మాణం కోసం శిల్పారామం ముఖద్వారం, శిల్పకళావేదికలోని హోటళ్లు, స్టాళ్లు, చేనేత హస్తకళా ప్రదర్శనశాలను తొలగించాల్సి వస్తుందని అధికారులు గతంలో పేర్కొన్నారు. ఇందుకు శిల్పారామంలో దాదాపు రెండెకరాల స్థలం సేకరణకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో.. స్కైవేతో శిల్పారామం సహజత్వాన్ని కోల్పోతుందని అటు పర్యాటక ప్రేమికులు, శిల్పారామంలోని చేనేత హస్త కళాకారులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు పునరాలోచన చేసి శిల్పారామానికి ఎలాంటి ఆటంకం లేకుండా స్కైవే నిర్మించాలని నిర్ణయించారు. మొత్తం 30 పిల్లర్లు నిర్మించాల్సి ఉండగా అందులో 18 నుంచి 19 పిల్లర్లు శిల్పారామంలో నిర్మించాల్సి ఉంటుంది. ఈ పిల్లర్లతో శిల్పారామానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీరు శ్రీధర్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఈ స్కైవే మూడున్నర కిలోమీటర్ల ఉంటుందని, ఇది అందుబాటులోకి వస్తే సైబర్‌టవర్స్ నుంచి కొండాపూర్ వైపు వెళ్లే వారు సిగ్నళ్లు అవసరం లేకుండానే నేరుగా వెళ్లేందుకు వీలు ఉంటుందని చెప్పారు.

సౌందర్యం దెబ్బతినకుండా..: మంత్రి కేటీఆర్

అయ్యప్ప సొసైటీ అండర్ పాస్‌వే ప్రారంభోత్సవానికి మాదాపూర్ వచ్చిన కేటీఆర్ శిల్పారామం మీదుగా చేపట్టనున్న స్కైవే విషయం ప్రస్తావించారు. శిల్పారామం సౌందర్యం దెబ్బతినకుండా, చేనేత హస్తకళాకారులకు ఇబ్బంది కలగకుండా దీన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్కైవే డిజైన్ తుది నివేదిక వచ్చిన వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు.

జవహర్ నగర్ స్టేషన్‌కు ముగ్గురు కానిస్టేబుళ్లు

ఈనాడు, హైదరాబాద్: జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లను అధికారులు కుషాయిగూడ ఠాణాకు అటాచ్ చేశారు. జవహర్‌నగర్ ఠాణాలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు రవియాదవ్, గణేష్, మల్లికార్జున్‌రెడ్డిలను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా కుషాయిగూడ ఠాణాకు అటాచ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన సీఐ ఉమామహేశ్వరరావుకు సన్నిహితంగా ఉండడంతోనే వారిపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

అక్రమార్కుల ఎత్తుగడ.. కొనుక్కుంటే గుండెదడ!

(మొదటి పేజీ తరువాయి) బీడు, అసైన్డ్, చెరువులు, కుంటల భూములు.. ఇలా దేన్నీ వదలడం లేదు. క్షేత్రస్థాయిలో నిఘా లేమి వీరికి వరంగా మారింది.

ఎత్తుగడలు వేసి విక్రయం

అక్రమ లేఅవుట్లలోని ప్లాట్లను విక్రయించేందుకు స్థిరాస్తి వ్యాపారులు కొత్త ఎత్తుగడలు రచిస్తున్నారు. చూడగానే ఆకట్టుకునేలా బ్రోచర్లను తయారు చేయిస్తున్నారు. అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారు. ప్రత్యేకంగా రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి లేఅవుట్‌కు తీసుకెళ్తున్నారు.. హెచ్ఎండీఏ మార్గదర్శకాలకు అనుగుణంగా.. పంచాయతీ అనుమతితో లేఅవుట్‌ను వేశామంటూ బురిడీ కొట్టిస్తున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువగా ఇస్తున్నామని ఊరిస్తున్నారు. వారి వద్ద ఆమ్యామ్యాలు పుచ్చుకున్న పంచాయతీ, హెచ్ఎండీఏ అధికారులను రంగంలోకి దించుతున్నారు. నిరభ్యంతరంగా కొనుగోలు చేయొచ్చంటూ వారు భరోసా ఇస్తున్నారు. దీంతో ముందూ వెనుకా చూడకుండా చాలామంది కొనుగోలు చేస్తున్నారు.



ఆదిభట్లలో అక్రమ లేఅవుట్ కూల్చివేత

అసలు విషయం తెలిశాక కానీ మోసపోయినట్లు గుర్తించడం లేదు. ఈ వ్యవహారం శివారులో యథేచ్ఛగా కొనసాగుతోంది.

వరుస ఫిర్యాదులు

అక్రమ లేఅవుట్లపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసేవరకు హెచ్ఎండీఏ మేల్కొనలేదు. అప్పట్లో ప్రత్యేక డ్రైవ్ పేరిట కొన్ని రోజుల పాటు అధికారులు హడావుడి చేశారు. కొన్ని అనధికార లేఅవుట్లపై చర్యలు తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో కొంత మార్పు వచ్చింది. ఆ తర్వాత పట్టించుకోలేదు. ఇదే అదునుగా కొందరు స్థిరాస్తి వ్యాపారులు మళ్లీ జూలు విదిల్చి యథావిధిగా అక్రమ లేఅవుట్లను వేస్తున్నారు. ఇటీవల కాలంలో వాటిపై హెచ్ఎండీఏకు అందుతున్న ఫిర్యాదులే నిదర్శనం. ఎలాంటి చర్యలు తీసుకుంటే ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేయొచ్చనే అంశంపై కమిషనర్ చిరంజీవులు సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసారి అక్రమ లేఅవుట్లపై మాత్రమే ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించారు. కొన్ని రోజుల పాటు హడావుడి చేసి వదిలేయకుండా నిరంతరం కొనసాగించనున్నారు. ప్రతి వారంలో ఒకటి లేదా రెండ్రోజులు అక్రమ లేఅవుట్లపై దృష్టి సారించనున్నారు. ముందు ఫిర్యాదులు అందినవి.. ఇప్పటికే అక్రమమంటూ నోటీసులు జారీ చేసిన వాటిపై ప్రత్యేక బృందాలు చర్యలు తీసుకోనున్నాయి.

'ఉపేక్షించేది లేదు'

'అక్రమ లేఅవుట్లపై ఉపేక్షించే ప్రసక్తే లేదు. అనుమతులున్నాయో లేదో ఒకటికి.. రెండుసార్లు పరిశీలించుకున్న తర్వాతే ఎవరైనా కొనుగోలు చేయాలి. అన్నీ సక్రమంగా ఉంటేనే ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరణ చేస్తాం. గురువారం చౌటుప్పల్, దేవతల గుట్ట(బాలాపూర్)లోని అనధికార లేఅవుట్లపై కొరడా ఝుళిపిస్తాం. ఇందుకు రెండు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశాం' అని హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు 'ఈనాడు'కు వివరించారు.



'ఘనంగా' వద్దు.. మనంగానే బతుకుదాం

- వృథా ఖర్చులతో ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలు
- మహిళా చైతన్యంతోనే సమస్యలకు పరిష్కారం
- పొదుపు పాఠానికి సిద్ధమైన బల్దియా

ఈనాడు, హైదరాబాద్: అప్పుల బాధలు చుట్టుముట్టేందుకు వృథా ఖర్చులే కారణం. వాటిని అదుపులో ఉంచుకుంటే అప్పు చేయాల్సిన అవసరం రాదు. అధిక వడ్డీల సమస్య ఉండదు. సంపాదించిన మొత్తాన్ని వడ్డీ వ్యాపారులకు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడదు. ఇదే పాఠాన్ని పొదుపు సంఘాల మహిళలకు వివరించి వారు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు జీహెచ్ఎంసీ నడుం బిగించింది. గ్రేటర్‌లోని నాలుగు లక్షలకుపైగా ఉన్న డ్వాక్రా మహిళల్లో అవగాహన తీసుకొస్తామని కమిషనర్ డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక వృద్ధిలో పేదల పాత్ర పెంచేలా బల్దియా ఆధ్వర్యంలోని పట్టణ సామాజికాభివృద్ధి విభాగం పనిచేస్తుందన్నారు.

హైదరాబాద్ మహానగరపాలక సంస్థ(జీహెచ్ఎంసీ) పరిధిలోని డ్వాక్రా సంఘాలు సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటారు. కాలనీ అభివృద్ధి కార్యక్రమాల నుంచి పేద మహిళలకు పొదుపు సంఘాల్లో సభ్యత్వం ఇవ్వడం, బ్యాంకు రుణాలకు చేయూతనివ్వడం, బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, నాలాల పరిరక్షణ తదితర కార్యక్రమాల్లో ఆయా సంఘాలు కీలంగా పనిచేస్తున్నాయి. వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేయడంపై సుమారు 5 వేల మంది మహిళలు ఇంటింటికి తిరిగి గృహిణులకు అవగాహన కల్పిస్తున్నారు. బ్యాంకు రుణాలను సైతం 95శాతం మంది సమయానికి చెల్లిస్తున్నారని జీహెచ్ఎంసీ చెబుతోంది. అయినప్పటికీ ఇంకా పలు కుటుంబాలు పేదరికంతో బాధపడుతున్నాయని కమిషనర్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. "వివాహం, ఒడిబియ్యం, పదహారు రోజుల పండగ, శ్రీమంతం, పుట్టినరోజు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, చెవులు కుట్టడం, ఓణీల పండగ, పట్టుపంచెల పండగ" ఇలా అనేక రకాల వేడుకలతోపాటు మధ్యమధ్యలో వచ్చే పండగలకు తెలంగాణ ప్రజలు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తారు. ఆయా ఉత్సవాలను ఘనంగా చేయడం వారి గౌరవానికి ప్రతీకగా భావిస్తారు. డబ్బులేకపోతే అప్పు చేసి మరీ ఖర్చు చేస్తారు. తక్కువ సంపాదన ఉండి, అధిక వడ్డీతో అప్పు తీసుకొచ్చినోళ్లు ఆర్థికంగా చితికిపోతున్నారు. నెల జీతం కిస్తీలకు సరిపోవడంతో కుటుంబాన్ని పోషించుకోలేక పిల్లల్ని పనులకు పంపిస్తున్నారు. రక్షణలేని పనుల్లో చిన్నారులు అవస్థలు పడుతున్నారు. అయినా అప్పులు తీరవు. వాటిని తీర్చేందుకు మరోచోట అప్పు చేస్తారు. ఇలా అప్పులమీద, అప్పులతో కుటుంబాలు వీధినపడుతున్నాయి. పట్టణ సామాజికాభివృద్ధి విభాగం జరిపిన అనధికార సర్వేలో ఇలాంటి అనేక విషయాలు స్పష్టమయ్యాయి."అని జనార్దన్‌రెడ్డి పేదల స్థితిగతులపై 'ఈనాడు'కు వివరించారు.

యువతకు గుదిబండ కాకూడదు..

ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడంకన్నా.. అప్పుల్లేకుండా కుటుంబాన్ని నడిపించడం ముఖ్యమనే సందేశాన్ని డ్వాక్రా సంఘాలకు వివరించేందుకు జీహెచ్ఎంసీ ప్రణాళిక రచించింది. టీఎల్ఎఫ్(టౌన్ లెవల్ ఫెడరేషన్), సీఎల్ఎఫ్(కమ్యూనిటీ లెవల్ ఫెడరేషన్)ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సమావేశాలు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు. అప్పులు తీర్చలేక పెద్దలు ఆత్మహత్య చేసుకుంటే.. పిల్లలు వాటిని తీర్చలేక అవస్థలు పడుతున్నారనే సందేశాన్ని నిజజీవిత ఉదాహరణలతో వివరిస్తామన్నారు. జాబ్‌మేళా, ఇతరత్రా కార్యక్రమాల్లో కొలువుల కోసం దరఖాస్తు చేసుకుంటున్న యువతలో అలాంటి వాతావరణం నుంచి వచ్చినవారు ఎక్కువగా ఉంటున్నారన్నారు. తల్లిదండ్రుల తప్పిదాలు నేటి తరానికి గుదిబండ కాకూడదని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్, మహారాష్ట్రల్లోనూ ఆయా ప్రభుత్వాలు ఇదే తరహా ప్రాజెక్టును అమలు చేసి మంచి విజయాలు నమోదు చేశాయి.



చిన్నారుల షి'కారు'..

కారులోంచి పైకి నిలబడి ఆనందిస్తున్న ఈ చిన్నారులు కోఠిలో కనిపించారు. రద్దీ రోడ్లపై ఈ తరహా ప్రయాణం వద్దొద్దు పిల్లలూ.

'అవధానం తెలుగువారి సాహితీ ప్రక్రియ'



మాట్లాడుతున్న డా.ద్వా.నా.శాస్త్రి

వివేక్‌నగర్: అవధానం తెలుగు వారి సొంత సాహితీప్రక్రియ అని ప్రముఖ రచయిత, విమర్శకులు డా. ద్వా. నా. శాస్త్రి అన్నారు. వంగూరి ఫౌండేషన్, ద్వా. నా. సాహితీకుటీరం, త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో బుధవారం కళాలలితకళావేదికలో నిర్వహించిన తెలుగు వెన్నెల 139వ నెల కార్యక్రమం, 30వ నెల తెలుగుపాఠం కార్యక్రమంలో డా. ద్వా. నా. శాస్త్రి 'అవధాన కవిత్వం' అనే అంశంపై ప్రసంగించారు. అవధాన ప్రక్రియ పద్య కవితావైభవానికి, సమయ స్ఫూర్తికి ఆట పట్టు అన్నారు. అవధాన విద్యాప్రదర్శనకు పాండిత్యంతోపాటు శబ్ద చమత్కార నైపుణ్యం, సమకాలీన విషయపరిజ్ఞానం అవసరమన్నారు. చెరిగొండ ధర్మన్న అవధాన విద్యకు ఆద్యుడన్నారు. తిరుపతి వేంకటకవులు తమ అష్టావధానాలు, శతావధానాలతో వాటికి ప్రశస్తిని చేకూర్చారన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఎల్లూరి శివారెడ్డి ద్వా. నా. శాస్త్రిని సత్కరించారు. వంశీ రామరాజు, డా. టి. సుధాదేవి, కళా జనార్దనమూర్తి పాల్గొన్నారు.

నేడు విదుత్తు ఉండని ప్రాంతాలు

నార్సింగి: ఇబ్రాహీంబాగ్ సబ్‌స్టేషన్ 11 కె.వి. పెద్దమంగళారం ఫీడర్‌లో మరమ్మతు పనుల కారణంగా గురువారం ఉ.10గం. నుంచి సా.5గం. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు విభాగం ఏఈ తిరుపతయ్యగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు: భాగ్యనగర్, హీరానగర్, కపిలానగర్, హైదర్షాకోట్ గ్రామం, గంధంగూడ, కె.కె.-2, శ్రీరాంనగర్ కాలనీ, మాధవీనగర్, శాంతినగర్, ఇందిరమ్మ కాలనీ, ఇందిరమ్మ గృహాలు.

విజేతలకు ధ్రువపత్రాల అందజేత



ధ్రువపత్రాలతో విద్యార్థులు

శంషాబాద్, న్యూస్‌టుడే: భాషా ప్రావిణ్యం గుర్తిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని రవీంద్రభారతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హర్షాసోలంకి తెలిపారు. శంషాబాద్ మండల కేంద్రంలోని రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఇంగ్లిష్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ అంశాలపై అనర్గళంగా మాట్లాడారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ధ్రుపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హర్షాసోలంకి మాట్లాడుతూ విద్యార్థులను ఇంగ్లిష్ భాషలో నైపుణ్యులుగా చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలే మహిళాలోకానికి స్ఫూర్తి

నార్సింగి, న్యూస్‌టుడే: మహిళలకు విద్య, అనాథలకు ఆశ్రయం కల్పించడంలో సావిత్రిబాయి పూలే చేసిన కృషి ప్రశంసనీయమని కస్తూర్బాట్రస్టు ఇన్‌ఛార్జి, రంగారెడ్డి జిల్లా ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ పద్మావతి అన్నారు. బండ్లగూడ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల బాలికలు బుధవారం ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ మంచిపని చెయ్యి, మంచిగా చెయ్యి, ఎవరేమనుకున్నా జంకకుండా ముందుకు వెళ్లు అనే విషయాలు సావిత్రిబాయి పూలే జీవితం నేర్పిస్తాయన్నారు. ప్రస్తుతం మహిళకు ఆశ్రయం కల్పించే షెల్టర్ హోంలు నిర్వహించడం ఎంతో కష్టంతో కూడుకుంది. అయితే ఇటువంటి షెల్టర్లలను వందేళ్ల క్రితమే ఆమె నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. 18 పాఠశాలలు స్థాపించి ఉచిత విద్య అందించడం ఆమె సాధించిన విజయాలలో ఒకటన్నారు. సావిత్రిబాయిని ప్రతి బాలిక స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఓయూ ప్రొ.సూర్య ధనంజయ మాట్లాడుతూ.. మహిళలు నైపుణ్యం, ఓర్పు, సహనానికి ప్రతిరూపాలన్నారు. కళాశాల ఛైర్మన్ గౌరి సతీష్ మాట్లాడుతూ.. మహిళలను విజ్ఞానులుగా తీర్చిదిద్దాలని సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాలిగా ముందుకు వెళ్లారన్నారు. నేటి ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినంగా జరపాలన్నారు. సర్వోదయ ఉద్యమం జాతీయ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని మహిళలు ఆదర్శంగా తీసుకుని ఆత్మగౌరవంతో, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. కళాశాల విద్యార్థినులు, ఛైర్మన్ గౌరి సతీష్‌లు ఈ సందర్భంగా పద్మావతి, సూర్య ధనంజయ, ప్రసాద్‌లను సన్మానించారు.

నార్సింగి జడ్పీ ఉన్నత పాఠశాలలో...

నార్సింగి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె చేసిన సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు రాధాజయలక్ష్మి, ఉపాధ్యాయులు కుశాల్, భారతి, సులోచన, అశోక్‌కుమార్, సత్యనారాయణ రెడ్డి, దానయ్య, అర్పణ తదితరులు పాల్గొన్నారు.



అత్తాపూర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



పద్మావతిని సన్మానిస్తున్న విజ్ఞాన్ కళాశాల ఛైర్మన్ తదితరులు

శంషాబాద్: స్త్రీ చదువుకుంటేనే దేశం ప్రగతి పథంలో ముందుకు నడుస్తుందని ఎలుగెత్తి చాటిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని శ్రీమేధ డిగ్రీ కళాశాలల ఛైర్మన్ కె.కోటేశ్వర్‌రావు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారం రోజులుగా వివేకానంద, సుబాష్‌చంద్రబోస్, సావిత్రిబాయి పూలే జయంతులను పురష్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రంగారెడ్డి జిల్లా బాగ్ కన్వీనర్ సేవెళ్ల మహేందర్, హరిశ్, అలేఖ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర సర్కిల్ పూలే జయంతి ఉత్సవాల కమిటీ నేతృత్వంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీపీ తలారిమల్లేష్, సర్కిల్ పూలే ఉత్సవాల సమితి నాయకులు సత్యనారాయణ, వై.గోపాల్, అడికె.శ్రీను, ఆర్.సత్తయ్య, అడికె.అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

- రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు. సావిత్రిబాయిని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మహిళలు బాగా చదువుకోవాలనే లక్ష్యంతో.. భర్త ప్రోత్సాహంతో మహిళల కోసం పాఠశాలను స్థాపించిందన్నారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలువురిని సన్మానించారు. మండల విద్యాధికారి ఎస్.భూపతిరావు, వివిధ పార్టీల నాయకులు డేవిడ్, ఫి.ధర్మారెడ్డి, వై.శ్రీధర్, రఘుముదిరాజ్, బండారిశంకర్, ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- అత్తాపూర్‌లో కార్పొరేటర్ విజయాజంగయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, బాలపోచయ్య, నరేందర్‌రెడ్డి, మల్లేష్, మధుబాబు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి మలుపు వద్ద ట్యాంకర్ బోల్తా



సంఘటనా స్థలంలో బోల్తాపడిన వాహనం

శంషాబాద్ గ్రామీణ: మంచి నీటి ట్యాంకర్ అదుపు తప్పి రహదారికి అడ్డంగా బోల్తాకొట్టిన సంఘటన మండల కేంద్రంలోని రాళ్లగూడ ఔటర్ సర్వీస్ అండర్‌పాస్ వద్ద బుధవారం చోటు చేసుకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ రహదారిపై అదృష్టవశాత్తు ప్రమాదం జరిగిన సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బోల్తాపడిన ట్రాక్టర్‌ను పోలీసులు క్రేన్ సహాయంతో తొలగించారు. ఆర్జీఐఏ పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. గద్వాలకు చెందిన డ్రైవర్ రమేశ్ ఉపాధి నిమిత్తం శంషాబాద్‌కు వచ్చి ఎయిర్‌పోర్ట్ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో బాహ్యవలయ రహదారిపై హరితహారంలో నాటిన మొక్కలకు ట్యాంకర్‌లో నీటిని తెచ్చి పోస్తుండేవాడు. రోజు మాదిరిగానే బుధవారం ఔటర్ సర్వీస్ రోడ్ల పక్కన మిషన్ కాంపౌండ్ సమీపంలో నాటిన మొక్కలకు ట్యాంకర్‌లోని సగం నీరు పోసి మిగిలిన నీటిని తీసుకొని రాళ్లగూడ వైపు బయలుదేరాడు. రాళ్లగూడ అండర్ పాసు మలుపు వద్దకు రాగానే అదుపు తప్పి బోల్తాకొట్టింది. తీవ్రంగా గాయపడిన ట్రాక్టర్ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది. బోల్తా కొట్టిన ట్రాక్టర్‌ను ఓ బైక్ ఢీకొట్టడంతో ధ్వంసమైంది.

షీ టీం విధులపై అవగాహన



అవగహన సదస్సులో పాల్గొన్న పోలీసులు

శంషాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాల, కళాశాల, బస్టాప్, ఇంటి వద్ద ఇలా ఎక్కడైనా సరే ఆకతాయిలు, పోకిరీలు మహిళలు, బాలికలను వేధింపులకు గురిచేస్తే వెరవకుండా వెంటనే షీ టీంకు సమాచారం అందించాలంటూ శంషాబాద్ జోన్ షీ టీం ఎస్సై డెబెరా స్పష్టం చేశారు. బుధవారం పాలమాకుల సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో షీ టీం విధులపై పాఠశాల ప్రిన్సిపల్ విష్ణు ప్రియా ఆధ్వర్యంలో అవగహన సదస్సును ఏర్పాటు చేశారు. ఎస్సై మాట్లాడుతూ.. బాలికలు, విద్యార్థినిలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమరుపాటు ఉండి అమాయకంగా ఎవరిని నమ్మకూడదని పేర్కొన్నారు. ప్రేమ పేరుతో విద్యార్థినిల వెంట పడుతున్న పోకిరీలను ప్రారంభ దశలోనే కట్టడి చేస్తే తమ దరిదాపులోకి రావడానికి జంకుతారన్నారు. లైంగిక వేధింపులకు గురిచేస్తే షీ టీం సభ్యులకు సమాచారం అందించాలన్నారు. పరువు పోతుందని భావిస్తున్న బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆమె హామీ ఇచ్చారు. షీ టీం పోలీసులు పంకజ, నిర్మల, జ్యోతి, నవీన్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యం: ఎంపీపీ

నార్సింగి, న్యూస్‌టుడే: గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎంపీపీ తలారి మల్లేష్ అన్నారు. బుధవారం నెక్నాంపూర్ పంచాయతీ సిద్దిరామప్ప లేఅవుట్‌లో రూ.15 లక్షలు మండల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. అన్ని గ్రామాలలో ప్రాధాన్యం క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. శివారు గ్రామాలలో నీటి సమస్య పరిష్కారానికి మిషన్ భగీరథ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సర్పంచి ఉషేశ్‌కుమార్, ఎంపీటీసీ తమోదన్‌రావు, మండల ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, నాయకులు జయరాజ్, రామక్రిష్ణారెడ్డి ధన్‌రాజ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్ పనుల ప్రారంభం

నెక్నాంపూర్ గ్రామంలో రూ.8లక్షలతో నిర్వహించ తలపెట్టిన కమ్యూనిటీహాల్, అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి సర్పంచి ఉషేశ్‌కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే, ఎంపీపీ సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. నాయకులు జయరాజ్, రవికాంత్, ధన్‌రాజ్ సింగ్, బాల్‌రాజ్, ధన్‌రాజ్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ తలారి మల్లేష్

బీసీల సంక్షేమానికి సర్కారు పెద్దపీట: ఎమ్మెల్యే

నార్సింగి, న్యూస్‌టుడే: వెనుకపడిన కులాలవారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం మణికొండకు చెందిన సగర(ఉప్పరి) సంఘం వారు ముద్రించిన కాలమానిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలు ఐక్యతతోనే అభివృద్ధి చెందగలరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తలారి మల్లేష్, సర్పంచి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు రామకృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, మాజీ సర్పంచి నరేందర్, సంఘం నాయకులు జి.మహదేవ్ సాగర్, ఆర్.వెంకటేశ్ సాగర్, జి.వెంకటేశ్ సాగర్, అశోక్‌సాగర్, శివసాగర్, హన్మంతు సాగర్, విజయ్, నర్సింహ పాల్గొన్నారు.



మణికొండ సగర(ఉప్పరి) సంఘం కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

'ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది'



అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

శంషాబాద్: ప్రభుత్వం మాదిగలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని శంషాబాద్ మండల మాదిగ హక్కుల పోరాట సమితి నాయకులు నల్లోల్ల చెన్నకేశవ అన్నారు. శంషాబాద్ మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ చేపడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటిచ్చి మర్చిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మాదిగ వర్గీకరణ కోసం అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని తెలిపారు. మాదిగలకు న్యాయం జరగాలని కోరితే అరెస్టు చేసి జైల్లో పెడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిట్టిబాబు, రమేశ్, ప్రవీణ్‌కుమార్, శేఖర్, ఆర్ఎస్ యాదగిరి పాల్గొన్నారు.

రాజేంద్రనగర్

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులతో డా.చక్రవర్తి, పీఈటీ ప్రవీణ్ తదితరులు

శంషాబాద్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు మండల కేంద్రంలోని జీఎంఆర్ చిన్మయ విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందని చిన్మయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రవర్తి అన్నారు. బుధవారం జీఎంఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చక్రవర్తి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జనవరి 1న జరిగిన సబ్‌జూనియర్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో చిన్మయ విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో అర్హత సాధించిన విద్యార్థులలో శ్రీసాయిరెడ్డి, శాంతిప్రియ, మోహన్, అఖిల, చౌదరి, శశాంక్‌లను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



అత్తాపూర్‌లో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అభివృద్ధికి తొలిప్రాధాన్యం ఇస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం అత్తాపూర్, సులేమాన్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో రూ.66లక్షల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రాధాన్యం క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. సర్కిల్ పరిధిలో ఇటీవల వివిధ రకాల నిధులతో పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాజేంద్రనగర్‌లోని ఐదు డివిజన్‌లలో రహదారులు, డ్రైనేజీ, వీధిలైట్ల ఏర్పాటులాంటి మౌళిక వసతుల కల్పనకు తగిన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం శంకుస్థాపనలు చేసిన పనులు త్వరగా పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సర్కిల్‌లోని అన్ని బస్తీలలో ప్రస్తుతం రహదారులు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. పనుల సందర్భంగా గుంతలమయంగా మారిన అన్ని రహదారుల నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ నుంచి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. చింతల్‌మెట్ నుంచి కిషన్‌బాగ్ వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం రూ.1.90కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ఉపకమిషనర్ విజయలక్ష్మి, అత్తాపూర్ కార్పొరేటర్ విజయాజంగయ్య, డీఈ కుమార్‌గౌడ్, తెరాస నాయకులు పి.శ్రీధర్‌రెడ్డి, పి.ధర్మారెడ్డి, ఎం.సురేందర్‌రెడ్డి, డేవిడ్, బండారిశంకర్, ముర్తుజాఅలీ, మునీరాబేగం, పి.మహేష్, షేక్‌నయీం పాల్గొన్నారు.

'పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

నార్సింగి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఫసల్‌భీమా యోజన ఇన్సూరెన్స్ కోసం ఖానాపూర్ రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు రైతులంతా ఇన్సూరెన్స్ ప్రీమియం మొత్తాన్ని డీడీ రూపంలో చెల్లించి, దరఖాస్తులను గ్రామ సర్పంచి ఆర్.నర్సింహకు బుధవారం జరిగిన గ్రామసభలో అందించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం, వందశాతం ఆస్తి పన్ను వసూలుకు ప్రజలు సహకరించాలన్నారు. హైదర్షాకోట్‌లో జరిగిన గ్రామ సభలో సర్పంచి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సుమలత, ఉపసర్పంచి బాలమణి, గ్రామ కార్యదర్శి మనోహర్, యెట్టయ్య, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్నాం'



కాలమానిని ఆవిష్కరిస్తున్న కె.జనార్దన్‌రెడ్డి తదితరులు

శంషాబాద్ గ్రామీణ: సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ఉపాధ్యాయుల ఆర్థిక భద్రతకు భంగం కలిగించే విధంగా ఉన్న కాంట్రిబ్యూషన్ పింఛను విధానాన్ని వెంటనే రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలంటూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కె.జనార్దన్‌రెడ్డి స్పష్టం చేశారు. నర్కూడలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు టి.బాల్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం జరిగిన కాలమాని, దైనందిని ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రభుత్వంతో పోరాడి సాధించుకొన్న సర్వీస్ రూల్స్, పదోన్నతులు, బదిలీలను త్వరగా అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తాత్సారం చేయడం దారుణం అన్నారు. ఎంఈఓ రాంరెడ్డి, పీఆర్‌టీయూ నేతలు, చెన్నకేశవరెడ్డి, జగన్‌మోహన్, నారాయణ, గోవర్దన్ యాదవ్, వెంకటరమణ, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

నర్కూడ జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న విమాలదేవి పదవీ విరమణ పొందింది. సందర్భంగా బుధవారం మండల విద్యాధికారి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విమలాదేవి దంపతులను శాలువాలు, పూల మాలలతో ఎమ్మెల్సీ కె.జనార్దన్‌రెడ్డి, పీఆర్‌టీయూ నేతలు ఘనంగా సన్మానించారు.



దువ్వూరికి సన్మానం

రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో జరిగిన మాజీ ఐఏఎస్ అధికారి శంకరన్ స్మారకోపన్యాస కార్యక్రమంలో పాల్గొన్న దువ్వూరి సుబ్బారావును ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డబ్ల్యూఆర్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.

'ప్రభుత్వం కూరగాయల మార్కెట్‌ను నిర్మించాలి'



మాట్లాడుతున్న జిల్లా జేఏసీ ఛైర్మన్ వి.వెంకట్‌రెడ్డి

శంషాబాద్ గ్రామీణ: శంషాబాద్‌లో అరకొర వసతులతో కొనసాగుతున్న కూరగాయల మార్కెట్‌లో దళారుల చేతి వాటంతో రైతులు నిలువు దోపిడికి గురవుతున్నారని రంగారెడ్డి జిల్లా జేఏసీ ఛైర్మన్ వెదిరె.చల్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన రైతు అధ్యయన యాత్ర నాలుగో రోజు బుధవారం శంషాబాద్‌కు చేరుకొంది. ఈ క్రమంలో సుల్తాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శంషాబాద్‌లో ప్రభుత్వ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలంటూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు, శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్‌కు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా స్పందన లేదన్నారు. హైదరాబాద్‌కు తాజా కూరగాయలు, ఆకుకూరలను సరఫరా చేయడంలో కీలకపాత్ర శంషాబాద్ మార్కెట్‌దే అన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే విమానాశ్రయం రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి, నేతలు కె.రవి, శ్యాంసుందర్, సత్యం, ఆగిరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

చెప్పాపెట్టకుండా కూల్చివేయడం దారుణం



ఆందోళన వ్యక్తం చేస్తున్న బాధితులు

శంషాబాద్ గ్రామీణ: మదనపల్లి గ్రామ పంచాయతీ అనుబంధంగా ఉన్న గచ్చుబాయి తండా వాసులపై రెవెన్యూ అధికారులు ప్రతాపం చూపించారు. చెప్పా పెట్టకుండా నిరుపేదల నివాసాలపై విరుచుకు పడి నేల మట్టం చేయడంతో బుధవారం మండల పరిధిలో కలకలం రేగింది. గత పాలకులు 2003లో మదనపల్లి రెవెన్యూ సంఖ్య 63లో గచ్చుబాయి తండాలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించి ధ్రువీకరణ పత్రాలను సైతం అందజేశారు. అక్కడ ఇళ్లను నిర్మించుకొని నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సిబ్బందితో వచ్చి ఇళ్లను కూల్చివేయడంతో బాధితులు భయభ్రాంతులకు గురయ్యారు. ఏం జరుగుతుందో బాధితులు తేరుకొనే లోపే నలుగురి ఇళ్లను కూల్చివేశారు. బాధితులు తమ వద్ద వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలు తీసుకొని ఆందోళనకు దిగారు. రెవెన్యూ అధికారులు వెనక్కి తగ్గడంతో తండా వాసులు ఊపిరి పీల్చుకొన్నారు. ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ స్థలంలో పైసా పైసా కూడబెట్టుకొని నిర్మించుకొన్న ఇళ్లను కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తండావాసులు హెచ్చరించారు. ఈ విషయంపై గ్రామ రెవెన్యూ అధికారి చంద్రమోహన్ వివరణ కోరగా. . ప్రభుత్వ భూమిని కబ్జాచేసి నిర్మించుకొన్న పశువుల కొట్టాలను కూల్చి వేశామన్నారు. రెవెన్యూ సంఖ్య 63లో ఇళ్ల స్థలాలను కేటాయించినట్లు రెవెన్యూ దస్త్రాల్లో నమోదు లేదన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన



విద్యార్థులతో ప్రిన్సిపాల్ సూర్యకుమారి

నార్సింగి: ఇటీవల జరిగిన వివిధ ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో హైదర్షాకోట్ శ్రీచైతన్య హైస్కూలు విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. ఈ నేపథ్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో రెండు బంగారు పతకాలు, 4 ఇతర పతకాలు సాధించగా, నాలెడ్జ్ అసెస్‌మెంట్ ఒలింపియాడ్ 2వ లెవెల్‌కు 10 మంది అర్హత సాధించారు. అదే విధంగా ఐఎన్‌టీఎస్ఓ పరీక్షల్లో 48 మంది అర్హత సాధించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. పాఠశాల డీన్ సుగుణాకర్, ఇన్‌ఛార్జి అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివారులో 'గుట్కా'యనం!

- పొరుగు రాష్ట్రాల నుంచి రూ.కోట్లలో దిగుమతి
- నిఘా ఉంచినప్పుడే చిక్కుతున్న అక్రమార్కులు

ఈనాడు, హైదరాబాద్

శివారు ప్రాంతాల మీదుగా గుట్కా అక్రమ రవాణా దందా యథేచ్ఛగా సాగిపోతోంది. పోలీసులు నిఘా ఉంచి పట్టుకున్న కొన్ని సందర్భాల్లోనే అక్రమార్కుల బండారం బయటపడుతోంది. లేదంటే దొంగ దందా మూడు లారీలు.. ఆరు గుట్కా సంచులుగా ఉరుకులు పెడుతోంది. పొరుగు రాష్ట్రాల్లోనూ నిషేధం అమల్లో ఉన్నా నిఘా పటిష్ఠంగా లేకపోవడాన్ని ఆసరాగా చేసుకొని రూ.కోట్ల విలువైన సరకును ఇక్కడికి దిగుమతి చేస్తున్నారు. లారీల్లో సరకుల మాటున గుట్కా సంచుల్ని దొంగచాటుగా తీసుకొస్తూ రూ.లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. కొందరైతే ఏకంగా శివార్లలో అడ్డాలు ఏర్పాటు చేసుకొని మరీ దందా నిర్వహిస్తున్న సంగతి ఇటీవల వెలుగు చూసింది. తాజాగా రెండు రోజుల క్రితం రూ.1.4 కోట్ల విలువైన సరకును శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు పట్టుకోవడం చర్చనీయాంశమైంది.



రెండు మూడింతల కిరాయి

సాధారణంగా లారీల డ్రైవర్లు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నుంచి టమాటాలు, ఇతర కూరగాయల్ని మహారాష్ట్ర, కర్ణాటకలకు ఎగుమతి చేస్తుంటారు. తిరిగి వచ్చేటప్పుడు ఖాళీగా రావడం ఎందుకనుకొని ఇలా గుట్కా సంచుల్ని, గుట్కా తయారీకి వినియోగించే ముడి సామగ్రి తీసుకొస్తున్నారు. కొందరు డ్రైవర్లు యజమానుల ఒత్తిడి మేరకు ఈ దందా చేస్తుండగా.. మరికొందరు తమంతట తాముగా ఈ అడ్డదారిని ఎంచుకుంటున్నారు. తిరుగు ప్రయాణంలో సాధారణంగా ఇచ్చే కిరాయికి అదనంగా రెట్టింపు లేదంటే మూడింతలు వస్తుండటంతో మొగ్గు చూపుతున్నారు. ఒక్కో లారీ గుట్కాను రహస్యంగా దిగుమతి చేస్తే రూ.30-50 లక్షలు గిట్టుబాటు అవుతుండటంతో అక్రమార్కులు ఈ అడ్డగోలు సంపాదనకు రుచిమరిగారు. ఆ మధ్య మొయినాబాద్‌లో ఒకే లారీ కొన్ని రోజుల వ్యవధిలోనే రెండుసార్లు చిక్కడాన్ని బట్టి అక్రమార్కులు ఎలా తెగించారో అర్థం చేసుకోవచ్చు. తరచూ లారీల లోడులను తీసుకొస్తున్న కొందరు వికారాబాద్‌లో ఓ అడ్డాను ఏర్పాటు చేసుకొని దందా సాగించారు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చిన గుట్కాను తొలుత ఆ అడ్డాలో డంప్ చేయడం... తర్వాత కావాల్సిన ప్రాంతాలకు తరలించడం పరిపాటైంది. శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు నిఘా ఉంచడంతో గత ఆదివారం రూ.కోటిన్నర విలువైన గుట్కా చిక్కింది. టమాటా లోడు లారీని కర్ణాటక తీసుకెళ్లిన డ్రైవర్ తిరిగి వచ్చేటప్పుడు ఈ సరకును తీసుకొచ్చాడు. పైన టమాటాలను ఉంచి లోపల గుట్కా దాచాడు. ఎస్‌వోటీ పోలీసులు ఈ అక్రమాన్ని వెలుగులోకి తీసుకురాగలిగారు.

గుట్కాకూ 'కోలార్'

కర్ణాటక, మహారాష్ట్రల్లో ఏ గోదాముల్లో గుట్కాను తయారు చేస్తున్నారు? నిల్వ ఉంచుతారు? అనేది ఇక్కడి లారీల డ్రైవర్లకు తెలియనివ్వడం లేదు. గుట్కా కావాలనుకుని అక్కడి ముఠాల్ని చరవాణిలో సంప్రదిస్తే చాలు గుట్టుగా దందా చక్కబెట్టేస్తుంటారు. ఇటీవల పోలీసుల నిఘాకు చిక్కిన లారీల డ్రైవర్లను విచారిస్తే కర్ణాటకలోని కోలార్ పరిసరాల్లో నుంచి గుట్కా తీసుకొచ్చినట్లు తేలింది. అక్కడి రహస్య స్థావరాల గురించి మాత్రం ఇక్కడి లారీ డ్రైవర్ల దగ్గర నుంచి సమాచారం లభించడం లేదని ఓ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. లారీలు కోలార్ శివారుల్లోకి వెళ్లాక అక్కడి ముఠాలకు సంబంధించిన వ్యక్తులే వాటిని స్వాధీనం చేసుకుంటున్నారు. అనంతరం రహస్య స్థావరాల దగ్గరకు తీసుకెళ్లి గుట్కా లోడుతో తీసుకొచ్చి తిరిగి ఊరి బయటే ఇక్కడి డ్రైవర్లకు అప్పగిస్తుంటారు. ఒకవేళ ఇక్కడ లారీ చిక్కినా తమ ఆనుపానులు తెలియకుండా ఉండేందుకు ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక్కో లారీ లోడు సరకును పోలీసులకు చిక్కకుండా గమ్యస్థానం చేర్చగలిగితే దాదాపు రూ.అరకోటి వరకు గిట్టుబాటు అవుతుండటంతో వ్యాపారులు తెగించేస్తున్నారు. అక్కడ రూ.5కు లభించే గుట్కా సాచెట్లను ఇక్కడ రెట్టింపు/మూడింతల ధరకు విక్రయిస్తుండటంతో అక్రమార్జనకు మొగ్గు చూపుతున్నారు.

అమెరికాలో రుణాలిప్పిస్తామంటూ మోసం

- ముఠాలోని ముగ్గురు నిందితుల అరెస్టు
- కంప్యూటర్లు, చరవాణులు స్వాధీనం

చార్మినార్, న్యూస్‌టుడే : అమెరికాలో రుణాలు పొందాలనుకొనే వారిని లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్న ముఠాలోని ముగ్గురు నిందితులను చార్మినార్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు కంప్యూటర్లు, రెండు చరవాణులు, ల్యాప్‌ట్యాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను దక్షిణ మండలం డీసీపీ వి.సత్యనారాయణ బుధవారం వెల్లడించారు. నగరంలోని ఈదిబజార్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్ అలియాస్ బెంజిమన్, కూకట్‌పల్లికి చెందిన నవీన్‌దాదువై అలియాస్ రోజర్‌విల్సన్ ఖైరతాబాద్‌లోని ఇగ్రో టెక్ ప్రాసెసింగ్ కార్యాలయంలో పనిచేస్తున్నారు. వీరికి గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన నిందితుడు దినేశ్ రవిబాయ్ ముదిలియార్ పరిచయమయ్యాడు. అమెరికాలో రుణాల కోసం దరఖాస్తు చేసుకొనే వారిని మోసగించేందుకు మరో ప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభించాలని ముదిలియార్ తన మిత్రుడు సాగర్‌తో గత నవంబరులో నగరానికి వచ్చి ఇర్ఫాన్, నవీన్‌దాదువై లకు శిక్షణ ఇచ్చారు. అహ్మదాబాద్ నుంచి ఇలాంటి మోసాలకు అస్కారం లేకుండా అక్కడి పోలీసులు అడ్డుకట్ట వేయడంతో ఇక్కడి ఏజెంట్లుగా ఇర్ఫాన్, నవీన్‌లను నియమించుకొని తతంగం కొనసాగించాడు. విదేశీయులుగా నమ్మించేందుకు పేర్లను బెంజిమన్, రోజర్‌వీల్సన్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో గత డిసెంబర్ 3వ తేదీన సిటీకాలేజ్ ఎక్స్‌రోడ్డు నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇర్ఫాన్, నవీన్‌లపై చార్మినార్ పోలీసులకు అనుమానం రావడంతో అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారు తమ పేర్లను బెంజిమన్, రోజర్‌వీల్సన్‌గా చెప్పడం.. వారు మాట్లాడే భాషకు పొంతన లేకపోవడంతో అనుమానించి దర్యాప్తు చేపట్టారు. సంతోష్‌నగర్‌లో ట్రైడ్‌టూ సెటప్ ప్రాసెసింగ్ కేంద్రం ప్రారంభించి అమెరికాలో రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి త్వరగా రుణాలిప్పిస్తామంటూ మెయిల్‌లో, వెబ్‌సైట్‌లో సూచించి మోసాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేలింది. వీరికి శిక్షణ ఇచ్చిన అహ్మదాబాద్‌కు చెందిన దినేశ్‌రవిబాయ్ ముదిలియర్ మంగళవారం గచ్చిబౌలిలోని బంధువుల ఇంటికి వచ్చాడన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. చార్మినార్ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, అదనపు ఇన్‌స్పెక్టర్ పి.శివచంద్ర వలపన్ని నిందితుడు ముదిలియార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అమెరికా పౌరసత్వం కలిగిన వారికి రుణాలిప్పిస్తానని, యూఎస్ స్కై అకౌంట్‌తో మోసాలకు పాల్పడుతున్నట్లు ముదిలియార్ అంగీకరించాడు. తమ వలలో పడిన వారిని మోసం చేసేందుకు రుణం కావాలంటే డబ్బులు జమ చేయాల్సి ఉంటుందంటూ నిందితులు అందిన కాడికి దండుకుంటున్నారు. నిందితులు ఇర్ఫాన్, నవీన్, ముదిలియార్ లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శాసనసభ్యుడిపై అభ్యంతరకర వీడియో

ఇద్దరిపై కేసు నమోదు

మూసాపేట, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమంలో ఓ శాసనసభ్యుడిపై అభ్యంతరకరమైన వీడియోను పోస్టింగ్ చేసినందుకుగాను ఇద్దరు నేతలపై కూకట్‌పల్లి పోలీసులు కేసులు నమోదుచేశారు. ఎస్సై జి.గోపినాథ్ తెలిపిన ప్రకారం.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై రూపొందించిన ఓ వీడియో రెండురోజులుగా పలు వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమ గ్రూపుల్లో చక్కర్లు కొడుతోంది. దీన్ని మూసాపేటకు చెందిన యువజన కాంగ్రెస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండీ. మోయిస్, తెరాస కార్యకర్త జి.కృష్ణలు పోస్టింగ్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దీనిపై జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్‌కు చెందిన రాధాకృష్ణారావు పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో ఆ ఇద్దరిపై ఐపీసీ 500, 65, 66ఏ సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మోయిస్ మాట్లాడుతూ.. ఎవరో ఇతర గ్రూపుల్లో పోస్టింగ్ చేసిన వీడియోను మాత్రమే తానూ పోస్టింగ్ చేశానని చెప్పారు.

జల్సాల కోసం గొలుసు చోరీలు

దొంగపై పీడీ చట్టం

రాయదుర్గం, న్యూస్‌టుడే: ఆరునెలల్లో ఎనిమిది గొలుసు దొంగతనాలు, వాహన చోరీలకు పాల్పడిన దొంగపై రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ ఎం.భగవత్ పీడీ చట్టాన్ని ప్రయోగించి జైల్లోనే ఉండేలా చేశారు. కమిషనర్ కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన మనోజ్ స్వైన్(24) ముంబాయిలో పదో తరగతి వరకు చదివాడు. కొంతకాలం కిందట ఉపాధి కోసం నగరానికి వచ్చి చెర్లపల్లి బీఎన్‌రెడ్డినగర్‌లో ఉంటున్నాడు. జల్సాలకు అలవాటుపడిన ఇతడు తన అనుచరులు అనిల్, హకీంలతో కలిసి గొలుసుదొంగతనాలు, వాహన చోరీలు చేయడం ప్రారంభించాడు. తనకు ఎదురు తిరిగే బాధితులను బెదిరించేందుకు ఓ తపంచాను వెంట తీసుకెళతాడు. ఆరునెలల వ్యవధిలో కీసర ఠాణా పరిధిలో నాలుగు, కుషాయిగూడలో రెండు, నగరంలో గోపాలపురం, లాలాగూడ పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఒక్కోటి దొంగతనాలు చేశాడు. గతంలో ఘట్‌కేసర్ మండలం యమ్నంపేట ప్రాంతంలో వృద్ధ దంపతులపై తపంచా గురిపెట్టి దోపిడీకి యత్నించగా వారు ధైర్యంగా ఎదురుతిరిగి అతడిని పట్టుకున్నారు. 2017 నవంబరు 27న కీసర పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి నుంచి రూ.2.45లక్షల విలువైన ఆభరణాలు, ఒక ద్విచక్రవాహనం, తపంచా, నాలుగు కేట్రిడ్జ్‌లు, ఒక కత్తిని స్వాధీనం చేసుకన్నారు. ఈ క్రమంలో పోలీసు కమిషనర్ అతడిపై పీడీ చట్టాన్ని ప్రయోగించారు.

రెండో రోజూ కౌన్సెలింగ్‌కు ప్రదీప్ గైర్హాజరు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: మద్యం తాగి కారు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డ టీవీ వ్యాఖ్యాత ప్రదీప్ బుధవారం కూడా కౌన్సెలింగ్‌కు హాజరు కాలేదు. తొలుత బేగంపేటలోని ట్రాఫిక్ శిక్షణ కేంద్రానికి కౌన్సెలింగ్‌కు హాజరై ఆ తరువాత కోర్టుకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ మేరకు ట్రాఫిక్ పోలీసులు ప్రదీప్‌ను కౌన్సెలింగ్‌కు రావాలని ఆదేశించారు. శుక్రవారం లోపు ఆయన తప్పనిసరిగా హాజరు కావలసి ఉంది. తొలి రెండు రోజులు ఆయన వస్తారని పోలీసులు, మీడియా ప్రతినిధులు ఒకింత ఆసక్తిగా ఎదురు చూశారు. కాగా బుధవారం సుమారు 200 మంది మందుబాబులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం తాగి పట్టుబడిన వారి వెంట వారి కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు హాజరయ్యారు. కొందరికి భార్యలు, మరికొందరికి వారి తల్లులు, తండ్రులు, సోదరులు ఇలా కుటుంబ సభ్యులు వచ్చారు. బేగంపేట ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహించే గది రెండో అంతస్తులో ఉండడంతో వెంట వచ్చిన మహిళలు, వృద్ధులు కాస్త ఇబ్బంది పడ్డారు. తమ కుటుంబ సభ్యులు దూర ప్రాంతాల్లో ఉన్నారని, తమ పరిస్థితి ఏమిటని కొందరు ట్రాఫిక్ పోలీసులను ప్రశ్నించడం కనిపించింది. తప్పనిసరిగా కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు ఉండాల్సిందేనని పోలీసులు స్పష్టం చేశారు. కౌన్సెలింగ్ అనంతరం కోర్టుకు హాజరై శిక్ష లేదా జరిమానా అనంతరమే స్వాధీనం చేసుకున్న వాహనాన్ని తిరిగి అప్పగించే వీలుంటుందని పోలీసులు తెలిపారు. దీంతో పలువురు మరోసారి మద్యం తాగి వాహనాన్ని నడపబోమని పశ్చాత్తాపం వ్యక్తం చేయడం కనిపించింది. ట్రాఫిక్ అదనపు డీసీపీ అమరకాంత్‌రెడ్డి కౌన్సెలింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



బేగంపేట ట్రాఫిక్ ఠాణాలో కౌన్సెలింగ్‌కు వస్తున్న డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహన చోదకులు, కుటుంబ సభ్యులు

యాచకులతో ఆనందాశ్రమం కిటకిట

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: యాచకుల తరలింపు ప్రత్యేక డ్రైవ్‌తో చంచల్‌గూడలోని ఆనందాశ్రమం కిటకిటలాడుతోంది. జైళ్ల శాఖ ఆనందాశ్రమం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 1095 మంది యాచకులను తరలించగా వారిలో 833 మందిని వారి కుటుంబాల వారు హామి ఇవ్వడంతో వదిలిపెట్టామని ఆనందాశ్రమ ఇన్‌ఛార్జి అధికారి సంపత్ తెలిపారు. ప్రస్తుతం 262 మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా 20 మంది సిబ్బంది ఇతర స్వచ్ఛంద సంస్థల సిబ్బంది నగరంలో వాహనాలతో తిరుగుతున్నారని చెప్పారు. ఎక్కడైనా యాచకులు కనిపించినా వారి సమాచారం అందించి రూ.500 బహుమానం అందుకోవచ్చని వివరించారు.



ఇదేం ప్రయాణం.. కాదా ప్రమాదం!

ఓ చిన్నవాహనంపై భారీ సామగ్రిని ప్రమాదకరంగా తీసుకువెళ్తున్న దృశ్యం పాతనగరంలో కనిపించింది. రద్దీగా ఉండే రోడ్లపై ఇలా వెళ్లడం వల్ల వారికే కాదు వెనుక వచ్చే వాహనదారులకూ ఇబ్బందే. తక్షణం ఇటువంటి ధోరణి విడనాడాలి.

EENADU CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Become a Certified Trainer in Spoken English/ Soft Skills Earn Part/ Full time Weekends and start your own Institute for Franchisee ✆ 7032234599/ 7032020201

FOR SALE

15 Lakh Monthly Business, National Brand Beauty Saloon for Sale in Hyderabad. Please Contact: 9985892844

BEAUTY PERSONAL CARE

BEAUTY PARLOUR

"Mirrors Academy" Ofers Career Oriencted Courses with Placement Hairdressing with "LOREAL" make up with "KRYOLAN" NailArt with "NUBAR" of USA & Beauty By MIRRORS. ✆ 9618991818.

HOME NEEDS

PEST CONTROL

Golden Pest Control Termit TRMT-2B/R 2,000/- 3B/R-2500/- 10 Yrs Guarantee. Cockroach Bite TRMT. Ph: 9618034224/ 9676211260

REAL ESTATE

PLOT FOR SALE

గ్రా॥ రుద్రారం (మం॥) పటాన్‌చెరు (జిల్లా) సంగారెడ్డిలో సాయినత్ గార్డెన్ (GPR) & సాయిపార్థ రుద్రారంలో ప్లాట్లు కొనబడును Ph: 9618833107, 8897616054



JOBS

కపిల్ చిట్స్ హైద్రాబాద్ PVT. LTD సెంట్రల్ లీగల్ సెల్‌లో పనిచేయుటకు అకౌంట్స్ ఆఫీసర్స్ & అసిస్టెంట్స్ కావలెను. ✆ డిగ్రీ ✆ 8466999128/ 7729985009.

WANTED JOB

శుభకార్యములు/ అపకార్యములు చేయుటకు పురోహితులు కావలెను. 7995506387.

MARKETING / SALES

Wanted Sales Executive 1-3 Yrs Exp In (Direct Sales) Pain Oil, Salary: 12,000 - 98,000 HYD ✆ 8464859438.

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 383/- చిల్లర ధర రూ॥ 4.45 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 50/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

ALTO 800 Lxi 2015 TS08EP4390, RITZ 2016 TS08UA8170 DZIRE Tour 2016 TS 08UD0501, Hyundai xcent 2016 TS 08UD0298, Hyundai Xcent 2016 TS 08UD0014, Sundaram Finance Ltd ✆ 9440909823/ 704

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ టెలిమార్కెటింగ్ కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

BUSINESS OFFER

హైడ్రాలిక్ ఫుల్లీ ఆటోమెటిక్ ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు, రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్టు కొంటాం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, రో॥ అధిక ఆదాయం. బాలాజీ ఎం॥ప్రై॥. ✆ 97032 39609.

హోల్‌సేల్ వస్త్రవ్యాపారులకు మావద్ద ఆల్ శారీస్, డ్రస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మేన్యువల్ మెషిన్లు. రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్ట్ కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, నె॥ 20 వేలు పైగా ఆదాయం. (నో ఛార్జెస్), R.J. ఎం॥ప్రై॥ - 82978 55042.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, ఉప్పల్, Hyd - 95738 47145.

Govt. Reg నెలకు అధిక సంపాదన అగర్‌బత్తి, ఆయిల్ & చాక్‌ఫీస్ పరిశ్రమను నెలకొల్పండి ముడిసరకు మేమే ఇస్తాం. తయారైనవి మేమేకొంటాం ఆర్థికంగా ఉన్నవారు 7680885134

వ్యాపార అవకాశం చిన్నపెట్టుబడితో జీవితంలో స్థిరపడే అవకాశం FMCG ఫుడ్స్‌ప్రొడక్ట్స్ సేల్స్‌లో 2సం॥ అనుభవం ఉన్న స్త్రీ/పు లకు అవకాశం మీ॥ వి॥ SMS, 8919363179

FOR SALE

మేడ్చల్ చెక్‌పోస్ట్ మెయిన్‌రోడ్డుకి అనుకొని మంచి రన్నింగ్‌లో ఉన్న "ఫ్యామిలీ రెస్టారెంట్" అమ్మకమునకు కలదు. ✆ 9951233488/ 8121253739.

PACKERS & MOVERS

SAILAXMI PACKERS & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

అంజని వాటర్‌ప్రూఫింగ్: బాత్‌రూమ్స్, సైడ్‌వాల్స్, వాటర్‌ట్యాంక్స్, రూఫ్స్, స్లాబ్స్, సంప్స్, ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10సం॥ గ్యారంటీతో చేయబడును. ✆ 9705252353.

BEAUTY PERSONAL CARE

WANTED

Beauticians (F) For Ladies Beauty Parlour, Exp: Min 4 Years, Posts: 10, Hair Dressers-2 no's, Working At KPHB, Sal: 10K- 20 K , ✆ 9912033339.

COMPUTER EDUCATION

90 Smart & 500 Amruth Citys Need 1500 Experts For 3D Mapping & Modeling. Learn Today For Better Tomorrow. TriCAD Academy, S307, SVSS Nivas, Czech Colony. ✆ 9848209922

EDUCATION

HOME TUTIONS

Sri Chaitanya Academy Top No-1 In Hyd Home/ Class Room Tutions I-XII, Inter, EAMCET/ NEET, JEE, (Mains/ Adv) Deg, MBA, B.Tech ✆ 9885734904

FOOD & RESTAURANT

CATERING SERVICES

Sudarshan Mini Banquet Hall Chikkadpally near Karachi Bakery Veg. 280/- Non Veg. 390/- For All Small Functions (50 to 75) ✆ 9948137105

HEALTH CARE

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలికల దివ్య ఔషధం నరాలకు శక్తి కలిగించి దృఢత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడినవారు సైతం వాడవచ్చును. 9989274075, 9030102200

HOMEOPATHY

అన్ని దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు వ్యాధిమూలాల చికిత్సకై కీళ్ళనొప్పులు, థైరాయిడ్, మధుమేహం, సెక్స్‌సమస్యలకు ఆయుర్వేద & హోమియోపతి చికిత్సకై సంప్ర: SHS Clinic 9030025858

HOME NEEDS

PEST CONTROL

Om Swasthik White Ants & Woodbores Tremt. 10 Yrs Guarantee. Cockroach Gel & Spray Tremt. Rs. 499/- ✆ 9542212700, 9542212800.

K.S. పెస్ట్ కంట్రోల్ టెర్మిట్ 2B/R 1800, 3B/R 2300/- 10 సం॥లు గ్యారంటీ. చెదలు, బొద్దింకలు, బల్లులు, కబోర్డ్స్ నుండి పౌడరు రాలుట. స్ప్రే జెల్ 450/-. 8074500886 /8686101598.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

Reddivari Viswanadha Swetha W/o Thopireddy Babu is. Changed to Thopireddy Swetha Reddy C-405 Vamsi Enclave Motinagar Hyd-18.

Reddivari Indiramma W/o Reddivari Viswanatha Reddy is Changed to Reddivari Indiranee Kalikiri Andhra Pradesh.

LOST

I, Jnana Prasuna W/o. K.S.R. Varma Lost Passport No. 554025 at Ameerpet While Travelling Finder Call 9396579093.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

బ్రహ్మనాడి 8700 సం॥ నాటి లిపి ఆధారంగా మీ బొటన వ్రేలు చూసి జాతకము పరిష్కారాలు చెప్పబడును. సోమశేఖరరెడ్డి, 3-4-376/30, వోల్డ్ బసంత్ టాకీస్, కాచిగూడ 'X' రోడ్. ✆ 9848372482.

REAL ESTATE

FLAT FOR SALE

3BHK Flat for Sale in 4th Floor, 1450 Sft BRS Paid, 144 Sft Carparking at Dammaiguda @ 26.5 Lacks, Neg. 9030023555, 8125236236

Hi-Tech City GHMC Approved. Ready to Occupy 3 BHK Flats for Sale in Kakitya Hills Nr.Jubilee Hills ✆ 9848612224/ 9966688227

HOUSE FOR SALE

Indp 22,50,000/- Near Hayathnagar Gated Comm. with All Developments Loans HMDA, LRS R. Laxmareddy. ✆ 9290009902/ 9441091936/ 9000139851

Indp 30 Lack & Duplex Houses HMDA on Hayathnagar H/W Gated Comm with All Developments Loans B. Bheemreddy. ✆ 8885060742/ 9700974808

శామీర్‌పేట్ (కరీంనగర్ హైవే) 2BHK@ 18Lksలకే, 140 గ॥ HMDA గేటెడ్ విల్లాస్ @ 22,75,000/- లకే ప్రధాన మంత్రి సబ్సీడి: 2.64L, 80% బ్యాంక్‌లోన్. ✆ 9985929119.

కేవలం 18 లక్షలకే 120 గ॥లో 2BHK ఇండిపెండెంట్ ఇల్లు @ HMDA లే అవుట్ ఘట్‌కేసర్, అవుషాపూర్ స్పాట్ బుకింగ్ 51,000/- రిజిస్ట్రేషన్ ఫ్రీ 85% బ్యాంక్‌లోన్స్ Avil & Open ప్లాటు Per Sqyd- 6666/-. ✆ 9502171111

PLOT FOR SALE

Appa Junction @ Chevella, Residential Zone Low Cost, Fruit Plantation, Malabar Trees, Model Farm House, Farm Plots. Ph: 9849096826.

DTCP Approved 147, 200, 267 (Sq.Yds) Sandalwood Plots @ Shad Nagar, Swarga Seema Sandal Wood Farm (P) Ltd., ✆ 9849012500

Krishnareddypet, sultanpur Commercial Plot Outer Ring Road face 1500/ 1000 (Sq.Yds) Prime Location for Malls/ Petrol Pumps/ Restaurants etc. ✆ 9030033207.

Adibatla ITIR Zone HMDA Approved Plots close to TCS, CTS, ORR Junction. Fully developed. Spot Regd. Loans ✆ 9618882020.

Launching Offer Nr.ECIL, Rampally HMDA Residential Open Plots & Constru Houses/ Villas for Sale Very Near to Infosys, Zenpact, Singapur Township, Jubileehills & Raquel Ford. Int.Schools Beside S.R.Eng.College & Inside ORR. Bank Loan. ✆ 9666453987/ 8187836972.

Bhongir HMDA Approved Plots 100 Ft Highway Facing, Clear Title, All Devp. @ 7,000/- per Yd. 80% Loan/ EMI. Ph: 8367577677.

Nagole HMDA Plots S/F Near Thatiannaram with Devp Close to Metro Uppal & Indu Aranya LP No: 000080/ LO/ PLG/ HMDA/ 2017 ✆ 9949489777

Mudra Farm Land Plots on VJA Highway Nr. Choutuppal Tollgate Rs.1818/- per Sq.Yds. Sree Gandham Plantation with Free Lifetime Maintanance & Resorts membership Visit with Family K.Sabitha Ph: 8341573158.

266, 500, 600, 1000 (Sq.yd), Residential & Farm Plots Sale @ Kandukur Before Phamacity Near Chilkur in Gated Community Layout ✆ 9000083388

Karmanghat 5th Bit from Main Rd.1000 or 500 x 2N & South near TKR Common & RFC Bar 30,000/- Per Sq.Yd. 9553424272/ 9703033372

న్యూ ఇయర్ & సంక్రాంతి స్పెషల్ ఆఫర్: భాష్యం HMDA Plots @Kolluru, L.P. No. 34/ 16 Near ORR, IT SEZ, 70% Bank Loan Ph: 9966976974

Adibatla HMDA ప్లాట్లు సాగర్ హైవే TCS, వండర్‌లా పార్కు BDL దగ్గరలో All Dev. రెడీ టు కన్‌స్ట్రక్షన్, స్పాట్ రిజి॥ లోన్స్ సౌకర్యం. ✆ 9866227875.

షాద్‌నగర్ టౌన్: HMDA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు, L.P. No. 95/HMDA/ 17, చ॥గ॥ కేవలం 6999/-, క్లబ్‌హౌస్, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ, బ్యాంక్ లోన్, గేటెడ్ కమ్యూనిటి సంప్ర: 9848355546

యాదగిరిగుట్ట వరంగల్‌హైవే @ వంగపల్లి J.S.R గ్రూప్ సన్‌సిటీలో హైవే ఫేసింగ్‌కు 8 వెంచర్‌లలో ప్లాట్లు కలవు. రిజి॥ + రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. సంప్ర॥ 9440697029

యాదాద్రి సురేంద్రపురి వెనక 1Km, యాదాద్రి టెంపుల్‌కి 2Km, యాదాద్రి MMTS కి 1Km & WGL హైవేకి 0.5Km గే॥కమ్యూ॥ ప్లాట్స్ గ॥ రూ॥ 3999/- ✆ 9949973873

రాజేంద్రనగర్ రింగురోడ్ (హిమయత్‌సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్ స్టాండుకు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ Plots కలవు. 100 గజాలు 1,50,000/- (EMI కలదు) స్పాట్ రిజి॥ ★ సైట్ విజిట్ ఫ్రీ ★ డైరెక్ట్ కంపెనీ ఆఫర్ Maathrubhoomi Housing Pvt Ltd. 8374445619

న్యూ ఇయర్ ఆఫర్ విజయవాడ, వరంగల్, సాగర్ హైవేలలో కే॥2లక్షలకే 100గ॥ ప్లాటు & 20 లక్షలకే ఇండిపెండెంట్ ఇండ్లు & ట్విన్ సిటీస్‌లో ప్లాట్లు కొనబడును ✆ 9032000656

షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే (నెలకు 5 వేలు EMI) ★ ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ ★ Maathrubhoomi Housing Pvt. Ltd., ✆ 8185936389

వరంగల్‌హైవే ఫేసింగ్ LP.No: 96/2016 గేటెడ్ లే-అవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు సంప్ర॥ 7702113618.

మంగళగిరి నుండి రాజధాని వైపు గేటెడ్ కమ్యూనిటి వెంచర్‌లో ప్లాట్లు, విల్లాలు, LEPL వారి సౌజన్యంతో శ్రీసిటీ ఫేజ్ -1,2,3, లోన్ సౌకర్యం. శ్రీసాయిప్రగతి ఇన్‌ఫ్రా & డెవలపర్స్. రఫీ. ✆ 99661 49858.

గృహ నిర్మాణానికి అనుకూలం 99 వేలకే 100 చ॥గ॥ ప్లాటు Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ 50% కే రిజి॥ & 50% వాయిదాలు. ఆఫర్ 7 కష్టమర్లకు Ph: 9542967615

కేవలం రూ: 2,99,000/- లకే 150 చ॥గ॥ ఇంటిస్థలం శ్రీగంధం, మలబార్, వేప, ఎర్రచందనం ప్లాంటేషన్‌తో (రామోజీఫిల్మ్‌సిటీ) చౌటుప్పల్ టౌన్‌లో 9948078062, 9989832727

యాదగిరిగుట్ట దగ్గర్లో కేవలం 2,85,000/- లో 10గ॥ ఇంటి స్థలం అన్ని డవలప్‌మెంట్స్ మరియు EMI సౌకర్యం కలదు. ✆ 9966609043/ 9032025257.

కృష్ణాజిల్లా, గన్నవరం గరల్స్ హైస్కూల్ దగ్గరలో 10 సెంట్లు ఇళ్ళస్థలము (నార్త్ ఈస్ట్ కార్నర్ బిట్) అమ్మబడును. నో బ్రోకర్స్. ప్లీజ్ సంప్రదించండి: 93475 08464.

శంషాబాద్‌కు దగ్గర 200 చ॥గ॥ ప్లాటు 3,00,000/- మాత్రమే "EMI 30x7000" RTC Bus రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్. M.S. ఎస్టేట్ ✆ 9949190981

ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥ 69 వేలకే. Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ Nr. సువర్ణభూమి 70%కే రిజి॥ & మిగతా లోన్ ఆఫర్ 9 కస్టమర్లకు. Ph: 9542877779.

యాదాద్రి దగ్గరలో YTDA మరియు DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో గజం॥ కేవలం 3,800 నుండి 3200 వరకు మాత్రమే. Ph: 9154596551

JOBS

Part/Full Time Home Based On/Offline, DataEntry, Ad-Posting, Copy-Paste, SMS Send, Form Filling, Page Type Convert to Words, No Target, Earn:25-40K. 6Y.Old Govt.Reg. Co. AN ISO:9001-2015 Certified Co, Daily/Weekly Pay. Free Trng.& 9502750123/ 7095750123/ 040-42000192/ 94.

Wanted Marketing Trainees with /without Exp. 2 Wheeler Must, Good Salary, Incentives Conveyance & mobile Provided ★ Ambieance ✆ 9394446663/ 66337890

Subway Restaurant Requires Sandwich Artists (Team Members) for Their at Continental Hospital, Financial District Gachibowli Pl. Cont: 040-23310455/ 9908016667.

Sec-Bad: Female Telecallers. Fix Sal. Food & Accmd. Free @ 2nd Flr, F-24, Madhukunj. Aprts, Beside YMCA & UCO Bank S.P.Road. Sec-Bad. 9849207399

Wanted MIS & Field Exe. For Bank Collections Exp & Bike Must Req.Area's Khairatabad, Banjarahills, KPHB, Borabanda Office @ S.R.Nagar ✆ 9553178617 / 9010978886

Management Trainees for e-commerce Co., Training Period: 8 months in e-commerce management. Call: 8008831019.

Wanted Female Telecallers & Marketing Executives Sal: 8K-12K + Incentives @ Himayat Nagar ✆ 7780156640/ 8886236436

Wanted Telecallers Freshers & Exp. Marketing & Area Survay Executive Pick Up Boys @ Malkajgiri Ph: 9618045067

Urgent Req 3 Sales Exec, 2 Tele-Callers, Exp: 2-3Yrs. Good Com Skills. Own Conveyance 8886410001

Required Collection Executives, Tellecallers Urgently (DRA Certified or Non DRA) to work NBF'S Reach us on 8143708066/ 9966000012.

A Reputed Cafe And Bistro In Manikonda, Is Looking For Cooks, Asst Cooks, Captains, And Stewards. Contact: 8374918800.

Powermax Gym Req. Female Receptionists, Male, Female Fitness Trainers @ Kothapet Salary + Inct ✆ 7997998687/ 8977396789.

Apollo Munich Health Insurance Req. Urgently Sales Exec, Tele Callers, Collection Exec, Office Boys, Fresh/ Exp. Age No Bar, Qly: 10th to Degree. Salary 7K to 20K at Vanasthalipuram ✆ 040-24201401/ 8523812131

Adithya Birla Health Insurance Req. Urgently Sales Exec, Telecallers Fresh/ Exp. Qly: 10th to Degree Salary 7K To 20K, at 309, 3rd Flr, Legend Crystal Penderghat Road, Sec-Bad ✆ 8074302396/ 8523812131

Captain's & Stewards for Restaurant & Bar at Patancheru ✆ 9959038125, 9951555126.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail: irpinfratech@yahoo.in.

Wanted Lady Receptionist for Front Office, She Should well Versed in Telugu & English Language Qualification & Experienced No Bar 9160935999/ 9849099886

Wanted Exp. M/F, Accountant with Computer, Tally Knowledge & Field Loading Supervisors for a reputed Transport Office Nr. Suchitra, Kompally. Ph: 27235227/ 224, 9963008889.

Satya Solutions & Developers Req. Site Incharge, Marketing Team Like AGM, TL, Executives (Exp.), Sal: 15K & Above @ Vanastalipuram ✆ 9133447694

Urgently Reqd. F/ Exp. Receptionist & Telecallers (Female) for a reputed Jr. College at Vidyanagar. ✆ 9885919221/ 27661132.

Wanted Female Telecallers & Pickup Boys Direct Job in DSNR Fixed Salary+ Insentive. Cont: 9177999776/ 9985779669

Wanted Female Computer Operator & Receptionist Must be Fair & Good Looking. Qly: B.Tech/ Any Degree. Sal: 9K- 18K, Sri Saastra, Kukatpally ✆ 9100094699

Wanted Parttime/ FullTime Supply Boys & Female Candidates to work in Pharma Distribution Office at KPHB Colony with Qualification 10th/Inter / Degree Staying Around Kukatpally ✆ 9949182228

Wanted Computer Operators (Freshers/ Exp), Pickup Boy's & Officeboy. Qly: SSC Pass/ Fail @ Aakruti Digi Press, Sec. ✆ 040- 048196/ 9100040862

UBER BIKE TAXI: మీ 2-వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి 100/- సంపాదించండి. వెంటనే 040-39560690 పై కాల్ చేయండి.

సువర్ణవకాశం: మీరు VRS/ రిటైర్డ్ అయ్యి బోర్ ఫీలౌతున్నారా? మరలా మేనేజర్స్‌గా పనిచేస్తూ నెలకు అధిక సంపాదన కొరకు 35 సం॥పైబడిన స్త్రీ/పు., C. మధుసుదన్ G.M. Ph: 9032562646

ఉ॥8 నుండి సా॥8 గం॥ల వరకు డోర్ To డోర్ మార్కెటింగ్ చేయుటకు యువతి, యువకులు కావలెను. Q:10th+, A:18-30 yrs, ఫిక్స్‌డ్ సాలరీ 10,000/- + ఇన్సెంటివ్స్. మియాపూర్ ✆ 9030095027

అర్జెంటుగా డైరెక్ట్ (తెలుగు) మాట్లాడే కా॥సే॥కై M/F స్టాఫ్, DSNR, ఉప్పల్, సి॥బాద్, ఆ॥పేట్, Ecil, KP, MP, B.హిల్స్, D/N జీ: 14-25K Q: 10th-P.G. ✆ 7032473870.

MKR కంపెనీకి ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Exp:Min 1yr. 2వీలర్ తప్పనిసరి. జీతం: 10-12వేలు+ TA+DA+ఇన్సెంటివ్స్. Age: 30సం॥లోపు ✆ 9948112204.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూసోకవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

KPHB బాలానగర్ ఏరియాలలో డెలవరీ చేయుటకు కొరియర్ స్టాఫ్ కావలెను. 2 వీలర్ Must Salary 10K+ పెట్రోల్ అలవెన్స్ Cont: 9030411877

పెద్దవారికి సేవచేయుటకు ఇంటిపని, వంట పనిచేయుటకు స్త్రీలు కావలెను. రూమ్+ భోజనం+ వసతి కల్పించబడును. జీతం 10-11 వేలు, Hyd. సంప్ర: 72860 26405, 94914 70610.

నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ: 8000-16500/- + బోనస్. 7799087387/ 9966310431



EENADU CLASSIFIEDS

JOBS

అర్జంటుగా కావలెను. సివిల్ కాంట్రాక్టర్స్, RCC కాంట్రాక్టర్స్, స్కిల్డ్ వాటర్ ప్రూఫర్స్, ప్లంబర్స్, పెయింటర్స్, Sr. ఎలక్ట్రీషియన్స్ Cont: మోడీ బిల్డర్స్- 7093280937.

హబ్సిగూడలోని ప్రముఖ రియల్ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ & ఏజెంట్స్ (M/F) కావలెను. జీతం+ కమీషన్. Ph: 9948683189

మియాపూర్, IDA బొల్లారంలోని ప్రముఖ ఫార్మాకంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం: 8500/- + ESI & PF, 8 గం॥ డ్యూటీ. ✆ 9666111048

తెలుగు మాట్లాడే కాల్‌సెంటర్‌కై టెలికాలర్స్, డెటాఎంట్రీ, ఎకౌంటెంట్, రిసెప్షనిస్టు, కలెక్షన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్, సూపర్‌వైజర్స్ కావ॥ జీతం:8-18K ✆ 8978885987

మీ ఇంటి వద్ద నుండి ఖాళీ సమయంలో పనిచేసుకుంటు ప్రతిరోజు అదనపు ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. పూర్తి వివరాలకు కొత్తపేట్ ✆ 7799234589/ 9700334680.

ఉద్యోగం లేని వారికి, ఉద్యోగం చూసుకోనేవారికి ఎగ్జాముల ప్రిపరేషన్, వృద్ధులకు ఉచిత భోజన వసతి, జీతం లేదు కారు డ్రైవర్ కావలెను. టైం: 10AM- 6PM ✆ 9391036704.

ప్లంబర్ / RO ప్యూరిఫైర్ టెక్నిషియన్, హెల్పర్లు ఉప్పల్ డిపో వద్ద ఉన్న మా కంపెని కొరకు కావలెను. సంప్రదించండి. ✆ 9505000208/ (10AM to 5PM)

మేడ్చెల్ నందు పనిచేయుటకు అనుభవంగల హెవివెహికల్ డ్రైవర్స్ కావలెను. జీ॥ 12K-13K, నాగోల్ కూకట్‌పల్లి ఏరియా వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 8885538859.

ప్రముఖ ప్రాణ జ్ఞాన సంస్థనందు పనిచేయుటకు లేడీ మేనేజర్లు, స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. హైదరాబాద్, Contact Cell: 94945 53030.

MEDPLUS మెడికల్ షాపులలో PHARMACISTగా పనిచేయుటకు B/D ఫార్మసి చదివిన 0-2 సం॥ మెడికల్ షాపులలో పనిచేసిన అనుభవం గల అభ్యర్థులు కావలెను సంప్ర. 9666662481/ 8498096535

ఆపరేటర్స్, ల్యాబ్‌బాయ్స్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. Q: 7th - డిగ్రీ. జీతం: 9,000 నుండి 16,000/- రూం, భోజన సౌకర్యము కలదు. Ph: 8465005382.

అమీర్‌పేట్/ SR నగర్ కాల్‌సెంటర్ కస్టమర్‌కేర్ TL, కంప్యూటర్ ఆప॥ M/F, P/F టైం, D/N షిఫ్ట్స్. మంచి జీతం 1st ఫ్లోర్ Opp: శీష్‌మహల్ థియేటర్. అమీర్‌పేట్ ✆ 8374203199/ 7093490185

ఖైరతాబాద్‌లో స్త్రీలకు మాత్రమే ఉన్న ఆయుర్వేద క్లీనిక్‌లో పనిచేయుటకు అనుభవం గల Female ఆయుర్వేద థెరపిస్టులు కావలెను. ఫ్రీ వసతి సౌకర్యం కలదు. ✆ 7396961695

కొండాపూర్‌లో ప్రముఖ కార్ షోరూంలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. హసిఫ్‌పేట్, మసీద్‌బండ, అయ్యప్ప సొసైటి, బోరబండ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. వ: 21-45 సం॥. 2 షిఫ్టులు. 7330688960.

మౌలాలిలోని ప్రముఖ ఆఫీస్‌లో పనిచేయడానికి ఫోటోషాప్‌లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్లు & డెలివరీ బాయ్స్ వెంటనే కావలెను. ✆ 9849998566/ 9849998726

సదాశివపేటలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన ఫిట్టర్లు & ఫోర్క్‌లిఫ్ట్ డ్రైవర్లు కావలెను. ✆ 9666578684

ఇంట్లోనే ఉంటూ ఆంధ్రా వంటలు వెజ్/ నాన్‌వెజ్ బాగా రుచిగా చేయుటకు మంచి అనుభవం కలిగిన "వంట మనిషి" కావలెను. ✆ 9848193191/ 9246542399.

5&3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్‌బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్: 600- 1200/-, బాయ్స్: 400-800 P/F టైం, రూం+మీల్స్. ✆ 9704834518/ 8096038057

మాదాపూర్‌లో గల బ్రాండెడ్ Cloth (ఫాబ్రిక్) షోరూంలో అనుభవం గల సేల్స్‌మెన్ లేదా సేల్స్‌గర్ల్స్ కావలెను. మంచిజీతము+ ఇతర ఇన్సెంటివ్స్ కలవు. Ph: 8790100446

వంటమనిషి కావలెను. కూకట్‌పల్లి నిజాంపేటలోని ప్రముఖ కాలేజి నందు పనిచేయుటకు జీతం: 9-12 వేలు. ✆ 9100094699

కొండాపూర్‌లోని హోటల్‌కు వెజ్ వంట మాస్టర్లు, టిఫన్ మాస్టర్లు, దోశ మాస్టర్లు, కూరగాయల కటింగ్ మాస్టర్లు కావలెను. జీతం + వసతి + భోజనం ✆ 9666934949/ 7661828282.

షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమములో పనిచేయుటకు లేడి ఆఫీస్ అసిస్టెంట్స్, లేడి వంటమనుషులు, లేడి కేర్‌టేకర్స్, నర్సులు, ఆయాలు, భార్యభర్తలు కావలెను. ✆ 9246585901 / 9391036931

FMCG ఫుడ్స్‌ప్రొడక్ట్స్ మార్కెటింగ్ సేల్స్‌లో 2 సం॥ అనుభవం ఉన్న స్త్రీ/పు అవకాశం కమీషన్/ సాలరీ. మీ ॥వివరాలు SMS 9494949937

మునగనూర్ గ్రా॥ హయత్‌నగర్ (మం॥)లోని బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, సెక్యూరిటీగార్డ్ & స్వీపర్స్ కావలెను. ✆ 9866635111/ 9948664777

MARKETING / SALES

MBA Freshers: Wanted MBA/ BBA (Marketing Freshers) Sal: 10K-15K. 2nd year MBA's for Part time. careers@bitetresearch.com, L.B.Nagar. 8309922724, 8309923773.

Jayalakshmi Motors. SML ISUZU Authorised Dealer Wanted Minimum 3 years Exp. "Marketing Executives" @ Hyderabad, Ranga Reddy & Medak Districts. Q: Any Degree & Above. ✆ 040-64586969, Send Your Resume to E-Mail: info@jayalakshmimotors.com

Wanted Marketing Executive. Minimum 2 Yrs Experience. 2 Wheeler Is Compulsory. Salary: Best In Industry. Location : Punjagutta.Contact : 040-42018181, 9948435839

శివం ప్రాజెక్ట్ ప్రై లిమిటెడ్ నందు కమీషన్‌పై పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, టీంలీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి: 10 AM to 6 PM, 040-23815688/ 23815677.

FACULTY / TEACHERS

Wanted Experienced/ Trained Candidates to Teach 6th to 10th English, Biology & Hindi Subjects, Wanted Experienced Primary Teachers Also, Contact: Sri Sai Ram High School, Main Road, V.V.Nagar, Borabanda. ✆ 040- 65354338/ 7337385622

Wanted Trained Teachers To Teach V. VII, Hindi. English III, V. Contact; RahmathNagarhigh School. Yousufguda ✆ 9160445600/ 9036405766

Wanted Experienced Principals, Teachers And PRO's.To Teach English Medium For Classes K.G TO X. Contact: 7989493445, 8309473814.

Wanted Lady Teachers for I-V Maths English & Science Sri Saraswathi H/S Rd-11 Banjarahills 9959061406, 64575555.

SSGM, Highschool, Govindwadi, Chelapura, Near City College Rd. Require Well Trained/ Exp. Teachers (F) for I to VII All Sub., Computers, P.E.T. Cont with Resume. ✆ 9989297152, 24513575.

DRIVERS

Wanted Drivers 9AM To 7PM and Office Boys 9:30 to 6:30 Near By Begumpet Area ✆ 8247258845/ 27760381/ 27760387.

డ్రైవర్‌కమ్ ఓనర్‌గా మహీంద్ర వెరిటో క్యాబ్‌ను అతి తక్కువ డౌన్ పేమెంటుతో కేవలం 20 నెలల్లో స్వంతం చేసుకునే అవకాశం. షరతులు వర్తిస్తాయి ✆ 40520197/ 7675909909

DCM, BOLERO వెహికల్స్ నడుపుటకు బ్యాడ్జి నెం., హెవిలైసెన్స్ గల డ్రైవర్స్ కావలెను. SSB గ్యాన్వలైజింగ్, రోడ్‌నెం. 5, నాచారం. ✆ 7032999117

స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజి, నాదర్‌గుల్ అశోక్ లేల్యాండ్, స్వరాజ్‌మజ్దా బస్సులు నడుపుటకు హెవిలైసెన్సు, బ్యాడ్జినంబర్ గల డ్రైవర్లు కావలెను. IDPL, మెహిదీపట్నం, ECIL, రామంతాపూర్, JBS ప్రాంతముల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును, భోజనం, PF, ESI, సదుపాయములు కలవు Ph: 9392119522/ 9966631090

కారు డ్రైవర్ కావలెను. ఇంటి కోసం కోకాపేట్, నార్సింగి, లంగర్‌హౌస్, Area లో 5Years Exp. జీతం: 13K to 14K. Ph: 9030266644/ 9030266688

MEDICAL

Happy Hospital @ Madinaguda Req. Neonatalogists, Pediatricians, Administrators, HR, Marketing Executives Lab Technicians, & Drivers ✆ 9347333386 / 9885230646

FMS డెంటల్ హాస్పిటల్ యొక్క బ్రాంచెస్ నందు పనిచేయుటకు డెంటల్ అసిస్టెంట్స్ కావలెను. అర్హత: 10th పాస్. సంప్ర: 8885060770.

SECURITY GUARDS

అర్జంట్‌గా సెక్యూరిటీగార్డ్స్ స్త్రీలు/పురుషులు కావలెను. హఫీజ్‌పేట్‌లో పనిచేయుటకు మంచిజీతం 20-45 సం॥లోపు 12 గం॥ 69996992/ 7675980499/ 7675980498.

అ॥గా సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ఏరియా: రవింద్రభారతి, L.B స్టేడియం, బషీర్‌బాగ్ @ Hyd, Sec జీ॥ మంత్లి 10th లోపు ఇవ్వబడును. ఒరిజినల్స్‌తో ✆ 9703200789.

ISO సర్టిఫైడ్ కంపెనీలో పనిచేయుటకు ఆపరేషన్ మేనేజర్స్, ఫీల్డ్‌ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీగార్డ్స్, లేడీగార్డ్స్ కావలెను. జీతం: 13,500 - 25,000 సంప్రదించండి. Action Group of Companies ✆ 7702615588, 9346120138

TOURS & TRAVELS

శ్రీవిఘ్నేశ్వర టూర్స్: అష్టగణపతులు 17/1, తమిళనాడు 25/1, గుజరాత్ Feb:17, కాశీ 5/3, కర్ణాటక 5/4, నేపాల్ 26/4, చార్‌ధామ్ మే ✆ 9059125230/ 9030123243

గోవా, కర్ణాటక టూర్: గోకర్ణ, శృంగేరి, ధర్మస్థలి, కుక్కి, ముకాంబికా, బేలూరు, ఉడిపి, హంపి, మైసూరు, బెంగుళూరు, త్రిశక్తి పీఠాలతో 20 క్షే॥ జనవరి 19న. లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

మహారాష్ట్ర జ్యోతిర్లింగాల యాత్ర శిరిడి, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృష్ణేశ్వర్, ఔండానాగనాథ్, పర్లీవైద్యనాథ్ + 21 క్షేత్రాలు 8 రో॥ జనవరి 30న. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

19/2 పూరీ, బైద్యనాథ్, కామాఖ్యా, గంగాసాగర్ యాత్ర. 15 రో॥, 18 క్షే॥. 30/4 నేపాల్, ముక్తినాథ్, అయోధ్య, నైమిషరణ్య యాత్ర. 14 రో॥, 12 క్షే॥ 17/5 చార్‌ధామ్ యాత్ర. శాస్త్రీ Ph: 7382006226.

కర్నాటక టూర్ మైసూర్, శృంగేరి, కుక్కి, శ్రీరంగం, 8 రో॥ 6800/- 27-1, వ॥ భో ★ కాశి మినిటూర్, కాశి, ప్రయాగ, సీతామడి 3300/- వ॥భో॥ 31-1 & 22-2 సత్యసాయిటూరిజం 9618933189.

మహాశివరాత్రికి రామేశ్వరం యాత్ర, అరుణాచలగిరి ప్రదక్షణ, త్రివేంద్రం, మధురై, కన్యాకుమారి, తంజావూరు + 30 క్షేత్రాలు, 10 రో॥, ఫిబ్రవరి 7న లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

సాయిటూర్స్: TN: రామేశ్వరం, కన్యాకుమారి, మదురై, శ్రీరంగం Jan-19, రూ॥7200/- ★ GT: సోమనాథ్, నాగనాథ్, 3 ద్వారకలు, ఉజ్జయిని, ఓంకారేశ్వర్ 13,400/- Feb-5. 9848664831

24 మార్చి, సోమనాధ్, ఉజ్జయిని 13రో॥ 26,000/- ★ Feb రాజస్థాన్‌యాత్ర 13రో॥ 24,500/- ★ 23 Jan గౌహతి, కామాఖ్య, గంగాసాగర్, కలకత్తా, షిల్లాంగ్ 12రో॥ 27,000/- @ రామకృష్ణ 9640683549 భవానిటూర్స్.

శ్రీశృంగేరి శంకర ట్రావెల్స్ కర్ణాటక 5రో॥ ప్రతినెల 8వ, 22వ తేదిలలో శృంగేరి, హర్నాడు ధర్మస్థలి, కుక్కిసుబ్రహ్మణ్యం, మంగళూరు ఉడిపి, మూకాంబిక, మురుడేశ్వర్ ఇడుగుంజి గణపతి, గోకర్ణం, AC బస్సు, 6000/- నాన్ AC రూమ్స్‌తో ✆ 9963234879.

సాయిటూర్స్: MH షిరిడీ, భీమశంకర్, అష్టగణపతులు, కోలాపూర్ రూ॥ 9900/-, Jan-11, Feb-16 ★ KL గురువాయర్. కొచ్చిన్, త్రివేంద్రం, మున్నర్ రూ॥ 8500/-, Feb-26. భో+వ ★ KA Mar-6. ✆ 9848664831

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఘనంగా సావిత్రిబాయి ఫూలే జయంత్యుత్సవాలు

మహిళా బిల్లును పట్టించుకోకపోవడం అన్యాయం



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నేతలు

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: పార్లమెంట్‌లో అనేక చట్టాలు రూపొందిస్తున్నప్పటికీ మహిళా బిల్లు గురించి రాజకీయ పార్టీలు పట్టించుకోకపోవడం అన్యాయమని పలు బీసీ సంఘాల ప్రతినిధులు మండిపడ్డారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టి బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వాలని డిమాండ్ చేశాయి. బీసీ సంఘాలు, బీసీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో సావిత్రిబాయి పూలే జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. బీసీ మహిళా సంఘాల నేతలు ఎం.నవీన, వన్నాడి రమ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎన్.భూపేశ్ సాగర్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నందగోపాల్, బీసీ కళా మండలి రాష్ట్ర కన్వీనర్ సిర్సవాడ రామలింగం, బీసీ మేధావుల ఫోరం కన్వీనర్ పెరిక సురేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. మహిళల విద్యా హక్కు కోసం పోరాడిన వీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె మహిళా లోకానికి ఆదర్శనీయురాలన్నారు. పలు సంఘాల నేతలు ముత్యాల హరికిషన్, గంగనబోయిన రాంబాబు, పద్మావతి, రాధిక పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి జయంతి ...


సదస్సులో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

నారాయణగూడ, న్యూస్‌టుడే: తొలి మహిళా గురువు సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) హైదరాబాద్ కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నారాయణగూడలోని జాహ్నవి మహిళా కళాశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ.. పురుషాధిక్య సమాజంలో కట్టుబాట్లు, సంప్రదాయాల పేరిట స్త్రీలపై తీవ్రమైన వివక్షత కనబరిచే రోజుల్లోనే జ్యోతిరావు పూలే సావిత్రిబాయి చేత అక్షరాలను దిద్దించారన్నారు. జాహ్నవి విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ ఎక్కలదేవి లక్ష్మీ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంస్థల ఛైర్మన్ ఎక్కలదేవి పరమేశ్వర్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎం.డి.జావేద్, అధ్యక్షులు అశోక్‌రెడ్డి, అంజి, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయకుమార, ఐద్వా నాయకులు శారద, కళాశాల ప్రిన్సిపల్ శాంతి, నిమిషకవి రవి పాల్గొన్నారు

మహిళలు సామాజిక బాధ్యత చేపట్టాలి


మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

హిమాయత్‌నగర్: కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించే మహిళలు, సామాజికంగా తమ వంతు బాధ్యతలు చేపట్టాలని సామాజిక న్యాయం ఐకాస ఛైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ సూచించారు. హిమాయత్‌నగర్‌లోని బీసీ సాధికారత భవనంలో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని సాధికారత సంస్థ, సామాజిక న్యాయం ఐకాస వేర్వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాట్లాడారు. జ్యోతీరావు పూలే, సావిత్రీబాయి పూలేలు సమాజ ఉద్ధరణకు పాటుపడ్డారని తెలిపారు. బీసీ సాధికారత సంస్థ ప్రధాన కార్యదర్శి జయప్రసాద్, ప్రొ.తిరుమలి, ప్రొ.మురళీమనోహర్, ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి శంకర్ ముదిరాజ్, అల్లాడి గీతారాణి, మంజూల, దేవయ్య, సాంబశివగౌడ్ పాల్గొన్నారు.

ఫూలే-అంబేడ్కర్ చూపిన బాటలో పయనించాలి


రథాన్ని ప్రారంభిస్తున్న వీహెచ్, మల్లు రవి, చాడ వెంకటరెడ్డి

కవాడిగూడ: ఫూలే-అంబేడ్కర్ చూపిన బాటలో పయనించినపుడే అణగారిన వర్గాలు అభివృద్ధి చెందుతాయని పలువురు వక్తలు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి ఫూలే- అంబేడ్కర్ జాతర ప్రచార రథం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంటగలిసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో భాజపా, రాష్ట్రంలో తెరాస అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అణగారిన వర్గాలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ ధర్నాచౌక్ ఎత్తివేసి తెలంగాణలో ప్రజలు తమ బాధలు తెలియజేసుకునేందుకు వీలులేకుండా చేశారని అన్నారు. ఫూలే జీవితం తెలుసుకొని మెలగాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో పాలన సాగుతోందని విమర్శించారు. సీఎం కేసీఆర్ కులాల మధ్య చిచ్చులు పెడుతున్నారని ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో భాజపా ప్రభుత్వం, రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం గద్దెదిగినప్పుడే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందన్నారు. ఫూలే, అంబేడ్కర్ తదితర మహానుభావులు సాగించిన ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రజాగాయకుడు గద్దర్ మాట్లాడుతూ గ్రామాలకు నిధులు, విధులు, అధికారాలు ఇవ్వాలన్నారు. అణగారిన వర్గాల ప్రజలు చైతన్యవంతులు కావాలని సూచించారు. పని మనది, పనిముట్లు మనవి, రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చేది మనమేనని స్పష్టం చేశారు. దళితసేన వ్యవస్థాపకులు జేబీరాజు, సామాజిక వేత్త ఊ.సాంబశివరావు, ప్రొ.ప్రభంజన్ పాల్గొన్నారు.

బచ్‌పన్ పాఠశాల మూసివేత

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: గత ఏడాది బాలల దినోత్సవం (నవంబరు 14న) రోజున పాఠశాల యాజమాన్యం, సిబ్బంది నిర్లక్ష్యంతో సంపులో పడి మృతిచెందిన శివరచిత్ (3) మృతికి కారణమైన మల్కాజిగిరి శివపురిలోని బచ్‌పన్ ప్లేస్కూలు మూసివేశారు. బాలుడి మృతిచెందిన రోజు నుంచి ఈ స్కూలు మూతబడే ఉంది. శివరచిత్ మృతిపై పెద్దఎత్తున నిరసనలు రావటంతో అందుకు బాధ్యులైన ముగ్గురు సిబ్బందిని అప్పట్లో అరెస్టు చేశారు. పాఠశాల ఆవరణలో రికార్డయిన సీసీటీవీ ఫుటేజీలు కూడా మాయమవ్వడంతో బాలుడి తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై విద్యాశాఖ పూర్తిస్థాయి విచారణ చేసి నివేదికలను డీఈఓకు అందజేసింది. పాఠశాలను మూసివేసేందుకు, కిరాయి భవనాన్ని ఖాళీ చేసేందుకు అనుమతించాలని కోరుతూ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖాధికారికి యాజమాన్యం దరఖాస్తు చేసుకోగా డీఈఓ అనుమతించారు. త్వరలోనే పాఠశాల రికార్డులను స్వాధీనం చేసుకుంటామన్నారు. పాఠశాలలోని 170 మంది పిల్లలను మరో స్కూలులో చేర్పారన్నారు.



సాహసి.. పర్యావరణ హితైషి..

- ప్రకృతిపై మమకారంతో సాహసయాత్రలు
- అంటార్కిటికా యాత్రకు ఎంపికైన హైదరాబాద్ యువతి

ఈనాడు, హైదరాబాద్

కొండలెక్కడం.. ప్రకృతి అందాలను కెమెరాలో బంధించడం... బైక్‌పై దూసుకెళ్లడం అంటే ఆ యువతికి చెప్పలేనంత హుషారు.. పేదపిల్లలతో అక్షరాలు దిద్దించడం.. పర్యావరణహిత కార్యక్రమాల్లో మమేకం కావడం మహాఇష్టం.. గడ్డకట్టించే చలిలో మంచు ఖండంపై ప్రయాణానికి సిద్ధమైన ఆ సాహసి పేరు.. ప్రత్యూష పరకాల. రేడియో జాకీగా పనిచేస్తున్న ఈ యువతి పర్యావరణంపై పరిశోధన చేసే అంటార్కిటికా యాత్రకు ఎంపికయ్యారు. వచ్చే ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఈ యాత్ర ఉంటుంది. ఈ సమయంలో రెండుమూడ్రోజుల నడక అంటేనే.. అమ్మో అనుకొంటాం.. ఏకంగా మంచుఖండంపై కాలు మోపాలని ఉవ్విళ్లూరుతున్నారు. చుట్టూ ఉన్న ప్రపంచం కలకాలం ఇలా ఉండేందుకు.. ప్రకృతిని పరిరక్షించటమే పరిష్కారమనే నినాదాన్ని వినిపించేందుకు ఈ యాత్రకు సిద్ధమైనట్లు తెలిపారు.

ఎందుకీ ప్రయాణం..

భూమికి రక్షణగా నిలిచే ఓజోన్‌పొరను కాపాడుకోవాలనే సంకల్పం,అంటార్కిటికా ఖండం సురక్షితంగా ఉండాలనే ఆశయంతో.. సౌత్‌పోల్-నార్త్‌పోల్ మధ్య కాలినడకన ప్రయాణించిన పర్యావరణవేత్త సర్ రాబర్ట్‌స్వాన్ బృందంతో కలిసి పనిచేసే అవకాశం సంపాదించారు. అకాల వర్షాలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు పర్యావరణ సమతుల్యం దెబ్బతినటమే కారణమనేది ఆమె అభిప్రాయం. ఇటువంటి సమయంలో 'రాబర్ట్‌స్వాన్ 2041 అంటార్కిటికా సాహసయాత్ర'లో పాల్గొనే పరీక్షలో విజయం సాధించారు.



ప్రత్యూష

అంతతేలికేం కాదు..


అంటార్కిటికా యాత్ర అంటే మైనస్ 100 డిగ్రీల వాతావరణంలో వేలమైళ్లు సాగే ప్రయాణం. శారీరకంగా, మానసికంగా తట్టుకోగల దృఢత్వం సంపాదించినా.. ఆర్థిక ఇబ్బందులు ప్రత్యూషను వెక్కిరిస్తున్నాయి. స్నేహితులు, బంధువుల తోడ్పాటుతో కొంత డబ్బు సమకూర్చుకొన్నారు. ప్రభుత్వం సహకరిస్తే లక్ష్యం నెరవేరుతుందని ఆశగా ఎదురుచూస్తున్నారు. పర్యావరణంపై ఇష్టమే ఈ అవకాశం రావటానికి కారణమంటున్నారు. తన ఆశయానికి సహకరించేవారు ఫేస్‌బుక్ ద్వారా సంప్రదించవచ్చని వివరించారు.

Prathyusha Parakala - International Antarctica Expedition 2018.

ఎవరీ అమ్మాయి..

హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన ప్రత్యూష ఇంటర్ వరకు ఇక్కడే చదివారు. తమిళనాడులో ఇంజినీరింగ్ విద్య పూర్తిచేశారు. ప్రముఖ సంస్థలో ఐటీ కొలువు వరించినా వద్దనుకున్నారు. ఇండియా ఫెలోషిప్‌తో పుణెలోని ప్రభుత్వ పాఠశాలలో రెండేళ్లు బోధన కొనసాగించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఇల్లు బాగుంటుంది. ప్రకృతి వికసించినప్పుడే మానవ మనుగడ నిరాటంకంగా సాగుతుంది. ఈ నేపథ్యంతోనే పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందించాలనుకున్నారు. అందుకు సాహస యాత్రలను ఓ మార్గంగా ఎంచుకొన్నారు. ప్రకృతి అందాలను ఫొటోలు తీస్తూ వాటిని చూపి ఇతరులకు అవగాహన కల్పిస్తున్నారు. బైక్‌రైడింగ్ క్లబ్‌లో సభ్యత్వంతో దేశమంతా చుట్టొచ్చారు. వెళ్లిన ప్రతిచోటా మొక్కలు.. పచ్చదనం.. పర్యావరణం అంశాలను వివరించే వారు. 2011 డిసెంబరులో గడ్డకట్టిన లడఖ్ సరస్సుపై నడిచి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసుకున్నారు.

సాంకేతిక వారధి



కమిషరేట్‌లోని సోషల్ మీడియా విభాగం



- అనుసంధానకర్తగా సామాజిక మాధ్యమాలు
- బాధితులకు చేరువవుతూ సేవలు

ఈనాడు, హైదరాబాద్

'వనజ పని చేసే కార్యాలయంలోనే రాజు పని చేస్తుంటాడు. అతడికి పెళ్లయి పిల్లలున్నా.. వివాహిత అయిన వనజపై కన్నేశాడు. తరచూ ఏదో వంకతో మాట్లాడేందుకు ప్రయత్నించేవాడు. విధులు ముగించుకుని వెళ్లే సమయంలో ప్రయాణ ప్రాంగణం వద్దా వెకిలిచేష్టలకు పాల్పడేవాడు. ఆమె హెచ్చరిస్తున్నా పట్టించుకోకుండా వేధింపులు అధికం చేశాడు. భర్తతో చెబితే ఎలా స్పందిస్తాడోనని వనజ తీవ్రంగా భయపడింది. చివరకు ఓ స్నేహితురాలి సలహాతో వాట్సప్‌లో షీ బృందానికి ఫిర్యాదు చేసింది. నమ్మశక్యం కాని రీతిలో స్పందన రావడంతో ఆశ్చర్యపోవడం ఆమె వంతయింది. కేవలం ఒక్క సందేశంతో... పోలీసులు ఆమె పని చేస్తున్న కార్యాలయానికే వచ్చి మూడో కంటికి తెలియకుండా వివరాలు సేకరించారు. బస్టాండ్‌లో రెండు రోజులపాటు మకాం వేసి రాజు వెకిలిచేష్టల్ని రహస్య కెమెరాతో చిత్రీకరించి కటకటాల వెనక్కి పంపారు. కేవలం సామాజిక మాధ్యమాల సహకారంతో ఠాణా మెట్లెక్కకుండానే వనజ తన సమస్య పరిష్కరించుకోగలిగింది. అన్ని కేసుల్లో ఇలా సాధ్యమవుతుందని చెప్పలేం కానీ.. సోషల్ మీడియా బాధితులకు, పోలీసులకు మధ్య వారధిగా పనిచేస్తున్నదనేందుకు మాత్రం ఇదో చక్కని ఉదాహరణ.


వినియోగం పెరిగింది...

ఒకప్పుడు ఏదైనా ఘటన జరిగినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలంటే తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సి వచ్చేది. వెళ్లి లిఖితపూర్వక ఫిర్యాదు ఇస్తే తప్ప పోలీసులు రంగంలోకి దిగేవారు కాదు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా రాజధాని పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్ని ఇందుకు వినియోగించుకొంటున్నారు. బాధితులూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవడం విశేషం. మునుపటితో పోల్చితే గతేడాది వీటిని ఉపయోగించుకున్న వారి సంఖ్య మరింత పెరగడమే ఇందుకు నిదర్శనం. మరోవైపు క్షేత్రస్థాయిలో పోలీసులు ఏవైనా తప్పిదాలకు పాల్పడినా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు.. ప్రజలు వీటిని సాధనంగా మార్చుకోవడంతో మెరుగైన పోలీసింగ్‌కు అవకాశం ఏర్పడుతోందనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

మహిళలకు వరంగా...

సామాజిక మాధ్యమాల వల్ల బాధితులు ఉన్న చోట నుంచే పోలీసులకు ఫిర్యాదు చేసే వీలు కలుగుతోంది. ముఖ్యంగా మహిళలకు ఈ సదుపాయం వరంగా మారింది. పని స్థలాల్లో ఎదురయ్యే లైంగిక వేధింపుల గురించి కుటుంబ సభ్యులతో చెప్పుకోలేని వారు వీటిని విరివిగా వినియోగిస్తున్నారు. షీ బృందాలూ ఈ ఫిర్యాదులను నమోదు చేసుకొని సత్వరం స్పందిస్తూ వారికి ఊరట కలిగిస్తున్నారు. బాధితురాళ్లు చేసే ఫిర్యాదుల విషయంలో గోప్యత పాటిస్తుండటం ద్వారా పోలీసులు వారి నమ్మకాన్ని చూరగొంటున్నారు. చాలా సందర్భాల్లో వేధింపులు బయటికి చెప్పుకోలేనివి కావడంతో ... వారికి షీ బృందాలు ఆపద్బాంధవుల్లా మారుతున్నాయి. వాట్సప్ లేదా ఫేస్‌బుక్ పేజీకి ఫిర్యాదు చేస్తే ...తక్షణమే స్పందన కనిపిస్తోంది. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు.. ఇలా వచ్చే ఫిర్యాదుల్ని, సమాచారాన్ని క్రోడీకరించేందుకు మూడు కమిషనరేట్ల పరిధిలో ప్రత్యేక కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. సైబరాబాద్‌లో అప్పటి కమిషనర్ సీవీ ఆనంద్ హయాంలో 'సామాజిక మాధ్యమ నిర్వహణ కేంద్రం(ఎస్ఎంఎంసీ)' ఏర్పాటైంది. ఆ కేంద్ర సిబ్బంది వచ్చే ఫిర్యాదుల్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ సంబంధిత ఠాణాల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ కేసుల ఛేదనకు సహాయకారిగా పనిచేస్తున్నారు.

'హాక్ ఐ' మంచి ఆదరణ



హైదరాబాద్ కమిషనరేట్ పోలీసులు అందుబాటులోకి తెచ్చిన సాంకేతిక పరిజ్ఞానం 'హాక్ ఐ' బాధితులకు ఎంతో ఉపయుక్తంగా ఉంది. తర్వాత ఈ అప్లికేషన్ను సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనూ అందుబాటులోకి తెచ్చారు. ఈ యాప్‌ను స్మార్ట్, ఆండ్రాయిడ్ చరవాణుల్లో నిక్షిప్తం చేసుకునే వినియోగదారుల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే ఇప్పటివరకు దీనిని వినియోగిస్తున్న వారి సంఖ్య 6,56,786 కావడం గమనార్హం. గత ఏడాది 25,701 ఫిర్యాదులు రాగా.. 23,651 ఫిర్యాదులను పోలీసులు ఛేదించగలిగారు.

ఫిర్యాదు చేయాలంటే...

సామాజిక మాధ్యమం	హైదరాబాద్	సైబరాబాద్	రాచకొండ
వాట్సప్	9490616555	9490617444	9490617111
ఫేస్‌బుక్	hyderabad police	cyberabad police	rachakonda police
ట్విట్టర్	hydcitypolice	cyberabad police	rachakondacop
హాక్‌ఐ	hawk eye-telangana police	hawk eye-telangana police	hawk eye-telangana police

హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో 2017లో వచ్చిన ఫిర్యాదులు

కమిషనరేట్	వాట్సప్	ఫేస్‌బుక్/ట్విట్టర్	షీబృందాలకు
హైదరాబాద్	3,244	2,681	336
సైబరాబాద్	2,584	980	870



రోడ్లపై దృశ్యాలను చూస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది

సిటీ పోలీస్‌కు కొత్త అస్త్రాలు...

- అందుబాటులోకి వచ్చిన సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ
- ఇక సాఫీ ప్రయాణానికి మార్గం సుగమం
- టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్‌తో నేరగాళ్ల కదలికలపై నిరంతర నిఘా

ఈనాడు, హైదరాబాద్

అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రజలకు అత్యాధునిక సేవలు అందిస్తున్న పోలీసులు .. వాటిని మరింత మెరుగుపర్చుకొనేందుకు రెండు సరికొత్త అస్త్రాలను తన అమ్ములపొదిలో చేర్చుకున్నారు. నేరనియంత్రణ, రద్దీ మార్గాల్లో ట్రాఫిక్ సజావుగా వెళ్లేలా చూసేందుకు బుధవారం నుంచి కొత్త విభాగాలు అందుబాటులోకి వచ్చాయి. నేరనియంత్రణ వల్ల ప్రజలకు పరోక్షంగా.. . ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో ప్రత్యక్షంగా ఈ సేవలు అందనున్నాయి.

పసుపు రంగు కారు... మరి నల్లబైక్ వెళ్తుందే...?

నేరస్థులు తప్పుడు నంబరు ప్లేట్లతో వాహనాలపై వెళ్తున్నప్పుడు గుర్తించేందుకు ఎ.ఎన్.పి.ఆర్ (ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రీడింగ్)సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తారు. వీటిని ఎంపిక చేసిన ప్రాంతాల్లోని కెమెరాకు అనుసంధానిస్తారు. తప్పుడు నంబరుంటే వెంటనే కమాండ్ కంట్రోల్ రూంకు సమాచారం ఇస్తుంది. ఒక కారుకు (పసుపురంగు) టీఎస్ 09 ఈఏ 9999 నంబరును రవాణా శాఖ కేటాయిస్తే... ఇదే నంబరుతో బైక్ వెళ్తుంటే వెంటనే గుర్తిస్తుంది. పసుపు కారు నంబరుతో నల్ల బైక్ వెళ్తుంది... ఫలానా కూడలి వద్ద ఆగే అవకాశం ఉంది అంటూ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం పంపుతుంది. వెంటనే పోలీసులు స్పందించి అన్ని ప్రాంతాలకు వైర్‌లెస్ సెట్ల ద్వారా ఆ వివరాలు అందించి ..వాహనాన్ని స్వాధీనం చేసుకొని.. చోదకులను అదుపులోకి తీసుకోనున్నారు.

సులభమైన పార్కింగ్...

ఈ అత్యాధునిక ట్రాఫిక్ వ్యవస్థలో 'స్మార్ట్ పార్కింగ్' సౌలభ్యం ఉంది. ఎస్సార్‌నగర్, మైత్రీవనం, అమీర్‌పేట, పంజాగుట్ట వంటి రద్దీ ప్రాంతాలే కాకుండా... సాయంత్రం వేళల్లో కిటకిటలాడే సికింద్రాబాద్, ఆబిడ్స్, కోఠి ప్రాంతాల్లో కొన్నిచోట్ల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను అందుబాటులో ఉంచుతారు. అక్కడ నిర్ణీత రుసుం చెల్లించి వాహనాలను నిలుపుకొనే వీలుంటుంది. నగరానికి వచ్చిన కొత్తవారికి, పర్యాటకులకు ఎక్కడ వాహనాలను పార్కింగ్ చేయాలో తెలియదు. కొన్నిచోట్ల నో-పార్కింగ్ బోర్డులు లేకపోయినా అక్కడ వాహనాలు ఉంచకూడదన్న నిబంధన ఉంటాయి. ఇలాంటి వారి కోసం జియో ఫెన్సింగ్ పరిజ్ఞానంతో కూడిన మరో ఉపకరణం ద్వారా ఫలానా చోటు నో-పార్కింగ్ జోన్ అంటూ హెచ్చరికలు, బోర్డులను ఉంచుతారు. ఒకవేళ వీటిని ఎవరైనా తొలగించినా.. ఆయా ప్రాంతాల్లో వాహనాలను నిలిపితే భూగర్భంలో ఉన్న సెన్సర్ వెంటనే హెచ్చరిస్తుంది.



సమగ్ర ట్రాఫిక్ చిత్రం..

పెరుగుతున్న వాహనాలు... కిక్కిరిసిపోతున్న కూడళ్లు... అభివృద్ధి పనుల పేరుతో రహదారులపై తవ్వకాలు... దీంతో సవ్యంగా సాగని ప్రయాణం.. ఈ పరిస్థితిని మార్చేందుకు హైదరాబాద్ పోలీసులు సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ (ఐటీఎంఎస్) పేరుతో కొత్త వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. సాఫీ ప్రయాణం కోసం లండన్, టోక్యో, డల్లాస్ నగరాల్లో అనుసరిస్తున్న విధానాలు, మనదేశంలోని మెట్రోనగరాల్లో కొత్తగా అమలు చేస్తున్న సాంకేతిక పరిజ్ఞాన వివరాలను సేకరించి .. హైదరాబాద్ అవసరాలకు అనుగుణంగా ఐటీఎంఎస్ పనిచేస్తుంది. కొత్త ట్రాఫిక్ వ్యవస్థలో సంఘటనల ఆధారంగా ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్‌లేని ప్రాంతాల్లో కెమెరాల ద్వారా చలానా విధింపు, తప్పుడు నంబర్లతో వెళ్లే వాహనాల గుర్తింపు వంటివాటితో సహా ఎనిమిది అంశాలున్నాయి. వీటిలో ముఖ్యమైనవి. . నగరంలో అనుకోకుండా జరిగే సంఘటనల ఆధారంగా ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించడం, జియో ఫెన్సింగ్ విధానం ద్వారా పార్కింగ్ లేని ప్రాంతాల్లో వాహనాలను ఉంచిన వారిపై కెమెరాల ద్వారా చలానాలు విధించడం. తప్పుడు నంబర్లతో వెళ్లే వాహనాలను గుర్తించడం వంటివి ఉన్నాయి.



నేరాలు... ఘోరాల విశ్లేషణ...

మారువేషాల గుర్తింపు

దొంగతనాలు, హత్యలు, దోపిడీలు, గొలుసు చోరీలు, అంతర్రాష్ట్ర ముఠాల ఆగడాలు, నైజీరియన్ల మాదక ద్రవ్యాల వ్యాపారాలు, చిన్నారుల అపహరణల వంటివి హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో నమోదవుతున్నాయి. ఆయా నేరాలు జరిగిన వెంటనే పోలీసులు స్పందించి చర్యలు చేపట్టేందుకు వీలుగా ... టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్ పోలీసులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇస్తోంది. నిందితులకు సంబంధించిన అదనపు వివరాలను ఈ కేంద్రం సమకూరుస్తుంది. ఇక అపహరణలు, గొలుసు దొంగతనాల కేసుల్లో సమీపంలోని సీసీ కెమెరాల్లో దృశ్యాలను సేకరించి విశ్లేషిస్తుంది. కరడుగట్టిన నేరగాళ్లు, అంతర్రాష్ట్ర ముఠాల సభ్యులు మారువేషాల్లో నగరంలోకి వచ్చినా... వెంటనే గుర్తించేందుకు వీలుగా 'ఫేషియల్ రికగ్నిషన్' సాఫ్ట్‌వేర్ ఈ ఫ్యూజన్ కేంద్రంలో ఉంది. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, లాడ్జిలు ఇలా మారువేషాలతో నేరగాళ్లు ఎక్కడ సంచరించినా సరే... ఈ సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానమైన సీసీ కెమెరాల ద్వారా దొరికిపోనున్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా కొన్నిచోట్ల ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తిరుపతిలో నేరాలకు పాల్పడిన ఓ ఘరానా నేరస్థుడు అక్కడి పోలీసులకు చిక్కకుండా.. మారువేషంతో హైదరాబాద్ వచ్చాడు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో వెళ్తుండగా... సీసీ కెమెరాలు అతడిని గుర్తించాయి. వెంటనే పోలీసులు స్పందించి అదుపులోకి తీసుకుని తిరుపతి పోలీసులకు అప్పగించారు.



అమ్మానాన్నా... పారాహుషార్!

- చిన్నారులపై జీవనశైలి వ్యాధుల పంజా
- పెరుగుతున్న దృష్టి లోపం
- తాజా అధ్యయనంలో విస్తుగొలిపే వాస్తవాలు

ఈనాడు, హైదరాబాద్

రోజూ తినేందుకు పిల్లలకు మీరు ఏమి పెడుతున్నారో...బడుల్లో వారు ఏమి తింటున్నారో. ..ఒకసారి పరిశీలించుకోవడం ఎంతో అవసరం... ఎందుకంటే తినే ఆహారం వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు అధ్యయనాలు తేటతెల్లం చేస్తున్నాయి. నగరంలోని చిన్నారులపై ఇటీవల జీవనశైలి వ్యాధులు దాడులు చేస్తున్నట్లు వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా ఊబకాయం, అధిక బరువు సమస్యలు చిన్నారుల్లో అధికంగా తలెత్తుతున్నాయి. అదే సమయంలో 30 శాతం మంది పౌష్టికాహారానికి దూరంగా ఉంటున్నారు. తాజాగా నగరంలోని 36 ప్రైవేటు పాఠశాలల్లోని వివిధ వయసులు, ఆదాయ వర్గాలకు చెందిన దాదాపు 18 వేల మంది చిన్నారులపై ఓ హెల్త్ కేర్ సంస్థ అధ్యయనం చేసింది. ఇందులో వెల్లడైన వాస్తవాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. చాలామంది తమ పిల్లలకు జంక్ ఫుడ్‌ను అలవాటు చేస్తున్నారు. 30 శాతం లంచ్ బాక్సుల్లో ఇదే దర్శనమిస్తోంది. గతంలో జాతీయ పోషకాహార సంస్థ అధ్యయనంలోనూ ఈ విషయం వెల్లడైంది. ప్రస్తుత సర్వేలోనూ పిల్లలపై జీవనశైలి వ్యాధులు పంజా విసురుతున్నట్లు తేలడం ఆందోళనకర అంశమే.

అధ్యయనంలో వెల్లడైన సమస్యలు

ప్రీ స్కూల్ విద్యార్థుల్లో ఊబకాయం	అధిక బరువు	ప్రాథమిక ఆపై స్కూల్ విద్యార్థుల్లో ఊబకాయం	అధిక బరువు	పౌష్టికాహార లోపం	దృష్టి లోపం ఉన్నవారు	దంతాల్లో రంధ్రాలు ఉన్నవారు
9%	11%	10.23%	11.71%	30%	13.5%	38%

ఆహారంతోనే ఆరోగ్యం...



ముఖ్యంగా పిల్లల ఆహారపు అలవాట్లపై తల్లిదండ్రులు దృష్టి సారించడం లేదు. స్కూళ్లకు వెళ్లే హడావుడిలో పిల్లలూ సక్రమంగా తినడం లేదు. స్కూల్ క్యాంటీన్లలో లభించే జంక్‌ఫుడ్‌కు అలవాటు పడుతున్నారు. ప్యాకెట్లలో లభించే పదార్థాల్లో ఉప్పు, చక్కెర అధికంగా ఉంటున్నాయి. ఎలాంటి పోషకాలు లభించని పరిస్థితి. మారాం చేయకుండా ఉండేందుకు తల్లిదండ్రులూ పిల్లలకు అవే అందిస్తున్నారు. చివరికి ఈ తీరు అధిక బరువు .. ఊబకాయానికి దారి తీస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరోవైపు అల్పాదాయ వర్గాల పిల్లలకు సరైన పోషణ ఉండటం లేదని ఈ అధ్యయనంలో గుర్తించారు. వీరిలో 30 శాతం మంది వయస్సు, ఎత్తుకు తగ్గ బరువు లేరని తేలింది.

ఇవి ఉండేలా చూడండి..



ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం చాలా అవసరం. విటమిన్లు, మినరల్స్, మాంసకృత్తులు ఇతర పోషకాలు ఉండే ఆహారం ఇవ్వాలి. నిత్యం గుడ్డు, ఏదో ఒక పండు, చిరు ధాన్యాలతో తయారు చేసే పదార్థాలు, పాలు ఇస్తూ ఉండాలి. ఆహారంలో పప్పు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలి. చిరుతిళ్లనూ ఇంట్లో ఉండే పదార్థాలతో చేసి ఇవ్వాలి. ఇందుకు వేలకు వేలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. ఉన్నంతలోనే చక్కటి పోషకాలు ఉన్న పదార్థాలు అందించవచ్చు. పిల్లల ఎదుగుదలలో ఆహారమే కీలక పాత్ర పోషిస్తుంది. తమకు సమయం లేదని తప్పించుకోకుండా తల్లిదండ్రులే ఈ బాధ్యత తీసుకోవాలి.

దృష్టి లోపాలు...



చాలామంది చిన్నారులను దృష్టి సమస్య వేధిస్తోందని ఈ సర్వేలో వెల్లడైంది. బ్లాక్‌బోర్డుపై అక్షరాలను గుర్తించలేకపోతున్నారు. ఖాళీ సమయంలో సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, ట్యాబ్‌లకు అతుక్కుపోవడం... పౌష్టికాహార లోపం వంటికి ఇందుకు ఒక కారణమని వైద్యులు విశ్లేషిస్తున్నారు.

దంత సమస్యలు...



ప్రతి ముగ్గురిలో ఒకరు దంత సమస్యలను ఎదుర్కొంటున్నారు. అధికంగా చాక్లెట్లు, జంక్‌ఫుడ్ తినడంతో ఈ సమస్య పెరుగుతోంది. రాత్రివేళ చాక్లెట్లు తినడం, నోటిని శుభ్రం చేసుకోకుండా అలానే పడుకోవడం వల్లనూ దంతాలు దెబ్బతింటున్నాయి. రెండు పూటలా బ్రష్ చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. పడుకునే ముందు తీపి పదార్థాలు తినకపోవడం మంచిది. తింటే... నోటిని శుభ్రం చేసుకొనేలా చూడాలి.

అవగాహన కల్పిస్తున్నాం...

-డాక్టర్ ఆనంద్ లక్ష్మణ్, సీఈవో, అడ్రస్‌హెల్త్ సంస్థ

పిల్లల ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నాం. ఒకటి నుంచి 8వ తరగతి విద్యార్థుల ఆరోగ్యంపై పరీక్షలు చేశాం. ప్రధానంగా తల్లిదండ్రులు పిల్లల ఆహారపు అలవాట్లపై దృష్టి సారించాలి. అప్పుడే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారు. చదువు ఒక్కటే కాదు.. రోజూ కనీసం 30 నిమిషాలు ఆటపాటలు వైపు మళ్లించాలి. తద్వారా ఊబకాయం, అధిక బరువు సమస్యలు పరిష్కారమవుతాయి. కంటి, దంత సమస్యలు లేకుండా తరచూ పరీక్షలు చేయించాలి. లోపాలను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే మేలు.

అవకాశాన్ని చేజారనివ్వం!

ఓయూ ప్రతిష్ఠ కాపాడతామంటున్న విద్యార్థులు ● 'సైన్స్ కాంగ్రెస్'పై న్యాయపోరాటం



ఈనాడు, హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సదస్సు నిర్వహించే బాధ్యత చేజారడం పట్ల పలు విద్యార్థి సంఘాలు ఆవేదనతో ఉన్నాయి. గతంలో ఎన్నడూ ఇలాంటి అనుభవం ఎదురుకాలేదని చెబుతున్నారు. వాస్తవానికి ఈనెల 3వ తేదీ నుంచి 7వరకు కార్యక్రమం జరగాల్సి ఉంది. సైన్స్ కాంగ్రెస్‌కు ఓయూ ఆతిథ్యం ఇచ్చి ఉంటే దాదాపు రూ.200 కోట్ల వరకు నిధులు సమకూరేవి. వివిధ రకాల ఏర్పాట్ల నిమిత్తం విశ్వవిద్యాలయం ఇప్పటికే సుమారు రూ.5-10 కోట్ల వరకు వెచ్చించింది. సదస్సు నేపథ్యంలో పలు పరీక్షలనూ వాయిదా వేసింది. వసతిగృహాలను ఖాళీ చేయించి మరమ్మతులు చేయించింది. విద్యార్థులు పలు ప్రాజెక్టులను సిద్ధం చేసుకున్నారు. అధ్యాపకులూ సన్నద్ధమయ్యారు. చివరి నిమిషంలో ఓయూలో తప్పించి మణిపూర్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడంతో ఇప్పుడు వీరంతా నిరాశకు గురయ్యారు.

ఇప్పటికే చేసిన ఖర్చు సంగతో.. ఓయూలో పీజీ విద్యార్థి మురళి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సంఘటన దరిమిలా జరిగిన ఆందోళనలు ప్రస్తుతం సద్దుమణిగాయి. ఇక కొన్ని రోజులుగా సమ్మెలు చేస్తున్న ఉద్యోగులూ విరమించారు. అయినా ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్(ఇస్కా) వారు సదస్సు అవకాశాన్ని ఉస్మానియాకు కల్పించకపోవడం పట్ల కొందరు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా చేసిన ఖర్చుల విషయంపై ఇస్కా భరోసా ఇవ్వకపోవడం ఓయూ అధికారులను ఆగ్రహానికి గురిచేసింది. విద్యార్థులూ ఆవేదనలో ఉన్నారు. ఈ విషయంలో పరిశోధక విద్యార్థులు సోమగాని కిరణ్‌కుమార్, పసుపుల విజయ్‌కుమార్‌లు హైకోర్టును ఆశ్రయించారు. సదస్సుకి సంబంధించి ఆధారాలు సమర్పించాలని, తదుపరి విచారణను జనవరి 23కి కోర్టు వాయిదా వేసింది.

ఆధారాలు సేకరించే పనిలో..

వందేళ్లు పూర్తి చేసుకున్న అరుదైన విశ్వవిద్యాలయాల్లో ఉస్మానియా ఒకటి. శతాబ్ది ఉత్సవాల తరుణంలోనే ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ నిర్వహించే అరుదైన అవకాశం దక్కింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత దక్కిన ఈ అవకాశం ఇప్పుడు చేజారిపోవడం ఉస్మానియా ప్రతిష్ఠపైన, తదుపరి జరిగే కార్యక్రమాలపైనా పడుతుందని విద్యార్థులు అంటున్నారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని వివరిస్తున్నారు. సదస్సుకి సంబంధించి హైకోర్టు అడిగిన ఆధారాలు సేకరించే పనిలో విద్యార్థులు నిమగ్నమయ్యారు. మణిపూర్‌తో పోల్చితే అన్నింటిలో మెరుగ్గా ఉన్న ఉస్మానియాకు అవకాశం ఇవ్వాలని.. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్పందించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక వరంగల్‌లో 7న

పద్మశాలి కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో జనవరి 7న పరిచయ వేదికను నిర్వహిస్తోంది.

వేదిక: హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట, వరంగల్. **ప్రత్యేకతలివీ.....** వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇస్తారు.

● ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్లు' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

● ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ.2,500 విలువ గల గిఫ్టు కూపన్ ఇస్తారు.

● పరిచయ వేదికకు వచ్చే వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. ● రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ.2,100.

● పరిచయ వేదికకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి నేడే ఆఖరి రోజు.

● మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 80085 50137, 80085 29393, సోమాజిగూడ: 040-49051234, చిక్కడపల్లి: 91211 78841, తార్నాక: 80084 26161, 040-27017789, దిల్‌సుఖ్‌నగర్: 90002 57146, అమీర్‌పేట: 80085 50137, కూకట్‌పల్లి: 80085 78158.

● రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వధువు/వరుడు ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదామా WhatsApp Number : 8008550212కు పంపగలరు.

● రిజిస్ట్రేషన్లను ఆన్‌లైన్‌లోనూ చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net



వివరాలు చెప్తున్న టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు

కారులో నుంచి రివాల్వర్ చోరీ చేసిన బాలుడు

రెజిమెంటల్‌బజార్: కారులో లైసెన్సుడు రివాల్వర్‌ను చోరీ చేసిన బాలుడిని సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం సికింద్రాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు, నార్త్‌జోన్, సైఫాబాద్ క్రైం ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, నరహరి మీడియాకు వివరాలను వెల్లడించారు. మొఘల్‌పురా సుల్తాన్‌షాహి ప్రాంతానికి చెందిన 4టీవీ విలేకరి మహ్మద్ నమాన్ ఒమర్ 2016లో లైసెన్సుడు రివాల్వర్‌ను తీసుకున్నాడు. గతేడాది డిసెంబరు 24న రాత్రి స్నేహితుడితో కలిసి మాసాబ్‌ట్యాంక్ వద్ద హోటల్‌లో భోజనం చేసేందుకు కారు నిలిపి, అందులో రివాల్వర్‌ను ఉంచాడు. మెహిదీపట్నం సంతోష్‌నగర్‌కు చెందిన 16 ఏళ్ల బాలుడు కారు డోర్ తెరిచి రివాల్వర్‌ను తీసుకెళ్లాడు. భోజనం ముగించుకుని వచ్చి చూడగా కారులో రివాల్వర్ కనిపించక పోవడంతో సైఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ కాలేజీ ప్రాంతంలో ఉంటున్న బాలుడిని గుర్తించి, రివాల్వర్‌తో పాటు 6 తూటాలు స్వాధీనం చేసుకున్నారు. బాలుడిని సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు.

విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గురవయ్యచారి



గురవయ్యచారికి మిఠాయి తినిపిస్తున్న సంఘ ప్రతినిధులు

సంజీవరెడ్డినగర్: విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నల్లనాగుల గురవయ్యచారి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం వ్యవస్థాపకులు నేరళ్ల గురుచరణం, రాష్ట్ర అధ్యక్షులు కుందారం గణేష్‌చారి నియామక పత్రాన్ని అందజేశారు. సనత్‌నగర్ సంఘ ప్రతినిధులు బుధవారం నెహ్రూనగర్‌లోని కార్యాలయంలో గురవయ్యచారిని బుధవారం సన్మానించారు. సమాఖ్య ప్రతినిధులు టి.వెంకటాచారి, రామాచారి, మురళి, ఆచారి పాల్గొన్నారు.

దళితులపై అణచివేత ధోరణి వీడాలి

ప్రభుత్వాల తీరుపై జేఎంఐవీ నేతల ధ్వజం

సుల్తాన్‌బజార్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల అణచివేత ధోరణిని అవలంబిస్తున్నాయని జాతీయ మాలల ఐక్య వేదిక (జేఎంఐవీ) నాయకులు ధ్వజమెత్తారు. బుధవారం కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లోని ఐక్యవేదిక కార్యాలయంలో జేఎంఐవీ సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం మాలల పట్ల అనుసరిస్తున్న వైఖరి, భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. అనంతరం విలేకరుల సమావేశంలో జేఎంఐవీ జాతీయ అధ్యక్షులు ఆవుల బాలనాదం, రాష్ట్ర అధ్యక్షులు బేర బాలకిషన్ మాట్లాడుతూ.. మహారాష్ట్ర కోరేగావ్ ఘటనను ఖండించారు. మాలలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించలేదని, ఎస్సీ గురుకులాల సంస్థ, ఎస్సీ కార్పొరేషన్‌ను మాదిగలకే అప్పగించిన సీఎం తాజాగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కే అప్పగించారంటే మాలల్లో సమర్థులు లేరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న 30 లక్షల మంది మాలలను అవమానిస్తున్న కేసీఆర్‌కు గుణపాఠం చెబుతామన్నారు. మాలలు తిరగబడి రోడ్లపైకి వస్తే రాష్ట్రం మరో కోరేగావ్‌గా మారుతుందని హెచ్చరించారు. అన్ని పార్టీల్లోని మాల ప్రజాప్రతినిధులు సీఎంను నిలదీయాలన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 6న అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద నిరసన తెలిపి వినతిపత్రాలు అందజేస్తామన్నారు. వేదిక మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి.లక్ష్మీదేవీ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ ప్రకాష్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాదాస్ అభినయ్, నగర అధ్యక్షులు కిషోర్ చింతలపూడి, కార్యనిర్వాహక అధ్యక్షులు గోపి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

మహార్‌లపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

కవాడిగూడ: ముంబయిలో మహార్‌ల ర్యాలీపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు దళిత సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం ట్యాంక్‌బండ్‌పై అంబేడ్కర్ విగ్రహం ముందు పలువురు దళిత సంఘాల ప్రతినిధులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ అధ్యక్షుడు శివనాగేశ్వరరావు మాట్లాడుతూ 200 ఏళ్ల క్రితం పీష్వాలు, మహార్ వర్గాల మధ్య జరిగిన పోరాటాలను గుర్తుచేసుకుంటూ ఏటా ముంబయిలో మహార్ సామాజికవర్గ ప్రజలు ర్యాలీ నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ఏడాది కూడా మహార్ ప్రజలు ర్యాలీ నిర్వహించగా దుండగులు దాడికి పాల్పడగా ఒకరు మరణించారని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బుధవారం జరిగే బంద్‌కు తెలంగాణలోని దళిత సంఘాలు మద్దతుగా ధర్నా నిర్వహించినట్లు వివరించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు రావుల అంజయ్య, తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొమ్మాట వెంకటేశ్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఉపాధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి శంకర్, ఆర్‌పీఐ నగర మహిళా అధ్యక్షురాలు అరుణకుమారి పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం ముందు ధర్నా చేస్తున్న ప్రతినిధులు

'మత్స్యకారుల మహాగర్జనను జయప్రదం చేయండి'

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్ మండల కేంద్రంలో జనవరి 5, 6 తేదీలలో జరిగే తెలంగాణ ద్వితీయ మత్స్య కార్మికుల మహాగర్జనను విజయవంతం చేయాలని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నెల్లెల బాలకృష్ణ తెలిపారు. బుధవారం శంషాబాద్ మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా మత్స్య కార్మిక సంఘం నాయకులు యాటకారి సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో ఎంఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలకృష్ణ విచ్చేశారు. రాష్ట్రంలో లక్షల మంది మత్స్య కార్మికులు పేదరికంలో ఉన్నారన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ఇంకా వెనుకపడే ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో న్యాయపరమైన సమస్యలు పరిష్కరించుకోవడానికి మత్స్య కార్మికులందరూ ఏకం కావలన్నారు. జనవరి 5, 6 తేదీలలో జరిగే మహాగర్జనకు వేలాదిగా తరలి రావాలని కోరారు. అన్ని జిల్లాల నుంచి 400 మంది మత్స్య కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొంటున్నారని వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కాకి ఈశ్వర్, మత్స్యకార్మిక సంఘం కార్యదర్శి చెనమోని శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలకృష్ణ తదితరులు

ఈనాడు-ఈటీవీ తెలంగాణ ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 2 విజేతలు

1. డి. అనిత, హైదరాబాద్; 2. జ్యోతి, ఖమ్మం; 3. కె. మాధవీలత, హన్మకొండ; 4. వి.విజయలక్ష్మి, హైదరాబాద్; 5. వి.ఉష, చెన్నై; 6. టి. సరళ, మంచిర్యాల్; 7. ఏ.రాధిక, గోదావరిఖని; 8. జె. నవ్యశ్రీ, ఖమ్మం; 9. ఏ. శ్రీలక్ష్మి, అడశర్లపాడు, ఖమ్మం; 10. వై. జయ, బెల్లంపల్లి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.



గోడపత్రిక విడుదల చేస్తున్న ఎస్వీఎన్‌రావు తదితరులు

'శతృవుతో స్నేహం' సినిమా గోడపత్రిక ఆవిష్కరణ

గోల్నాక: తెలుగు, తమిళ భాషల్లో భారత్, కాంబోడియాల్లో ఏకకాలంలో నిర్మిస్తున్న విభిన్న కథాచిత్రం 'శతృవుతో స్నేహం' సినిమా గోడపత్రికను నవ్యాంధ్ర ఫిల్మ్ ఛాంబర్ ఛైర్మన్ ఎస్వీఎన్‌రావు ఆవిష్కరించారు. అంబర్‌పేటకు చెందిన ప్రయోగాత్మక చిత్రాల దర్శకుడు, లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత పీసీ ఆదిత్య దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం శ్రీనగర్ కాలనీలోని నవ్యాంధ్ర ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో సినిమా గోడపత్రికను విడుదల చేసి దర్శకుడు ఆదిత్య, కెమెరామెన్ అరవింద్‌రెడ్డి, రచయిత కులశేఖర్‌కు అందజేశారు.

ఎఫ్‌ట్యాప్సీలో 'జీఎస్టీ కంప్లీయన్సెస్' సర్టిఫికెట్ కోర్సు 5 నుంచి

రెడ్‌హిల్స్: తెలుగు రాష్ట్రాల పారిశ్రామిక, ఆర్థిక, వాణిజ్య సంఘాల సమాఖ్య (ఎఫ్‌ట్యాప్సీ) ఆధ్వర్యంలో 'జీఎస్టీ కంప్లియన్సెస్' అంశంపై సర్టిఫికెట్ కోర్సును ఈనెల 5 నుంచి ప్రారంభిస్తున్నారు. జీఎస్టీతో వ్యాపారులు, సిబ్బంది, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, కేంద్ర, రాష్ట్రాల జీఎస్టీల లెక్కింపు, నమోదు, చెల్లింపు, సాంకేతిక సమస్యలపై శిక్షణ ఇవ్వనున్నట్లు సహాయ సంచాలకురాలు ఎన్.వి.ఎస్.లక్ష్మీ తెలిపారు. ఆసక్తి గలవారు 8008804529 ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

కాబట్టే.. ఆడాలి కబడ్డీ!

● కూతతో ఊపిరికి ఊతం

● కొవ్వు కరిగి.. కండ పెరిగే వ్యాయామం

ఈనాడు – హైదరాబాద్



కబడ్డీ కూత పెడితే.. ఊపిరికి ఊతమిచ్చినట్టే అని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. తెలుగువారి రాష్ట్ర క్రీడ అయిన కబడ్డీ ఎన్నో ఆటలకంటే భిన్నమైనది. ఇన్నాళ్లు కూతకీ సమయం విధించినా.. కూత ప్రారంభించినప్పుడు గుండె నిండా ఊపిరి పీల్చుకొని ప్రత్యర్థిని తాకి.. ఒక పాయింట్ తీసుకువచ్చే ఈ క్రీడలో ప్రత్యర్థి ఎత్తులను చిత్తు చేసి విజయం సాధించే క్రమంలో అటు బుద్ధి కుశలత, ఇటు శారీరక సామర్థ్యం ఒకేసారి సమకూరుతుంది. గ్రామీణ క్రీడగా పేరు గాంచి ఇప్పుడు ప్రోకబడ్డీగా మారి.. ఐపీఎల్‌తో పోటీపడి.. క్రికెట్‌కంటే ఎక్కువ పేరు సంపాదించిన క్రీడగా గుర్తింపు పొందుతోంది. యోగా, కుస్తీ, తాడు ఆటల సమ్మిళత రూపమే కబడ్డీ అని కోచ్ చంద్రమోహన్ చెబుతున్నారు. ఈ ఆటలో పరుగెత్తడం, దూకటం ఎదుటి వారిని ఏమార్చి తప్పించుకోవడం రెప్పపాటులో వ్యూహాన్ని మార్చే నేర్పు ఉన్న ఆటగా ప్రసిద్ధి చెందింది.

శారీరక దారుఢ్యం..

కబడ్డీ ఆడాలంటే బోలెడంత ఉత్సాహం, శక్తి కావాలి. ఎదుటివారిని సవాలు చేయడంతోపాటు అందుకు తగిన రీతిలో తమ బలాన్ని నిరూపించుకోవాల్సి ఆట ఇది. కుస్తీ మాదిరిగానే ప్రత్యర్థిని ఒడుపుగా పట్టుకుని లాగడంతోబాటు అవసరమైతే ప్రత్యర్థుల పట్టును ఒడుపుగా వదిలించుకుని పోవాలి. ఈ ఆటలో కూత పెట్టడంతో ఊపిరితిత్తులకు ప్రాణం పోసినట్టవుతుందని డా. సుభాష్ తెలిపారు. ఊపిరి బిగబట్టడం.. గట్టిగా ఊపిరి పీల్చుకొని కూత మొదలుపెట్టడం ఇలా శరీరానికి కావాల్సిన వ్యాయామాలన్నీ తోడవుతాయి.

ఆలోచన.. ఆచరణ ఒకేసారి..

ఈ ఆటలో వేగం ఉంటుంది. పదునైన వ్యూహాన్ని ఆలోచించి.. ఆ క్షణంలోనే అమలు చేసే వేగం ఉండాలి. ఓవైపు ఊపిరి మీద దృష్టి సారించి కూతను కొనసాగిస్తూనే ప్రత్యర్థుల వ్యూహాన్ని గుర్తించి తగిన రీతిలో నిర్ణయం తీసుకోవాలి. వేగంగా తిరగటం వల్ల కండరాల మధ్య చక్కని సమన్వయం మెరుగుపడుతుంది. రెప్పపాటు కాలంలో కదులుతున్న దిశను మార్చటాన్నే లాఘవం అంటాం. ప్రత్యర్థుల నుంచి తప్పించుకుకోవడంతోపాటు వారిని కంగారు పెట్టి తుర్రుమనే క్రమంలో ఆటగాడు ఎక్కువ వేగంతో ఊహించని దిశగా కదులుతాడు. భంగిమ మార్చినప్పుడల్లా ఆ ప్రభావం తుంటి, మోకాలు, వెన్నుపూస, భుజాలు, మెడ తదితర భాగాల మీద ఉంటుంది. ఆటగాళ్ల మధ్య చక్కని సమన్వయం, చివరి వరకూ తమ పట్టును నిలుపుకోనేందుకు కావల్సిన సమతుల్యత రెండూ ఆట విజయంలో కీలకపాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఆటగాళ్లకు నాయకత్వ లక్షణాలతోపాటు క్లిష్టమైన సమయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశంపై స్పష్టత వస్తుంది.

నిర్ణయాలు తీసుకోవడం అలవడుతుంది..

కూతకు వెళ్లిన ఆటగాడు 20 నుంచి 30 సెకన్లలో తిరిగి ఏదో ఒక ఫలితంగా తిరిగి రావాల్సి ఉంటుంది. అంటే క్షణ కాలంలో నిర్ణయం తీసుకోవాలి. దీంతో నిర్ణయం తీసుకునే వెసులుబాటు లభిస్తుంది. ఓవైపు ప్రత్యర్థిని తన చర్యలతో నిలువరిస్తూనే మరోవైపు ఏడుగురిని ఎదుర్కోవాలంటే ధైర్యం, నేర్పు, తగినంత శారీరక సామర్థ్యం కావాలి. అందుకే ఈ ఆటాడేవారికి ఆపత్కాలంలోనూ మేలైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం సిద్ధిస్తుంది. కబడ్డీ ఆటతో సగటున 120 నుంచి 160 సార్లు గుండె కొట్టుకోవటం వల్ల ఆట ముగిసే సమయానికి సుమారు 400 నుంచి 700 కేలరీలు ఖర్చవుతాయని ఓ క్రీడా సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైంది.



ఒకసారి ఆడితే 300 క్యాలరీలు కరుగుతాయి..

కబడ్డీ ఆటపై ఎన్ఐఎన్ శాస్త్రీయ పరిశోధన చేసింది. అరగంటపాటు కబడ్డీ ఆడితే.. 300 క్యాలరీలు కరుగుతాయని ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఓపిగ్గా కూతను కొనసాగిస్తూనే ఎదుటివారిని తాకే అవకాశం కోసం అటూ ఇటూ చక్కర్లు కొట్టాలి. ఆ అంశాల వల్ల కబడ్డీ ఆటగాళ్లకు శ్వాసవేగం పెరుగుతుంది. దీనివల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం రెట్టింపై తగినంత ప్రాణవాయువు అందుతుంది. లయబద్ధంగా సాగే కూత ఓరకంగా ప్రాణాయామంతో సమానమైన ఫలితాన్నిస్తుంది. కబడ్డీ ఆడేవారిలో బయటికి కనిపించే అవయవాలతోపాటు అంతర్గత అవయవాల పనితీరూ మెరుగుపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు.



మాట్లాడుతున్న బీసీ కమిషన్ ఛైర్మన్ బీఎస్ రాములు

మహిళలు, బీసీలకు 50 శాతం చొప్పున రిజర్వేషన్లు కల్పించాలి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: చట్టసభల్లో మహిళలు, బీసీలకు యాభై శాతం చొప్పున రిజర్వేషన్లు కల్పించేందుకు పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదించాలని బీసీ కమిషన్ ఛైర్మన్ బీఎస్ రాములు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సుందరయ్య కళానిలయంలో సావిత్రీబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాల వారికి ఆయన అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ బీసీ వర్గానికి చెందిన వారని, బడుగులు, మహిళల సంక్షేమానికి పాటుపడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. అందరికీ ఉచితంగా నాణ్యమైన విద్య అందినప్పుడే సావిత్రిబాయి పూలే ఆశయం నెరవేరుతుందన్నారు. ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎంబీసీల సంక్షేమానికి రూ.1000 కోట్లు కేటాయించిందన్నారు. బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్, మహిళా కార్పొరేషన్ ఛైర్మన్ గుండు సుధారాణి మాట్లాడారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు బెల్లంకొండ మాధవిని బీఎస్ రాములు సత్కరించారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, వరలక్ష్మి, అరుణ, డా. విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.



చిత్తు'కాగితాల'మయం

జేబీఎస్‌లోని ఓ ఏటీఎం కేంద్రంలో నెల రోజుల నుంచి శుభ్రం చేయక పోవడంతో చిత్తుకాగితాలు పోరుకుపోయాయి. సర్వీసు ఛార్జీలు వసూలు చేసే బ్యాంకులు ఏటీఎం నిర్వహణను పట్టించుకోక పోవడంపై ఖాతాదారులు పెదవి విరుస్తున్నారు.



నర్సింగ్ సూపరింటెండెంట్‌తో ఆస్ట్రేలియా నర్సులు

'గాంధీ'లో ఆస్ట్రేలియా నర్సులకు శిక్షణ

గాంధీ ఆసుపత్రి, న్యూస్‌టుడే: ఆరునెలల పాటు శిక్షణ పొందేందుకు ఆస్ట్రేలియాకి చెందిన నర్సుల బృందం బుధవారం గాంధీ ఆసుపత్రికి వచ్చింది. స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ద్వారా మన దేశంలోని వైద్యరంగంలో ఉన్న ఆధునాతన వైద్య విధానాలను వారు నేర్చుకోనున్నారు. 19మందితో కూడిన ఈ బృందం ఆసుపత్రికి వచ్చి సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్‌ను కలిసి జాయినింగ్ రిపోర్టులను అందజేసింది. ఈమేరకు వారికి వివిధ విభాగాల్లో విధులు కేటాయించమని నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మను ఆయన ఆదేశించారు. ఆరు నెలలపాటు ఆయా విభాగాల్లో విధులు నిర్వహించే వీరంతా శస్త్ర చికిత్సలతోపాటు రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, తదితర అంశాలను అధ్యయనం చేస్తారు. తమ దేశంలో, తెలంగాణలో అందిస్తున్న వైద్యసేవల్లోని అంతరాలను పరిశీలిస్తారు. తమ దేశంలో వైద్యరంగం ద్వారా అందించే సేవల వివరాలను ఇక్కడి తోటి నర్సులతో పంచుకుంటారు. ఈ ప్రక్రియలో భాగంగా ప్రతియేటా ఏదో ఒక దేశంనుంచి ఇక్కడికి వచ్చి ఆరు నెలలపాటు సేవలందించడంతోపాటు అధ్యయనం చేయడమనేది నిత్యం జరుగుతుంటుందని శ్రావణ్‌కుమార్ తెలిపారు.



మాట్లాడుతున్న ఆచార్య కంచ ఐలయ్య

అగ్రకుల ఆధిపత్య భావజాలాన్ని రూపుమాపాలి: కంచ

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: సమాజంలో అనాదిగా వస్తున్న అగ్రకుల ఆధిపత్య భావజాలాన్ని రూపుమాపాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందని ఆచార్య కంచ ఐలయ్య అన్నారు. స్త్రీ, పురుషులు అన్ని రంగాల్లో సమానత్వం సాధించాలన్నారు. బుధవారం సుందరయ్య కళానిలయంలో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీమాస్ ఫోరం) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని కోరుతూ నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఏళ్ల తరబడి ఉన్నత సామాజిక వర్గాలే విద్యను అందిపుచ్చుకుంటున్నాయని, పేదలు కూడా విద్యతోనే అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతం కాకపోవడానికి పురుషులు సరిగా పనిచేయకపోవడమే కారణమన్నారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై హింసాత్మక ఘటనలు పెరిగిపోతున్నాయని, మహిళలకు సమాన అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అంబేడ్కర్ జాతర కమిటీ గౌరవ అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో మహిళలకు సమాన వాటా కల్పించాలన్నారు. సమావేశానికి అరుణ జ్యోతి అధ్యక్షత వహించగా జి.రాములు, టీమాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యుడు, ప్రొ. పీఎల్ విశ్వేశ్వర్‌రావు, డీజీ నరసింహారావు, జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమంపై చిత్తశుద్ధి కరవు



సావిత్రీబాయి ఫూలేకు నివాళి

కాచిగూడ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని భాజపా బీసీ మోర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ ఆరోపించారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీల సమగ్రాభివృద్ధికి రూ. 2 వేల కోట్లతో ఉప ప్రణాళిక అమలు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడ చప్పల్‌బజార్‌లోని భాజపా ఓబీసీ మోర్చా నగర కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. దేశంలోనే మొదటి మహిళా పాఠశాలను ఏర్పాటు చేసి మహిళల అక్షరాస్యతకు పాటుపడ్డ మహనీయురాలి జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. కార్యక్రమంలో నేతలు వెంకటేశ్‌గౌడ్, దశరథలక్ష్మి, లక్ష్మణ్‌రావు వంజరి, మహేశ్‌కుమార్, ప్రసాద్, కనకరాజు, కృష్ణాగౌడ్, జనార్దన్, జరీనా, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు

25 చోట్ల స్థలాల ఎంపిక పూర్తి

ఈనాడు, హైదరాబాద్

అంగన్‌వాడీ కేంద్రాల దశ.. దిశను మార్చేందుకు హైదరాబాద్ జిల్లా యంత్రాంగం నడుం బిగించింది. 200 సెంటర్లకు పక్కా భవనాలను సమకూర్చడమే లక్ష్యంగా వడివడిగా అడుగులు వేస్తోంది.. తొలిదశలో 25 చోట్ల ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేశారు. త్వరలో మరో 25 కేంద్రాలకు స్థలాలు కేటాయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

- అంగన్‌వాడీ కేంద్రాలంటేనే తల్లిదండ్రులు జంకే పరిస్థితి ఏర్పడింది. అక్కడున్న పరిస్థితులు అలాంటివి మరి.. ఇరుకిరుకు గదులు.. సదుపాయాల లేమితో అద్దె భవనాల్లో చిన్నారులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని 16 మండలాల్లో 914 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. అత్యధికంగా చార్మినార్, నాంపల్లి, సికింద్రాబాద్, గోల్కొండ, ఖైరతాబాద్ మండలాల్లో ఉన్నాయి. 734 సెంటర్లు అద్దె భవనాల్లో.. మరో 166 సామాజిక భవనాల్లో కొనసాగుతున్నాయి. 14 మాత్రమే ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్నాయి. వసతులు సక్రమంగా లేకపోవడంతో చిన్నారుల్ని పంపించేందుకు తల్లిదండ్రులు వెనుకడుగేస్తున్నారు. భారమే అయినప్పటికీ.. ప్లేస్కూళ్లకు పంపిస్తున్నారు.
- అంగన్‌వాడీ కేంద్రాలపై కలెక్టర్ డా.యోగితా రాణా ప్రత్యేక దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో కొన్ని సెంటర్లను పరిశీలించారు. ఎలాంటి చర్యలు తీసుకుంటే అంగన్‌వాడీ కేంద్రాల దశ మారుతుందనే అంశంపై కసరత్తు చేశారు. పక్కా భవనాలు సమకూర్చి.. వసతుల్ని కల్పిస్తే తల్లిదండ్రులు సైతం చిన్నారుల్ని పంపించేందుకు ఆసక్తి చూపుతారని గుర్తించారు. 200 కేంద్రాలకు సొంత భవనాలను సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ మేరకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాల్సిందిగా తహసీల్దార్లను ఆదేశించారు. బండ్లగూడ, ఆసిఫ్‌నగర్ మండలాల్లో ఆమె స్వయంగా పరిశీలించారు.
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన తహసీల్దార్లు కొన్ని ప్రభుత్వ స్థలాలను గుర్తించారు. అయితే.. అక్కడ అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించేందుకు అవకాశముందా లేదా అని కూడా పరిశీలించారు. ఆసిఫ్‌నగర్, అమీర్‌పేట్, సైదాబాద్, ముషీరాబాద్, బండ్లగూడ, ఖైరతాబాద్, షేక్‌పేట్, బండ్లగూడ, ఖైరతాబాద్, సనత్‌నగర్ తదితర మండలాల్లో అన్ని సక్రమంగా ఉన్న 25 స్థలాలను ఎంపిక చేశారు. మరో 25 స్థలాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. త్వరలోనే వీటికి కూడా గ్రీన్ సిగ్నల్ రానుంది. ఒక్కో కేంద్రానికి రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఖర్చయ్యే అవకాశముంది. అయితే.. ఈ నిధుల్ని ఎలా సమకూర్చాలనే అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. క్రూషియల్ బ్యాలెన్సింగ్ ఫండ్ (సీబీఎఫ్) నుంచి వెచ్చించేందుకు కలెక్టర్ డా.యోగితా రాణా ప్రాథమికంగా అంగీకరించినట్లు అధికారులు వివరిస్తున్నారు. త్వరలోనే ఈ అంశంపై స్పష్టత రానుంది. ఆ తర్వాత పక్కా భవనాల నిర్మాణం పట్టాలెక్కనుంది.



బతుకమ్మకుంటలోని అంగన్‌వాడీ



బాగ్‌లింగంపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం


జస్మత్‌పటేల్‌ను అభినందిస్తున్న త్రిదండి వ్రతధర్ నారాయణ్ జీయర్ స్వామిజీ

గోసంరక్షణకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

కాచిగూడ, న్యూస్‌టుడే: గోసంరక్షణకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని త్రిదండి వ్రతధర్ నారాయణ్ జీయర్ స్వామిజీ ప్రజలకు సూచించారు. గోసంరక్షణతో సమాజ మనుగడ ముడిపడి ఉందన్నారు. కాచిగూడకు చెందిన గోసంరక్షణ ఉద్యమకారుడు, లవ్‌ఫర్‌కౌ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ జస్మత్‌పటేల్‌కు మీడియా కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు, నారాయణ్ సేవాసంస్థాన్ గోల్డెన్ అవార్డుతో సన్మానించిన సందర్భంగా మంగళవారం రాత్రి రాంకోఠి జైన్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆయన అభినందన, సన్మాన కార్యక్రమంలో స్వామిజీ మాట్లాడారు. గోసంతతి క్రమేణా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. తద్వారా పర్యావరణం, వ్యవసాయ రంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. సమష్టిగా గోసంరక్షణకు నడుంబిగించాలని కోరారు. కార్యక్రమంలో కైలాష్‌నారాయణ్ భాంగడియా, రితీశ్ జాగిర్దార్, భరత్ భట్, డాక్టర్ రాకేశ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

హాకర్స్‌ను కార్మికులుగా గుర్తించాలి



హాకర్స్ సమావేశంలో మాట్లాడుతున్న డా.లక్ష్మణ్

కవాడిగూడ, న్యూస్‌టుడే: దినపత్రికలను ఇంటింటికి పంపిణీ చేసే హాకర్స్‌ను కార్మికులుగా గుర్తించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ శాసన సభ్యుడు డా.లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాన్ని శాసనసభలో కూడా ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. బుధవారం త్యాగరాయగానసభలో న్యూస్ పేపర్ హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం వేకువజామున దినపత్రికలను ఇంటింటికి చేరవేస్తున్న వారికి శ్రమకు తగిన ఫలితం దక్కాలన్నారు. న్యూస్ పేపర్ హాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కు మార్ మాట్లాడుతూ హాకర్స్‌ను కార్మికులుగా గుర్తించి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. రెండు పడక గదుల ఇళ్ల పథకంలో అవకాశం కల్పించాలన్నారు. ప్రమాద బీమా చేయించాలని కోరారు. కార్యక్రమంలో నగర కార్మిక శాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్, భాజపా నాయకులు టి.కృష్ణమూర్తి, టి.గోపాల్, న్యూస్‌పేపర్ హాకర్స్ అసోసియేషన్ నాయకులు కెప్టెన్ శ్రీనివాస్, రాజు, శ్రీధర్, పాండు, నాగరాజు, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న జేసీ సుందర్ అబ్నార్

‘ఔషధ నగరి’కి భూములు ఇవ్వం

మేడిపల్లి రైతుల స్పష్టీకరణ

మేడిపల్లి(యాచారం): ‘ఔషధ నగరి’ ఏర్పాటుకు భూములిచ్చేది లేదని యాచారం మండలం మేడిపల్లి రైతులు జేసీ సుందర్ అబ్నార్ ఎదుట స్పష్టం చేశారు. ప్రభుత్వం తలపెట్టిన ప్రతిష్ఠాత్మక ఔషధ నగరికి భూములు ఇవ్వడానికి అభ్యంతరాలున్న రైతులు జేసీ ఎదుట విచారణకు హాజరుకావాలని మేడిపల్లికి చెందిన 95 మందికి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. బుధవారం 85మంది రైతులు జేసీ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఇద్దరు న్యాయవాదులు, కాంగ్రెస్ కిసాన్ విభాగం అధ్యక్షులు ఎం.కోదండరెడ్డి, రాజకీయ ఐకాస నాయకులు చల్మారెడ్డి తదితరులు రైతులతో పాటు వెళ్లారు. ముందుగా ఇప్పటివరకు జరిగిన భూసేకరణ గురించి జేసీ రైతులకు వివరించారు. ఇంత వరకు జరిగిన భూసేకరణ పూర్తిగా మోసపూరితంగా సాగిందని రైతులు పేర్కొన్నారు. తమ భూములను సేకరించడానికి ఇచ్చిన ప్రకటనలో జీఓ 45, 128 పేర్కొని.. విచారణకు జారీ చేసిన తాఖీదుల్లో 2013 భూసేకరణ చట్టాన్ని చేర్చటం ఎంతవరకు సబబు అని న్యాయవాదులు ప్రశ్నించారు. రైతుల అభిప్రాయలను జేసీ నమోదు చేసుకున్నారు.

ఇక గ్రామంలోనే విచారణ: రైతులను విచారణ పేరుతో కలెక్టర్ కార్యాలయానికి రప్పించడంపై కోదండరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయసేకరణ పారదర్శకంగా జరగలేదన్నారు. జేసీ మాట్లాడుతూ ఇక నుంచి ఔషధ నగరికి సంబంధించిన ఏ విచారణ అయినా మేడిపల్లిలోనే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మేడిపల్లి సర్పంచి భాషా తదితరులు పాల్గొన్నారు.


నీటికి పచ్చని రంగేసినట్టు.. ఖైరతాబాద్ లేక్‌వ్యూ పార్కులో చెట్ల నీడకు కొలనులో నీరు ఆకుపచ్చ రంగులో మెరిసిపోతుండగా సరదాగా ఈదుతున్న బాతులు

ప్రధానిని కలిసే అవకాశం ఇప్పించాలి: తెలంగాణ ఎమ్మార్పీఎస్

పంజాగుట్ట, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ అంశంపై పోరాటం వివరించేందుకు ప్రధాని మోదీని కలిసే అవకాశం ఇప్పించాలని తెలంగాణ ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ కోరారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు లక్ష్మణ్ ను కలిసి విన్నవించారు. దశాబ్దాలుగా జరుగుతున్న పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని లక్ష్మణ్‌ను కోరినట్లు తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో శాసనసభలో ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని వివరించారు. ప్రధాని మంత్రి అపాయింట్‌మెంట్ ఇప్పించి దళితుల అభ్యున్నతికి దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో యువసేన రాష్ట్ర అధ్యక్షుడు నల్లశివ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డ యాదయ్య, మహిళ జాతీయ అధ్యక్షురాలు పెబ్బ జీవమాదిగ, ఉష, రాజు, కొమ్ముల రాజు, ఇటుక గోపి జాన్సన్ పాల్గొన్నారు.


లక్ష్మణ్‌కు వినతి పత్రం ఇస్తున్న ఇటుక రాజు తదితరులు

పేకాటకు అలవాటుపడి.. చోరీలకు పాల్పడి

- పోలీసుల అదుపులో ఐదుగురు యువకులు
- రూ.7లక్షల కలప స్వాధీనం



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ అశోక్

రాజేంద్రనగర్: పేకాట ఆడటానికి అలవాటు పడిన యువకులు డబ్బుల కోసం చోరీలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కారు. వారి నుంచి రూ.7 లక్షల విలువచేసే కలపను స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ ఠాణాలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ అశోక్ వివరాలు వెల్లడించారు. హుమయూన్‌నగర్‌కు చెందిన మహ్మద్‌జహీర్(24), లంగర్‌హౌజ్‌కు చెందిన మహ్మద్ అఫ్రోజ్‌ఖాన్(22), మెహిదీపట్నంకు చెందిన మహ్మద్‌షరీ దుద్దిన్(27), షేక్‌వహీద్‌పాషా(23), పి.సాయికుమార్(19)లు స్నేహితులు. వీరంతా జులాయిగా తిరుగుతూ పేకాట ఆడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. అయితే మహ్మద్‌జహీర్ గతంలో స్క్రాప్ దుకాణంలో పనిచేసేవాడు. దొంగతనాలు చేసి పోలీసులకు సైతం చిక్కాడు. అనంతరం తేలికగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో దొంగతనాలు చేయడానికి పథకం రచించాడు. మిత్రులతో కలిసి నిర్మాణ దశలో ఉన్న భవనాల వద్ద టేకుతో తయారు చేసిన దర్వాజాలు, చౌకట్(ఫ్రేమ్‌)లను దొంగిలించాలని నిర్ణయించుకున్నారు. అంతే రెండు సంవత్సరాలుగా రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, నార్సింగి, గోల్కొండ ఠాణాల పరిధిలో నిర్మాణ దశలో ఉన్న భవనాలని లక్ష్యంగా చేసుకొని దర్వాజాలు దొంగిలించేవారు. ఇలా దాదాపు 8 చోట్ల చోరీలకు పాల్పడ్డారు. అత్యధికంగా రాజేంద్రనగర్ ఠాణా పరిధిలో నాలుగు చోట్ల కలప దొంగిలించారు. పోలీసులకు అందిన ఫిర్యాదులతో ఈ ముఠాను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఏసీపీ తెలిపారు. ఈ క్రమంలో ఐదు మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. దొంగిలించిన కలపను నూర్ అనే వ్యక్తి అమ్మేవారని.. నూర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని త్వరలో పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తామని ఏసీపీ తెలిపారు. నిందితుల నుంచి రూ.7లక్షల విలువచేసే దర్వాజాలు, ఆటో, ద్విచక్రవాహనం, నాలుగు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

హాయ్! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



1

- గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.




2

- అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



3

- లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



4

- గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

- ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.

పుట్టింది ఎప్పుడంటే?


- 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
- జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
- ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

- ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.




దారి కనుక్కోండి!



సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్


ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We [ ] with our
2. We [ ] with our
3. We [ ] with our
4. We [ ] with our
5. We [ ] with our



జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.నయా రాయ్‌పూర్
కవలలేవి: 2,4 సబ్జెక్ట్‌ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See
3.Listen 4.Taste 5.Touch

బింబో & బబ్లూ - అండమాన్‌లో సాహసాలు 1



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్‌పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు

- మదర్ థెరిసా

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి? ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



అమ్మో.. దొంగల ముఠా!?

● సీసీ కెమెరాల్లో అనుమానితులు

అప్రమత్తమైన పోలీసులు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి పోలీసు స్టేషన్‌పరిధిలో కాలనీల్లో చోరీలు చేసేందుకు చెడ్డీగ్యాంగ్ తిరుగుతుందా? అనే అనుమానాలకు తావిచ్చేలా ఓ సంఘటన మంగళవారం అర్ధరాత్రి గోపాల్‌నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. గోపాల్‌నగర్ సామాజిక భవన రహదారిలో రాంమోహన్, హిమబిందు వైద్య దంపతుల కుటుంబం నివసిస్తోంది. రాంమోహన్.. మొయినాబాద్‌లోని భాస్కర్ వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తారు. హిమబిందు.. కోఠి మెటర్నిటీ ఆస్పత్రిలో వైద్యాధికారి. వీరు ఇక్కడ రెండస్తుల భవనం నిర్మించుకుని ఉంటున్నారు. పైఅంతస్తులో వైద్య దంపతులు ఉంటారు. కిందిభాగంలో కుటుంబ పెద్దలు ఉంటారు. మంగళవారం అర్ధరాత్రి పన్నెండున్నర దాటిన తరువాత ఒక ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు వీరు నివసించే వీధిలోకి వచ్చారు. ఇక్కడ పరిసరాలన్నీ వారు గమనించారు వీరి ఇంటికి పైఅంతస్తుకు ముగ్గురిలో ఒక యువకుడు వచ్చాడు. మిగిలిన ఇద్దరు కింద ఉండి నుంచి పరిసరాలను గమనిస్తున్నారు. వీరి ఇంటి పైభాగం ప్రధాన ద్వారం నుంచి లోపలకు ప్రవేశించే మార్గాల కోసం దుండగుడు పరిశీలన చేశాడు. లోపల ఉన్నవారిని లేని వారిని లేపి ప్రవేశించేందుకు కాలింగ్ బెల్ పలుమార్లు నొక్కాడు. లోపల ఉన్న హిమబిందు తల్లి చంద్రకళకు నిద్ర మెలకువ వచ్చింది. అయితే అర్ధరాత్రి సమయంలో అత్యవసర చికిత్స కోసం రోగులేవరైనా వచ్చారేమో అనుకుని తలుపులు తీయాలా వద్దా అని కూతురికి ఫోన్ చేసింది. ఈ సమయంతో రోగులు ఎవ్వరు రారని, తలుపులు తియ్యవద్దని కూతురు చెప్పడంతో నిద్రపోయారు. తెల్లవారిన తరువాత అర్ధరాత్రి వచ్చింది ఎవరో తెలుసుకునేందుకు సీసీ ఫుటేజీని పరిశీలించారు. ఒక వ్యక్తి లోపలకు ప్రవేశించేందుకు చేసిన యత్నాలు అందులో రికార్డు అయి ఉన్నాయి. వచ్చిన వ్యక్తి నిక్కరు వేసుకుని ఉండటంతో చెడ్డీగ్యాంగ్‌గా అనుమానాలు వచ్చాయి. విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. డీఐ యాదయ్య, ఎస్సై మురళీమోహన్, సిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆ సమయంలో వచ్చినవారు రోగులనుకుని తలుపులు తీసి ఉంటే తమ పరిస్థితి ఎలా ఉండేదో అని రాంమోహన్ కుటుంబీకులు ఆందోళన చెందారు. సీసీఫుటేజీ ఆధారంతో నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే మల్కాజిగిరి పోలీసులకు 040-27853988 ఫోన్ ద్వారా సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



సీసీ ఫుటేజీలో నమోదైన దుండగుడి కదలిక

రేపటి నుంచి 11 వరకు నిషేధాజ్ఞలు

హైదరాబాద్, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నగరంలో కొన్ని ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు విధిస్తూ పోలీస్ కమిషనర్ వీవీ శ్రీనివాసరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 5 ఉదయం ఆరు నుంచి 11వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. సచివాలయ పరిసరాలు, బూర్గుల రామకృష్ణరావు భవనం, బల్దియా కార్యాలయం, మింట్ కాంపౌండ్, నిజాం కళాశాల, అసెంబ్లీ, పబ్లిక్‌గార్డెన్ పరిసర ప్రాంతాలతో పాటు ట్యాంక్‌బండ్ మార్గం, ఐమ్యాక్స్ ఎన్టీఆర్ మార్గ్, ఖైరతాబాద్ చౌరస్తాలో ఆంక్షలు ఉంటాయని వివరించారు. సభలు, సమావేశాలు, మైక్‌లు, సంగీతం, ప్రసంగాలు, నృత్యాలు నిషేధమని స్పష్టం చేశారు. మరణాయుధాలు వెంట తీసుకురావద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యమైన సభలు, సమావేశాల నిర్వహణకు పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు.

సమాచార వాహిని

మార్గదర్శి చిట్టి గ్రూపుల వివరాలివీ

హైదరాబాద్: మార్గదర్శి చిట్‌ఫండ్ లక్డికాపూల్ బ్రాంచిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్టి గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కోసం ఎన్.పి.మాలకొండయ్య, బ్రాంచి మేనేజరు, లక్డికాపూల్‌ను సంప్రదించవచ్చు. ఫోన్ నెంబర్లు: 040-23442156/ 57/ 58, 9133370475, మొబైల్ నెంబరు: 9000771334.

చిట్టి గ్రూపు	నెలలు	నెలసరి చిట్టి	చిట్టి విలువ
LT VL	50	1,00,000	50,00,000
LT DL	50	50,000	25,00,000
LT XL	50	20,000	10,00,000
LT TL	50	10,000	5,00,000
LT BL	50	5,000	2,50,000
FT ZL	40	25,000	10,00,000
FT NL	40	12,500	5,00,000
FT UL	40	7,500	3,00,000
FT BL	40	5,000	2,00,000
FT WL	40	2,500	1,00,000
ST VVL	25	2,00,000	50,000,00
ST TL	25	10,000	2,50,000
ST PL	25	4,000	1,00,000
ST ML	25	2,000	50,000

పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

విజయవాడ, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. కాచిగూడ - విశాఖపట్నం (07016) ప్రత్యేక రైలు ఈ నెల 6, 13, 20, 27 తేదీల్లో కాచిగూడలో సాయంత్రం 6.45కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.50కి విశాఖపట్నం చేరుకోనుంది. మల్కాజిగిరి, చల్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

● తిరుపతి - కాచిగూడ (07146) రైలు ఈ నెల 8, 15, 22 మార్చి 1న తిరుపతిలో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.30కి కాచిగూడ చేరుకుంటుంది. రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, మధిర, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ఖాజీపేట, జనగాం స్టేషన్లలో ఆగుతుంది.

● హైదరాబాద్ - విశాఖపట్నం - హైదరాబాద్ (07148) రైలు ఈ నెల 10, 12 తేదీల్లో హైదరాబాద్‌లో సాయంత్రం 5.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.15కి విశాఖ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07147 నెంబరుతో ఈ నెల 11, 13 తేదీల్లో విశాఖపట్నంలో సాయంత్రం 6.50కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.45కి హైదరాబాద్ చేరుకోనుంది. దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ స్టేషన్లలో ఆగుతుంది.

ఫైర్ సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ

కాచిగూడ, న్యూస్‌టుడే: నేషనల్ సెంటర్ ఫర్ ఫైర్ సేఫ్టీ, హెల్త్ సేఫ్టీ, ఎన్విరాన్‌మెంట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ, ఇంజినీరింగ్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ విమలారెడ్డి తెలిపారు. డిప్లొమా, పీజీ డిప్లొమా, మాస్టర్ డిప్లొమా ఇన్ ఫైర్, ఇండస్ట్రియల్, హెల్త్ సేఫ్టీలో శిక్షణ ఇస్తామన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ అభ్యర్థులు కోర్సుల్లో చేరేందుకు అర్హులన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఫీజు రాయితీ ఉంటుందని, ఈ నెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు ఫోన్ నంబర్లు: 7036870455, 9701496748 నంబర్లలో సంప్రదించాలన్నారు.

దాడి ఘటన నిందితుల అరెస్టు

సీసీ కెమెరా దృశ్యాలే పట్టించాయి..!



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ భిక్షంరెడ్డి తదితరులు

అబిడ్స్ : గత నెల 28వ తేదీ రాత్రి ఏడు గంటల సమయంలో బషీర్‌బాగ్‌లోని నిజాం న్యాయ కళాశాల ఎదురుగా ముగ్గురు వ్యక్తులు కారులో దూసుకువచ్చి ఆర్టీసీ మినీ బస్సును ఢీ కొట్టారు. అంతటితో ఆగకుండా బస్సులోని ప్రయాణికులపై విచక్షణా రహితంగా దాడి చేశారు. దీంతో బస్సు డ్రైవర్, కండక్టర్ అడ్డుకొనే ప్రయత్నం చేయగా.. వారిపైనా దాడికి దిగి అక్కడి నుంచి జారుకున్నారు. దుండగుల దాడిలో పలువురు గాయపడ్డారు. గాయపడిన బాధితులు అబిడ్స్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాలలో నిక్షిప్తమైన దృశ్యాల ఆధారంగా దాడికి కారణమైన ముగ్గురు నిందితులను గుర్తించి బుధవారం అరెస్టు చేశారు. అబిడ్స్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ భిక్షంరెడ్డి, సీఐ సీఐ గంగారామ్, డీఐ మోహన్‌కుమార్, ఎస్సై లక్ష్మణ్‌లతో కలిసి వివరాలు వెల్లడించారు. దాడి ఘటనపై దర్యాప్తు చేపట్టి సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన దృశ్యాల ఆధారంగా నిందితులు మహ్మద్ సర్ఫరాజ్ (32), ముక్తాధర్(28), షాబేర్ హుస్సేన్ అలియాస్ సయ్యద్ షాబేర్(23)లను గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.9,486 నగదు, ఐదు చరవాణులు, కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

అంకుర సంస్థలకు చేయూతనిచ్చేలా కార్యశాల

ఐఓసీఎల్ డైరెక్టర్ రామకుమార్

ఈనాడు-హైదరాబాద్: హైడ్రోకార్బన్ రంగంలో కొత్త ఆవిష్కరణల కోసం ఏర్పడే అంకుర సంస్థలకు చేయూత నిచ్చేందుకు ఐఐటీ-హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యశాల దోహదపడుతుందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) ఆర్ అండ్ డి డైరెక్టర్ ఎస్.ఎస్.వి.రామకుమార్ అన్నారు. ఈ రంగంలో అంకుర సంస్థలను ప్రోత్సహించేందుకు గత ఏడాది రూ.30కోట్లతో కార్పస్ నిధిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. తద్వారా వైవిధ్య ఆవిష్కరణలకు ఆస్కారం కలుగుతుందన్నారు. ఐఐటిలో జరిగిన కార్యశాలలో ఆయన మాట్లాడారు. సంచాలకుడు పి.జె నారాయణన్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పరిశోధనలను పరిశ్రమలకు అనుసంధానం చేసేందుకు ఐఐటి చొరవ తీసుకుంటోందన్నారు. ఐఓసిఎల్‌కు చెందిన దాదాపు 30మంది అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



దైనందినిని విడుదల చేస్తున్న మంత్రి పద్మారావు, అధికారులు

పారదర్శక పాలన అందిస్తున్నాం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: తెలంగాణలో సారా విక్రయాలకు అడ్డుకట్ట వేశామని అబ్కారీ శాఖ మంత్రి టి.పద్మారావు అన్నారు. తమ శాఖలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. బుధవారం సచివాలయంలో ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం దైనందిని మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని వాహనాల కొనుగోలుకు వినియోగించుకునే విషయమై సీఎంతో చర్చిస్తామన్నారు. ఎక్సైజ్ కమిషనర్ సోమేష్‌కుమార్, టీఎస్‌బీసీఎల్ ఛైర్మన్ దేవీప్రసాద్, సంఘం అధ్యక్షుడు వివేకానందరెడ్డి పాల్గొన్నారు.

నగరంలో ఈనాడు

● సైదాబాద్ రామాలయం నుంచి ఉదయం 7.30గంటలకు వరల్డ్ బ్రెయిలీ డే సందర్భంగా నేత్ర విద్యాలయం ఆధ్వర్యంలో 'వాకథాన్' నడక ● దారుషిఫాలోని ఫుట్‌బాల్ మైదానంలో సాయంత్రం 4గంటలకు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ● రవీంద్రభారతిలో సాయంత్రం 5గంటలకు శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నటభూషణ్ శోభన్‌బాబు జయంతి వేడుకలు.. 'రాజువయ్యా.. మహ రాజువయ్యా.. స్వరాభిషేకం ● చిక్కడపల్లి శ్రీ త్యాగరాయగానసభలో సాయంత్రం 5.30గంటలకు 'వేటూరి' జయంతి సందర్భంగా 'రాగరాగిణి విశిష్ట సాహితీ పురస్కారం.. సంగీత విభావరి. మరో వేదికపై సాయంత్రం 6గంటలకు 'శతకపద్యాలు- పురాణాలతో సమన్వయం' అంశంపై ప్రసంగం. ● రవీంద్రభారతి సమావేశ మందిరంలో సాయంత్రం 6గంటలకు మాదిరాజు రామకోటేశ్వర్‌రావు రచించిన 'స్వీయ చరిత్ర- అభ్యుదయ తెలంగాణ చరిత్రాంశములు' పుస్తకావిష్కరణ ● బంజారాహిల్స్ గొతెజంత్రంలో సాయంత్రం 6.45గంటలకు కృష్ణాకృతి ఫెస్టివల్ ఆఫ్ ఆర్ట్ అండ్ కల్చర్ సంస్థ రూపొందించిన చిత్రకళా ప్రదర్శన.. కళాకృతి ఆర్ట్ గ్యాలరీలో రాత్రి 7.30గంటలకు కృష్ణాకృతి ఫెస్టివల్ ఆఫ్ ఆర్ట్ అండ్ కల్చర్ వేడుకలు ప్రారంభం.

సైబరాబాద్ కమిషనరేట్‌లో ఏడుగురు ఇన్‌స్పెక్టర్ల బదిలీ

రాయదుర్గం, న్యూస్‌టుడే: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఏడుగురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేశారు. ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు పొందిన 19మంది 2007 బ్యాచ్ ఎస్‌ఐలకు పోస్టింగులు ఇస్తూ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇవీ.. రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓ ఎం.గంగాధర్ గచ్చిబౌలికి, ఎం.రాంబాబు మాదాపూర్ సీసీఎస్ నుంచి రాయదుర్గం, ఇ.శ్రీనివాస్‌రెడ్డి శంషాబాద్ జోన్ ఎస్‌ఓటీ నుంచి ఐటీ కారిడార్ మహిళా ఠాణాకు, మాదాపూర్ డీఐ కె.శశాంక్‌రెడ్డి శంకర్‌పల్లి ఎస్‌హెచ్‌ఓగా, జి.రాజ్‌గోపాల్‌రెడ్డి మాదాపూర్ ట్రాఫిక్-2 నుంఇచ ట్రాఫిక్-1కు, జె.వేణుగోపాల్ బాలానగర్ ట్రాఫిక్-2 నుంచి సైబర్ క్రైం పీఎస్ (అటాచ్), టి.నర్సింగ్‌రావు మాదాపూర్ ట్రాఫిక్-1 నుంచి గచ్చిబౌలి ట్రాఫిక్-1కు బదిలీ అయ్యారు. ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన కొక్కొండ బాలరాజు సీసీఎస్ శంషాబాద్‌కు, దాసరి రాజుఅశోక్ రాజేంద్రనగర్ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా, ఎం.ప్రవీణ్ కుమార్ ఎస్‌ఓటీ శంషాబాద్ జోన్‌కు, ఎన్.తిరుపతి బాలానగర్, సనత్‌నగర్ డీఐగా, కె.నవీన్‌కుమార్ నార్సింగి అదనపు ఇన్‌స్పెక్టర్‌గా, సైదులు పోలె మాదాపూర్ డీఐగా, పొల్లూరి నరేష్ సైబరాబాద్ పోలీసు కంట్రోల్ రూం, గోపు గోపినాథ్ కేపీహెచ్‌బీ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా, రవి మొగిలిచెర్ల మాదాపూర్ ట్రాఫిక్-2, జక్కుల హనుమంత్ మైలార్‌దేవ్‌పల్లి అదనపు ఇన్‌స్పెక్టర్‌గా, వీరజాల సుధీరకుమార్ మాదాపూర్ సీసీఎస్, శివకుమార్ వల్పుల సైబర్ క్రైం పీఎస్, కట్కం శ్రీనివాస్ సైబర్ క్రైం ఠాణా, ఎం.మహేష్‌గౌడ్ కూకట్‌పల్లి అదనపు ఇన్‌స్పెక్టర్‌గా, ఎం.భూపతి బాలానగర్ పీఎస్, పి.యాదయ్యగౌడ్ మాదాపూర్ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా, టంగుటూరి శ్రీను అల్వాల్ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా, సీహెచ్ రామయ్య గచ్చిబౌలి అదనపు ఇన్‌స్పెక్టర్‌గా, డి.దస్రు పీసీఆర్ సైబరాబాద్‌లో నియమితులయ్యారు.

ఆర్టీసీ బస్సు సీట్లకు నిప్పంటించిన యువకుల అరెస్ట్



పోలీసుల అదుపులో నిందితులు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సులో పెట్రోల్ పోసి సీట్లను నిప్పు అంటించిన ఇద్దరు యువకులను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఉత్తరమండలం డీసీపీ సుమతి, గోపాలపురం ఏసీపీ శ్రీనివాస్‌రావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ల కథనం ప్రకారం.. హన్మకొండకు చెందిన చెందిన గోవింద నరేష్(29) ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తూ ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కరీంనగర్ జిల్లా బెజ్జంకి గ్రామానికి చెందిన అనిల్ ఎల్‌ఎల్‌బీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఇతడు కూడా ఎంఎస్‌ఎఫ్‌లో పనిచేస్తున్నాడు. అయితే గతేడాది డిసెంబరు 21న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణను అరెస్టను నిరసిస్తూ ఇరువురు జామై ఉస్మానియా ప్రాంతంలో పార్కింగ్ చేసిన ముషీరాబాద్ డిపో బస్సులోని వెనుక సీట్లపై పెట్రోలు పోసి నిప్పు పెట్టారు. బస్సులో కొంత భాగం కాలిపోగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అక్కడ నుంచి వెళ్లి పోయారు. బస్సు డ్రైవర్ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు..సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు.

కళలపై పరిశోధనలు అవసరం..: కె.స్వామిగౌడ్



నృత్యోత్సవ ప్రారంభ కార్యక్రమంలో స్వామిగౌడ్, లక్ష్మణ్ తదితరులు



ఆకట్టుకొన్న కళాకారులు

ఘనంగా సృజన జాతీయ నృత్యోత్సవం

నారాయణగూడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగం కావాలంటే తెలుగు తప్పనిసరి చేయడంతో పాటు ఏదైన ఒక కళలో కూడా ప్రావీణ్యం ఉండాలనే నిబంధన పెడితే బాగుంటుందని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ కె.స్వామిగౌడ్ అభిప్రాయపడ్డారు. అప్పుడే మన భాషను బతికించుకోవడంతో పాటు తరతరాల వారసత్వ సంపదగా మనవైన కళలను భావితరాలకు అందించిన వాళ్లమవుతామన్నారు. సృజన సాంస్కృతి, సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో 'సృజన జాతీయ నృత్యోత్సవం' బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యఅతిథి కె.స్వామిగౌడ్ మాట్లాడుతూ.. అప్పుడు నందమూరి తారకరామారావు పంచెకట్టులో 'నేనురా తెలుగువాడిని, నాదిరా ఆంధ్ర' అని నినదించేంత వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందని, తెలుగు ప్రజలుంటారని దిల్లీలో తెలియదన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంతో తెలంగాణ వారికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. కళలపై విస్తృతమైన పరిశోధనలు జరగాలని, వాటిని పాఠశాల స్థాయి నుంచి పిల్లలకు అందుబాటులో ఉంచాలని స్వామిగౌడ్ సూచించారు. అప్పుడే పిల్లలకు కళల పట్ల ఆసక్తి, అభిమానం, గౌరవం పెరుగుతాయన్నారు. తెదేపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రమణ మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వం అనే మాటకు నిలువెత్తు సాక్ష్యం మనదేశమన్నారు. కళలు, కళాకారుల పట్ల అందరూ దృష్టి సారించాలన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే డా.కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలుగు మహాసభలను నిర్వహించి కళలు, సాహిత్యం వంటి ప్రక్రియలు నిరంతరంగా కొనసాగుతాయని గొప్పగా ప్రకటించారని, అయితే అంతా గప్‌చుప్‌గా అయిపోయిందన్నారు. బాచుపల్లిలో తెలుగువర్సిటీ భవనం, వసతి గృహాలను ఏర్పాటు చేశారుకానీ, అక్కడ విద్యార్థులకు కనీస వసతులు కూడా లేవన్నారు. ప్రభుత్వం దృష్టిని సారించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మధు వారణాసి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నృత్యశాఖ ఆచార్యులు జొన్నలగడ్డ అనురాధ మాట్లాడారు. నిర్వాహకులు అంజనా చౌదరి స్వాగతం పలికారు. ప్రధాన కార్యదర్శి పి.రమ్య తేజ నివేదికను సమర్పించారు. తొలి రోజు రమ్యతేజ కూచిపూడి నృత్యం, మేఘన బృందం మట్కీ, పవన్‌కుమార్ బృందం పేరిణి ప్రదర్శన, సంధ్యా పవన్ బృందం లాస్యం నృత్యం, కర్ణాటకకు చెందిన కృష్ణమూర్తి బృందం యక్షగానం, ప్రగతి బృందం ఘూమర్ నృత్యం ఆకట్టుకున్నాయి.



మాట్లాడుతున్న కాకి మాధవరావు

'సూరేపల్లి సుజాతపై దాడి అప్రజాస్వామికం'

సోమాజిగూడ, న్యూస్‌టుడే: సంబంధంలేని అంశంపై ప్రొ.సూరేపల్లి సుజాతపై సామాజిక మాధ్యమంలో అప్రజాస్వామిక దాడి జరుగుతోందని, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు పేర్కొన్నారు. బుధవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. మనుధర్మ శాస్త్రాన్ని యువకులు దహనం చేస్తే ఆమెను విమర్శించడమేంటని ప్రశ్నించారు. కోరెగావ్‌కు ఏటా దళితులు వెళ్తున్నట్లుగానే ఈ సారీ వెళ్లారని, దాన్ని అడ్డుకోవడం, దాడులు చేయడమేంటని ప్రశ్నించారు. దేశంలో దళిత వ్యతిరేక విధానాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ విశ్రాంత ప్రిన్సిపల్ వైబీ సత్యనారాయణ, దళిత స్త్రీశక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ, ఆఫీసర్స్ ఫోరం ప్రతినిధి డా.ఎన్.సిద్దోజురావు తదితరులు మాట్లాడుతూ సుజాత ప్రొఫెసర్‌గా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ పేద, దళిత వర్గాలకు అన్యాయం జరిగితే అండగా ఉంటున్నారని, అది ఆర్‌ఎస్‌ఎస్‌కు ఇబ్బందిగా ఉంటోందన్నారు. దేశంలో మూడేళ్లుగా మానవ హక్కులకు భంగం కలిగే చర్యలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. సురేపల్లి సుజాతపై జరుగుతున్న మానసిక దాడిపై పోలీసులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుజాతకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉస్మానియా యూనివర్సిటీదేనని సూచించారు. సమావేశంలో ఓయూ అచార్యులు డా.బాబూరావు ఉన్నారు.

పండిత శిక్షణ పూర్తి చేసిన వారిని టీఆర్‌టీకి అనుమతించాలి

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్వాన్, ప్రవీణ, మాధ్యమ, విశారద పండిత శిక్షణ పూర్తి చేసిన నిరుద్యోగ హిందీ పండితులకు టీఆర్‌టీ రాసేందుకు అనుమతించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బుధవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి జి.విశ్వరూపం మాట్లాడుతూ.. హిందీ పండిత శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులు టీఆర్‌టీకి అనర్హులని ప్రకటించడంతో వేలాది మంది నిరుద్యోగులు వీధిన పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టెట్ రాసి ఉత్తీర్ణత సాధించారని, టీఆర్‌టీకి సిద్ధమవుతున్న తరుణంలో హఠాత్తుగా జీఓ 25 తీసుకురావడంతో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ హిందీ పండితులను టీఆర్‌టీకి అనుమతించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని గుర్తు చేశారు. యూజీసీ గుర్తింపు లేకపోవడంతో ఈ అర్హతలను పరిగణించలేమని అధికారులు పేర్కొంటున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లేని యూజీసీ గుర్తింపు తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు వర్తిస్తుందన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు.

రేపు మిస్టర్ ఇండియా-2018 పోటీలకు జట్టు ఎంపిక

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే : యాదాద్రి భువనగిరి జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్‌తో కలిసి ఈ నెల 5న మిస్టర్ తెలంగాణ ఓపెన్ బాడీబిల్డింగ్ పోటీలతో పాటు మిస్టర్ ఇండియా-2018 పోటీలకు సీనియర్ జట్టు ఎంపిక నిర్వహించనున్నట్లు తెలంగాణ బాడీబిల్డింగ్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి ఎస్.మోహన్ పేర్కొన్నారు. భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం పోటీలు జరుగుతాయన్నారు. 55-100 కిలోల విభాగాల్లో పోటీలుంటాయన్నారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు పురస్కారంతో పాటు ధ్రువపత్రం, మిస్టర్ తెలంగాణ-2018 పురస్కారం ప్రదానం చేస్తామన్నారు. పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను మహారాష్ట్రలోని పూణేలో మార్చి నెలలో జరిగే మిస్టర్ ఇండియా-2018 పోటీల్లో పాల్గొనే సీనియర్ జట్టుకు ఎంపిక చేస్తామని మోహన్‌రావు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన వారు వివరాల కోసం.. చరవాణి నంబర్లు 98498 69860, 99481 67453, 96661 99920 లలో సంప్రదించాలన్నారు.

అఖిల పక్షాన్ని పంపాలని ఎమ్మార్పీఎస్ ధర్నా

నాంపల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టేందుకు అఖిల పక్షాన్ని వెంటనే దిల్లీకి పంపాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు సుంకపాక దేవయ్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, అధికార ప్రతినిధి దండు సురేందర్ తదితరుల నేతృత్వంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై తెరాస ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని ధ్వజమెత్తారు. అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకుపోవడంలో జాప్యం జరిగితే కేసీఆర్ ప్రభుత్వం మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. భాజపా ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. చెప్పులు కుట్టే, డప్పులు కొట్టే మాదిగలకు నెలకు రూ.2వేలు ఫించన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్లపై వారు ఇంఛార్జి జాయింట్ కలెక్టర్ నిఖిలను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు.

రాష్ట్రపతి నిలయానికి రెండో రోజు పెరిగిన రద్దీ

అల్వాల్, న్యూస్‌టుడే: బొల్లారం రాష్ట్రపతి నిలయాన్ని బుధవారం 1998 మంది సందర్శించారు. ఉదయం నుంచే పర్యాటకుల సంఖ్య పెరిగింది. రెండో రోజూ పాఠశాలలు, కళాశాల విద్యార్థులతో పాటు పలువురు పర్యావరణ ప్రేమికుల సందర్శించారు. నగరం నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి సందర్శకులు తరలివచ్చారు. గంటల కొద్ది నిలయంలోని ఉద్యాన వనాలు, తోటల్లో ఉల్లాసంగా గడిపారు. సంవత్సరాలనాటి మర్రి వృక్షాల ఊడలతో ఆడుతూ పాడుతూ ఆహ్లాదాన్ని ఆస్వాదించారు. రానున్న రోజుల్లో పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండడంతో ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిలయం అధికార వర్గాలు తెలిపాయి.

జేఎన్‌టీయూ ఎదుట విద్యార్థుల ఆందోళన



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ముందు బుధవారం రాత్రి అశోకా బిజినెస్ స్కూల్ ఎంబీఏ విద్యార్థులు ఆందోళనచేశారు. ద్వితీయ ఏడాది మొదటి సెమిస్టర్ పరీక్షలు రాయకుండా తమను డిటైన్డ్ చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. కళాశాల చేసిన తప్పిదానికి విద్యార్థులను బలి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అశోకా కళాశాలవారు మల్కాపూర్‌లో కొంతకాలం, వనస్థలిపురంలో మరికొంతకాలం తరగతులు నిర్వహించి విద్యార్థులను అయోమయానికి గురిచేశారన్నారు. ఫ్యాకల్టీ సరిగా లేదని చెప్పినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు హాజరు సరిపోలేదని ద్వితీయఏడాది మొదటి సెమిస్టర్ పరీక్షలకు హాజరుకాకుండా 30మందిని అనర్హులుగా తేల్చడం అన్యాయమని చెప్పారు. పరీక్షలకు అనుమతి ఇవ్వాలని వీసీ వేణుగోపాల్‌రెడ్డిని కలిసి కోరారు.

గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు అనుమతి

గచ్చిబౌలి: ఎప్పటి నుంచో ప్రతిపాదనలో ఉన్న గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు సమాచారం. నార్సింగి, గచ్చిబౌలి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలను కలుపుకొని ఈ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ట్రిపుల్‌ఐటీ జంక్షన్‌లో ఉన్న గచ్చిబౌలి పాతపోలీస్ స్టేషన్ భవనాన్ని కొత్త ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు కేటాయించనున్నారు. ఇందులో భాగంగానే మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న నర్సింగ్‌రావును గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ బుధవారం సీపీ సందీప్ శాండిల్య ఉత్తర్వులు జారీచేశారు. మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న రాజగోపాల్‌రెడ్డికి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	90–00	90–00
రిటైల్	112–00	110–00
డ్రెస్డ్	162–00	160–00
స్కిన్‌లెస్	185–00	187–00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121



బతుకు బాట జోలపాట

ఎల్లయ్య కుటుంబం మహబూబ్‌నగర్ నుంచి నగరానికి వలస వచ్చింది. కొడుకు, కోడలు పనికి వెళుతుండగా... తాను మనవడిని వెంటేసుకొని ఇలా మొక్కజొన్న కంకుల బండి నడిపిస్తున్నాడు.

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల యూనిట్లను పూర్తిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జేసీ నిఖిల

నాంపల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల ద్వారా ఆర్థిక చేయూత పథకాల కింద 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మిగిలిన యూనిట్లను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా ఇంఛార్జి జాయింట్ కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మిగిలిన యూనిట్లను కూడా 15 రోజుల్లోగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్థిక చేయూత (ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్) పథకాల పురోగతి అంశంపై బుధవారం తన ఛాంబర్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా నిఖిల మాట్లాడుతూ పూర్తిచేయడంలో ఇబ్బందులు ఉంటే ఎల్.డి.ఎం.ను వ్యక్తిగతంగా సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. లీడ్ మేనేజర్ నాగేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి. హన్మంత్‌నాయక్, బీసీ అభివృద్ధి శాఖ ఇంఛార్జి డి.డి. మంజుల, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరీదేవి పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ పాలసీలపై అవగాహన కల్పించాలి...: వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలు చేసే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇంఛార్జి జేసీ నిఖిల వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. బుధవారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ట్యూబెక్టమీ, వెసెక్టమీ శస్త్రచికిత్సలు నిర్వహించినపుడు రోగులు మృతిచెందితే రూ.2లక్షలు, శస్త్రచికిత్స తర్వాత నెలలోపు మృతిచెందితే రూ.50వేలు, ఆపరేషన్ ఫెయిలైతే రూ.30వేలు, అనారోగ్య సమస్యలు ఏర్పడితే రూ.25వేలు నష్ట పరిహారాన్ని అందించేందుకు ప్రభుత్వం నిబంధనలను రూపొందించిందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.పద్మజ, అదనపు డీఎంహెచ్‌వో డా.సరళకుమారి తదితరులు పాల్గొన్నారు.



One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

What is critical temperature?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2} nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of CO_2 = 30.98°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A. \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1.$ $\quad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainty. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

గచ్చిబౌలి: నోబెల్ పురస్కార గ్రహీత, జపాన్ దేశానికి చెందిన ఆచార్య హిరోషి అమానో బుధవారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని సందర్శించారు. క్యాంపస్‌లోని డీఎస్‌టీ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొన్న ఆయన 'బ్లూ ఎల్‌ఈడీస్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఎలక్ట్రానిక్స్ ఫర్ డెవలపింగ్ సస్టేనబుల్ స్మార్ట్ సొసైటీ' అంశంపై ప్రసంగించారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, 5జీ కమ్యూనికేషన్స్, ఇంటర్నెట్ ఆఫ్ ఎనర్జీ, వైర్‌లెస్ పవరింగ్ రంగాల్లో గల్లియం నైట్రేడ్ పాత్రపై ఆయన విద్యార్థులకు వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందరికీ అందుబాటు ధరలో ఉండాలన్నారు. అనంతరం విద్యార్థుల సందేహాలను ఆయన నివృత్తిచేశారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య అప్పారావు, ఓయూ వీసీ ఆచార్య రామచంద్రం, హెచ్‌సీయూ భౌతికశాస్త్రం ఆచార్యులు బిందు, శ్రీనాథ్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హిరోషి



ప్రసంగిస్తున్న కేటీఆర్.. చిత్రంలో నాయిని, మహేందర్‌రెడ్డి తదితరులు

ప్రజల కోసమే నగరాభివృద్ధి

రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

మాదాపూర్, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతోనే నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఇవాంక ట్రంప్‌ల కోసం కాదని రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీరామారావు అన్నారు. 2018లో అభివృద్ధి పనులన్నీ అమలై వాటి ఫలాలు ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరాన్ని ఇయర్ ఆఫ్ ఎగ్జిక్యూషన్‌గా ఆయన అభివర్ణించారు. ఎస్ఆర్‌డీపీ పనుల్లో భాగంగా రూ.44కోట్లతో మాదాపూర్ అయ్యప్పసొసైటీలో నిర్మించిన అండర్‌పాస్‌వేను బుధవారం కేటీఆర్‌తో పాటు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డిలు హాజరై ప్రారంభించారు. సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ విశ్వనగరాన్ని ఒక్క రాత్రిలో నిర్మించలేమని, దానికి కొంత సమయం పడుతుందన్నారు. నాలుగుదశల్లో రూ.23వేల కోట్లతో ఎస్ఆర్‌డీపీ పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం నగరంలోని 19ప్రాంతాల్లో రూ.3,200 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. మొదటిది అయ్యప్పసొసైటీ అండర్‌పాస్‌వే అని పేర్కొన్నారు. 12నెలల్లో పూర్తిచేసే లక్ష్యంతో చేపట్టిన అండర్‌పాస్‌వే పనులను 9 నెలల్లోనే పూర్తిచేయడం అభినందనీయమన్నారు. 2019 చివరినాటికి నగరంలో లక్ష రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. నాయిని మాట్లాడుతూ నగరంలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో మిగిలిపోయిన మెట్రో మార్గాల పనులను త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. మెట్రో స్టేషన్లకు వెళ్లేందుకు వివిధ కాలనీలనుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోందన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో 29 రాష్ట్రాల ప్రజలు నివాసముంటున్నారని, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అనంతరం అండర్‌పాస్ వే నిర్మాణ పనులను గడువుకంటే ముందే పూర్తి చేసేలా పనిచేసినందుకు జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీరు శ్రీధర్, ఇతర ఇంజినీరింగ్ విభాగం అధికారులను, గుత్తేదారును కేటీఆర్ సన్మానించారు. మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కమిషనర్ జనార్దన్‌రెడ్డి, జోనల్ కమిషనర్ హరిచందన, ఉప కమిషనర్ వెంకన్న, కార్పొరేటర్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన అండర్‌పాస్ వే ఇదే





జలకాలాటలలో జగమే మరిచి!

చార్మినార్, న్యూస్‌టుడే: నెహ్రూ జూపార్కులోని ఏనుగుల సఫారీ ఎన్‌క్లోజర్‌ను అధికారులు ఆధునికీకరించారు. అసోంకు చెందిన కళాకారులతో అందమైన బొమ్మలతో ముస్తాబు చేశారు. ఏనుగుల జలకాలాటలకు నీటిని వెదజల్లే కొలనును సిద్ధం చేశారు. జూలో ప్రస్తుతం ఆరు ఏనుగులు ఉన్నాయి. వీటిలో ఆశ(75)అనే ఆడ ఏనుగు జూ ప్రారంభమైనప్పటి నుంచి ఉంది. ఆడ ఏనుగులు రాణి(45), జమున (40), వనజ(53) ఉన్నాయి. ఏడాదిన్నర క్రితం శంషాబాద్ సర్కస్ నుంచి స్వాధీనం చేసుకొని తీసుకువచ్చిన సీత (32) తక్కువ వయస్సు కలిగిన ఆడ ఏనుగు. జూలోని విజయ్(42)అనే మగ ఏనుగుకు దీనిని జోడీగా అధికారులు భావిస్తున్నారు. ఈ రెండింటినీ త్వరలోనే కొలనులోకి వదులుతామని జూ వెటర్నరీ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ ఎం.ఎ.హకీం వివరించారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్నవన్నీ తనివితీరా జలాకాలాటలతో గడుపుతున్నాయి.

అంబర్‌పేట

గోల్నాకలో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (బుధవారం నాటివి.. కిలో రూపాయలలో) ... టమాట-7, ఆలుగడ్డ-15, వంకాయ 30, క్యాబేజీ-30, బెండకాయ-35, దొండకాయ-25, కాకరకాయ-40, బీన్స్-35, దోసకాయ-25, సొరకాయ-15, బీరకాయ-35, క్యాప్సికం-30, చామగడ్డ-35, క్యారేట్ -40, పచ్చిమిర్చి- 30, ఉల్లిగడ్డ-35, వెల్లుల్లి-50, అల్లం-40.

తొలగించకుంటే..ముప్పు తప్పదు



అంబర్‌పేట పోలీసు స్టేషన్ వద్ద రహదారిపై ప్రమాదానికి గురైన కారు ఉంటోంది. పన్నెండు రోజులుగా అక్కడే ఉంటోంది. దాన్ని తొలగించడం లేదు. దీంతో వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.

మద్యపానప్రియుల వాహనాలు స్వాధీనం



ద్విచక్ర వాహనదారుడిని పరీక్షిస్తున్న ట్రాఫిక్ పోలీస్

న్యూస్‌టుడే, కాచిగూడ

మద్యం తాగి వాహనాలను నడుపుతున్న వారిపై నగర ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నా వారిలో మార్పు రావడం లేదు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ కాచిగూడ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు. అలా పట్టుబడ్డ వారి వాహనాలను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నగరంలో రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మద్యం తాగి వాహనాలను నడిపిన వారి వల్లే జరిగాయి. రోడ్డు ప్రమాదాల్లో అమాయకులు దుర్మరణం చెందుతున్నారు. ప్రమాదాలను నివారించడానికి నగర

కోర్టులో నిందితుల హాజరు నేడు

ట్రాఫిక్ పోలీసులు మద్యం మత్తులో వాహనాలను నడుపుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. అయినా కూడా వారి ప్రవర్తనలో మార్పు కనిపించడం లేదు.

ముందస్తు హెచ్చరిక

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం మత్తులో వాహనాలను నడుపొద్దని పోలీసులు విస్తృతంగా ప్రచారం చేశారు. అయినా మందుబాబులు పోలీసుల విజ్ఞప్తులను బేఖాతరు చేశారు. అతిగా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం తాగి వాహనాలను నడిపే వారిని గుర్తించడానికి కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. అంబర్‌పేట ఆరో నంబర్ చౌరస్తా, రామంతాపూర్ విశాల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు రెండు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు రమణ్, రాయప్ప సిబ్బందితో కలిసి కేంద్రాల్లో వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేశారు. తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతుండగా పలువురు ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు.



కారు యజమానికి బ్రీత్ ఎనలైజర్ పరీక్ష

మందుబాబులకు కౌన్సిలింగ్

నూతన సంవత్సర వేడుకల్లో మద్యం తాగి వాహనాలను నడిపిన వారు మొత్తం 73 మంది కాచిగూడ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు. వారిలో 60 మంది ద్విచక్రవాహనదారులు, ఇద్దరు ఆటోవాలాలు, 11 మంది కారు డ్రైవర్లు, యజమానులు ఉండటం గమనార్హం. వారిని కౌన్సెలింగ్ నిమిత్తం బేగంపేట, గోషామహల్‌లోని ట్రాఫిక్ పోలీస్ శిక్షణ కేంద్రానికి పంపించారు. కౌన్సెలింగ్ చేసిన వారిని గురువారం నాంపల్లిలోని మూడో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చనున్నారు. మద్యం తాగి వాహనం నడుపుతూ మొదటిసారి పట్టుబడ్డ వారికి రూ. 2100 జరిమానా, రెండోసారి, మూడోసారి పట్టుబడ్డ వారికి రూ.3,100 జరిమానా, రెండు నుంచి ఐదు రోజుల జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

భాజపా అంబర్‌పేట బీసీ మోర్చా సమావేశం

గోల్నాక, న్యూస్‌టుడే: భాజపా అంబర్‌పేట డివిజన్ బీసీ మోర్చా సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం భాజపా డివిజన్ అధ్యక్షుడు నాగభూషణచారి అధ్యక్షతన న్యూపటేల్ నగర్ సామాజిక భవనంలో బీసీ మోర్చా సమావేశం జరిగింది. భాజపా బీసీ మోర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ మాట్లాడుతూ బీసీ సమస్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు కృష్ణాగౌడ్, మహేశ్, కృష్ణ, శ్రవణ్, యాదగిరి, సత్యనారాయణ, గణేశ్, బ్రహ్మచారి, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



భాజపా అంబర్‌పేట డివిజన్ బీసీ మోర్చా సమావేశంలో నేతలు

రహదారులపై పారిశుద్ధ్యానికి చర్యలు

కాచిగూడ, న్యూస్‌టుడే: ప్రధాన రహదారులపై పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకుంటున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య తెలిపారు. రహదారులపై చెత్త వేయకుండా ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్-16 పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో కాచిగూడ డివిజన్‌లో ప్రధాన రహదారులపై ఏర్పాటు చేయనున్న 25 చెత్త డబ్బాలను ఆమె బుధవారం చప్పల్‌బజార్‌లో ఏఎంఓహెచ్ డాక్టర్ హేమలతతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఆసుపత్రుల వద్ద చెత్త డబ్బాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు కన్నా, ధార్మిక నాగేందర్ బాబ్జీ, శేషు, కిట్టూ, పరశురామ్, జ్ఞానేశ్వర్, లావణ్య, కల్యాణ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కొత్త చెత్త డబ్బాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య

ట్రాక్టర్ దొంగ అరెస్టు

నల్లకుంట: చోరీలకు పాల్పడుతున్న దొంగను అరెస్టు చేసిన సంఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ యాదగిరిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు జిల్లా ఆరెకల్లుకు చెందిన రాఘవేంద్ర మాణికేశ్వరీనగర్‌లో నివాసం ఉంటున్నాడు. బాలాజీనగర్‌లో నర్సింహులు ఈనెల 1న రాత్రి తన ట్రాక్టర్‌ను ఇంటిముందు పార్కింగ్ చేశాడు. తెల్లవారి చూసేసరికి కనిపించలేదు. పరిసరాల్లో వెతికాడు. ట్రాక్టర్ ఆచూకీ లభించలేదు. ఈ నె 2న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితుడిని గుర్తించారు. మాణికేశ్వర్‌నగర్‌లోని రాఘవేంద్ర ఇంటి వద్ద ట్రాక్టర్‌ను పెట్టుకొని ఉన్నాడని, బుధవారం రాత్రి అదుపులోకి తీసుకొని విచారించగా దొంగిలించినట్లు అంగీకరించాడని సీఐ వివరించారు. నిందితుడిని గురువారం రిమాండుకు తరలించనున్నట్లు తెలిపారు.

బలహీన వర్గాల కాలనీల్లో ఆంగ్ల పాఠశాలలు ప్రారంభించాలి



కొవ్వొత్తు ప్రదర్శనలో కంచె ఐలయ్య, విమలక్క తదితరులు



మాట్లాడుతున్న వకుళాభరణం కృష్ణమోహన్



నివాళులర్పిస్తున్న తెలంగాణ బీసీ జాగృతి నేతలు

విద్యానగర్, న్యూస్‌టుడే: బలహీన వర్గాల కాలనీల్లో ఆంగ్ల మాధ్యమ పాఠశాలలను ప్రారంభించి అందరికీ ఉచితంగా విద్య అందించాలని ఆచార్య కంచ ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ రెండు పడకగదుల ఇళ్లను ఇచ్చేంత వరకు ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని బాగ్ అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట రామకృష్ణ హట్స్‌లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. వందలాది మంది ప్రాణ త్యాగంతో సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో పాలకులు సంపన్న వర్గాల ప్రయోజనాల పాటుపడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల మహిళలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దేందుకు సావిత్రి బాయి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సీఎం కేసీఆర్ ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో టీ-మాస్ అధినేత జాన్‌వెస్లీ, సీపీఐ(ఎం) గ్రేటర్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఎం. మహేందర్, సాంస్కృతి సమాఖ్య ప్రతినిధులు అరుణ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లులో రిజర్వేషన్లు కల్పించాలి

నల్లకుంట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా బిల్లులో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం విద్యానగర్‌లోని బీసీభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ మహిళలకు 27 శాతం టికెట్లు కేటాయించాలని, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శారదాగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నేతలు వేల్పుల భిక్షపతి, రమ్య, జీవిత, లక్ష్మీ, పగిళ్లసతీష్, అంజి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే బీసీ బాలికల పాఠశాలల

కాచిగూడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రెండో విడతగా సావిత్రిబాయి పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్ తెలిపారు. తొలి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 119 జ్యోతిబా పూలే బీసీ గురుకులాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. బుధవారం రాత్రి కాచిగూడలో జాతీయ ఓబీసీ మహిళా సమాఖ్య చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఏడాది సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడుతానన్నారు. ఎంబీసీ రుణాల ద్వారా బీసీ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. బ్యాంకు గ్యారంటీ లేకుండా రాయితీతో ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు రుణాలను ఇచ్చేలా తమ కమిషన్ ద్వారా సిఫారసు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు డి.లక్ష్మి, ప్రమీల, పీబీ రాణి, జరీనాబేగం, పద్మ, నాగరాణి, రవికుమార్, శ్రీనివాస్‌చారి, మధుగౌడ్, మహేశ్, వెంకటేశ్, రాధ, రమాదేవి పాల్గొన్నారు.



విద్యానగర్‌లో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

తెలంగాణ రాష్ట్ర బీసీ జాగృతి కార్యాలయంలో

గోల్నాక, న్యూస్‌టుడే: మహిళా విద్య కోసం పాటుపడ్డ సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలోని తెలంగాణ రాష్ట్ర బీసీ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో బీసీ జాగృతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు లింగంగౌడ్, ప్రధాన కార్యదర్శి కె.సుదర్శన్, సంయుక్త కార్యదర్శి పి.యాదగిరి, కార్యనిర్వాహక కార్యదర్శి మహేశ్, కార్యదర్శి వేణుగోపాల్‌చారి, అంజయ్య, విజయ్, వెంకటేశ్‌చారి తదితరులు సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

అంబర్‌పేట

నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహ ప్రతిష్ఠాపన పనులు

విద్యానగర్, న్యూస్‌టుడే: ప్రముఖ సంఘ సేవకురాలు, దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహ నిర్మాణ ప్రతిష్ఠాపన పనులను శాసన సభ్యుడు జి.కిషన్‌రెడ్డి గురువారం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే పీఏరఓ వెంకట్ తెలిపారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలనీ (డీడీ కాలనీ)లోని జలమండలి కార్యాలయం చౌరస్తాలో విగ్రహ నిర్మాణ పనులు జరుగుతాయని ఆయన చెప్పారు.

సమష్టి కృషి..సత్ఫలితం

అభివృద్ధి బాటలో హౌసింగ్ బోర్డు కాలనీ ఉద్యానం



పచ్చదనంతో కళకళలాడుతున్న ఉద్యానం

న్యూస్‌టుడే, బర్కత్‌పుర

సుమారు 17 ఏళ్ల క్రితం ఆ పార్కు అధ్వానంగా ఉండేది. పోకిరీలు, తాగుబోతులు తిష్ఠ వేసేవారు. అపరిశుభ్రత, దుమ్ము, ధూళి, పగిలిన టైల్స్, వాడిపోయిన మొక్కలతో కళా విహీనంగా కనిపించేది. దీంతో ఉదయం వాకర్స్, సందర్శకులు ఉద్యానానికి వచ్చేవారు కాదు. ప్రస్తుతం అందమైన మొక్కలు, ఆహ్లాదకరమైన వాతావరణం, పరిశుభ్రమైన గాలి, ఆకట్టుకునే పచ్చదనం, రకరకాల పూల మొక్కలతో కనువిందు చేస్తోంది. పార్కులోకి వెళ్లితే ప్రశాంతత చేకూరుతుంది. ఈ మార్పు ఒక్క రోజులో వచ్చింది కాదు. కొన్నేళ్లుగా స్థానికులు కలిసి కట్టుగా అభివృద్ధి చేసుకున్నారు. కలిసి ఉంటే కలదు సుఖమని నిరూపించారు. వారే హౌసింగ్ బోర్డు కాలనీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.

ఉద్యానానికి వెళ్లాలంటే భయపడే పరిస్థితి..

బర్కత్‌పురలోని హౌసింగ్ కాలనీ ఉద్యానం(అంజయ్య పార్కు) 2001 కంటే ముందు తాగుబోతులు, పోకిరీలకు అడ్డాగా ఉండేది. దీంతో అక్కడికి వెళ్లాలంటే సందర్శకులు భయపడే పరిస్థితి ఉండేది. విశాలమైన పార్కు ఉన్నప్పటికీ నిర్వహణ లోపం వల్ల నిరుపయోగంగా ఉండేది.

స్థానికుల చొరవ

ఉద్యానం ఉపయోగపడకపోవడం పట్ల పార్కును అభివృద్ధి చేసుకోవాలని స్థానికులు నిర్ణయించుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో పలు అభివృద్ధి పనులు చేయించుకున్నారు. పార్కులో పచ్చదనం, రకరకాల పూల మొక్కలు, టైల్స్, వాకింగ్ ట్రాక్ నిర్మించారు. సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకున్నారు. సమష్టిగా అభివృద్ధి చేసుకున్నారు. అందులో మహిళల భాగస్వామ్యం ఎక్కువ. దశలవారీగా అభివృద్ధి చేసుకుని మిగతా వారికి ఆదర్శంగా నిలిచారు.

ఉత్సవాల వేళ సందడి

ఉద్యానంలోని ప్రతి రోజు ఉదయం ఐదు నుంచి పది గంటల వరకు, సాయంత్రం నాలుగు నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు. ఆ సమయంలోనే వాకర్స్, సందర్శకులు రావాలి. మిగతా సమయాల్లో మూసివేసేవారు. నిత్యం ఉదయం, సాయంత్రం వాకర్స్, సందర్శకులతో కళకళలాడుతోంది. యోగా, షటిల్ కోర్టులు నిర్వహిస్తున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తోంది. ఇక ఉత్సవాల సమయంలో పార్కులో పలు కార్యక్రమాల నిర్వహణ కారణంగా సందడిగా ఉంటుంది. వినాయక చవితి, శివరాత్రి, స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్తీక వన భోజనాలు, వరలక్ష్మి వ్రతాల సందర్భంగా మహిళల తాకిడి ఎక్కువగా ఉంటుంది. రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంటుంది. హౌసింగ్ బోర్డు కాలనీ పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేష్‌నారాయణ్, ఛైర్‌పర్సన్ ఉషారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, కార్యవర్గసభ్యులు వివేకానంద తదితరులు ఉద్యానం అభివృద్ధికి పాటుపడుతున్నారు.

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు: కిషన్‌రెడ్డి



మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

నల్లకుంట, న్యూస్‌టుడే ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సూచించారు. బుధవారం నల్లకుంట డివిజన్ గోల్నాక మార్కెట్‌లోని ఖార్ఖానగల్లీలో వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. స్థానికులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలపై తెలుసుకున్నారు. శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా మలేరియా అధికారి నిరంజన్ మాట్లాడుతూ జ్వరం వస్తే ఒకట్రెండు రోజుల్లో తగ్గకుంటే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పువాటిల్లే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యులు ఉమాపతి, అంజిలినా, రుక్మారెడ్డి, స్థానిక భాజపా నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసగించిన యువకుడు

కాచిగూడ, న్యూస్‌టుడే: జీహెచ్‌ఎంసీ ఉద్యోగాలను ఇప్పిస్తానని యువకుడు మోసగించిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... గోల్నాక వెంకటేశ్వరనగర్‌లో ఉండే శివ (23) బల్దియా ఉద్యోగాలను ఇప్పిస్తానని కొందరు యువకుల నుంచి రూ. 3.50 లక్షలు తీసుకున్నాడు. ఉద్యోగాలను ఇప్పించకపోగా తీసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై ధర్మ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు మారుతి వ్యాను దగ్ధం

గోల్నాక, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు మారుతి వ్యాను దగ్ధమైన సంఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌కుమార్ కథనం ప్రకారం... అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలోని మెకానిక్ షెడ్డులో మారుతి వ్యానుకు బుధవారం ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది.

గోదాములోని వీధి దీపాలు చోరీ

కాచిగూడ, న్యూస్‌టుడే: గోదాములోని వీధి దీపాలు చోరీకి గురైన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో ఎస్‌వీ ల్యాంపు వీధి దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్త ఎల్‌ఈడీ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. తొలగించిన వీధి దీపాలను నెహ్రూనగర్‌లోని మున్సిపల్ గోదాములో భద్రపర్చారు. మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గోదాములోని వీధి దీపాలను అపహరించి ఆటోలో తీసుకెళుతుండగా స్థానికులు సూపర్‌వైజర్ మన్సూర్ అహమ్మద్‌కు సమాచారం అందించారు. అతని ఫిర్యాదు మేరకు క్రైం ఎస్సై శ్రీను కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండు చేసింది. ఎనిమిది నెలల నుంచి వెబ్ రేడియోలో పని చేస్తున్న యువతిని లైంగిక వేధింపులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా గజల్ శ్రీనివాస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

గోల్నాక, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బీవీ రమణ తదితరులు జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దండు సురేందర్, కృష్ణ, అంజయ్య, ప్రవీణ్, రవీందర్, యాదయ్య, దశరథ్, బాబూరావు, నరేందర్, సురేష్, దయాకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న తెలంగాణ ఎమ్మార్పీఎస్ నేతలు

కమిషన్ నియామకంతో సమస్యలు పరిష్కారం

నల్లకుంట: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ నియామకంతో దళితులు, గిరిజనుల సమస్యల పరిష్కారానికి మార్గం మరింత సులువైందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిషన్‌కు ఛైర్మన్, సభ్యులను నియమించినందుకు ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో దాడులు, కేసులు, జైళ్లతోనే సమయం గడిచిపోయిందని, మలిదశ ఉద్యమంలో మాదిగలకు అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి దిశగా సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో నేతలు సునీల్, రమేష్, శ్యామ్‌రావు, శంకర్, చందు, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారీ

గోల్నాక, న్యూస్‌టుడే: తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని గోల్నాక కార్పొరేటర్ కాలేరు పద్మ అన్నారు. ఇళ్లతోపాటు హోటళ్లు, రెస్టారెంట్లలోని ఆహార వ్యర్థాలను ఎరువుగా తయారు చేసి వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. బుధవారం అంబర్‌పేట ఆరో నంబర్ చౌరస్తాలోని షెరటాన్ హోటల్‌కు అనుసంధానంగా కంపోస్ట్ ఎరువు తయారీ యూనిట్‌ను జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్-16 ఏఎంఓహెచ్ డాక్టర్ హేమలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డివిజన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్‌ను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు భరత్‌రాజ్, నరేష్, ఉమాదేవి, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, పల్లవి, లక్ష్మి, తెరాస నేతలు ఆర్‌కేబాబు, లింగంగౌడ్, బుచ్చిరెడ్డి, జగన్‌యాదవ్, వెంకులు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



యూనిట్ ప్రారంభంలో కార్పొరేటర్ కాలేరు పద్మ

అంబర్‌పేట డివిజన్ కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

గోల్నాక: తెరాస అంబర్‌పేట డివిజన్ నూతన సంవత్సరం కాలమానిని ఆవిష్కరించారు. బుధవారం అంబర్‌పేట కార్పొరేటర్ పులిజగన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా ఆయన నివాసంలో విడుదల చేశారు. తెరాస నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో నేతలు లింగంగౌడ్, మల్లేశ్‌యాదవ్, యాసిన్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

బర్కత్‌పుర : బర్కత్‌పురలోని రత్నానగర్‌కు చెందిన అయ్యప్పస్వామి భక్తులు బుధవారం కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా గల శ్యామ్‌మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరారు. గురుస్వాములు ఎస్.లక్ష్మణ్‌గౌడ్, దాసరి శ్రీనివాస్‌గౌడ్, గుట్ట శ్రీనివాస్, సతీశ్‌చంద్రగౌడ్, వెంకటేశ్‌గౌడ్, మహేశ్, రాజు, ఎన్.కార్తీక్, నవీన్ శబరిమలకు వెళ్లారు.

గోల్నాక: అయ్యప్పస్వామి పడి పూజను వైభవంగా నిర్వహించారు. బుధవారం అంబర్‌పేటలో దిలీప్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన పడిపూజకు మాజీ మంత్రి, తెరాస నేత సి.కృష్ణాయాదవ్ హాజరై అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామి భజనలు, భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తిరుపతి, ప్రవీణ్, మిర్యాల రవీందర్, చిరంజీవి, నవీన్ ముదిరాజ్, జహంగీర్ పాల్గొన్నారు.



పడిపూజలో మాజీ మంత్రి కృష్ణాయాదవ్



బహదూర్‌పుర

ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

చంపాపేట, న్యూస్‌టుడే: బల్దియా ఈస్ట్‌జోన్ ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.శ్రీనివాస్‌రెడ్డిని లింగోజిగూడ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ వార్డు ఏరియా కమిటీ సభ్యులు, తెరాస నాయకులు ఉన్నారు.

వెలుగులు నింపే ఆలోచన..!

చార్మినార్, న్యూస్‌టుడే: వెలుగులు నింపే సూరీడు వచ్చినా వీధి దీపాలు అలాగే ఆరకుండా వెలుగుతూనే ఉండే చిత్రాలెన్నో చూశాం. ఇలా కాకుండా సూర్యుడు రాగానే ఆరిపోయి మళ్లీ చీకటి పడగానే వెలుగులు విరజిమ్మేలా చేస్తే బాగుంటుంది కదా!

వీధి దీపాల నిర్వహణలో మార్పు

విద్యుత్తు పొదుపునకు అవకాశం

సరిగ్గా అదే ఆలోచన జీహెచ్ఎంసీ దక్షిణ మండలం విద్యుత్తు విభాగానికి వచ్చింది. అందుకే ఆటోమెటిక్‌గా వీధిదీపాలు వెలిగేలా సెంట్రల్ కమాండ్ మానిటరింగ్ సిస్టమ్(సీసీఎంసీ) విధానాన్ని తీసుకొచ్చింది. దీనివల్ల ఉదయం ఆరు గంటలకు విద్యుత్తు వీధి దీపాలు ఆరిపోవడం..సాయంత్రం ఆరు గంటలకు వెలుగులు విరజిమ్మడం ఆరంభిస్తాయి.

● నూతన ఏడాది సందర్భంగా పాతనగరంలో విద్యుత్తు ఆదా, బిల్లు భారం తగ్గించడానికి జీహెచ్ఎంసీ దక్షిణ మండలం విద్యుత్తు విభాగం కసరత్తు ఆరంభించింది. దక్షిణ మండల పరిధిలో ప్రతి నెల వీధి దీపాల విద్యుత్తు బిల్లులు సుమారు రూ.4కోట్ల మేర ఉంటుంది. ప్రస్తుతం వినియోగించే హెచ్‌పీ, ఎస్‌వీ, హైమాస్ట్ వీధి దీపాలకు తోడు.. వేళాపాలా లేకుండా వెలుగులు విరజిమ్మే దీపాల మూలంగా విద్యుత్తు వినియోగం అధికం అవుతోంది. ఫలితంగా పాలకసంస్థ ప్రతి నెల కోట్లలో బిల్లులు చెల్లించే పరిస్థితి ఎదురవుతోంది.

నూతన విధానంతో లాభాలెన్నో..

విద్యుత్తును ఆదా చేసేందుకు తీసుకొచ్చిన సీసీఎంసీ వల్ల అనేక లాభాలున్నాయి. దీనివల్ల ఉదయం అవగానే వీధి దీపాలు ఆరిపోవడం సాయంత్రం కాగానే వెలగడం మాత్రమే కాదు. మనుషుల అవసరం లేకుండా బటన్ నొక్కగానే విద్యుత్తు దీపాలు వెలుగులీనుతాయి. అంతేకాకుండా ఏ బస్తీలో వెలగడం లేదనే విషయం తెలుస్తుంది. దీంతో ప్రజల ఫిర్యాదులు అందక ముందే అక్కడికి వెళ్లి మరమ్మతులు చేయవచ్చు. పాతనగర శివారుల్లో



సుమారు మూడువేల సీసీఎంసీలను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు సుమారు రెండువేల సీసీఎంసీల ఏర్పాటు పూర్తిదశకు వచ్చింది. దక్షిణ మండలం జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ సీసీఎంసీల ఏర్పాట్ల పరిశీలన జరుగుతోంది. మిగతావి త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

ఎల్ఈడీలూ వెలగనున్నాయి..

విద్యుత్తు బిల్లులే నెలకు రూ.కోట్లలో చెల్లిస్తున్న జీహెచ్ఎంసీ విద్యుత్తు ఆదా చేయడానికి బిల్లుల భారం తగ్గించేందుకు నియోజకవర్గ పరిధిలో ఎల్ఈడీ విద్యుత్తు దీపాలను ఏర్పాటుచేస్తోంది. పాతనగరం దక్షిణ మండల పరిధిలోని చార్మినార్, యాఖుత్‌పురా, మలక్‌పేట్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, రాజేంద్రనగర్ పరిధిలో 1.29 లక్షల వీధిదీపాలు ఉన్నాయి. వీటిలో ఎనభైశాతం మేరకు ఎల్ఈడీ దీపాల ఏర్పాటు పూర్తి అయింది. మిగిలిన ఇరవైశాతంలో హెచ్‌పీ, ఎస్‌వీ(సోడియం వెపర్ హాలోజన్)దీపాలు ఉన్నాయి. ఎల్ఈడీలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే బిల్లుల్లో మూడొంతుల మేర ఆదా అయ్యే అవకాశం ఉంది. వీటితో పాటు క్రమపద్ధతిలో వెలుగులిచ్చేలా సీసీఎంసీ విధానం తోడ్పడనుంది.

త్వరలోనే పూర్తిచేస్తాం..

- గణేశ్, ఈఈ, దక్షిణ మండల విద్యుత్తు విభాగం



సీసీఎంసీ విధానం, ఎల్ఈడీలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే నాలుగు కోట్ల మేర వస్తున్న విద్యుత్తు బిల్లులు రెండు కోట్ల మేరకే పరిమితం అవుతాయి. నియోజకవర్గంలో వేగంగా వీటి ఏర్పాటు జరుగుతోంది. త్వరలోనే వీటన్నింటిని పూర్తి చేస్తాం. సీసీఎంసీ అందుబాటులోకి వస్తే మా వీధిలో విద్యుత్తు దీపాలు వెలగట్లేదు అంటూ వచ్చే ఫిర్యాదులు గణనీయంగా తగ్గుతాయి. అయితే ఈ విధానం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి కాస్త సమయం పడుతుంది.

మసీదు మార్గానికి ఆటంకం ఉండదు

చార్మినార్, న్యూస్‌టుడే: పేట్లబురుజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి భవన సముదాయ సమీపంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్తు ఉపకేంద్రం వల్ల మసీదు మార్గానికి ఎటువంటి ఆటంకం ఉండదని చార్మినార్ ఎమ్మెల్యే పాషాఖాద్రీ పేర్కొన్నారు. బుధవారం పత్తర్‌గట్టీ, శాలిబండ కార్పొరేటర్లు మహమూద్ సోహెల్‌ఖాద్రీ, ముజఫర్ అలీముస్తాఫాతో కలిసి విద్యుత్తు ఉపకేంద్ర ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మసీదు మార్గంలో ఉపకేంద్రం అడ్డంకిగా ఉంటుందన్న ప్రచారాలన్నీ అవాస్తవమేనన్నారు. ముస్లిం సోదరులు ప్రార్థనకు వెళ్లడానికి రహదారి ఏర్పాట్లు బాగానే ఉన్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు ఉపకేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.

సెట్విన్‌లో నూతన ఏడాది సంబరాలు



కేకు కోస్తున్న ఛైర్మన్ మీర్ ఇనాయత్ అలీబాక్రీ

చార్మినార్, న్యూస్‌టుడే: పురానీహవేలీలోని సెట్విన్ ప్రధాన కార్యాలయంలో నూతన ఏడాది సంబరాలు నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఛైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బాక్రీ పాల్గొన్నారు. సెట్విన్ ఎండీ వేణుగోపాల్, సిబ్బందితో కలిసి ఆయన కేకు కోసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెట్విన్ పురోభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



పాతనగరంలోని ఫలక్‌నుమా ఆల్‌జుబేల్ కాలనీలో తెలంగాణ మానవహక్కుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఫోరం కార్యదర్శి మహ్మద్ సర్ఫరాజ్ కురేషీ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

అసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను బేషరతుగా విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాంపల్లి నియోజకవర్గం బాధ్యుడు ఎద్దుల బాలయ్య డిమాండ్ చేశారు. మందకృష్ణ అరెస్టుకు వ్యతిరేకంగా అసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. అనంతరం ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ నేతలు శివకుమార్‌మాదిగ, ఎం.బాలరాజు మాదిగ, జె.బాలరాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీమాస్ ప్రతినిధులు



న్యూఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో నివాళులర్పిస్తున్న అనురాధగౌడ్, విద్యార్థులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సావిత్రిబాయి ఫూలే జయంతిని ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీమాస్) జంగమ్మెట్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి ఫూలే జయంతిని ఫలక్‌నుమా స్టేషన్ రోడ్డులోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కృష్ణనాయక్, గణేశ్ రాథోడ్, సురేష్‌నాయక్ తదితరులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాలికలు సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు కార్యక్రమంలో స్థానిక టీమాస్ ప్రతినిధులు వినోద్, జావిద్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో లాల్‌దర్వాజా వెంకట్రావు స్మారకోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు ఎస్.శైలజ సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సావిత్రిబాయి ఫూలేను మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక యువజన కాంగ్రెస్‌నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేశవగిరి : మహిళాభ్యున్నతికి బాటలు వేసిన మహనీయురాలు సావిత్రి బాయి ఫూలేను ఏనాటికీ మరువలేమని అనురాధ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనురాధగౌడ్ అన్నారు. చాంద్రాయణగుట్ట న్యూ ఇందిరానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన సావిత్రి బాయి ఫూలే జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, బీసీ విద్యార్థి సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రాజుముదిరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంకా దొరకని రుబీనా ఆచూకీ



రుబీనా సుల్తానా (పాతచిత్రం)

కేశవగిరి, న్యూస్‌టుడే : చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బార్కస్ ప్రాంతంలో గత నెల 25వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయిన రుబీనాసుల్తానా ఆచూకీ ఇంకా లభించలేదు. ఆమె కోసం పోలీసులు అన్ని ప్రాంతాల్లో గాలిస్తున్నారు. రుబీనా భర్త జుబేర్‌తో గొడవ పడి ఇంట్లోంచి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన జుబేర్ గత నెల 29న ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. రుబీనా తన తల్లి వద్దకు వెళ్లి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. అయితే ఆమె ప్రస్తుత నివాస చిరునామా సైతం తెలియకపోవడంతో రుబీనాను వెతకడంలో పోలీసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నగరంతో పాటు శివారు ప్రాంతాలలోని ఠాణాలకు లుక్ అవుట్ నోటీసులు పంపినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న చాంద్రాయణగుట్ట ఎస్సై ఎ.శివతేజ్ తెలిపారు. రుబీనా ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

కేశవగిరి, న్యూస్‌టుడే: గుర్తుతెలియని ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్సై ఎ.శివతేజ్ కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్ట శ్రీ బంగారుమైసమ్మ దేవాలయం చౌరస్తాలో వృద్ధుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు వృద్ధుడి(సుమారు 65) మృతదేహాన్ని పరిశీలించి అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి శవాగారానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చాంద్రాయణగుట్ట

ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

చంపాపేట, న్యూస్‌టుడే: బల్దియా ఈస్ట్‌జోన్ ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.శ్రీనివాస్‌రెడ్డిని లింగోజిగూడ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ వార్డు ఏరియా కమిటీ సభ్యులు, తెరాస నాయకులు ఉన్నారు.

వెలుగులు నింపే ఆలోచన..!

చార్మినార్, న్యూస్‌టుడే: వెలుగులు నింపే సూరీడు వచ్చినా వీధి దీపాలు అలాగే ఆరకుండా వెలుగుతూనే ఉండే చిత్రాలెన్నో చూశాం. ఇలా కాకుండా సూర్యుడు రాగానే ఆరిపోయి మళ్లీ చీకటి పడగానే వెలుగులు విరజిమ్మేలా చేస్తే బాగుంటుంది కదా!

సరిగ్గా అదే ఆలోచన జీహెచ్ఎంసీ దక్షిణ మండలం విద్యుత్తు విభాగానికి వచ్చింది. అందుకే ఆటోమెటిక్‌గా వీధిదీపాలు వెలిగేలా సెంట్రల్ కమాండ్ మానిటరింగ్ సిస్టమ్(సీసీఎంసీ) విధానాన్ని తీసుకొచ్చింది. దీనివల్ల ఉదయం ఆరు గంటలకు విద్యుత్తు వీధి దీపాలు ఆరిపోవడం..సాయంత్రం ఆరు గంటలకు వెలుగులు విరజిమ్మడం ఆరంభిస్తాయి.

వీధి దీపాల నిర్వహణలో మార్పు

విద్యుత్తు పొదుపునకు అవకాశం

నూతన ఏడాది సందర్భంగా పాతనగరంలో విద్యుత్తు ఆదా, బిల్లు భారం తగ్గించడానికి జీహెచ్ఎంసీ దక్షిణ మండలం విద్యుత్తు విభాగం కసరత్తు ఆరంభించింది. దక్షిణ మండల పరిధిలో ప్రతి నెల వీధి దీపాల విద్యుత్తు బిల్లులు సుమారు రూ.4కోట్ల మేర ఉంటుంది. ప్రస్తుతం వినియోగించే హెచ్‌పీ, ఎస్‌వీ, హైమాస్ట్ వీధి దీపాలకు తోడు.. వేళాపాలా లేకుండా వెలుగులు విరజిమ్మే దీపాల మూలంగా విద్యుత్తు వినియోగం అధికం అవుతోంది. ఫలితంగా పాలకసంస్థ ప్రతి నెల కోట్లలో బిల్లులు చెల్లించే పరిస్థితి ఎదురవుతోంది.

నూతన విధానంతో లాభాలెన్నో..

విద్యుత్తును ఆదా చేసేందుకు తీసుకొచ్చిన సీసీఎంసీ వల్ల అనేక లాభాలున్నాయి. దీనివల్ల ఉదయం అవగానే వీధి దీపాలు ఆరిపోవడం సాయంత్రం కాగానే వెలగడం మాత్రమే కాదు. మనుషుల అవసరం లేకుండా బటన్ నొక్కగానే విద్యుత్తు దీపాలు వెలుగులీనుతాయి. అంతేకాకుండా ఏ బస్తీలో వెలగడం లేదనే విషయం తెలుస్తుంది. దీంతో ప్రజల ఫిర్యాదులు అందక ముందే అక్కడికి వెళ్లి మరమ్మతులు చేయవచ్చు. పాతనగర శివారుల్లో



సుమారు మూడువేల సీసీఎంసీలను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు సుమారు రెండువేల సీసీఎంసీల ఏర్పాటు పూర్తిదశకు వచ్చింది. దక్షిణ మండలం జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ సీసీఎంసీల ఏర్పాట్ల పరిశీలన జరుగుతోంది. మిగతావి త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

ఎల్ఈడీలూ వెలగనున్నాయి..

విద్యుత్తు బిల్లులే నెలకు రూ.కోట్లలో చెల్లిస్తున్న జీహెచ్ఎంసీ విద్యుత్తు ఆదా చేయడానికి బిల్లుల భారం తగ్గించేందుకు నియోజకవర్గ పరిధిలో ఎల్ఈడీ విద్యుత్తు దీపాలను ఏర్పాటుచేస్తోంది. పాతనగరం దక్షిణ మండల పరిధిలోని చార్మినార్, యాఖుత్‌పురా, మలక్‌పేట్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, రాజేంద్రనగర్ పరిధిలో 1.29 లక్షల వీధిదీపాలు ఉన్నాయి. వీటిలో ఎనభైశాతం మేరకు ఎల్ఈడీ దీపాల ఏర్పాటు పూర్తి అయింది. మిగిలిన ఇరవైశాతంలో హెచ్‌పీ, ఎస్‌వీ(సోడియం వెపర్ హాలోజన్)దీపాలు ఉన్నాయి. ఎల్ఈడీలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే బిల్లుల్లో మూడొంతుల మేర ఆదా అయ్యే అవకాశం ఉంది. వీటితో పాటు క్రమపద్ధతిలో వెలుగులిచ్చేలా సీసీఎంసీ విధానం తోడ్పడనుంది.

త్వరలోనే పూర్తిచేస్తాం..

- గణేశ్, ఈఈ, దక్షిణ మండల విద్యుత్తు విభాగం



సీసీఎంసీ విధానం, ఎల్ఈడీలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే నాలుగు కోట్ల మేర వస్తున్న విద్యుత్తు బిల్లులు రెండు కోట్ల మేరకే పరిమితం అవుతాయి. నియోజకవర్గంలో వేగంగా వీటి ఏర్పాటు జరుగుతోంది. త్వరలోనే వీటన్నింటిని పూర్తి చేస్తాం. సీసీఎంసీ అందుబాటులోకి వస్తే మా వీధిలో విద్యుత్తు దీపాలు వెలగట్లేదు అంటూ వచ్చే ఫిర్యాదులు గణనీయంగా తగ్గుతాయి. అయితే ఈ విధానం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి కాస్త సమయం పడుతుంది.

శారదకు ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు



శారదకు అవార్డు అందజేస్తున్న బీసీ కమిషన్ ఛైర్మన్ బీఎస్ రాములు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డును పాతబస్తీలోని గౌలిపురా శ్రీరాంనగర్‌కు చెందిన తెరాస నాయకురాలు కె.శారదకు ప్రదానం చేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ బీఎస్ రాములు అవార్డుతో పాటు, ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందజేశారు. తెరాస నాయకురాలిగా, గౌలిపురా వార్డుకమిటీ సభ్యురాలిగా శారద గత ఏడాది కాలంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నందుకుగానూ ఈ అవార్డును ప్రదానం చేసినట్లు సంస్థ అధ్యక్షురాలు బెల్లం మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మసీదు మార్గానికి ఆటంకం ఉండదు

చార్మినార్, న్యూస్‌టుడే: పేట్లబురుజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి భవన సముదాయ సమీపంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్తు ఉపకేంద్రం వల్ల మసీదు మార్గానికి ఎటువంటి ఆటంకం ఉండదని చార్మినార్ ఎమ్మెల్యే పాషాఖాద్రీ పేర్కొన్నారు. బుధవారం పత్తర్‌గట్టీ, శాలిబండ కార్పొరేటర్లు మహమూద్ సోహెల్‌ఖాద్రీ, ముజఫర్ అలీముస్తాఫాతో కలిసి విద్యుత్తు ఉపకేంద్ర ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మసీదు మార్గంలో ఉపకేంద్రం అడ్డంకిగా ఉంటుందన్న ప్రచారాలన్నీ అవాస్తవమేనన్నారు. ముస్లిం సోదరులు ప్రార్థనకు వెళ్లడానికి రహదారి ఏర్పాట్లు బాగానే ఉన్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు ఉపకేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.

సెట్విన్‌లో నూతన ఏడాది సంబరాలు



కేకు కోస్తున్న ఛైర్మన్ మీర్ ఇనాయత్ అలీబాక్రీ

చార్మినార్, న్యూస్‌టుడే: పురానీహవేలీలోని సెట్విన్ ప్రధాన కార్యాలయంలో నూతన ఏడాది సంబరాలు జరిగాయి. అధికారులు, ఉద్యోగులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఛైర్మన్ మీర్ ఇనాయత్ అలీబాక్రీ పాల్గొన్నారు. సెట్విన్ ఎండీ వేణుగోపాల్, సిబ్బందితో కలిసి ఆయన కేకు కోసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెట్విన్ పురోభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

అసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను బేషరతుగా విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాంపల్లి నియోజకవర్గం బాధ్యుడు ఎద్దుల బాలయ్య డిమాండ్ చేశారు. మందకృష్ణ అరెస్టుకు వ్యతిరేకంగా అసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. అనంతరం ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ నేతలు శివకుమార్‌మాదిగ, ఎం.బాలరాజు మాదిగ, జె.బాలరాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీమాస్ ప్రతినిధులు



న్యూఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో నివాళులర్పిస్తున్న అనురాధగౌడ్, విద్యార్థులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీమాస్) జంగమ్మెట్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఫలక్‌నుమా స్టేషన్ రోడ్డులోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కృష్ణనాయక్, గణేశ్ రాథోడ్, సురేశ్‌నాయక్ తదితరులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాలికలు సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు కార్యక్రమంలో స్థానిక టీమాస్ ప్రతినిధులు వినోద్, జావిద్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో లాల్‌దర్వాజా వెంకట్రావు స్మారకోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు ఎస్.శైలజ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సావిత్రి బాయి పూలేను మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక యువజన కాంగ్రెస్‌నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేశవగిరి: మహిళాభ్యున్నతికి బాటలు వేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలేను ఏనాటికీ మరువలేమని అనురాధ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనురాధగౌడ్ అన్నారు. చాంద్రాయణగుట్ట న్యూ ఇందిరానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, బీసీ విద్యార్థి సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రాజుముదిరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంకా దొరకని రుబీనా ఆచూకీ



రుబీనా సుల్తానా (పాతచిత్రం)

కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్కస్ ప్రాంతంలో గత నెల 25వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయిన రుబీనాసుల్తానా ఆచూకీ ఇంకా లభించలేదు. ఆమె కోసం పోలీసులు అన్ని ప్రాంతాల్లో గాలిస్తున్నారు. రుబీనా భర్త జుబేర్‌తో గొడవ పడి ఇంట్లోంచి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన జుబేర్ గత నెల 29న ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. రుబీనా తన తల్లి వద్దకు వెళ్లి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. అయితే ఆమె ప్రస్తుత నివాస చిరునామా సైతం తెలియకపోవడంతో రుబీనాను వెతకడంలో పోలీసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నగరంతో పాటు శివారు ప్రాంతాలలోని ఠాణాలకు లుక్ అవుట్ నోటీసులు పంపినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న చాంద్రాయణగుట్ట ఎస్సై ఎ.శివతేజ్ తెలిపారు. రుబీనా ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

కేశవగిరి, న్యూస్‌టుడే: గుర్తుతెలియని ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్సై ఎ.శివతేజ్ కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్ట శ్రీ బంగారుమైసమ్మ దేవాలయం చౌరస్తాలో వృద్ధుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు వృద్ధుడి(సుమారు 65) మృతదేహాన్ని పరిశీలించి అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి శవాగారానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చార్మినార్

ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

చంపాపేట, న్యూస్‌టుడే: బల్దియా ఈస్ట్‌జోన్ ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.శ్రీనివాస్‌రెడ్డిని లింగోజిగూడ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ వార్డు ఏరియా కమిటీ సభ్యులు, తెరాస నాయకులు ఉన్నారు.

వెలుగులు నింపే ఆలోచన..!

చార్మినార్, న్యూస్‌టుడే: వెలుగులు నింపే సూరీడు వచ్చినా వీధి దీపాలు అలాగే ఆరకుండా వెలుగుతూనే ఉండే చిత్రాలెన్నో చూశాం. ఇలా కాకుండా సూర్యుడు రాగానే ఆరిపోయి మళ్లీ చీకటి పడగానే వెలుగులు విరజిమ్మేలా చేస్తే బాగుంటుంది కదా! సరిగ్గా అదే ఆలోచన జీహెచ్‌ఎంసీ దక్షిణ మండలం విద్యుత్తు విభాగానికి వచ్చింది. అందుకే ఆటోమెటిక్‌గా వీధిదీపాలు వెలిగేలా సెంట్రల్ కమాండ్ మానిటరింగ్ సిస్టమ్(సీసీఎంసీ) విధానాన్ని తీసుకొచ్చింది. దీనివల్ల ఉదయం ఆరు గంటలకు విద్యుత్తు వీధి దీపాలు ఆరిపోవడం..సాయంత్రం ఆరు గంటలకు వెలుగులు విరజిమ్మడం ఆరంభిస్తాయి.

వీధి దీపాల నిర్వహణలో మార్పు

విద్యుత్తు పొదుపునకు అవకాశం

● నూతన ఏడాది సందర్భంగా పాతనగరంలో విద్యుత్తు ఆదా, బిల్లు భారం తగ్గించడానికి జీహెచ్‌ఎంసీ దక్షిణ మండలం విద్యుత్తు విభాగం కసరత్తు ఆరంభించింది. దక్షిణ మండల పరిధిలో ప్రతి నెల వీధి దీపాల విద్యుత్తు బిల్లులు సుమారు రూ.4కోట్ల మేర ఉంటుంది. ప్రస్తుతం వినియోగించే హెచ్‌పీ, ఎస్‌వీ, హైమాస్ట్ వీధి దీపాలకు తోడు.. వేళాపాలా లేకుండా వెలుగులు విరజిమ్మే దీపాల మూలంగా విద్యుత్తు వినియోగం అధికం అవుతోంది. ఫలితంగా పాలకసంస్థ ప్రతి నెల కోట్లలో బిల్లులు చెల్లించే పరిస్థితి ఎదురవుతోంది.

నూతన విధానంతో లాభాలెన్నో..

విద్యుత్తును ఆదా చేసేందుకు తీసుకొచ్చిన సీసీఎంసీ వల్ల అనేక లాభాలున్నాయి. దీనివల్ల ఉదయం అవగానే వీధి దీపాలు ఆరిపోవడం సాయంత్రం కాగానే వెలగడం మాత్రమే కాదు. మనుషుల అవసరం లేకుండా బటన్ నొక్కగానే విద్యుత్తు దీపాలు వెలుగులీనుతాయి. అంతేకాకుండా ఏ బస్తీలో వెలగడం లేదనే విషయం తెలుస్తుంది. దీంతో ప్రజల ఫిర్యాదులు అందక ముందే అక్కడికి వెళ్లి మరమ్మతులు చేయవచ్చు. పాతనగర శివారుల్లో



సుమారు మూడువేల సీసీఎంసీలను జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు సుమారు రెండువేల సీసీఎంసీల ఏర్పాటు పూర్తిదశకు వచ్చింది. దక్షిణ మండలం జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ సీసీఎంసీల ఏర్పాట్ల పరిశీలన జరుగుతోంది. మిగతావి త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

ఎల్‌ఈడీలూ వెలగనున్నాయి..

విద్యుత్తు బిల్లులే నెలకు రూ.కోట్లలో చెల్లిస్తున్న జీహెచ్‌ఎంసీ విద్యుత్తు ఆదా చేయడానికి బిల్లుల భారం తగ్గించేందుకు నియోజకవర్గ పరిధిలో ఎల్‌ఈడీ విద్యుత్తు దీపాలను ఏర్పాటుచేస్తోంది. పాతనగరం దక్షిణ మండల పరిధిలోని చార్మినార్, యాఖుత్‌పురా, మలక్‌పేట్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, రాజేంద్రనగర్ పరిధిలో 1.29 లక్షల వీధిదీపాలు ఉన్నాయి. వీటిలో ఎనభైశాతం మేరకు ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటు పూర్తి అయింది. మిగిలిన ఇరవైశాతంలో హెచ్‌పీ, ఎస్‌వీ(సోడియం వెపర్ హాలోజన్)దీపాలు ఉన్నాయి. ఎల్‌ఈడీలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే బిల్లుల్లో మూడొంతుల మేర ఆదా అయ్యే అవకాశం ఉంది. వీటితో పాటు క్రమపద్ధతిలో వెలుగులిచ్చేలా సీసీఎంసీ విధానం తోడ్పడనుంది.

త్వరలోనే పూర్తిచేస్తాం..

- గణేశ్, ఈఈ, దక్షిణ మండల విద్యుత్తు విభాగం



సీసీఎంసీ విధానం, ఎల్‌ఈడీలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే నాలుగు కోట్ల మేర వస్తున్న విద్యుత్తు బిల్లులు రెండు కోట్ల మేరకే పరిమితం అవుతాయి. నియోజకవర్గంలో వేగంగా వీటి ఏర్పాటు జరుగుతోంది. త్వరలోనే వీటన్నింటిని పూర్తి చేస్తాం. సీసీఎంసీ అందుబాటులోకి వస్తే మా వీధిలో విద్యుత్తు దీపాలు వెలగట్లేదు అంటూ వచ్చే ఫిర్యాదులు గణనీయంగా తగ్గుతాయి. అయితే ఈ విధానం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి కాస్త సమయం పడుతుంది.

మసీదు మార్గానికి ఆటంకం ఉండదు

చార్మినార్, న్యూస్‌టుడే: పేట్లబురుజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి భవన సముదాయ సమీపంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్తు ఉప కేంద్రం వల్ల మసీదు మార్గానికి ఎటువంటి ఆటంకం ఉండదని చార్మినార్ ఎమ్మెల్యే పాషాఖాద్రీ పేర్కొన్నారు. బుధవారం పత్తర్‌గట్టీ, శాలిబండ కార్పొరేటర్లు మహమూద్ సోహెల్‌ఖాద్రీ, ముజఫర్ అలీముస్తాఫాతో కలిసి విద్యుత్తు ఉపకేంద్ర ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మసీదు మార్గంలో ఉపకేంద్రం అడ్డంకిగా ఉంటుందన్న ప్రచారాలన్నీ అవాస్తవమేనన్నారు. ముస్లిం సోదరులు ప్రార్థనకు వెళ్లడానికి రహదారి ఏర్పాట్లు బాగానే ఉన్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు ఉపకేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.

సెట్విన్‌లో నూతన ఏడాది సంబరాలు



కేకు కోస్తున్న ఛైర్మన్ మీర్ ఇనాయత్ అలీబాక్రీ

చార్మినార్, న్యూస్‌టుడే: పురానీహవేలీలోని సెట్విన్ ప్రధాన కార్యాలయంలో నూతన ఏడాది సంబరాలు నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఛైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బాక్రీ పాల్గొన్నారు. సెట్విన్ ఎండీ వేణుగోపాల్, సిబ్బందితో కలిసి ఆయన కేకు కోసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెట్విన్ పురోభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



పాతనగరంలోని ఫలక్‌నుమా ఆల్‌జుబేల్ కాలనీలో తెలంగాణ మానవహక్కుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఫోరం కార్యదర్శి మహ్మద్ సర్ఫరాజ్ కురేషీ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

అసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను బేషరతుగా విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాంపల్లి నియోజకవర్గం బాధ్యుడు ఎద్దుల బాలయ్య డిమాండ్ చేశారు. మందకృష్ణ అరెస్టుకు వ్యతిరేకంగా అసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. అనంతరం ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ నేతలు శివకుమార్‌మాదిగ, ఎం.బాలరాజు మాదిగ, జె.బాలరాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీమాస్ ప్రతినిధులు



న్యూఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో నివాళులర్పిస్తున్న అనురాధగౌడ్, విద్యార్థులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సావిత్రిబాయి ఫూలే జయంతిని ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీమాస్) జంగమ్మెట్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి ఫూలే జయంతిని ఫలక్‌నుమా స్టేషన్ రోడ్డులోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కృష్ణనాయక్, గణేశ్ రాథోడ్, సురేష్‌నాయక్ తదితరులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాలికలు సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు కార్యక్రమంలో స్థానిక టీమాస్ ప్రతినిధులు వినోద్, జావిద్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో లాల్‌దర్వాజా వెంకట్రావు స్మారకోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు ఎస్.శైలజ సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సావిత్రిబాయి ఫూలేను మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక యువజన కాంగ్రెస్‌నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేశవగిరి : మహిళాభ్యున్నతికి బాటలు వేసిన మహనీయురాలు సావిత్రి బాయి ఫూలేను ఏనాటికీ మరువలేమని అనురాధ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనురాధగౌడ్ అన్నారు. చాంద్రాయణగుట్ట న్యూ ఇందిరానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన సావిత్రి బాయి ఫూలే జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, బీసీ విద్యార్థి సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రాజుముదిరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంకా దొరకని రుబీనా ఆచూకీ



రుబీనా సుల్తానా (పాతచిత్రం)

కేశవగిరి, న్యూస్‌టుడే : చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్కస్ ప్రాంతంలో గత నెల 25వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయిన రుబీనాసుల్తానా ఆచూకీ ఇంకా లభించలేదు. ఆమె కోసం పోలీసులు అన్ని ప్రాంతాల్లో గాలిస్తున్నారు. రుబీనా భర్త జుబేర్‌తో గొడవ పడి ఇంట్లోంచి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన జుబేర్ గత నెల 29న ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. రుబీనా తన తల్లి వద్దకు వెళ్లి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. అయితే ఆమె ప్రస్తుత నివాస చిరునామా సైతం తెలియకపోవడంతో రుబీనాను వెతకడంలో పోలీసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నగరంతో పాటు శివారు ప్రాంతాలలోని ఠాణాలకు లుక్ అవుట్ నోటీసులు పంపినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న చాంద్రాయణగుట్ట ఎస్సై ఎ.శివతేజ్ తెలిపారు. రుబీనా ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

కేశవగిరి, న్యూస్‌టుడే: గుర్తుతెలియని ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్సై ఎ.శివతేజ్ కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్ట శ్రీ బంగారుమైసమ్మ దేవాలయం చౌరస్తాలో వృద్ధుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు వృద్ధుడి(సుమారు 65) మృతదేహాన్ని పరిశీలించి అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి శవాగారానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

7న చాకలి పోరు గర్జన

ఉస్మానియా యూనివర్సిటీ: చాకలి కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 'చాకలి పోరు గర్జన' గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జనవరి 7న సరూర్‌నగర్ స్టేడియంలో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంబీసీ విద్యార్థి సంఘం నాయకులు దత్తాత్రేయ, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు ఆరోగ్య కేంద్రం

- రాష్ట్రంలోనే తొలిసారిగా బోయినపల్లిలో ఏర్పాటు
- రైతులు, హమాలీలు, కూలీలకు వైద్యసేవలు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే:

నగరంలోనే అతిపెద్ద మార్కెట్‌గా పేరొందిన బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏ మార్కెట్‌లో లేని విధంగా ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ మార్కెట్‌కు వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే రైతులు, వాహనాల డ్రైవర్లతో పాటు ఇక్కడి హమాలీలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మార్కెట్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు కేవలం వారం రోజుల్లోనే ఈ ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అలా రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో ఇప్పటికీ సుమారు 17,500 మందికి పైగా రైతులు, హమాలీలకు ప్రాథమిక చికిత్సను అందించడం విశేషం.

రెండు సంవత్సరాల క్రితం...

బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండేళ్ల క్రితం కొత్తగా ఏర్పాటు చేసిన రైతులు, హమాలీల విశ్రాంతి గదులతోపాటు మన కూరగాయలు కేంద్రాల ప్రారంభోత్సవాల కార్యక్రమానికి మంత్రి టి.హరీశ్‌రావు హాజరయ్యారు. అనారోగ్యానికి గురైనప్పుడు తాము గాంధీ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని హమాలీ యూనియన్ నేతలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మార్కెట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి, అప్పటి మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ డా.శరత్‌ను ఆదేశించారు. ఈ మేరకు కేవలం వారం రోజుల్లోనే రూ.7లక్షల నిధులతో మార్కెట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి, డాక్టర్‌ను, నర్సును సైతం నియమించారు. 2015 డిసెంబరు 16న కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని కొనసాగించేందుకుగాను మార్కెటింగ్ శాఖ ఇప్పటివరకు సుమారు రూ.8లక్షలను ఖర్చు చేయగా, సుమారు 17,500 మందికిపైగా రైతులు, హమాలీలు, ఇతరులు వైద్య సేవలను పొందినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడిగా కొనసాగుతున్న డా.వెంకటేశ్వర్లు స్వయంగా ఈ కేంద్రంలో సేవలను అందిస్తుండడం విశేషం.

విజయవంతంగా కొనసాగుతోంది...

- నరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్



రెండేళ్ల క్రితం మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విజయవంతంగా కొనసాగుతోంది. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి మార్కెట్‌కు కూరగాయలతో తరలివచ్చే రైతులు, మార్కెట్‌లో విధులు నిర్వహించే హమాలీలు స్థానికులు సైతం వైద్య సేవలు పొందుతున్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాం.

చిల్లర వ్యాపారులకు సైతం సేవలు..

- డా.వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు



ఈ కేంద్రానికి రైతులు, హమాలీలు, డ్రైవర్లతోపాటు స్థానికులు సైతం వస్తుంటారు. జ్వరం, జలుబు, నొప్పులతోపాటు పని చేస్తుండగా దెబ్బలు తగిలి ఈ కేంద్రానికి వచ్చేవారికి వైద్య సేవలను అందించడంతోపాటు ఉచితంగా మందులను అందిస్తున్నాం. కాగా, మార్కెట్‌కు కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చే చిల్లర వ్యాపారులకు సైతం వైద్య సేవలు అందిస్తున్నాం.



హమాలీలకు పరీక్షలు చేస్తున్న డాక్టర్

కీళ్ల నొప్పులకుగాను...

- గోపాల్‌రెడ్డి, రైతు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా నుంచి వారానికోసారి మార్కెట్‌కు వస్తుంటాను. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న నేను మార్కెట్‌కు వచ్చినప్పుడల్లా ఈ ప్రాథమిక కేంద్రంలో వైద్య సేవలను చేయించుకొని, ఉచితంగా అందజేసే మందులను తీసుకెళ్తుంటాను.

హమాలీలకు మేలు...

- రాజయ్య, హమాలీ యునియన్ అధ్యక్షుడు



రెండు సంవత్సరాల క్రితం తమ వినతిమేరకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రంతో మార్కెట్‌లో పనిచేసే హమాలీలకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ కేంద్రంలో హమాలీలతోపాటు స్థానికులు సైతం వైద్య సేవలను పొందుతున్నారు. అయితే అప్పుడప్పుడు ఈ కేంద్రంలో మందుల కొరత ఉంటుంది. ఈ ఇబ్బంది అధిగమించేలా అధికారులు చర్యలు తీసుకుంటే బాగుటుంది.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడని దాడి

11 నెలల అనంతరం నిందితుల అరెస్ట్



వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ సుమతి, వెనుక నిందితులు

రెజిమెంటల్‌బజార్: పాన్‌షాప్ వద్ద ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఓ వ్యక్తి తన వాహనంతో ఢీకొట్టగా పాడైంది. అయితే పాడైన వాహనానికి డబ్బులు చెల్లించాలని సదరు యువకుడు తన సోదరుడు, మరో స్నేహితుడితో కలిసి దాడి చేసి తీవ్రంగా గాయపరిచి ఉడాయించారు. బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అతడి బంధువుల ఫిర్యాదు మేరకు చిలకలగూడ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసుకొని దాడికి పాల్పడిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. ఉత్తరమండలం డీసీపీ సుమతి, గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ బుధవారం ఘటనకు సంబంధించిన వివరాలను విలేకరులకు వెల్లడించారు. నామాలగుండు, ఉప్పరబస్తీ ప్రాంతవాసి వీరస్వామి కొడుకు వినయ్ గౌడ్(23) చదువుకుంటూ బాడీ బిల్డింగ్ వ్యాయామం చేస్తున్నాడు. గతేడాది ఫిబ్రవరి 19న రాత్రి 11.30 గంటల సమయంలో ఓ పాన్‌షాప్ వద్ద తన ద్విచక్ర వాహనంతో నిల్చొని ఉన్నాడు. అదే సమయంలో సీతాఫల్‌మండిలో నివాసం ఉండే నరేష్ యాక్టివాపై వెళ్తూ వినయ్ వాహనాన్ని ఢీకొట్టాడు. వాహనం దెబ్బతినడంతో మరమ్మతులకు రూ.వేయి ఇవ్వాలని అడిగాడు. తన వద్ద ఇప్పుడు డబ్బులు లేవు తరువాత తెచ్చి ఇస్తానని నరేష్ చెప్పాడు. దీంతో వినయ్ తన సోదరుడు విక్రంగౌడ్(24), వారాసిగూడకు చెందిన స్నేహితుడు వినయ్‌కుమార్(25)తో కలిసి నరేష్‌పై తీవ్రంగా దాడి చేయడంతో దవడ కింది భాగం కదిలిపోయింది. దీంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఘటన చోటు చేసుకున్న 15రోజుల అనంతరం బాధితుడి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు దాడికి పాల్పడి పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను 11 నెలల అనంతరం అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కింద అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

నీటి ఎద్దడి ప్రాంతాల్లో బోర్‌వెల్‌లు



బోర్‌వెల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కార్ఖానా, న్యూస్‌టుడే: కంటోన్మెంట్‌లోని నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి బోర్‌వెల్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సాయన్న పేర్కొన్నారు. ఏడోవార్డులోని ఎస్పీ కాలనీలో రూ.4.5లక్షలతో ఏర్పాటు చేయనున్న బోర్‌వెల్ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. గత సంవత్సరంలో తన నిధులను వెచ్చించి 30కి పైగా బోర్లను ఏర్పాటు చేయించడం జరిగిందని, ఈ సారి సైతం అదే స్థాయిలో బోర్లను ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కేబీ శంకర్‌రావు, వినీత, జైశీలన్, తేజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా నియమితులైన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను బుధవారం వెస్ట్ మారేడుపల్లిలోని ఆయన నివాసంలో కంటోన్మెంట్ తెరాస నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రాజు, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ షర్వీన్, తెరాస సీనియర్ నేత నర్సింహయాదవ్, టీఆర్ఎస్వీ నేతలు శ్రీహరి, మహేశ్, సురేశ్, రమేశ్, రెనాల్డ్ తదితరులు ఉన్నారు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. అయిదో వార్డు పరిధి సంజీవయ్యనగర్ బస్తీలో రూ.2లక్షల బోర్డు నిధులతో కొత్తగా నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులను రామకృష్ణ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...వార్డు పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలు, మురికివాడ ప్రాంతాల్లో విడతలవారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. సంజీవయ్యనగర్‌లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణంతో సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో రాజయ్య, భూమయ్య, అనిల్, భాస్కర్, గురు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సహకరించండి



డాక్టర్ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందిస్తున్న టీఎమ్మార్పీఎస్ నేతలు

కార్ఖానా: ఎస్సీ వర్గీకరణకు భాజపా తరపున పూర్తి సహకారం అందించాలని రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే లక్ష్మణ్‌ను టీఎమ్మార్పీఎస్ నేతలు కోరారు. బుధవారం ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇటుకరాజు మాట్లాడుతూ.. వర్గీకరణకు సహకరించేందుకు దిల్లీకి వెళ్లే అఖిలపక్షానికి ప్రధాని అపాయింట్‌మెంట్ అందించేలా చొరవ తీసుకోవాలని లక్ష్మణ్‌ను కోరారు. అలాగే ఈ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా కేంద్ర నాయకత్వంతో మాట్లాడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు యాదయ్య, పెబ్బెజీవ, శివ, ఇటుకగోపి, అనిల్, ప్రశాంత్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాపడి పూజ

మారేడుపల్లి : స్వామియే శరణం అయ్యప్ప..అంటూ స్వాముల శరణుఘోష పరిసర ప్రాంతాల్లో మారుమోగింది. మహేంద్రహిల్స్‌లో శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయం ఆవరణలో మహాపడి పూజ కార్యక్రమం బుధవారం కన్నుల పండువగా జరిగింది. వివిధ దేవతా ప్రతిమలతో పాటుగా 18 మెట్లపై కొలువుదీరిన అయ్యప్ప ప్రతిమను పూలు, పండ్లు, దూపదీప నైవేద్యాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు అనంతరం స్వాములు, భక్తులకు తీర్థప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమం జరిగింది. కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ హాజరై తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. ఆయనను అర్చకులు వేణమాధవశర్మ శాలువాతో సత్కరించారు. మహేంద్ర హిల్స్, త్రిమూర్తికాలనీ, బాలంరాయి సొసైటీ, రవికాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు పూజల్లో పాల్గొన్నారు.

మోండా మార్కెట్‌లో కూరగాయలు ధరలు

రెజిమెంటల్‌బజార్: టమాట 8, వంకాయ 20, బెండ 40, పచ్చిమిర్చి 30, క్యాలీఫ్లవర్ 30, క్యాబేజి 20, క్యారెట్ 40, దొండ 30, ఆలు 15, ఉల్లి 40, సొరకాయ 15, బీన్స్ 30, చిక్కుడు 40, దోస 20, బీర 40, కాకరకాయ 30, బీట్‌రూట్ 40, చామగడ్డ 40, కందగడ్డ 40, కీరా 20, క్యాప్సికం 40,

కంటోన్మెంట్

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఫీడర్ల మరమ్మతుల కారణంగా 33/11కె.వి నెహ్రూనగర్, మారేడుపల్లి, క్లాక్‌టవర్, పాటిగడ్డ సబ్‌స్టేషన్ల పరిధిలోని పలు 11కె.వి ఫీడర్ల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు టాన్స్‌కో అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

◆ 11కె.వి కంటోన్మెంట్ ఫీడర్ పరిధిలోని కోర్టు ఆఫీసు ఆప్రాంతం, ఎంసీహెచ్ కమర్షియల్ కాంప్లెక్స్, మారేడుపల్లి పోలీసుస్టేషన్, కెఎంఎ టెంట్ హౌస్ ప్రాంతం, సుమన్ హౌసింగ్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి 11.30గంటల వరకు.

◆ 11కె.వి స్టేషన్‌రోడ్డు ఫీడర్ పరిధిలోని శ్రీనిధి జనతా, హెచ్‌పీ పెట్రోల్‌బంక్, సెయింట్ ప్యాట్రిక్ స్కూల్, నాగార్జున హెల్త్, రెజిమెంటల్‌బజార్ ప్రాంతాల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 2గంటల వరకు.

◆ 11కె.వి రైల్వే కాలనీ ఫీడర్ పరిధిలోని అర్చన ఎన్‌క్లేవ్, సంజీవయ్యనగర్, బోపుల్‌పార్కు, ధనలక్ష్మి కాలనీ, సంజీవయ్య వాకర్స్ సెక్షన్, కృపాహోమ్ రాధిక కాలనీ, ఎస్‌బీహెచ్ కాలనీ, ఉదయం 11.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు.

◆ 11కె.వి ఆర్పీరోడ్డు ఫీడర్ పరిధిలోని ఆర్పీరోడ్డు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 3.30గంటల వరకు.

◆ 11కె.వి రసూల్‌పురా ఫీడర్ పరిధిలోని సాయిబాబా ఆలయం, ఆర్.యం మోటర్స్, గణేష్ నిమర్జనం, రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రాంతాల్లో సాయంత్రం 3.30గంటల నుంచి 4.30గంటల వరకు.

◆ 11కె.వి పోలీసులైన్ ఫీడర్ ప్రాంతాల్లోని హాకి స్టేడియం, చంద్రనగర్, ఫీరోజ్‌నగర్, జగదీష్‌నగర్, రామాలయం, పోచమ్మ ఆలయం ప్రాంతాల్లో సాయంత్రం 4.30గంటల నుంచి 5.30గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తారు.

నాలా పనులను ప్రారంభించాలని నిరసన



నాలా పనుల వద్ద సీపీఎం, టీడీపీ నాయకులు ఆందోళన

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ 31బస్టాండ్ ప్రాంతంలో చేపట్టిన నాలా పునః నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని టీడీపీ, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నాలా పనులు జరుగున్న ప్రాంతంలో నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మోండా డివిజన్ టీడీపీ అధ్యక్షులు గౌరిశంకర్ యాదవ్ మాట్లాడుతూ.. దాదాపు రెండు నెలల క్రితం రూ.50లక్షల వ్యయంతో పనులు ప్రారంభించి ఇప్పుడు గాలికి వదిలేశారని ఆరోపించారు. అవగాహన లేకుండా పనులు చేస్తే సంవత్సరాల తరబడి పనులు ఇలాగే కొనసాగుతాయని ఎద్దేవా చేశారు. పెద్ద గుంతను తవ్వి వదిలేయడంతో ఆర్టీసీ బస్సులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, సీపీఎం నాయకులు మల్లేష్, సాయికుమార్, వెంకటస్వామి, అప్పారావు, శ్రీనివాస్, బాబా, మధు, యాదరిగి తదితులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి ఫూలేకు ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న టీమాస్ సభ్యులు, విద్యార్థులు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీమాస్ ఫోరం) ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రెజిమెంటల్‌బజార్‌లోని హిల్‌స్ట్రీట్ స్కూల్ ప్రాంతంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆమె సేవలను కొనియాడారు. సంఘం సభ్యులు ఆర్.మల్లేష్, బి.అప్పారావు, ఎన్.మల్లేష్, రవీందర్, రాంచందర్, సాయికుమార్, గౌరీశంకర్, హిల్‌స్ట్రీట్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అల్వాల్ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్, న్యూస్‌టుడే: (బుధవారంనాటివి.. కిలో రూ.లలో) టమాటా 13, వంకాయలు 13, బెండకాయలు 34, పచ్చిమిర్చి 31, కాలీఫ్లవర్ 31, క్యాబేజీ 13, క్యారెట్ 48, దొండకాయలు 28, ఆలు 15, ఉల్లి 38, సొరకాయ 15, పొట్లకాయ 11, బీన్స్ 38, గోరుచిక్కుడు 31, చిక్కుడు 38, దోసకాయ 20, బీరకాయ 31, కాకరకాయ 31, చామగడ్డ 41, కీర 13, క్యాప్సికం 38, బీట్‌రూట్ 19, కందగడ్డ 25.

సమాన వాటా అడిగినందుకు దాడి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ఆస్తిని అమ్మగా వచ్చిన లాభాల్లో సమానంగా చెల్లించాలన్నందుకు ఓ వ్యక్తి మరో వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన మహంకాళి పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం...పద్మారావు నగర్‌కు చెందిన విజయ్ తన స్నేహితుడైన కృష్ణతో కలిసి స్థిరాస్తి వ్యాపారం నిర్వహిస్తుంటాడు. ఇటీవల కార్ఖానాకు చెందిన తెలుకుంట సతీష్‌గుప్తాతో కలిసి బంజారాహిల్స్‌లో స్థిరాస్తిని విక్రయించగా రూ.8లక్షలు మిగిలాయి. ముగ్గురు సమానంగా తీసుకోవాలని విజయ్, కృష్ణ కోరగా సతీష్ ఒక్కడే రూ.3లక్షలు తీసుకున్నాడు. డబ్బులు సరిగా ఇవ్వాలని అడిగినందుకు కక్ష పెంచుకున్న సతీష్ గుప్తా మంగళవారం రాత్రి పాన్ బజార్‌లోని తన దుకాణంలో ఉన్న విజయ్‌వద్దకు మరో వ్యక్తితో వచ్చి దాడి చేశాడు. గాయపడిన విజయ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





గోషామహల్

వేడుకల్లో మెరిసిన చిన్నారులు



పట్టాలతో చిన్నారులు

అబిడ్స్ : అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో బుధవారం రాత్రి జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన పలు విన్యాసాలు అలరించాయి. పట్టాలతో పిల్లలు కనిపించిన తీరు తల్లిదండ్రుల్ని అబ్బురపరిచింది. కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆంథోని రెడ్డి, ఎండీ డెహానా తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బేగంబజార్, న్యూస్‌టుడే: 33/11 కేవీ కోఠి, ఈఎన్‌టీ, సీబీఐ, రంగ్‌మహల్, ట్రూపుబజారు, జాంబాగ్, గౌలిగూడ గురుద్వార విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట మధ్య పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టీఎస్ఎస్పీడీసీఎల్ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంతియాజ్ కాంప్లెక్సు, బడీచౌడి, మున్సిపల్ భవనం, గుజరాతీ గల్లీ, మిథాలి కాంప్లెక్సు, ట్రూపు బజారు, వైశ్య బ్యాంకు, సాగర్ ప్లాజా, కోఠి, ఉస్మానియా వైద్యకళాశాల, పోస్టల్ డిపార్ట్‌మెంటల్ సర్వీసు, బసేరా హోటల్, రామకృష్ణ థియేటరు, రిలయన్స్ భవనం, ఆర్ఎంకే కాంప్లెక్సు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వసంత్ విహార్, గౌలిగూడ రామ్ మందిరం, సంతోష్ మెడికల్ హాలు, సీబీఎస్, సంజయ్‌నగర్, ఆర్టీసీ వర్క్‌షాపు, గోల్‌బంగ్లా, గౌలిగూడ ఛమన్, గురుద్వార, టెలిఫోన్ ఎక్స్ఛేంజీ, జాంబాగ్ పూల మార్కెట్, పూసలబస్తీ, ఉస్మాన్‌గంజ్, ట్రాన్స్‌పోర్టు ఏరియా, కన్యా పాఠశాల, ముక్తార్‌గంజ్, దుర్గాపీటీ, తదితర ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

భాజపా జాతీయ నేతకు సత్కారం

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: నగరానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాశ్ విజయ్ వర్గీయను ఆ పార్టీ ఎస్సీ మోర్చ నేతలు బుధవారం సత్కరించారు. భాజపా ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు వేముల అశోక్, నగర అధ్యక్షులు మాదరి చంద్రశేఖర్, నగర ప్రధాన కార్యదర్శి రాజేందర్, నగర కార్యదర్శి కాటెపాగ అనిల్‌బాబు, తదితరుల బృందం ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

నడక సాగేదెట్లా..?

కాలిబాటలపై ఆక్రమణలతో ఇబ్బందులు



కోఠి ప్రధాన రహదారి కాలిబాటపై వాహనాలు



కాలిబాటపై దుకాణాలు



కాలిబాటపై వాహనాలు.. రోడ్డుపై పాదచారులు



వాహనాల మధ్య నుంచి..

జీహెచ్ఎంసీ అధికారులు నగరంలోని రహదారుల వెంట కాలిబాటలను బాగు చేస్తుండగా.. మరో పక్క కొందరు చిరు వ్యాపారులు వాటిపై తిష్ఠ వేసి పాదచారులకు ఇబ్బందులు మిగులుస్తున్నారు. కోఠి ప్రాంతంలోని కాలిబాటలను వాహనాల పార్కింగ్‌కు, చిరు వ్యాపారుల దుకాణాలకు వినియోగిస్తుండగా.. పాదచారులు మాత్రం వాహనాల మధ్య ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పాదబాటల ఆక్రమణలు తొలగించి పాదచారుల కష్టాలు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

తెలంగాణ దేశానికే ఆదర్శం

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే : అభివృద్ధి, సంక్షేమ రంగాలలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెరాస నేత ఆర్.వి.మహేందర్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లోని తెరాస గోషామహల్ నియోజకవర్గ కార్యాలయంలో కేటీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానినిలను అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేందర్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కేటీఆర్ రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖల మంత్రిగా ప్రపంచ దేశాలను పెట్టుబడులతో నగరం వైపు నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కుమార్, నవీన్, ఈశ్వర్, శ్రావణ్, ఖాలెద్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానినిలను ఆవిష్కరిస్తున్న మహేందర్‌కుమార్ తదితరులు

నాలుగో తరగతి ఉద్యోగుల కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం కేసీఆర్

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ శాఖ రూపొందించిన నూతన సంవత్సర కాలమానినిని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరింపజేసినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. సంఘం నగర శాఖ అధ్యక్షులు పెగడ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.గంగాధర్, ఉపాధ్యక్షులు యాదన్న, కృష్ణ, కోశాధికారి రాములు, ప్రతినిధులు సీతమ్మ, శ్రీనివాస్, పి. సాయికిరణ్, నర్సింగ్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలే స్ఫూర్తిగా ముందుకు సాగాలి

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే : సంఘ సంస్కర్త, దివంగత సావిత్రిబాయి ఫూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని తెరాస నేత, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘాల (టీఎస్ఎంకేపీ) ఐకాస గ్రేటర్ అధ్యక్షులు ఆర్.వి.మహేందర్‌కుమార్ పేర్కొన్నారు. సావిత్రిబాయిఫూలే జయంతిని పురస్కరించుకొని టీఎస్ఎంకేపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహేందర్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆమె విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సావిత్రిబాయి ఫూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. మహిళా విభాగం ప్రతినిధులు అల్లాడి గీత, పుంజాల అనురాధ, అరుణజ్యోతి, స్వాతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయిఫూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్.వి. మహేందర్ కుమార్ తదితరులు

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

సుల్తాన్‌బజార్: ఆధ్యాత్మిక చింతన ద్వారానే మానసిక ప్రశాంతత సాధ్యమని కార్పొరేటర్ మమతాగుప్తా పేర్కొన్నారు. అయ్యప్ప మాలధారుల సౌకర్యార్థం రాంకోఠిలోని శ్రీసీతారామాంజనేయ ఆలయంలో ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో 41 రోజుల పాటు నిర్వహించిన నిత్య అన్నప్రసాద (భిక్ష) కార్యక్రమం బుధవారం ముగిసింది. చివరిరోజు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ మమతాగుప్తా కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. కార్పొరేటర్ దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. ధర్మకర్తలు కార్పొరేటర్ దంపతులను సత్కరించారు. ఆలయ ధర్మకర్తలు జి.రామ్మూర్తి యాదవ్, ఆకుల సత్యనారాయణ యాదవ్, అశోక్‌పవార్, ఎస్.మోహన్‌రావు, రత్నేష్ అగర్వాల్, తెరాస నేతలు సంతోష్‌గుప్తా, సంజయ్ పాల్గొన్నారు.



కార్పొరేటర్ మమతాగుప్తా దంపతులను సత్కరిస్తున్న ఆలయ ధర్మకర్తలు

జూబ్లీహిల్స్

మరమ్మతు పనులు పరిశీలించిన కార్పొరేటర్

యూసుఫ్‌గూడ: యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలో చేపడుతున్న తారురోడ్డు మరమ్మతు పనులను బుధవారం కార్పొరేటర్ సంజయ్‌గౌడ్ పరిశీలించారు. కమాలపురికాలనీ, గ్రీన్‌బావర్చీ హోటల్, హైదరాబాద్ ఫంక్షన్‌హాల్, అక్బర్‌బాగ్ ప్రాంతాల్లో వేసిన రోడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ సౌందర్య, తెరాస డివిజన్ అధ్యక్షులు బస్వరాజ్, వార్డు కమిటీ సభ్యులు పెరుక రవి, తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్ సిబ్బందికి సన్మానం



పతకాలు సాధించిన సిబ్బందితో కమాండెంట్ వై.శ్రీనివాస్‌రావు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో చేసిన సేవలకు ప్రభుత్వం పతకాలను ప్రకటించడంతో మరింత బాధ్యత పెరిగిందని యూసుఫ్‌గూడ మొదటిపటాలం కమాండెంట్ వై.శ్రీనివాస్‌రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సేవా పతకాలకు యూసుఫ్‌గూడ మొదటిపటాలం సిబ్బంది ఎంపికయ్యారు. ఉత్తమసేవా పతకాలు సాధించిన సి.వి.నారాయణస్వామి (అసిస్టెంట్ కమాండెంట్), ఎం.బాలకృష్ణ (ఏఆర్ఎస్సై), టి.ఎస్.థామస్(హెచ్‌సీ), సేవా పతకాలు సాధించిన డి.వి.నరసింహారాజు(అసిస్టెంట్ కమాండెంట్), వి.ఏడుకొండలు(ఆర్ఐ), టి.శ్రీనివాసులు(ఏఆర్ఎస్సై), చెట్ బహదూర్ (ఏఆర్ఎస్సై), ఎం.వెంకటేశ్వర్లు, మహ్మద్ ఖలీల్ అహ్మద్, హరకిసింగ్, టి.మన్‌బహదూర్ (హెడ్ కానిస్టేబుళ్లు)లను కమాండెంట్ వై.శ్రీనివాస్‌రావు బుధవారం పటాలం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సన్మానించారు. అధికారులు గంగరామ్, రెహ్మాన్, రాంబాబు, రాంరెడ్డి, జవహర్‌లాల్, సిబ్బంది పాల్గొన్నారు.

తీరనున్న ముంపు సమస్య

● రూ.1.15 కోట్లతో పైపులైన్ నిర్మాణం

షేక్‌పేట, న్యూస్‌టుడే: షేక్‌పేట ఆదిత్య అపార్ట్‌మెంట్స్ ఎదుట ఏళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్న ముంపు సమస్యకు పరిష్కారం లభించనుంది. రూ.1.15 కోట్లతో ప్రత్యేక పైపులైన్ నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని ఇటీవల ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ హామీ ఇచ్చారు. వర్షం పడిందంటే వణికిపోయే అపార్ట్‌మెంట్ వాసులతోపాటు వివేకానందనగర్ కాలనీ వాసులకు ముంపు సమస్య నుంచి ఉపశమనం లభించనుంది.

రాకపోకలకు ఇబ్బందులు..

షేక్‌పేట బస్తీలో వర్షపు నీరు పారేందుకు ఎర్రకుంట చెరువు దిగువ.. వివేకానందనగర్ కాలనీ పక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రం నుంచి ఆదిత్య అపార్ట్‌మెంట్స్, విల్లాలు, సమతా కాలనీల మీదుగా టోలిచౌకి షాతం చెరువు వరకూ కాలువ ఉండేది. వివేకానందనగర్ కాలనీ చెంత నాలాను రియల్టర్లు గతంలో వంకర్లు తిప్పారు. నాలా రికార్డులోనే లేదంటూ సన్నగా నిర్మించారు. దీంతో వర్షాలు పడినపుడు ఆదిత్య అపార్ట్‌మెంట్ రోడ్డులో వరద నీరు నిల్వ ఉంటోంది. చిన్న వర్షం పడినా నడుములోతు నీరు నిలుస్తోంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు దాదాపు 300 మీటర్ల పొడవునా నీటి నిల్వతో ఆ ప్రదేశం తటాకాన్ని తలపించింది. అటువైపు రాకపోకలు నిలిపివేశారు. అంతేకాక గండిపేట కాండ్యూట్ వద్ద నీరు నిలిచిపోతుండటంతో ఈ ఏడాది మూడు చోట్ల కాండ్యూట్ రక్షణ గోడలను తొలగించి వరద తగ్గేలా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. కానీ అది తాత్కాలిక పరిష్కారంగానే నిలిచిపోయింది. మళ్లీ వర్షం కురిస్తే సమస్య మొదటికి వస్తుంది. కాండ్యూట్ కింద నుంచి వరద నీరు పారేందుకు 20 అడుగుల లోతులో ఒక అడుగు వెడల్పు మాత్రమే వరద నీటి కాలువ నిర్మాణ ఉంది. మరీ తక్కువ సామర్థ్యం కావడం, వర్షాలకు చెత్తచెదారం అడ్డు వస్తే ఆ కాస్త నీరు కూడా ముందుకు సాగని పరిస్థితి, ఫలితంగా రోడ్డు ముంపునకు గురై రాకపోకలకు ఇబ్బందులుగా మారుతాయి. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఏళ్లుగా మొర పెట్టుకుంటూ వస్తున్నారు.



ముంపు సమస్యను తీర్చేందుకు తొలగించిన గండిపేట కాండ్యూట్ రక్షణ గోడ



వరద నీటితో తటాకాన్ని తలపిస్తున్న కుతుబ్‌షాహీ టూంబ్స్ రహదారి (పాత చిత్రం)

ఎట్టకేలకు ప్రతిపాదనలు...

ఎట్టకేలకు జీహెచ్ఎంసీ అధికారులు కాలువ నిర్మాణనికి ప్రతిపాదనలు రూపొందించారు. గండిపేట కాండ్యూట్‌కు ఏ మాత్రం హాని కలగకుండా దాని కింది నుంచి కాలువ నిర్మాణం చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు రూ.1.15 కోట్ల ఖర్చుతో ప్రత్యేక పైపులైన్ నిర్మాణానికి ప్రతిపాదించి ఉన్నతాధికారులకు సమర్పించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నిధులు మంజూరు చేయించి ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

పరుగు పందెం విజేతకు అభినందనలు

వెంగళ్‌రావునగర్ న్యూస్‌టుడే: వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్ ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థి ఎం.ప్రదీప్ గత నెల 24న నెక్లెస్‌రోడ్‌లో జరిగిన 5కె, 10కె రన్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నాడు. ఈ మేరకు బుధవారం వసతి గృహంలో సంక్షేమ అధికారి సిద్ధిరాములు, తోటి విద్యార్థులు ప్రదీప్‌ని సత్కరించి అభినందనలు తెలిపారు.

కారు అద్దం పగలగొట్టి ల్యాప్‌టాప్ చోరీ

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: నిలిపి ఉన్న కారు అద్దం పగలగొట్టి అందులోని ల్యాప్‌టాప్‌ను చోరీ చేసిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 71లోని నవనిర్మాణనగర్‌లో నివసించే జర్నలిస్టు వి. వంశీకృష్ణ(36) మంగళవారం జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 45లోని మెక్సికన్ గ్రిల్ సమీపంలో తన కారు నిలిపాడు. దాదాపు గంటన్నర తరువాత రాత్రి 7.30 గంటలప్రాంతంలో కారు వద్దకు వచ్చి చూడగా.. కారు అద్దాలు పగిలి ఉన్నాయి. అప్పటికే గుర్తుతెలియని వ్యక్తులు కారు ముందు ఎడమవైపు అద్దం పగులగొట్టి కారులో ఉన్న హెచ్‌పీ ల్యాప్‌టాప్‌ను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: వివిధ విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఆయా ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏడీఈ తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండని ప్రాంతాలివే.. మధురానగర్, సిద్ధార్థనగర్, స్టేట్‌హోమ్, శిశువిహార్, సాగిరామకృష్ణం రాజు కమ్యూనిటీహాల్, బంజారాహిల్స్ రోడ్ నెం.లు: 2, 5, 12, 9, 10, 14, నందినగర్, దుబాయ్ బిల్డింగ్, దానం నాగేందర్ నివాసిత ప్రాంతం, శ్రీకృష్ణానగర్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేర్ ఆసుపత్రి ప్రాంతం, బాలాగౌడ్ పీటీ, విజయరామారావు నివాసిత ప్రాంతం, గాయిత్రీహిల్స్ ప్రాంతం, ఎమ్మెల్యే కాలనీ, ఇక్రిశాట్ కాలనీ, వెంకటగిరి వాటర్‌వర్క్స్ ప్రాంతం, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం, జూబ్లీహిల్స్ రోడ్ నెం.లు: 10, 10ఎ, 15, 18, 19, 22, 25, 32, 36, 41, 51, సైలెంట్ లేక్ వ్యాలీ, డీకేనగర్, హుడా ఎన్‌క్లేవ్, శ్రీనివిట్టలా హౌజ్, విఠల్‌రావునగర్, బీఎన్ఆర్ హిల్స్, న్యాయమూర్తి నూతి రామ్మోహన్ నివాసిత ప్రాంతం, జూబ్లీహిల్స్ క్లబ్, ఛటర్జీ నివాసిత, పోలీస్ స్టేషన్ ప్రాంతం, నాదేండ్ల భాస్కర్‌రావు నివాసిత ప్రాంతం.

● ఉదయం 11గంటల నుంచి 11.30 వరకు విద్యుత్ ఉండని ప్రాంతాలు.. మధురానగర్, జవహార్‌నగర్, మధురానగర్ జి-బ్లాక్, యూసుఫ్‌గూడ ప్రధాన రహదారి, శ్రీకృష్ణదేవరాయనగర్ కాలనీ, గణపతి కాంప్లెక్స్ వెనుకభాగం, పాత సారా డిపో, మారుతీనగర్, ప్రగతినగర్ కాలనీ, యూసుఫ్‌గూడ బస్తీ, నవోదయకాలనీ, లక్ష్మీనరసింహానగర్, శ్రీకృష్ణానగర్, కల్యాణ్‌నగర్, తులసీ అపార్ట్‌మెంట్స్, మహమూద్ ఫంక్షన్‌హాల్, యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్, విష్ణుహోమ్స్, సవేరా ఫంక్షన్‌హాల్ ప్రాంతం, సత్యసాయి కల్యాణమండపం, ఎల్ఐసీ కాలనీ, గణపతి కాంప్లెక్స్, స్మశానవాటిక ప్రాంతం.

సావిత్రిబాయి ఫూలే సేవలు చిరస్మరణీయం



జవహార్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మనోహర్, బస్తీ చైతన్య వేదిక ప్రతినిధులు

వెంగళ్‌రావునగర్: తెలంగాణ రాష్ట్ర బీసీ చైతన్య వేదిక మహిళా అధ్యక్షురాలు బి.రూప ఆధ్వర్యంలో వెంగళ్‌రావునగర్ డివిజన్ జవహార్ నగర్‌లో బుధవారం సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ కిలారి మనోహర్ అతిథిగా హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాసరావు, కమిటీ ప్రతినిధులు యోగేంద్రచారి, వార్డు కమిటీ సభ్యులు శంకర్‌ముదిరాజ్, నాయకులు బుజ్జీనాయక్, సాయియాదవ్, సమాద్, సత్యనారాయణ, వరలక్ష్మీ, హేమభవాని తదితరులు పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్: మహిళల విద్యావ్యాప్తికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి ఫూలే అని టీ-మాస్ డివిజన్ బాధ్యుడు రాపర్తి అశోక్ అన్నారు. ఫూలే జయంతిని పురస్కరించుకొని ఎస్పీఆర్‌హిల్స్ కూడలిలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జేపీ జ్ఞానేశ్వర్, మహేందర్, యాదయ్య, టీ-మాస్ నాయకులు శివశంకర్, శ్రీను, రవికుమార్, నర్సింహా, లక్ష్మణ్, సింధు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బోరబండ: స్థానిక స్వామి రామానందతీర్థ నగర్‌లో బుధవారం సావిత్రిబాయి ఫూలే జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీఎఫ్‌టీయూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అధ్యక్షుడు శివశంకర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కె.యాదగిరి, తులసీరాం, కాన్షీరాం, నారాయణరెడ్డి, చంద్రకళాబాయి, షలికాబాయి పాల్గొన్నారు.

● సావిత్రిబాయి ఫూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీ-మాస్ ఫోరం) బోరబండ డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక నాట్కో ప్రభుత్వోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. 25 మంది ఉపాధ్యాయినులు, నలుగురు ప్రభుత్వ మహిళా అధ్యాపకులను సన్మానించారు. ఫోరం కన్వీనర్ సాయిశేషగిరిరావు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ మాజీ అధికారిణి విజయవాణి ఫూలే సేవలను గుర్తు చేశారు. సంఘమిత్ర నాయకుడు జితిన్‌ప్రసాద్, యూటీఎఫ్ నాయకుడు శ్యామ్‌సుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముజ్తబాఅలీ, ఇన్‌ఛార్జి నర్సింహ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయినులను సత్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

'పేదలకు ఉచిత వైద్య సేవలందించాలి'

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: పేదలకు ఉచిత వైద్యసేవలందించడానికి కార్పొరేట్ ఆసుపత్రులు ముందుకురావాలని మైహోమ్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత జూపల్లి రామేశ్వర్‌రావు అన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ తాహీర్ విల్లా కాలనీలో గల ఫెహ్మీకేర్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని రామేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆధునిక అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్‌ను ఆయన ప్రారంభించారు. నిర్వాహకులు రామేశ్వర్‌రావును సన్మానించారు. ఈ వైద్యశిబిరంలో మధుమేహం, గైనకాలజీ, ఈఎన్‌టీ, కంటి, ఆర్థోపెడిక్, చంటిపిల్లలు, ఇతర విభాగాలకు చెందిన డాక్టర్లు వైద్యసేవలందించారు. ఈ కార్యక్రమంలో డా॥ ఫెహ్మీదాభాను, డా॥ సయ్యద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్

ఉప మేయర్‌కు సమస్యల వినతి


కార్యవర్గ సభ్యులతో ఉపమేయర్ బాబా ఫసియుద్దీన్

బోరబండ: నవభారత్‌నగర్ బస్తీలో కనీస వసతుల కల్పనకు కృషిచేస్తామని ఉపమేయర్ ఎం.డి.బాబా ఫసియుద్దీన్ అన్నారు. బోరబండ డివిజన్ బలహీనవర్గాల గృహసముదాయం సమీపంలోని న్యూ నవభారత్‌నగర్ బస్తీ సంక్షేమసంఘం నూతన కార్యవర్గ ప్రతినిధులు ఉపమేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమబస్తీలో సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీ సదుపాయం, రహదారుల నిర్మాణంతో పాటు, బస్తీలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ త్వరలోనే వసతులు కల్పిస్తానని హామీఇచ్చారు.

న్యూ నవభారత్‌నగర్ సంక్షేమసంఘం కార్యవర్గం: సంఘం ఛైర్మన్‌గా సత్యనారాయణ, అధ్యక్షుడిగా కతాల్‌భాయ్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ నూరుద్దీన్, కార్యదర్శులుగా మహమ్మద్ రియాజుద్దీన్ ఆరిఫ్, షేఖ్ అలీ, కోశాధికారిగా ఎం.ఎ.బషీర్ నియమితులయ్యారు. వీరందరినీ ఉపమేయర్ బాబా ఫసియుద్దీన్ సత్కరించారు.

PUBLIC /CAUTION NOTICE

My Client **Sri. Yatham Madhav Reddy S/o. Sri. Yatham Venkataiah** of Hyderabad is entering into agreement to purchase the below mentioned Property from **Smt. Kukumanu Maha Lakshmi W/o. Mr. Kukumanu Siva Prasad** of Vijayawada.

SCHEDULE OF THE PROPERTY.

All that the Part and Parcel of Building bearing MCH. No. 8-2-293/82/JIII/459 on Plot No. 459-III in Sy. No. **403/1** (old) and **120** (New) of Shaikpet Village. Totally admeasuring **717 Sq.** Yards or **600 Sq.** Mts situated within the approved Layout of The Jubilee Hills Co-operative House Building Society Limitedin Ward. No. 8 & Block. No. 2. Road No. 86. Jubilee Hills. Hyderabad, Telangana State. together with the constructions therein. Bounded by:

North: 15.24 Mts Wide Road.
South: Open Space.
East: Plot No. 460.
West: Plot No. 458.

Hence any person or institution are having interest, claim or charge on the above property they are requested to attend our office with their appropriate documents to our above Chamber's address with in 7 working days From the date of this Publication from 10.00 Am to 6.00 PM. Beyond that period my client will not be held responsible / entertain any claim and will proceed for completion of **Purchase of the above property**

G. VENKATASUBBAIAH
B.Com., BL., CAI1B, PG. Diploma in IRPM,
ADVOCATE
Flat No. 102, Esskay Residency
Door. No. 1-10-1/22, Street No. 5
Ashok Nagar, HYDERABAD-500020
Phone: Res: **040-27623062**
Cell No. **98665 73130**

కూరగాయల ధరలు

అమీర్‌పేట: ఎర్రగడ్డ రైతు బజార్‌లో బుధవారం నాటి కూరగాయ ధరలు టమోట 13, నల్ల వంకాయ 13, పొడుగు వంకాయ 19, కంద 25, గోబీ 31, సొర 19, పొట్లకాయ 11, అరటి 9, మునగ 10, మామిడి 12, ముల్లంగి 6, ఉల్లిపొరక 38, వేరుశనగ 40, నిమ్మకాయలు(కేజీ) 20, అల్లం(కోహిర్) 40, అల్లం(తెల్లది) 40, వెల్లుల్లి 60.

PUBLIC NOTICE

The general public is here by informed that my client Mr. Syed shah Kaleemullah Hussaini S/o. Mr. Syed shah Samiullah Hussaini R/o. Paramount Hills, Tolichowki, Hyderabad. Has entered into an agreement of sale to purchase the house property bearing House No. 8-2-351/A & 8-2-351/B, both admeasuring 230 Sq.Yards or 192.30 Sq.Meters situated at Deverkonda Basthi, Banjara hills with SY. No. 197/P, Hyderabad TS with its owners Mr. Sundu Rajaiah S/o. Mallaiah aged about 58 years & Mrs Sundu Anjamma W/o. Sundu Krishna aged about 41 years R/o. House No. 8-2-351/A & 8-2-351/B, Deverkonda Basthi, Banjara hills, Hyderabad. My client has paid considerable amount towards part Sale consideration. If any person or persons have got interest or claim over the above said property they are advised to approach to the under signed with relevant material papers. If no objection is forthcoming with in seven days, our client will proceed with the purchase of above said property and no claim of what so ever nature shall be entertained later.

SYED SHAH SAMIULLAH HUSSAINI,
Advocate
Off: 9-4-57/D/7/11, Paramount Hills,
Tolichowki, Hyderabad - 500008
Cell: 8801884848

'బాధితులకు అండగా నిలుస్తాం'


కార్పొరేటర్ ఎంఏ షఫీ ఇంటి ఎదుట కార్మికనగర్ గుడిసెవాసులు

రహ్మత్‌నగర్: కార్మికనగర్ గుడిసెవాసులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోనేలా చూస్తామని కార్పొరేటర్ ఎంఏ షఫీ అన్నారు. బుధవారం కార్మికనగర్ గుడిసెవాసులు తమకు న్యాయం చేయాలని కోరుతూ కార్పొరేటర్ నివాసానికి పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. మంగళవారం రాత్రి తొమ్మిదిన్నర ప్రాంతంలో కొందరు యువకులు కార్మికనగర్ గుడిసెల్లోకి చొరబడి మహిళలపై దాడి చేశారు. దీంతో రహ్మత్‌నగర్ పోలీస్ ఔట్‌పోస్టులో మహిళలు ఫిర్యాదు చేశారు. గుడిసెవాసులపై తరచూ దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ మహిళలు పెద్దసంఖ్యలో కార్పొరేటర్ నివాసానికి వెళ్లి తమ గోడు వినిపించారు. బాధిత మహిళలకు అండగా నిలుస్తామని కార్పొరేటర్ షఫీ హామీ ఇచ్చారు. దౌర్జన్యం చేసినవారిపై చర్యలు తీసుకునేలా పోలీసుల దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. అక్కడి నుంచి వారు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలివెళ్లారు. తెరాస నాయకులు భాస్కర్‌సాగర్, శ్రీనివాస్‌గౌడ్, హబీబ్, నరేష్ తదితరులు వారి వెంట ఉన్నారు.

● ఎస్పీఆర్‌హిల్స్‌లోని టి.అంజయ్యనగర్ బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించాలని బస్తీవాసులు కార్పొరేటర్ ఎంఏ షఫీని కోరారు. బుధవారం ఆయనను బస్తీ నాయకులు ముబీన్, శ్రీలక్ష్మి తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. బస్తీ ఎన్నికలు జరిపించేలా చొరవ చూపుతామన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

జూబ్లీహిల్స్: రహ్మత్‌నగర్ డివిజన్‌లోని కార్మికనగర్, హబీబ్‌ఫాతిమానగర్, రహ్మత్‌నగర్ ప్రాంతాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను బుధవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ లబ్ధిదారులకు అందజేశారు. జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు బషీర్, సయ్యద్ షరీఫ్, మన్సూర్, దస్తగిరి, మౌలానా, చాంద్, మొయిన్, నర్సింహ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి పోరాటం'


సమావేశంలో అసోసియేషన్ సభ్యులు

శ్రీనగర్‌కాలనీ న్యూస్‌టుడే: శ్రీనగర్‌కాలనీ మెయిన్‌పార్క్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని బుధవారం పార్క్ ప్రాంగణంలో నిర్వహించారు. పార్క్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పోరాడుతామని తీర్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డా.ఎన్.గణేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, కోశాధికారి ఎస్.ఎల్.ఎన్.మూర్తి, మల్లేష్ యాదవ్, సీతారావు తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యానాలను రాజకీయ కార్యక్రమాలకు వాడొద్దు'

జూబ్లీహిల్స్: వెంగళ్‌రావునగర్ డివిజన్ కృష్ణకాంత్ ఉద్యానాన్ని కొందరు ప్రజాప్రతినిధులు రాజకీయ కార్యక్రమాలకు, సొంత శుభకార్యాలకు వాడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డివిజన్ సీనియర్ సిటిజన్‌లు బుధవారం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రఘుప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపినట్లు సీనియర్ సిటిజన్లు కృష్ణ, బాలసత్తి, అంజయ్య, జనార్దన్‌లు తెలిపారు.



కార్వాన్

మెహిదీపట్నం రైతుబజార్‌లో కూరగాయల ధరలు

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: (బుధవారం నాటి ధరలు) టమోట 13, వంకాయ 13, బెండకాయ 34, పచ్చిమిర్చి 31, కాకరకాయ 31, బీరకాయ 31, క్యాబేజీ 13, బీన్స్ 36, క్యారెట్ 48, దొండ 13, చిక్కుడుకాయ 8, గోకరకాయ 31, బీట్‌రూట్ 19, క్యాప్సికం 38, ఆలుగడ్డ 13, ఉల్లిగడ్డ 38, దోసకాయ 20, సొరకాయ 15, పొట్లకాయ 11, కంద 25 కీరా 11, చామగడ్డ 38.

సకల వసతులతో సామాజిక భవనం



రంగనాథ్‌నగర్ సామాజిక భవనం పైఅంతస్తు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మిత్రకృష్ణ, శేషాచార్యులు తదితరులు

జియాగూడ, న్యూస్‌టుడే: జియాగూడ రంగనాథ్‌నగర్‌లోని సామాజిక భవనం పైఅంతస్తు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ మిత్రకృష్ణ, రంగనాథస్వామి దేవాలయ నిర్వాహకులు శృంగారం శేషాచార్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ.. రంగనాథ్‌నగర్ సామాజిక భవనంలో ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతోందని, భవనం పైఅంతస్తు నిర్మించి వ్యాయామశాల, గ్రంథాలయం తదితర ప్రజోపయోగ అవసరాలకు వినియోగించాలనే సంకల్పంతో పనులు చేపట్టామన్నారు. స్థానికుల కోరిక మేరకు రూ.10లక్షల నిధులు మంజూరు చేశామన్నారు. సకల వసతులతో భవనాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. రంగనాథ్‌నగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్వాన్ వార్డు ఏఈ శ్రీనివాస్, వార్డు కమిటీ ప్రతినిధులు రాజశ్రీ, పి.ముకుంద్‌రావు, శ్రీనివాస్, కె.సత్యనారాయణ, సాయికన్నా, రాజు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలి



గోడపత్రిక ఆవిష్కరించిన సీఐటీయూ నేతలు

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: గ్రేటర్‌లో పనిచేస్తున్న కార్మికులకు రెండు పడకల గదుల ఇళ్లు కట్టించి ఇవ్వాలని సీఐటీయూ(సౌత్) కార్యదర్శి విఠల్ డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం ఈనెల 6,7 తేదీల్లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను ఆయన బుధవారం విడుదల చేశారు. 2015లో సమ్మె చేసిన కార్మికుల 4నెలల జీతాలు చెల్లించలేదని, ఈ జీతాలను వెంటనే విడుదల చేయాలని గ్రేటర్ కమిషనర్‌ను కోరారు. సీఐటీయూ నేతలు కల్యాణ్, ప్రదీప్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నేతలు

అసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను బేషరతుగా విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాంపల్లి నియోజకవర్గం బాధ్యుడు ఎద్దుల బాలయ్య డిమాండ్ చేశారు. మందకృష్ణ అరెస్టుకు వ్యతిరేకంగా అసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. అనంతరం ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ నేతలు శివకుమార్‌మాదిగ, ఎం.బాలరాజుమాదిగ, జె.బాలరాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

లెక్క తేలాల్సి ఉంది!

- 75 శాతం పూర్తైన సమగ్ర పింఛన్ సర్వే
- అనర్హులుగా తేలిన 1346 మంది
- మిగిలిన వారికి జనవరి 12 చివరి అవకాశం



తహసీల్దార్ కార్యాయంలో పింఛన్ కౌంటర్ వద్ద లబ్ధిదారులు

అసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలో అర్హులైన పింఛన్ లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రభుత్వం రెండు నెలల క్రితం సమగ్ర పింఛన్ సర్వే ప్రారంభించింది. మొదట్లో రెవెన్యూ సిబ్బంది ఇంటింటికి తిరిగి పింఛన్ పొందుతున్న వారి వివరాలు సేకరించారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, ఇంటింటికి తిరిగి పరిశీలన జరిపారు. ఇదిలా ఉండగా ఇప్పటికీ కొందరు తమ వివరాలు అందజేయలేదు. అటువంటివారి వివరాలు ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం పింఛన్ కౌంటర్‌లో అధికారులు నమోదు చేసుకుంటున్నారు. ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం పరిధిలో మొత్తం 24,571 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. సమగ్ర పింఛన్ సర్వేలో ఇప్పటివరకు దాదాపు 17,150 మంది పాల్గొని తమ వివరాలు అందించారు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్సులు సమర్పించారు.

అధికారుల చేతిలో అనర్హుల జాబితా

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పింఛన్ డబ్బులు పెరిగాయి. అధికారులు దీంతో లబ్ధిదారుల సంఖ్య కూడా పెరిగింది. వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.1000, దివ్యాంగులకు రూ.1500, ఒంటరి మహిళలకు రూ.1000 పింఛన్ చెల్లిస్తున్నారు. పింఛన్ లబ్ధిదారుల జాబితాలో అనర్హులు ఉన్నారనే ఫిర్యాదులు అందడంతో దాదాపు రెండు నెలల నుంచి అధికారులు సమగ్ర పింఛన్ సర్వే చేపడుతున్నారు. ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ పరిధిలో ఇప్పటి వరకు 1375 మంది అనర్హులు పింఛన్‌లు పొందుతున్నట్లు సర్వేలో తేలింది. వీరిలో 816 మంది ఇతర ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించారు. 65 సంవత్సరాల లోపు వయస్సు గల 261 మంది వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్నట్లు తేలింది. 25 మంది దారిద్ర్య రేఖకు ఎగువ(ఏపీఎల్), ఒకే ఇంట్లో పింఛన్ పొందుతున్న (భార్య భర్తలు) 68 మంది ఉన్నారు. 129 మంది లబ్ధిదారులు మృతి చెందినా.. వారి కుటుంబ సభ్యులు నెలా నెలా పింఛన్ తీసుకుంటున్నట్లు వెల్లడయింది. వితంతు కాకున్నా 76 మంది వితంతు పింఛన్ తీసుకుంటున్నారని రెవెన్యూ అధికారులు చెప్పారు. అనర్హులుగా గుర్తించిన వారి పింఛన్ చెల్లింపులు నిలిపివేశారు.

ఈనెల 12 వరకు చివరి అవకాశం

ఇప్పటి వరకు దాదాపు 75 శాతం సర్వే పూర్తయింది. మిగిలినవారు తమ వివరాలు నమోదు చేసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశాం. ఈనెల 12 వరకు ఈ కౌంటర్ కొనసాగుతుంది. ఇప్పటి వరకు వివరాలు అందించని వారు ఈ కౌంటర్‌లో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్సులు సమర్పించాలి. ఈనెల 12 వరకు వివరాలు సమర్పించని వారి పేర్లు పింఛన్ జాబితా నుంచి తొలగిస్తాం.

– శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్, ఆసిఫ్‌నగర్



'వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో విఫలం'

నాంపల్లి, న్యూస్‌టుడే: వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో తెరాస ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని ఆలిండియా ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ ఛైర్మన్ ముఖ్తార్‌హుస్సేన్, సలహాదారులు ఎం.ఎ.సిద్ధిఖీ ఆరోపించారు. బుధవారం హైదర్‌గూడలోని న్యూస్‌సెంటర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1957, 58 సంవత్సరాల్లో జరిగిన సర్వేలో వక్ఫ్ ఆస్తులు 1.77లక్షల ఎకరాలుగా ఉండగా ప్రస్తుతం ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం కేవలం 37 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకుంటామన్న కేసీఆర్ సీఎంగా అధికారం చేపట్టగానే ఇచ్చిన మాట విస్మరించారని ఆరోపించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన చర్యలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు రఫీఖుయ్యూమీ, ఇలాహన్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముఖ్తార్‌హుస్సేన్, ఎం.ఎ.సిద్ధిఖీ తదితరులు

ఘనంగా సావిత్రిబాయి ఫూలే జయంత్యుత్సవాలు



నివాళులర్పిస్తున్న కాచి ప్రకాష్, బంగారి ప్రకాష్ తదితరులు



భాజపా ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు

కార్వాన్, న్యూస్‌టుడే: ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావు ఫూలే సతీమణి సావిత్రిబాయి ఫూలే జయంత్యుత్సవాలను బుధవారం కార్వాన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. కార్వాన్ బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాళ్లగడ్డలోని ఫూలే విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు కాచి ప్రకాష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సావిత్రిబాయి ఫూలే నిత్య స్మరణీయురాలన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ సేవలో పాలుపంచుకోవాలన్నారు. ఉపాధ్యాయురాలిగా బడుగు, బలహీన వర్గాలకు ఆమె చేసిన సేవలు అజరామరమన్నారు. గుడిమల్కాపూర్ కార్పొరేటర్ బంగారిప్రకాష్ మాట్లాడుతూ.. మెరుగైన సమాజ నిర్మాణానికి సావిత్రిబాయి ఫూలే చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస కార్వాన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జీవన్‌సింగ్, వివిధ సంఘాల ప్రముఖులు సోమాని వెంకటేశ్, కె.అనిల్‌కుమార్, మల్లికార్జున్, ప్రహ్లాద్‌యాదవ్ పాల్గొన్నారు.

భాజపా ఆధ్వర్యంలో..

దీనజనోద్ధరణే జీవిత లక్ష్యంగా సావిత్రిబాయి ఫూలే శ్రమించారని భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.అశోక్‌యాదవ్ పేర్కొన్నారు. భాజపా ఆధ్వర్యంలో తాళ్లగడ్డలో సావిత్రిబాయి ఫూలే జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌యాదవ్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి ఫూలే సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. భాజపా నాయకులు ద్విజ్వర్‌సింగ్, నామ యాదగిరి, సుధాకర్ యాదవ్, దేవీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగర్ కాలనీ : ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి ఫూలే 187వ జయంతి వేడుకల్ని బుధవారం వీఎన్‌కాలనీలోని విజయనగర్ కామర్స్ కళాశాలలో ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.కేవీ రమణమూర్తి మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం సావిత్రిబాయి ఫూలే చేసిన సేవలు మరువలేనివన్నారు. ఉపాధ్యాయురాలిగా ఆమె బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడ్డారని తెలిపారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి సేవతోపాటు చదువుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఎన్‌ఎస్ఎస్ అధికారి జె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ దీనజనోద్ధారణే లక్ష్యంగా సావిత్రిబాయి ఫూలే ఎనలేని సేవలు చేశారని పేర్కొన్నారు.

కూకట్‌పల్లి

'యాదాద్రి శిల్పకళా వైభవం'పై కవి సమ్మేళనం 21న

మూసాపేట, న్యూస్‌టుడే: 'యాదాద్రి శిల్పా కళావైభవం' అంశంపై ఈనెల 21వతేదీన కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు మాతృభాష పరిరక్షణ సమితి అధ్యక్షుడు మావిశ్రీ మాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయాదాద్రి సమీపంలోని పాత నర్సింహస్వామి ఆలయ ఆవరణలో ఉదయం 8నుంచి సాయంత్రం 6గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇతర వివరాలకు 78939 30104 ఫోన్ నెంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రగతిలో ప్రథమ స్థానమే ధ్యేయం

- రూ.260కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
- వరద ముంపు కష్టాలను తొలగిస్తాం
- 'న్యూస్‌టుడే'తో పశ్చిమజోన్ కమిషనర్ హరిచందన

శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి – న్యూస్‌టుడే



ముఖాముఖి

'ప్రస్తుతం గ్రేటర్‌లో పశ్చిమ మండలం అభివృద్ధిలో ముందుంది.. కొత్త సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేసి ప్రజానీకానికి అందించడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తాం..' అని పశ్చిమమండలం జోన్ కమిషనర్ దాసరి హరిచందన పేర్కొన్నారు. గ్రేటర్‌లో కీలకమైన సర్కిళ్లుగా కూకట్‌పల్లి, మూసాపేట, శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు ఉన్నాయి. గ్రేటర్‌కి అత్యధిక ఆదాయం అందించే ప్రాంతాలుగా గుర్తింపు ఉండటంతో పాటు శరవేగంగా జనాభా పెరుగుతున్న ప్రాంతాలివి. అత్యధికంగా తెలుగు రాష్ట్రాల ప్రజానీకంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలవారు ఇక్కడ ఉంటున్నారు. సమస్యలూ అదే స్థాయిలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో నూతన సంవత్సరంలో సమస్యల పరిష్కారం తీరు, వివిధ అభివృద్ధి అంశాలు, చేపట్టనున్న కార్యాచరణ ప్రణాళికను 'న్యూస్‌టుడే'తో ముఖాముఖిలో జోన్ కమిషనర్ హరిచందన వెల్లడించారు. రాబోయే కాలంలో పశ్చిమ మండలాన్ని మరింతగా అభివృద్ధి పనులు నిర్వహించి ఉన్నత స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. రూ.260కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు గ్రేటర్ కమిషనర్‌కి అందించామన్నారు. అంశాల వారీగా తెలిపిన పలు వివరాలు ఆమె మాటల్లోనే.. ఇదిగో..

ఫలాలందనున్నాయ్..

ప్రధానంగా మాదాపూర్ ప్రాంతంలో ఎస్ఆర్‌డీపీకి చేపట్టిన అండర్ పాస్‌వేను ఆరంభించబోతున్నాం. త్వరలో మైండ్‌స్పేస్ వద్ద పనులు పూర్తిచేయనున్నాం. ఇలా ట్రాఫిక్ సమస్య పరిష్కారం లక్ష్యంగానే పెద్దయెత్తున పనులు పశ్చిమ మండలంలోనే సాగుతున్నాయి. ఇదే ఒరవడిని కొనసాగిస్తాం. త్వరలో ఖాజాగూడ స్టేడియాన్ని ప్రారంభించనున్నాం. స్థానికంగా చందానగర్ స్టేడియం మినహా ప్రజానీకానికి ఏమీ అందుబాటులో లేవు. అందుకే కేపీహెచ్‌బీలో ప్లేపార్కు ఏర్పాటుకు నిర్ణయించాం. కొండాపూర్‌లో పెట్ పార్కు అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. కేపీహెచ్‌బీ సాగుతున్న ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేయనున్నాం. కైత్లాపూర్ ఫ్లైఓవర్‌కి సంబంధించి స్థల సేకరణ అడ్డంకులూ తొలగించాం. హఫీజ్‌పేట ఫైప్‌లైన్ రోడ్డు విస్తరణ ప్రజానీకానికి చాలా అవసరమైంది. ఈ రోడ్డులో పాతపైప్‌లైన్లు ఉండటంతో లీకవుతున్నాయి. ఈ రోడ్డు విస్తరణను ప్రణాళికలో ఉంచుకున్నాం. ఎప్పటికప్పుడు రోడ్లపై గుంతలు పూడ్చడానికి జోన్‌కి ఓ యంత్రాన్ని తీసుకురాబోతున్నాం.

పౌరసేవలు మరింత మెరుగ్గా..

అన్ని సర్కిళ్లలో అధికారులు ప్రజానీకానికి అందుబాటులో ఉండటం.. సమస్యలను వీలైతే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్న ప్రధాన ఉద్దేశంతో ముందుకు సాగుతున్నాం.

భూగర్భడ్రైనేజీ బాగుకి..

పెద్దఎత్తున పెరిగిపోతున్న జనాభాతో పాటు ఇక్కడ భూగర్భడ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. గతంలో జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పైపులైన్లు, ఎస్టీపీలు వాడుకలోకి తీసుకురావడంతో పాటు అవసరమైన చోట ఏర్పాటు, మరికొన్ని ఎస్టీపీల నిర్మాణం అవసరం. భూగర్భడ్రైనేజీ బాగుకావాలంటే రూ.400 కోట్లు అవసరమని ఓ అంచనా. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నదాన్ని మరింత మెరుగ్గా చేయాలని నిర్ణయించాం. గల్లీల్లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి మధ్య మండలంలో వినియోగిస్తున్న చిన్నపాటి ఎయిర్‌టెక్ మిషన్లు ఇక్కడ డివిజన్‌కి ఒకటి చొప్పున తెప్పిస్తున్నాం. దాదాపు 75 చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటిలోకి మురుగు చేరకుండా కాపాడటానికి ఎస్టీపీల నిర్మాణం అవసరం. ఇందుకు ప్రణాళిక తయారవుతోంది.

పనుల మందగమనంపై కఠిన చర్యలు

గతంలో ఒక్కో గుత్తేదారు చాలా పనులు దక్కించుకొని ఇష్టమొచ్చినప్పుడు చేసే ప్రక్రియ సాగేది. ఇలాంటివారిని నియంత్రించడానికే దక్కించుకున్న పనులు చేస్తేనే కొత్త పనులు వచ్చేలా చేశాం.. దీంతో ఫలితాలు రాబోతున్నాయి. పాత పనులపై అందరి గుత్తేదారులతో సమావేశం ఏర్పాటుచేస్తాం. అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించేది లేదు.

వరద ముంపు నుంచి బయటకు..

అన్ని సర్కిళ్లలో చాలా ప్రాంతాల్లో ప్రజానీకాన్ని వరద ముంపు నుంచి బయటపడేదయమే లక్ష్యంగా చర్యలు చేపడుతాం. ఆక్రమణలతో క్లిష్టంగా మారిన నాలాల ప్రాంతాలను గుర్తించాం పశ్చిమమండలంలో 827చోట్ల నాలా విస్తరణకు నిర్ణయం తీసుకున్నాము. చందానగర్ సర్కిల్ పరిధిలో అడ్డంకులన్నీ తొలగి పనులు వేగంగా సాగుతున్నాయి. కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాల్లో ఇబ్బందికరంగా ఉంది. దీన్ని అధిగమిస్తాం. నాలా పరిపాహక ప్రాంతవాసులు ప్రత్యామ్నాయంగా ఇళ్లు అడుగుతున్నారు. దీనిపై చర్చలు సాగుతున్నాయి.

భారీగా అభివృద్ధి పనులు

తాజాగా పశ్చిమ మండలంలో రూ.260కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. చాలా పనులు ఆరంభంకానున్నాయి. పెద్దయెత్తున అభివృద్ధి పనులు ఆయా సర్కిళ్ల పరిధిలో సాగనున్నాయి. ఇంజినీరింగ్ అధికారులు పూర్తిస్థాయిలో నిమగ్నమై పనులు పూర్తి చేయించనున్నారు.

ఎన్ఎస్ఎస్ పురస్కార గ్రహీతకు అభినందనలు



లలిత్‌ఆదిత్యను అభినందిస్తున్న వీసీ వేణుగోపాల్‌రెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకం పురస్కారం అందుకున్న జేఎన్‌టీయూ విద్యార్థి లలిత్‌ఆదిత్యను వీసీ వేణుగోపాల్‌రెడ్డి అభినందించారు. 2016-17కు గాను ఉత్తమ ఎన్ఎస్ఎస్ వలంటీర్‌గా లలిత్‌ఆదిత్య, ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా సి.మల్లేష్ కేంద్ర ప్రభుత్వ పురస్కారాలు అందుకున్నారు. ఈ మేరకు ఆయన వారికి అభినందనలు తెలియజేశారు. ఐఎస్‌టీ నుంచి ఉమాశంకర్ కూడా జాతీయ పురస్కారం అందుకోనున్నట్లు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సమ్ములాల్ చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

'రామాలయం అభివృద్ధి బాగు'



మాట్లాడుతున్న చినజీయర్‌స్వామి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: రామాలయం అభివృద్ధి చాలా బాగుందని త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి అన్నారు. బుధవారం ఆయన కూకట్‌పల్లిలోని రామాలయాన్ని సందర్శించి మాట్లాడారు. రామాయం పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించారు. పనుల్లో పురోగతి ఉందని, దీన్ని కొనసాగించాలని తెలిపారు. శంషాబాద్ శ్రీరామనగర్‌లో జరుగుతున్న దేవాలయాల అభివృద్ధిని వివరించారు. ఆలయంలో కొన్ని మార్పు, చేర్పులపై ఆలయ కమిటీ నిర్వాహకులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ ఛైర్మన్ ఆనందరావు, దాతలు, మహిళలు పాల్గొన్నారు.

'రోడ్ల నిర్మాణం వేగంగా పూర్తి'

బాలానగర్: రోడ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేయాలని కార్పొరేటర్ కాండూరి నరేందర్‌ఆచార్య పేర్కొన్నారు. బుధవారం ఆయన డివిజన్ పరిధిలోని రోడ్ల నిర్మాణ పనులు జరగాల్సిన సాయినగర్, గీతానగర్, వినాయకనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ పనులు పూర్తయిన నేపథ్యంలో రోడ్ల నిర్మాణం పూర్తిచేయాలన్నారు. ఏఈ రషీద్, తెరాస నేతలు సులోచనరెడ్డి, చంద్రపాల్, శ్రీనివాస్, నాగేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

'డ్రైనేజీలైన్‌కి వెంటనే మరమ్మతులు'

వెంగళ్‌రావునగర్ (అల్లాపూర్): పగిలిన డ్రైనేజీ పైపులైన్‌కు వెంటనే మరమ్మతులు చేయాలని కార్పొరేటర్ సబిహాబేగం అధికారులకు చెప్పారు. సబ్దర్‌నగర్ ప్రాంతంలో మంచినీరు కలుషితమవుతున్న చోట మరమ్మతులు చేపడుతుండగా డ్రైనేజీ పైపులైన్ పగిలిపోయి మురుగునీరు రోడ్డుపైకి వస్తుండటంతో సమస్యను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ బుధవారం సబ్దర్‌నగర్ చేరుకొని డ్రైనేజీలైన్ పగిలిన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. సబ్దర్ అధ్యక్షులు హమీద్, కార్యదర్శి సలీం, నాయకులు మహమ్మద్, సుల్తానాబేగం, వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ: వ్యక్తి ఆత్మహత్య ఘటన కేపీహెచ్‌బీఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై రాజుయాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌నగర్‌కి చెందిన సాద కిరణ్(30) పెట్రోల్‌పంపులో పనిచేస్తున్నాడు. ఇతను అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

బాలుడిని కరిచిన కుక్క

కూకట్‌పల్లి: దయార్‌గూడకు చెందిన ఏడేళ్ల బాలుడిని ఓ కుక్క కరిచింది. మధు అనే బాలుడు ఇంటి బయట ఆడుతుండగా ఎగిరి గవద భాగంలో కొరికింది. దీంతో తీవ్రంగా గాయమైంది. బాలుడిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతంలో కుక్కల బెడదపై ఫిర్యాదు చేస్తూనేఉన్నామని తల్లిదండ్రులు వాపోయారు. స్థానికుల ఫిర్యాదుతో డాగ్‌స్క్వాడ్ వచ్చి కుక్కలను పట్టుకున్నారు.

సావిత్రిబాయిఫూలే సేవలు ఆదర్శం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్ పేర్కొన్నారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకొని జేఎన్‌టీయూ స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వేరోస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వర్సిటీ ఐకాస ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పరీక్షల విభాగం ఇన్‌ఛార్జి రమాదేవి, అధ్యాపకులు వసుమతి, సుష్మ, మాధవీకుమారి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జేఎన్‌టీయూ టీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. రవినాయక్, వినయ్, సాయి, సంతోష్, సౌమ్య, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి దయార్‌గూడలో అంబేడ్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నేతలు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను సన్మానించారు.

బాలానగర్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీశ్రీనగర్‌లో సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేతలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నేతలు నరేష్, సతీష్, చిన్న, అరుణ్, శ్రీతమ్ తదితరులు పాల్గొన్నారు.

టీ-మాస్ బాలానగర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఆమె సేవలను స్మరించుకున్నారు. నేతలు విల్సన్, రాజశేఖర్, సతీష్, నవీన్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాలనీ మూడోఫేజ్‌లో టీమాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీమాస్ ప్రతినిధులు మాట్లాడుతూ బాలికల విద్య కోసం అహర్నిశలు సావిత్రిబాయి కృషచేశారన్నారు. ఆమె జయంతి రోజును ప్రభుత్వం ఉపాధ్యాయినుల దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. కృష్ణనాయక్, శివకుమార్, దుర్గయ్య, లలిత, వెంకటలక్ష్మి, నరసింహ, సత్యనారాయణ, ప్రసాద్, ఏడుకొండలు, బాలు తదితరులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలో సావిత్రిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విల్సన్, స్వేరోస్ సభ్యులు



బాలానగర్‌లో నివాళులర్పిస్తున్న టీ-మాస్ నేతలు



కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లో..

కూకట్‌పల్లి

అయ్యప్ప స్వామి ఊరేగింపు నేడు

బాలానగర్, న్యూస్‌టుడే: బాలానగర్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. సాయంత్రం 4గంటల నుంచి స్వామివారి అంబారీ ఊరేగింపు ఉంటుందన్నారు. యాదగిరి, జంగయ్య గురుస్వాముల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.



కో-ఆప్టెక్స్ వస్త్ర ప్రదర్శన ప్రారంభం

మియాపూర్(నిజాంపేటరోడ్డు), న్యూస్‌టుడే: నిజాంపేట రోడ్డులోని కొలన్ నారాయణరెడ్డి గార్డెన్స్‌లో కో-ఆప్టెక్స్ ఆధ్వర్యంలో చేనేత వస్త్రప్రదర్శన బుధవారం ప్రారంభమైంది. ఈనెల 10వ తేదీవరకు కొనసాగే ఈ వస్త్రప్రదర్శనలో అమ్మకాలను కో-ఆప్టెక్స్ సంస్థ అధికారులు గుణశేఖరన్, క్రాంతికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. సంక్రాంతి, నూతన ఏడాదిని పురస్కరించుకుని ఈ ప్రదర్శన ఏర్పాటుచేశామని, చీరలు, డ్రెస్ మెటీరియల్స్‌తో పాటు అన్నిరకాల వస్త్రాలు అందుబాటులో ఉంచామని చెప్పారు. కొనుగోలుపై 30శాతం రాయితీ ఉంటుందని మేనేజర్ క్రాంతి తెలిపారు. కార్యక్రమంలో నిజాంపేట మాజీ సర్పంచి కె.ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్య వీక్షణం..

వెంటనే పరిష్కారం

'ఈనాడు' వాట్సాప్‌నకు విశేష స్పందన

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే

◆ **సమస్య:** కేపీహెచ్‌బీ కాలనీ ఈ-సేవవద్ద జలమండలి మ్యాన్‌హోల్ మూత లేక ప్రమాదకరంగా ఉంది. **-పంపినవారు: శ్రీహరి, కేపీహెచ్‌బీకాలనీ**



స్పందన: వెంటనే మరమ్మతులు నిర్వహించి మూత ఏర్పాటుచేస్తాం. **-త్రినాథ్, జలమండలి మేనేజర్, కేపీహెచ్‌బీ సెక్షన్**

◆ **సమస్య:** మోతీనగర్ ఎస్‌బీఐముందు మంజీరా పైప్‌లైన్ లీకేజీతో నీరు భారీగా వృథా అవుతోంది. అధికారులు పట్టించుకోవడంలేదు. **-పంపినవారు: హేమంత్, మోతీనగర్**



స్పందన: వెంటనే మరమ్మతులు నిర్వహించి లీకేజీని నివారిస్తాం. **-శ్రీనివాస్, జలమండలి మేనేజర్, మూసాపేట సెక్షన్**

◆ **సమస్య:** జాతీయ రహదారిపై బాలాజీనగర్ సమీపంలో వీధి దీపాలు వెలగక రాత్రిళ్లు అంధకారం రాజ్యమేలుతోంది. రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. **-పంపినవారు: సోమనారాయణ, బాలాజీనగర్**



స్పందన: కొత్తగా వీధిదీపాలు ఏర్పాటుచేస్తున్నాం. తొందరలోనే అందుబాటులోకి వస్తాయి. **-గంగారెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ, మూసాపేట సర్కిల్**

◆ **సమస్య:** కేపీహెచ్‌బీకాలనీ ఆరోఫేజ్ కేఎస్‌బేకర్స్‌వద్ద రోడ్డులో భవననిర్మాణ వ్యర్థాలను రోడ్డుపై వేయడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. **-పంపినవారు: శ్యామల, కేపీహెచ్‌బీ ఆరోఫేజ్**



స్పందన: వెంటనే సిబ్బందిని పంపి రోడ్డుపై ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **-మల్లికార్జున్, పట్టణ ప్రణాళిక ఏసీపీ, మూసాపేట సర్కిల్**


మీ ప్రాంతంలోని సమస్యలను కూడా అధికారులకు తెలియజేయండి. వెంటనే ఆయా సమస్యలకు సంబంధించిన స్పష్టమైన ఫొటోలు తీసి మీ ప్రాంతం, సమస్య వివరాలు వెల్లడిస్తూ మాకు వాట్సాప్‌లో పంపించండి. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

మా వాట్సాప్ నంబరు: 80085 73418

స్పందనకు వందనం



● కేపీహెచ్‌బీఆరోఫేజ్‌లో డ్రైనేజీ లీకేజీ, చెత్త డంపింగ్ సమస్య చిత్రం గతనెల 26న ప్రచురితమైంది. దీనికి స్పందించిన మూసాపేట సర్కిల్ సహాయ వైద్యాధికారి డాక్టర్ సంపత్ గతనెల 29న సిబ్బందితో డ్రైనేజీకి మరమ్మతులు నిర్వహించి చెత్తను తొలగించి శుభ్రంచేయించారు.







● కూకట్‌పల్లి గాయత్రీనగర్‌లోని ఇంకుడుగుంతలో చెత్త పడేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు చిత్రం గతనెల 26వ తేదీన ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఎస్‌ఆర్‌పీ వినయ్‌కాంత్‌రెడ్డి గతనెల 28వతేదీన చెత్తను తొలగించి శుభ్రం చేయించి ముగ్గులు వేయించారు.

సదవకాశాలను అందిపుచ్చుకోవాలి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ గోవర్ధన్ పేర్కొన్నారు. బుధవారం జేఎన్‌టీయూలో పీఐయూ, కార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పోటీ ప్రపంచంలో దీటుగా రాణించడం ఎంతో ముఖ్యమన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని విధి నిర్వహణకు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, కన్వీనర్ డాక్టర్ సమ్మిలాల్, రాంమోహన్‌రావు, కుమార్, బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ కాలమానిని ఆవిష్కరణ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ కొత్త ఏడాది కాలమానిని, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం రాత్రి జరిగింది. వర్సిటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉప కులపతి వేణుగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విడుదల చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ గోవర్ధన్, వివిధ విభాగాల డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: నూతన ఏడాది కాలమానిని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కేపీహెచ్‌బీకాలనీలోని పార్టీ కార్యాలయంలో వీరంజనేయస్వామి, నీలకంఠేశ్వరస్వామి దేవాలయాలకు చెందిన క్యాలెండర్లను ఆమె విడుదల చేశారు. తెరాస నేతలు తులసిరెడ్డి, శ్రీలత, ఎం.శ్రీను, రాజిరెడ్డి, శ్రీదేవి, శ్రీనివాస్, రవి, గణేష్ పాల్గొన్నారు.



కాలమానినిని ఆవిష్కరిస్తున్న వీసీ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

మూసాపేట: మూసాపేట పరిధి సమతానగర్‌లోని సెయింట్ అగతా పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత పి.సుకృత్‌కుమార్, నేతలు పంచశీలా శ్రీనివాస్, నర్సింహ, ఎ.కన్నయ్య, రాజేందర్, కృష్ణ, సాయినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్.బి.నగర్

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

బాలాపూర్, న్యూస్‌టుడే: బుధవారం నాటి కూరగాయల ధరలు, కిలో రూ.టమోటా (13), వంకాయ (19), బెండకాయ (34), పచ్చిమిర్చి (31), కాకరకాయ (31), బీరకాయ (31), క్యాబేజీ (13), బీన్స్ (38), క్యారెట్ (48), గోబీ (31), దొండకాయ (28), చిక్కుడుకాయ (38), గోకరకాయ (31), బీట్‌రూట్ (19), క్యాప్సికం (38), ఆలుగడ్డ (15), కీర (15), దోసకాయ (20) సొరకాయ (15), పొట్లకాయ (11), చామగడ్డ (41), కంద (25), ఉల్లిగడ్డ (35).

ఘనంగా ధనుర్మాస వేడుకలు



తిరుప్పావై ప్రవచనాలు చెబుతున్న సీతారామానుజాచార్యులు

నాగోలు, న్యూస్‌టుడే: జీవుడు జగదీశుని పొందేందుకు దయ, క్షమ లక్ష్మీ స్వరూపులైన నీలాదేవి అనుగ్రహం అవసరమని శ్రీభద్రాచల సీతారామ చంద్ర దేవాలయ అనువంశిక పూర్వార్చకులు శ్రీమాన్ పొడిచేటి సీతారామానుజాచార్యులు ప్రవచించారు. కొత్తపేట డివిజన్ న్యూనాగోలులోని శ్రీపద్మావతీ గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవాలయ దివ్యప్రబంధ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధనుర్మాస వేడుకల్లో భాగంగా ఆయన తిరుప్పావై ప్రవచనాలు భక్తులను అలరిస్తున్నాయి. ఈ సందర్భంగా బుధవారం రాత్రి 'కుత్తు విలక్కెరియ' అనే గుత్తిదీపాల పాశురాన్ని వర్ణించారు. ఆయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణుడు, లక్ష్మీదేవిల అవిభాజ్యతత్వాన్ని వివరించారు. స్వామి వారు పుష్పమైతే, అమ్మవారు పరిమళమని.. వారిని సూర్యుని ప్రకాశం, చంద్రుని వెన్నెలతో పోల్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అసలే ఇరుకు.. ఆపై ఆటోలతో వణుకు

◆ అడ్డదిడ్డంగా నిలుపుతుండటం, ఎదురుగా వస్తుండటంతో తిప్పలు

ఎల్బీనగర్ చౌరస్తా గుంటిజంగయ్య కాలనీ బస్‌షెల్టర్ వద్ద సమస్య

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: ప్రధాన రహదారిపై అడ్డదిడ్డంగా ఆటోలు నిలపడంతో ఆర్టీసీ ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. సగం రోడ్డును ఆక్రమించి ప్రయాణికులను ఎక్కించుకుంటుండటంతో ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నివారణ చర్యలు చేపట్టాల్సిన ట్రాఫిక్, ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇక ఆటో డ్రైవర్లు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా మారింది. వనస్థలిపురం డివిజన్ ఎల్బీనగర్ చౌరస్తాలోని గుంటిజంగయ్య కాలనీ బస్‌షెల్టర్ వద్ద పరిస్థితి ఇది.

వంతెన పనులు జరుగుతుండటంతో..

కామినేని ఆసుపత్రి నుంచి మొదలుకుని ఎల్బీనగర్ చౌరస్తా మీదుగా సాగర్‌రింగ్ నుంచి డీఆర్‌డీఎల్ చౌరస్తా సంతోష్‌నగర్ వరకూ పై వంతెన పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఎల్బీనగర్ చౌరస్తా నుంచి సాగర్‌రింగ్ రోడ్డు వరకూ అక్కడక్కడ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పనులు జరుగుతున్న ప్రాంతంలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా అటు ఇటూ బారికేడ్లను పెట్టారు. మధ్యలో వంతెన పనులు చేపడుతుండటంతో అటూఇటూ రోడ్డు చిన్నగా మారింది. దీంతో ఎల్బీనగర్ చౌరస్తా గుంటిజంగయ్యనగర్ కాలనీ ముందు ఉన్న బస్‌షెల్టర్ వద్ద శంషాబాద్ విమానాశ్రయంతోపాటు ఇబ్రహీంపట్నం, మెహిదీపట్నం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు నిలుపుతున్నారు. ప్రధాన కేంద్రం కావడంతో ప్రయాణికుల రద్దీ సైతం అధికంగా ఉంటుంది. బస్‌షెల్టర్ నుంచి మొదలుకుని 50 మీటర్ల పొడవునా సెవెన్‌సీటర్ ఆటోలను నిలుపుతున్నారు. రోడ్డు పనులతో చిన్నగా మారిన రోడ్డుపైనా ఆటోలను నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. దీంతో అటు ఆర్టీసీతోపాటు ఇతర వాహనదారులకూ ఇబ్బందులు తప్పడం లేదు.



నడి రోడ్డుపైనే నిలిపిన ఆటోలు



ఎల్బీనగర్ వైపు ప్రయాణికులతో ఎదురుగా వస్తున్న ఆటో

ప్రమాదకరంగా ఎదురు ప్రయాణం..

ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకున్న అధికారులు ప్రస్తుతం ఎల్బీనగర్ చౌరస్తాలో సాగర్‌రోడ్డు నుంచి ఉప్పల్ వైపు, ఉప్పల్ నుంచి సాగర్‌రింగ్ రోడ్డు వైపు రాకపోకలు సాగించే చౌరస్తాను బంద్ చేశారు. ఉప్పల్ వైపు వెళ్లేవారు ఎల్బీనగర్ చౌరస్తా నుంచి ఎడమవైపు తిరిగి డీమార్ట్ సమీపంలో ఏర్పాటు చేసిన యూ టర్న్ ద్వారా వెళ్లేలా ఏర్పాటు చేశారు. సాగర్‌రింగ్‌రోడ్డు వైపు వచ్చే వారు ఎల్పీటీ దుకాణాల సముదాయం సమీపంలో ఏర్పాటు చేసిన యూటర్న్ నుంచి రావాల్సి ఉంది. కానీ ఆటో వాళ్లు మాత్రం ట్రాఫిక్ నిబంధనలు తుంగలో తొక్కారు. దూరాభారం అవుతుందనుకున్నారో.. లేక పెట్రోల్‌ను ఆదా అవుతుందనో.. ప్రయాణికుల ప్రాణాలతో ఆటలాడుతూ సాగర్‌రింగ్ రోడ్డు ఎల్బీనగర్ రింగ్ రోడ్డు మధ్యలో ఉన్న యూటర్న్ నుంచే మలుపుకొని గుంటిజంగయ్యనగర్ బస్‌షెల్టర్ వరకు ఎదురుగా వస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిశీలించి ట్రాఫిక్ నివారణతోపాటు ప్రమాదకరంగా ఎదురు ప్రయాణం చేయకుండా నివారణ చర్యలు చేపట్టాలని వాహనదారులతో పాటు ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై ట్రాఫిక్ అదనపు డీసీపీ దివ్యచరణ్‌రావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా... రోడ్డుపై నిర్మాణ పనులు జరుగుతుండటంతో కొంత మేర ట్రాఫిక్ సమస్య ఉంటుంది. నివారణ చర్యలు తీసుకోవడానికి కొన్ని ప్రణాళికలు చేశాం. ఎల్బీనగర్ చౌరస్తాలోని గుంటిజంగయ్యనగర్ బస్‌షెల్టర్ వద్ద ట్రాఫిక్ నివారణ చర్యలు తీసుకోవడంతోపాటు నిబంధనలు మరిచి ప్రమాదకరంగా ఎదురుగా రాకపోకలు సాగిస్తున్న ఆటోవాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇంగ్లిష్‌పై పట్టుసాధించాలి



ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ సూర్యనారాయణ

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి ఇంగ్లిష్‌పై పట్టు ఉన్నప్పుడే పోటీ పరీక్షల్లో నెగ్గుతారని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ అన్నారు. సాగర్‌రోడ్డు హస్తినాపురంలోని ఆ పాఠశాలలో ఇంగ్లిష్ క్లబ్ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన పెంచాలి



వసతిగృహంలో సమస్యలు తెలుసుకుంటున్న తిరుమల్‌రెడ్డి

హయత్‌నగర్, న్యూస్‌టుడే: వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లోని సృజన బహిర్గతం అవుతుందని హయత్‌నగర్ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన డివిజన్ పరిధి ఆర్టీసీ మజ్దూర్‌కాలనీలోని సాయిచైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచేలా విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కార్పొరేటర్ హయత్‌నగర్‌లోని ఎస్సీ బాలికల వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహంలోని స్నానపు గదుల తలుపులు సరిగాలేవని, దీపాలు సరిగా వెలగడం లేదని, పారిశుద్ధ్య లోపాలున్నాయని విద్యార్థులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. సమస్యలపై ఆయన వెంటనే ఫోన్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ట్రాఫిక్ సిగ్నళ్లకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: నాలుగు డివిజన్ల కూడలి అయిన సాగర్‌రింగ్ రోడ్డులో ట్రాఫిక్ సిగ్నళ్లకు ఎట్టకేలకు మరమ్మతులు నిర్వహించారు. నాగార్జున సాగర్, హైదరాబాద్ రెండు వైపులా ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ గత కొన్నాళ్లుగా పనిచేయడం లేదు. ఎల్బీనగర్, శంషాబాద్ విమానాశ్రయం వైపున్న సిగ్నల్స్ మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ క్రమంలో నాగార్జునసాగర్ రోడ్డు నుంచి హైదరాబాద్ వైపు, హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్‌రోడ్డు వైపు రాకపోకలు సాగించాలంటే ఎల్బీనగర్, శంషాబాద్ విమానాశ్రయం వైపు వెలుగుతున్న సిగ్నల్స్ చూసే ముందుకు సాగాలి. ఈ క్రమంలో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సమస్యపై 'ఒక వైపే చూడు' అనే శీర్షికతో 'ఈనాడు'లో ఇటీవల కథనం ప్రచురితమైంది. స్పందించిన ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ దివ్యచరణ్‌రావు సిగ్నల్స్‌కు మరమ్మతులు చేయించారు. ప్రస్తుతం వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగిస్తున్నారు.

బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న శ్రీనివాసరావు

చంపాపేట, న్యూస్‌టుడే: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తానని కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ పరిధి మాస్‌కాలనీలో రూ.6లక్షలతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఆయన బుధవారం బస్తీ ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని బస్తీల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, తెరాస నాయకులు శ్రీధర్, నీలకంఠం, ఇంద్ర, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట: బల్దియా ఈస్ట్‌జోన్ ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.శ్రీనివాస్‌రెడ్డిని లింగోజిగూడ కార్పొరేటర్ శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు.

6న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

కందుకూరు, న్యూస్‌టుడే: నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు జనవరి 6న జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌వైకే వలంటీరు సురేందర్‌రెడ్డి తెలిపారు. నెహ్రూ యువకేంద్రం, నేదునూరు సహార యువజన సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు ఆదర్శ పాఠశాల మైదానంలో జరుపుతున్నట్లు పేర్కొన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, పరుగో పందెం పోటీలు ఉంటాయని వివరించారు. ఈ క్రీడా పోటీలకు ఎన్‌వైకే జాతీయ వైఎస్ ఛైర్మన్ పేరాల శేఖర్‌జీతోపాటు ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొంటారని తెలిపారు.

నాగోలు కాంగ్రెస్ అధ్యక్షులుగా చంద్రశేఖర్ ఆజాద్



మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతులమీదుగా నియామకపత్రాన్ని స్వీకరిస్తున్న ఆజాద్

నాగోలు, న్యూస్‌టుడే: నాగోలు డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొలన్ చంద్రశేఖర్ ఆజాద్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు క్యామమల్లేష్ జారీచేసిన ఉత్తర్వులను ఎల్బీనగర్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి బుధవారం తన నివాసంలో అందజేశారు. నాగోలు నవచైతన్య యువజన సంఘం అధ్యక్షులుగా ఉన్న ఆజాద్ గత కొన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో పార్టీ పటిష్ఠతకు కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా బుధవారం నాగోలు చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి.. కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఆజాద్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుమన్‌గౌడ్, తూర్పాటి చిరంజీవి, శేఖర్‌రెడ్డి, సీహెచ్ రమేష్, చంద్రారెడ్డి, నరేందర్ గౌడ్, యువజన నేతలు కె.శ్రీకాంత్, రంజిత్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, వినయ్ పాల్గొన్నారు.

మొక్కలను పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

కర్మన్‌ఘాట్: నాటిన ప్రతి మొక్కనూ పరిరక్షించి పర్యావరణాన్ని కలుషితం కాకుండా కాపాడుకుందామని హస్తినాపురం కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ అన్నారు. డివిజన్ పరిధి జడ్పీ రోడ్డులో నాటిన మొక్కలకు బుధవారం నీటిని పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఎండి పోకుండా నీరు పోయాలని ఆయా కాలనీ వాసులకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, వార్డు సభ్యులు నాగేష్‌గౌడ్, సయ్యద్‌పాషా, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

● హస్తినాపురం డివిజన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలని కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ ఇన్‌ఛార్జి జడ్సీ శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు డీసీ విజయ్‌కృష్ణతో కలిసి ఆమె ఇన్‌ఛార్జి జడ్సీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ డివిజన్ అభివృద్ధికి కృషి చేసి బదిలీపై వెళ్తున్న ఈఈ శంకర్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు భిక్షపతిముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాసంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు



రోష‌న్‌దౌలా వాసులతో కలసి మంత్రికి వినతి పత్రాన్ని ఇస్తున్న ఎంపీ మల్లారెడ్డి

కర్మన్‌ఘాట్, న్యూస్ టుడే: హస్తినాపురం డివిజన్ రోషన్‌దౌలా కాలనీలో జీవనం సాగిస్తున్న వారందరికీ పునరావాసం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వంతోనూ చర్చలు జరుగుతున్నాయని మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి డీఆర్‌డీఎల్ పరిధిలో ఉన్న రోషన్‌దౌలాను తరలించాలని ఇప్పటికే పలు మార్లు డీఆర్‌డీఎల్ శాఖ నుంచి కాలనీ వాసులపై ఒత్తిడి తెచ్చారు. తరలింపునకు కావాల్సిన నిధుల్లో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.14 కోట్లు విడుదల చేసింది. అవి సరిపోకపోవడంతో కాలనీ వాసులు సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఎంపీ మల్లారెడ్డికి ఏకరవు పెట్టారు. ఆయన కాలనీ వాసులతో కలసి బుధవారం మరోసారి దిల్లీ వెళ్లారు. ఈ మేరకు రక్షణశాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మరో రూ.67 కోట్లను మంజూరు చేస్తే రోషన్‌దౌలాలో నివసిస్తున్న వారందరకీ ఇతర ప్రాంతంలో నివాసాలు నిర్మించడానికి అవకాశం ఉందని మంత్రికి తెలిపారు. వారికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకూ డీఆర్‌డీఎల్ అధికారులు కాలనీ వాసులపై ఒత్తిడి చేయకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేని ప్రాంతంలో పునరావాసం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు కాగానే 15 రోజుల్లో రోషన్‌దౌలా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రవీంద్రచారి, మహేందర్, పెంటయ్య, డేవిడ్, పాండు, వేణు తదితరులు పాల్గొన్నారు.

'విద్యా వలంటీర్లను నియమించాలి'

కందుకూరు: మండలంలోని పాఠశాలల సమస్యల పరిష్కరించడంతోపాటు టీఆర్‌టీ ప్రకటనతో ఖాళీ అయిన వలంటీర్లను వెంటనే నియమించాలని పీఆర్‌టీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డికి వినతి అందజేశారు. సంఘం మండల అధ్యక్షులు కృష్ణరాం భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

Needs Response

CLASSIFIEDS — MONDAY TO FRIDAY

AUTOMOTIVE, BUSINESS, BEAUTY CARE, COMPUTERS, BORE WELLS, PERISHABLES, PHOTO GRAPHY, VIDEOGRAPHY, BACKERY, EXHIBITIONS, HOSPITALS, FINANCIERS, AUTOMOBILES, HOME NEEDS, HOTELS, HEALTH CARE, MUSIC, ELECTRONICS, ELECTRICALS, KENNELS

DRIVING SCHOOLS

2 రోజుల్లో టూవీలర్ (సైకిల్ రాకున్నా) 5 రోజుల్లో కారు డ్రైవింగ్ నేర్పబడును Rs.1900/- లకే 100 రూ॥లతో నడిపి చూసి నమ్మండి ✆ 8142189096/ 8374310921

PACKERS & MOVERS

Jai Hanuman Packers & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

Vijaya Packers & Movers. Local & all over India. DSNR: 9550879563, KP: 9491631356, ECIL: 9866689436, Uppl: 9951499356, Vjy, Vizag.

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 TARNAKA 9959789555 ECIL: 9000456555 SEC. 64539555 'B' VJA, VSP, GNT, NEL, BNG, CHE, DEL

WEBSITES

Website @ 499/- Mobile App, SEO@Low Price Call V&V (Training & Development) DSNR. Call ✆ 040 - 66639001/ 9052389001.

Explore Your Business/ Services through Online in New Year with your Website/ Web App Developed at Lowest Cost @ www.sgrservices.in ✆ 9573811540

WATER PROOFING

శ్రీసాయిభవాణి వాటర్‌ప్రూఫింగ్, సీలింగ్,వాటర్‌ట్యాంక్స్ సైడ్‌వాల్స్, సంపు, బాత్‌రూమ్స్ కెమికల్స్‌తో అనుభవం గల టెక్నిషియన్స్‌తో 10 సం॥ల గ్యారెంట్‌తో చేయబడును✆ 9948270898

SPOKEN ENGLISH

Maharshi Spoken English with Guarantee Results Business, All working people, Housewives, Students T/M, E/M. On sundays. 2-3hrs classes. ✆ 7993131239.

JCNM Spoken English, New year Special Offer All Working People, Housewives, Students @ Konark Theatre Road, DSNR ✆ 9676441539

వివేకానంద స్పోకెన్ ఇంగ్లీష్ ఎవరికైనా కేవలం 45 రోజుల్లో నేర్పించబడును. లేనిచో మొత్తం ఫీజు వాపసు. 35 Yrs Exp. ఫ్యాకల్టీ DSNR ✆ 9030905737

HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739

HAND WRITING COURSE

పరీక్షల్లో మంచిమార్కులు రావడానికి, హ్యాండ్‌రైటింగ్ ముత్యాల్లా& వేగంగా వ్రాయాలి దానికి ఇంగ్లీష్, తెలుగు, లుసిడా, క్యాలిగ్రఫీలో 100%ట్రైనింగ్ గ్యారంటీ. ప్రతి ఆదివారం హోంట్యూషన్.✆ 7993131239.

JOB TRAINING

మహిళలకు డాటాఎంట్రీ, ఫొటోషాప్ మరియు ఆల్బమ్ డిజైనింగ్‌లలో ఉచితశిక్షణ. మీయొక్క ఆధార్‌కార్డుతో సంప్రదించండి. @RTC 'X' రోడ్. ✆ 9440003272.

TAX CONSULTANCY

Pancard Passport Firm Reg Labour Licence GST REG, SSI REG, ESI REG, PF REG IT Returns ✆ 8328442364

Income Tax & GST Returns (Reguler, Compositation) Digital Signater, Reg. GST, Firm, Company Kothapet 9014939322/ 040-40036258

AYURVEDIC

సంతాన లేమి, చర్మరోగములు, నడుము నొప్పి, క్యాన్సర్, మధుమేహము, అధికబరువు, ఆస్తమా, కామెర్లు, BP, HIV, మూర్ఛ మొ॥ దీర్ఘవ్యాధులకు 40 సం.గా ఆయుర్వేదానుభవమున్న ప్రొఫెసర్, డా॥ ఉప్పలపాటి సుధాకరరావు. MD (Ay); Ph.D, రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ గారి ప్రత్యేక వైద్యముకై సంప్ర. ✆ 9866190200.

YOGA & MEDITATION

వ్యాధి వచ్చాకకాదు, రాకముందే వ్యాధి మూలాన్ని నిర్మూలించండి. అందుకు తగిన రోగనిరోధకశక్తిని యోగా ద్వారా పొందండి మీఇంటి వద్దనే పతంజలియోగా నేర్పించబడును. ✆ 9394028619.

MOSQUITO SCREENS

Mosquito Mesh: MESH Windows & Doors, UPVC Windows, Welltech Cloth Hangers. ✆ 7569610019, www.welltechsystems.com

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

Reddorkins Pest Control : కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనేటీగలు, దోమలు ✆ 9989956152

Biochem Pest కంట్రోల్ చెదలు, బొద్దింకలు, శాశ్వత నివారణ. వాసనరాని కెమికల్స్, ఫ్రీ ఇన్స్‌పెక్షన్ & ఎస్టిమేషన్ కొరకు సంప్ర॥ ✆ 9866773345

ASTROLOGY

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

అదృష్టం తలుపుతట్టేకాలం కలిసివచ్చేవారే నన్ను కలుసుకుంటారు. పరిష్కారంలేని సమస్యలు ఉండవు. సరియైన టైంలో సరియైన వ్యక్తుల్ని పూర్తినమ్మకంతో కలిసి వారిచ్చే పరిహారం పొందాలి. మీ జీవితం మీ నిర్ణయంపైనే ఉంటుంది. ముఖ్యమైన 50 వివరాలతో మీజాతకం కేవలం 500/- రూ॥లకే వ్రాసి ఇవ్వబడును. వారికి లైఫ్‌టైం ఫ్రీగా జాతకం చెప్పబడును. ఆర్థిక, ఆరోగ్య, వివాహ, దాంపత్య, విడాకులు, సంతాన, ఉద్యోగ, వ్యాపారం, చదువు, ఆస్తి, సినిమా, కోర్టు, విదేశీయానం వగైరా సమస్యలు పరిష్కరించబడును. 70సం॥ల వయస్సు, 50సం॥ అనుభవం కలిగి జంటనగరాలలో 1999నుండి సేవలందిస్తూ "భవిష్యశాస్త్ర విశారద, జాతక గ్రహదోష నివారణ రత్న, ప్రజాదరణ జ్యోతిష్య సామ్రాట్" బిరుదులు పొందిన కాకినాడ M.S.R.మూర్తి సిద్ధాంతి గారిని ఉ.9-సా 6వరకు సౌత్‌ఎండ్‌పార్క్ కాలని, L.B.నగర్, ఫోన్ చేసిరండి✆: 9391060189/ 7799496998

శ్రీ దత్తాత్రేయ జ్యోతిష్యాలయం హస్తరేఖ, జాతకం, ముఖ కవళికలను చూసి జీవిత భవిష్యత్తును చెప్పగలము. విద్య, విదేశీ ప్ర॥, పెళ్ళి, సంతానం, స్త్రీ ప్రేమ, ఆరోగ్యం ఇంకా మీ గుప్త విషయాలకు పరిష్కారం కలదు. 9849593592 హిమాయత్‌నగర్.

TAILORING

Setwin Govt of TG టైలరింగ్ బ్యూటిషియన్ ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్ కంప్యూటర్ కోర్స్ శిక్షణ Miracle Institute, Alwal w. venkatapuram ✆ 9394870091

MUSIC & DANCE CLASSES

డ్రాయింగ్, పెయింటింగ్, డాన్స్, మ్యూజిక్, అబాకస్ క్లాసులు నిర్వహించబడును. J.R. ఆర్ట్ అకాడమి, సాయినగర్, బాలాపూర్. ✆ 9440911124, 9290519596

LADIES HOSTEL

P Cube డీలక్స్ లేడీస్‌హాస్టల్: హోమ్‌లీ ఫుడ్ &అకామిడేషన్, స్టూడెంట్స్ &వర్కింగ్ ఉమెన్స్, HDFC బ్యాంక్‌పైన ఈస్ట్ మారేడ్‌పల్లి. ✆ 9949500463/ 040-40074169.

GUEST HOUSE

సుహలేఖ గెస్ట్‌హౌజ్ :అతిథుల కొరకు, ఫంక్షన్స్ కొరకు ఇవ్వబడును. టీచర్స్ కాలనీ, ఈస్ట్ మారేడ్‌పల్లి - సికింద్రాబాద్. సంప్ర: 8008206482/ 040-48520182.

OLD AGE HOME

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

అంజన్న హోమ్‌కేర్/నర్సింగ్ / బేబికేర్ సర్వీసెస్. వృద్ధులు, మంచానున్నవారికి 24సం॥ మీఇంటివద్ద ఉండి సేవలు చేయుటకు నర్సులు / ఆయామ్మలు, వార్డ్‌బాయ్స్‌ను పంపగలము. కూకట్‌పల్లి. ✆ 9133833544 / 9000967963 / 9959933359 / 9704161063 / 9963489661 / 9966568882 www.anjannahomecare.in

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

మదర్ & ఫాదర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్. మా హోంనందు వృద్ధులకు, బెడ్‌పేషంట్స్‌కు, కోమాలో ఉన్నవారికి, అంతిమ స్థితిలో ఉన్నవారికి మంచి వాతావరణంలో రుచికరమైన భోజనం, 24 గం॥ డా॥, నర్సింగ్, ఆయా, ఫిజియోథెరపి సేవలు అందించబడును. బెడ్ పేషంట్స్‌కు ప్రత్యేక శ్రద్ధ. సరూర్‌నగర్. ✆ 9248580427/ 9676335813

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

డాక్టర్లతో With మెడిసిన్స్"శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్స్ వారికి 24 గం॥ కేర్ హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765

శివసాయిసంజీవని ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానున్నవారికి 24గం॥ సేవలు తుర్కయాంజాల్ ✆ 9603705539/ 9490536298.

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

REPAIRS

All A/c's, A/c Refrigirator, Washing Machine & Micron, Geezer at Home Service. Contact: 8686261610/ 9000241522.

TV REPAIR

SAMSUNG, LG, SONY, PANASONIC అన్ని కంపెనీల కలర్ టీవిలు, LCD, LED మీ ఇంటి వద్దనే రిపేర్ చేయబడును. 25సం॥ Exp. 9849694705.

SECONDS SALE

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, ప్లైఉడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

మలక్‌పేట

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

బాలాపూర్, న్యూస్‌టుడే: బుధవారం నాటి కూరగాయల ధరలు, కిలో రూ.టమోటా (13), వంకాయ (19), బెండకాయ (34), పచ్చిమిర్చి (31), కాకరకాయ (31), బీరకాయ (31), క్యాబేజీ (13), బీన్స్ (38), క్యారెట్ (48), గోబీ (31), దొండకాయ (28), చిక్కుడుకాయ (38), గోకరకాయ (31), బీట్‌రూట్ (19), క్యాప్సికం (38), ఆలుగడ్డ (15), కీర (15), దోసకాయ (20) సొరకాయ (15), పొట్లకాయ (11), చామగడ్డ (41), కంద (25), ఉల్లిగడ్డ (35).

పత్తాలేని గుత్తేదారు.. పట్టించుకోని అధికారులు

ప్రొఫెసర్స్ కాలనీలో నిలిచిన సామాజిక భవన నిర్మాణ పనులు

అక్బర్‌బాగ్, న్యూస్‌టుడే: కాలనీ ఉద్యానంలో సామాజిక భవనం నిర్మిస్తే ఉపయుక్తంగా ఉంటుందని భావించిన ప్రొఫెసర్స్ కాలనీ వాసుల ఆశలు ఆడియాసలవుతున్నాయి. రూ.20లక్షలతో రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన సామాజిక భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభించిన గుత్తేదారు ఈ పనిలో తనకు గిట్టుబాటు కాదని మధ్యలో జారుకున్నాడు. అధికారులు మరో గుత్తేదారుకు అప్పజెప్పగా మరికొంత పనులు చేసిన అతను కూడా లాభం రాదనుకొని వదిలేసి వెళ్లాడు. నిలిచిపోయిన నిర్మాణ పనులతో అరకొర నిర్మాణ సామాజిక భవనం ఉద్యానంలో అలంకార ప్రాయంగా మిగిలింది.



చివరి దశలో ఆగిపోయిన సామాజిక భవన నిర్మాణం

చివరి దశలో నిలిచిపోయిన పనులు

అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని ప్రొఫెసర్స్ కాలనీ ఉద్యానంలో సామాజిక భవన నిర్మాణం కోసం కొంత కాలంగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నారు. ఎట్టకేలకు వారి విజ్ఞప్తులకు స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు ప్రొఫెసర్సు కాలనీ ఉద్యానంలో సామాజిక భవనం నిర్మాణానికి ప్రణాళిక పూర్తి చేశారు. 2015లో రూ.20లక్షల వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు కొంత భాగం నిర్మాణ పనులు చేసి వెళ్లిపోయాడు. అధికారులు నిర్మాణ పనులకు మరో గుత్తేదారుడికి అప్పగించారు. రెండుళ్లుగా మందకొడిగా సాగిన పనులు సామాజిక భవనం రూపం మాత్రం ఏర్పడి మరలా నిలిచిపోయాయి. దాంతో నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన మిగిలిపోయాయి. భవనాన్ని నిర్మించి, మెట్లు కట్టి చుట్టూ ప్లాస్టింగ్ చేసి, కిటికీలు, దర్వాజ పెట్టి వదిలేశారు. ఇంకా భవనం లోపల బండలు, కిటికీలకు తలుపులు, దర్వాజలకు తలుపులు, మరుగుదొడ్లు, విద్యుత్తు సరఫరా, మెట్లకు ప్లాస్టింగ్ తదితర పనులు చేపట్టాల్సి ఉండగా చివరి దశలో అర్ధంతరంగా ఆగిపోయాయి. నాలుగు నెలల నుంచి పనులు చేయడం ఆపేశారు. సామాజిక భవన నిర్మాణం పూర్తి చేయటానికి ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం ఉన్న అధికారులు పలువురు ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లగా కొత్తగా వచ్చిన అధికారులు కాలనీ సామాజిక భవన నిర్మాణ పనుల గురించి తమకు అవగాహన లేదంటున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి భవన నిర్మాణ పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు భవనం అందుబాటులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూస్తా

–రాధిక, డీప్యూటీ ఈఈ

గుత్తేదారు నిర్లక్ష్యం వల్ల పనులు మందకొడిగా సాగుతున్నాయి. గుత్తేదారుతో మాట్లాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తా. కొద్ది రోజుల్లోనే కాలనీ వాసులకు అందుబాటులో ఉండేలా భవన నిర్మాణ పనులు పూర్తి చేయిస్తా.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

సైదాబాద్, న్యూస్‌టుడే: ఆస్మాన్‌గఢ్ విద్యుత్తు డివిజన్ (సిటీ-8) యాఖుత్‌పుర 33/11కేవీ ఉప-కేంద్రం పరిధిలోనున్న సలీమాఖాతూన్, బడాబజార్, ముర్తుజా నగర్, సోమనాథ్ ఆలయం, ఖాన్ నగర్, శ్రావణి ఆసుపత్రి 11కేవీ ఫీడర్లలో మరమ్మతుల దృష్ట్యా గురువారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని సీబీడీ/ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు.

- ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు.. యాఖుత్‌పుర, బడాబజార్, రెయిన్‌బజార్ పోలీస్ ఠాణా, చంద్రానగర్, యాఖుత్‌మహల్, సూర్యజంగ్‌దేవ్డీ, యూనిక్ స్కూల్, ఇమ్లీబన్, ముర్తుజానగర్, సాదత్‌నగర్, రహ్మానియా, సమీ కిరాణ, రహమత్‌నగర్, చమేలీకా మండ్వా, సిద్ధిఖ్‌నగర్, తలాబ్‌కట్టా, మహమ్మద్‌నగర్ నాలా, సోమనాథ్ ఆలయం, జావేద్‌నగర్, ఖాన్‌నగర్, సలీమాఖాతూన్, శ్రావణి ఆసుపత్రి, మహమ్మద్‌నగర్, గౌసియా స్కూల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నారు.

చెల్లని చెక్కులు ఇచ్చిన అన్నదమ్ములకు జైలు శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు: తీసుకున్న అప్పు తిరిగి తీర్చడానికి చెల్లని చెక్కులు ఇచ్చి మోసానికి పాల్పడిన సోదరులకు వేర్వేరు కేసుల్లో న్యాయస్థానం జైలుశిక్ష విధించింది. ఫిర్యాదిదారుల కథనం ప్రకారం ఆసిఫ్‌నగర్‌లోని జేబాబాగ్‌కు చెందిన కొండ్ల సాయికుమార్ 2014లో హయత్‌నగర్ మండలం కుంట్లూరుకు చెందిన జె.భరత్‌కుమార్ వద్ద రూ.2 లక్షలు అప్పు తీసుకున్నాడు. తిరిగి ఇతడు 2016లో ఎన్.భాస్కర్ అనే వ్యాపారి వద్ద రూ.2లక్షలు అప్పు తీసుకున్నాడు. గడువు ముగిశాక అప్పు తీర్చడానికి సాయికుమార్ ఇద్దరు రుణ దాతలకు ఇచ్చిన చెక్కులు చెల్లలేదు. దీంతో వారు కోర్టులో సాయికుమార్‌పై విడివిడిగా కేసులు వేశారు. విచారించిన హస్తినాపురం ఒకటో ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టు సాయికుమార్‌కు రెండు కేసుల్లో కలిసి ఏడాది జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పులు వెలువరించింది. దీంతోపాటు ఫిర్యాదిదారులకు ఇవ్వాల్సిన బాకీ సొమ్ము నష్టపరిహారం రూపేణా చెల్లించాలని పేర్కొంది. సాయికుమార్ సోదరుడైన శివకుమార్ 2014లో ఫణిగిరికి చెందిన సంపత్ వద్ద రూ.50,000 అప్పు తీసుకున్నాడు. గడువు ముగిశాక తిరిగి చెల్లించడానికి శివకుమార్ ఇచ్చిన రెండు చెక్కులు చెల్లకపోవడంతో సంపత్ కోర్టులో కేసు వేశాడు. విచారించిన కోర్టు శివకుమార్‌కు ఆర్నెల్ల జైలు శిక్ష విధించింది. ఫిర్యాదికి రూ.50వేలు నష్టపరిహారం కూడా చెల్లించాలని బుధవారం తీర్పునిచ్చింది.

ఇండోర్ షటిల్ కోర్టు ప్రారంభం రేపు

మలక్‌పేట, న్యూస్‌టుడే: మూసారాంబాగ్ డివిజన్ శ్రీపురం కాలనీలోని షటిల్ కోర్టు ఇండోర్ స్టేడియాన్ని శుక్రవారం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కె.తారకరామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను దక్షిణ మండల కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మలక్‌పేట ఉప కమిషనర్ విజయభాస్కర్, కార్పొరేటర్ సునరితారెడ్డి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రూ.1.30కోట్లతో షటిల్‌కోర్టు దీన్ని నిర్మించినట్లు తెలిపారు. నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి రూ.60లక్షలు మంజూరు కాగా క్రీడా పరికరాలు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం బల్దియా నుంచి రూ.70లక్షలు వ్యయం చేసినట్లు వివరించారు. ప్రారంభోత్సవానికి ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే అహ్మద్ బలాల హాజరుకానున్నట్లు తెలిపారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న జడ్సీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

పునరావాసంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: హస్తినాపురం డివిజన్ రోషన్‌దౌలా కాలనీలో జీవనం సాగిస్తున్న వారందరికీ పునరావాసం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వంతోనూ చర్చలు జరుగుతున్నాయని మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి డీఆర్‌డీఎల్ పరిధిలో ఉన్న రోషన్‌దౌలాను తరలించాలని ఇప్పటికే పలు మార్లు డీఆర్‌డీఎల్ శాఖ నుంచి కాలనీ వాసులపై ఒత్తిడి తెచ్చారు. తరలింపునకు కావాల్సిన నిధుల్లో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.14 కోట్లు విడుదల చేసింది. అవి సరిపోకపోవడంతో కాలనీ వాసులు సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఎంపీ మల్లారెడ్డికి ఏకరవు పెట్టారు. ఆయన కాలనీ వాసులతో కలసి బుధవారం మరోసారి దిల్లీ వెళ్లారు. ఈ మేరకు రక్షణ శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మరో రూ.67 కోట్లను మంజూరు చేస్తే రోషన్‌దౌలాలో నివసిస్తున్న వారందరకీ ఇతర ప్రాంతంలో నివాసాలు నిర్మించడానికి అవకాశం ఉందని మంత్రికి తెలిపారు. వారికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకూ డీఆర్‌డీఎల్ అధికారులు కాలనీ వాసులపై ఒత్తిడి చేయకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేని ప్రాంతంలో పునరావాసం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు కాగానే 15 రోజుల్లో రోషన్‌దౌలా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రవీంద్రచారి, మహేందర్, పెంటయ్య, డేవిడ్, పాండు, వేణు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలి'

బాలాపూర్: చట్టం అందరికీ సమానమేనని, ఆ చట్టాలు గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి షేక్ మదార్ సాహెబ్ అన్నారు. బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల కోసం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడపవద్దని తెలిపారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలన్నారు. వెల్ఫేర్ కమిటీ సభ్యులు శ్యామల, శుభాషిణి, అరుణ, వినయ్, కళావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, నారాయణ రెడ్డి, కిష్టయ్య, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూసలబస్తీలో తాగునీటి ఇబ్బందులు



కార్పొరేటర్‌కు సమస్యలు వివరిస్తున్న పూసలబస్తీవాసులు

సైదాబాద్, న్యూస్‌టుడే: సైదాబాద్ డివిజన్ పరిధి పూసల బస్తీలో తాగునీటి ఇబ్బందులు నెలకొంటున్నాయని పలువురు బుధవారం కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత దృష్టికి తెచ్చారు. కొందరు యథేచ్ఛగా నీటి చౌర్యానికి పూనుకుంటున్నారని, పలు ప్రాంతవాసులకు తక్కువ పీడనంతో నీటి సరఫరా కొనసాగుతోందని వాపోయారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులపై తగు దృష్టిసారించాలని కార్పొరేటర్, జలమండలి ఆస్మాన్‌గఢ్ విభాగం వర్క్స్ ఇన్‌స్పెక్టర్ బి.మనోహర్‌కు సూచించారు. కార్యక్రమంలో బస్తీవాసులు బాలరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

చేతిలోని నగదు చోరీ

చాదర్‌ఘాట్, న్యూస్‌టుడే: వ్యాపార లావాదేవీ జరుగుతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చేతిలో ఉన్న నగదును లాక్కొని పరారైన సంఘటన చాదర్‌ఘాట్ ఠాణా పరిధిలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి ప్రాంతానికి చెందిన ఇసుక వ్యాపారులు యాదగిరి, వినయ్ ఇసుక లోడ్‌తో నగరానికి వచ్చి కోఠిలోని రసూల్ అనే వ్యక్తికి లోడ్‌ను దించేశారు. అనంతరం చాదర్‌ఘాట్‌లోని వెంకటేశ్వర కాంటలో ఖాళీ లారీని తూకం వేశారు. ఇసుక తూకానికి సంబంధించిన డబ్బును తీసుకొని లారీ డ్రైవింగ్ సీట్లో కూర్చొని ఉన్న వినయ్‌కి, యాదగిరి రూ.31,300లు ఇస్తుండగా హఠాత్తుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు యాదగిరి చేతిలోని నగదును లాక్కొని పరారయ్యారు. దిగ్భ్రాంతికి గురైన బాధితులు చాదర్‌ఘాట్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దివ్యాంగుల ఉద్యానంలో బ్రెయిలీ జయంతి నేడు

అక్బర్‌బాగ్, న్యూస్‌టుడే: మలక్‌పేటలోని జాతీయ దివ్యాంగుల ఉద్యానంలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు దివ్యాంగుల సంక్షేమ శాఖ సంచాలకులు బి.శైలజ తెలిపారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు విచ్చేయునున్నట్లు వివరించారు. ఉదయం 8 గంటలకు బ్రెయిలీ వేడుకలు ప్రారభంమవుతాయని, మంత్రి లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించిన అనంతరం అంధుల సాంస్కృతిక కార్యక్రమాలు మొదలవుతాయన్నారు.

దివ్యాంగుల సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి



శైలజకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీఓ శంకర్

దివ్యాంగుల సహకార సంస్థ అభివృద్ధికి సంస్థ ఉద్యోగులు కృషి చేయాలని రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ సంచాలకులు బి.శైలజ సూచించారు. బుధవారం దివ్యాంగుల సహకార సంస్థ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు అధికారి శంకర్ ఆధ్వర్యంలో ఆమెను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్‌ను కోశారు. అనంతరం పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల సహకార సంస్థను అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమష్టిగా అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు సంపత్, పోచయ్య, సురేందర్, నళిని, సుబ్బారావు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయి సంస్థాన్ కాలమానిని ఆవిష్కరణ

చైతన్యపురి, న్యూస్‌టుడే: దిల్‌సుఖ్‌నగర్ సాయిసంస్థాన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2018 నూతన సంవత్సర కాలమానినిని సంస్థాన్ ఛైర్మన్ వెంకటయ్యగుప్త, వైస్ ఛైర్మన్ భీమయ్య యాదవ్ బుధవారం సాయిసన్నిధిలో ఆవిష్కరించారు.

మలక్‌పేట



తాగునీరు కలుషితం కాకుండా చర్యలు


పైపులైన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్, అధికారులు

మలక్‌పేట, న్యూస్‌టుడే: తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని మూసారాంబాగ్ కార్పొరేటర్ సునరితారెడ్డి చెప్పారు. మంగళవారం 'ఈనాడు'లో 'నల్లా నీరా.. చూసి తాగండి' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో ఆమెతోపాటు అధికారులు స్పందించారు. బుధవారం శ్రీపురం కాలనీలోని కలుషితమైన ప్రాంతాన్ని ఆమెతో పాటు జలమండలి ఏఈ కలీముద్దీన్, ఉద్యానశాఖ ఏడీ శ్రీనివాస్, ఏఈ సుబూర్‌లు కలిసి తాగునీటి పైపులైన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా సునరితారెడ్డి మాట్లాడుతూ ఏళ్లనాడు వేసిన మురుగునీటి పైపులైన్‌లు లీకేజీ కావడంతోనే తాగునీటి లైన్‌లోకి చేరి కలుషితమయ్యిందన్నారు. తక్షణమే మరమ్మతులు చేపడుతున్నామని, త్వరలో కొత్త పైపులైన్ల ఏర్పాటుకు కూడా అధికారులతో చర్చిస్తున్నామని ఆమె చెప్పారు. అనంతరం స్థానిక కాలనీవాసులతో వారు చర్చించారు. అదే విధంగా తీగలగూడ, మూసారాంబాగ్ బస్తీలో కూడా జలమండలి సిబ్బంది పైపులైన్‌లను తనిఖీ చేసినట్లు చెప్పారు. తెరాస నేతలు తీగల అజిత్‌రెడ్డి, వార్డు సభ్యులు ధర్మేందర్ తదితర నేతలు ఉన్నారు.

నేటి తరానికి ఆదర్శం సావిత్రిబాయి ఫూలే


ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న టీపీఈజేఏసీ బృందం, ప్రిన్సిపాల్


కాలాడేరా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వెంకటరెడ్డి తదితరులు

మలక్‌పేట, న్యూస్‌టుడే: తొలి ఉపాధ్యాయురాలిగా పేరుగాంచిన సావిత్రిబాయి ఫూలే నేటి తరం ఉపాధ్యాయురాళ్లకు ఆదర్శమని తెలంగాణ ప్రైవేటు ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీఈజేఏసీ) ఛైర్మన్ మల్లేష్ అన్నారు. సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయి చైతన్య కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రయోజకులను చేయడం.. ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో గురువు పాత్ర కీలకమన్నారు. ఎందరినో గొప్పగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకు చెందుతున్నారు. అనంతరం ఉపాధ్యాయురాళ్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేటు ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు బడేసాబ్, సైదులు, కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు, శ్రీనివాస్, చంద్రయ్య, నర్సింహ, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

చంచల్‌గూడ: 19వ దశాబ్దంలోనే బాలికా విద్యను ప్రోత్సహించి, మహిళా సాధికారతకు నాంది పలికింది సావిత్రిబాయి ఫూలే అని కాలడేరా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకటరెడ్డి అన్నారు. సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని ఛావుని డివిజన్ చంచల్‌గూడ కాలాడేరా ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి నాటి సంప్రదాయ పద్ధతులను ఎదిరించి మహిళల కోసం పోరాటం సాగించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు జయలక్ష్మి, సుజాత, రేష్మ పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం

దిల్‌సుఖ్‌నగర్, న్యూస్‌టుడే: గడ్డిఅన్నారం డివిజన్ ప్రజల తాగునీటి కష్టాలు తెరాస ప్రభుత్వ హయాంలో తీరుతున్నాయని కార్పొరేటర్ భవానీ ప్రవీణ్ అన్నారు. డివిజన్ వాసులకు తాగునీరు అందించేందుకు డీసీబీ బ్యాంక్ కూడలి వద్ద జలమండలి నిర్మించనున్న ప్రధాన పైపులైన్ పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు.

జనవరి 6న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

కందుకూరు, న్యూస్‌టుడే: నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు జనవరి 6న రంగారెడ్డి జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌వైకే వలంటీరు సురేందర్‌రెడ్డి తెలిపారు. నెహ్రూ యువకేంద్రం, నేదునూరు సహార యువజన సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు ఆదర్శ పాఠశాల మైదానంలో జరుపుతున్నట్లు పేర్కొన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, పరుగో పందెం పోటీలు ఉంటాయని వివరించారు.





DRIVING SCHOOLS

2 రోజుల్లో టూవీలర్ (సైకిల్ రాకున్నా) 5 రోజుల్లో కారు డ్రైవింగ్ నేర్పబడును Rs.1900/- లకే 100 రూ॥లతో నడిపి చూసి నమ్మండి ✆ 8142189096/ 8374310921

PACKERS & MOVERS

Jai Hanuman Packers & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

Vijaya Packers & Movers. Local & all over India. DSNR: 9550879563, KP: 9491631356, ECIL: 9866689436, Uppl: 9951499356, Vjy, Vizag.

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 TARNAKA 9959789555 ECIL: 9000456555 SEC. 64539555 'B' VJA, VSP, GNT, NEL, BNG, CHE, DEL



WEBSITES

Website @ 499/- Mobile App, SEO@Low Price Call V&V (Training & Development) DSNR. Call ✆ 040 - 66639001/ 9052389001.

Explore Your Business/ Services through Online in New Year with your Website/ Web App Developed at Lowest Cost @ www.sgrservices.in ✆ 9573811540

WATER PROOFING

శ్రీసాయిభవాణి వాటర్‌ప్రూఫింగ్, సీలింగ్,వాటర్‌ట్యాంక్స్ సైడ్‌వాల్స్, సంపు, బాత్‌రూమ్స్ కెమికల్స్‌తో అనుభవం గల టెక్నిషియన్స్‌తో 10 సం॥ల గ్యారెంట్‌తో చేయబడును✆ 9948270898

SPOKEN ENGLISH

Maharshi Spoken English with Guarantee Results Business, All working people, Housewives, Students T/M, E/M. On sundays. 2-3hrs classes. ✆ 7993131239.

JCNM Spoken English, New year Special Offer All Working People, Housewives, Students @ Konark Theatre Road, DSNR ✆ 9676441539

వివేకానంద స్పోకెన్ ఇంగ్లీష్ ఎవరికైనా కేవలం 45 రోజుల్లో నేర్పించబడును. లేనిచో మొత్తం ఫీజు వాపసు. 35 Yrs Exp. ఫ్యాకల్టీ DSNR ✆ 9030905737

HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739

HAND WRITING COURSE

పరీక్షల్లో మంచిమార్కులు రావడానికి, హ్యాండ్‌రైటింగ్ ముత్యాల్లా& వేగంగా వ్రాయాలి దానికి ఇంగ్లీష్, తెలుగు, లుసిడా, క్యాలిగ్రఫీలో 100%ట్రైనింగ్ గ్యారంటీ. ప్రతి ఆదివారం హోంట్యూషన్.✆ 7993131239.

JOB TRAINING

మహిళలకు డాటాఎంట్రీ, ఫొటోషాప్ మరియు ఆల్బమ్ డిజైనింగ్‌లలో ఉచితశిక్షణ. మీయొక్క ఆధార్‌కార్డుతో సంప్రదించండి. @RTC 'X' రోడ్. ✆ 9440003272.

TAX CONSULTANCY

Pancard Passport Firm Reg Labour Licence GST REG, SSI REG, ESI REG, PF REG IT Returns ✆ 8328442364

Income Tax & GST Returns (Reguler, Compositation) Digital Signater, Reg. GST, Firm, Company Kothapet 9014939322/ 040-40036258

AYURVEDIC

సంతాన లేమి, చర్మరోగములు, నడుము నొప్పి, క్యాన్సర్, మధుమేహము, అధికబరువు, ఆస్తమా, కామెర్లు, BP, HIV, మూర్ఛ మొ॥ ధీర్ఘవ్యాధులకు 40 సం.గా ఆయుర్వేదానుభవమున్న ప్రొఫెసర్, డా॥ ఉప్పలపాటి సుధాకరరావు. MD (Ay); Ph.D, రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ గారి ప్రత్యేక వైద్యముకై సంప్ర. ✆ 9866190200.

YOGA & MEDITATION

వ్యాధి వచ్చాకకాదు, రాకముందే వ్యాధి మూలాన్ని నిర్మూలించండి. అందుకు తగిన రోగనిరోధకశక్తిని యోగా ద్వారా పొందండి మీఇంటి వద్దనే పతంజలియోగా నేర్పించబడును. ✆ 9394028619.

MOSQUITO SCREENS

Mosquito Mesh: MESH Windows & Doors, UPVC Windows, Welltech Cloth Hangers. ✆ 7569610019, www.welltechsystems.com

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

Reddorkins Pest Control : కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనేటీగలు, దోమలు ✆ 9989956152

Biochem Pest కంట్రోల్ చెదలు, బొద్దింకలు, శాశ్వత నివారణ. వాసనరాని కెమికల్స్, ప్రీ ఇన్స్‌ఫెక్షన్ & ఎస్టిమేషన్ కొరకు సంప్ర॥ ✆ 9866773345

ASTROLOGY

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

అదృష్టం తలుపుతట్టేకాలం కలిసివచ్చేవారే నన్ను కలుసుకుంటారు. పరిష్కారంలేని సమస్యలు ఉండవు. సరియైన టైంలో సరియైన వ్యక్తుల్ని పూర్తినమ్మకంతో కలిసి వారిచ్చే పరిహారం పొందాలి. మీ జీవితం మీ నిర్ణయంపైనే ఉంటుంది. ముఖ్యమైన 50 వివరాలతో మీజాతకం కేవలం 500/- రూ॥లకే వ్రాసి ఇవ్వబడును. వారికి లైఫ్‌టైం ఫ్రీగా జాతకం చెప్పబడును. ఆర్థిక, ఆరోగ్య, వివాహ, దాంపత్య, విడాకులు, సంతాన, ఉద్యోగ, వ్యాపారం, చదువు, ఆస్తి, సినిమా, కోర్టు, విదేశీయానం వగైరా సమస్యలు పరిష్కరించబడును. 70సం॥ల వయస్సు, 50సం॥ అనుభవం కలిగి జంటనగరాలలో 1999నుండి సేవలందిస్తూ "భవిష్యశాస్త్ర విశారద, జాతక గ్రహదోష నివారణ రత్న, ప్రజాదరణ జ్యోతిష్య సామ్రాట్" బిరుదులు పొందిన కాకినాడ M.S.R.మూర్తి సిద్ధాంతి గారిని ఉ.9-సా 6వరకు సౌత్ఎండ్‌పార్క్ కాలని, L.B.నగర్, ఫోన్ చేసిరండి✆: 9391060189/ 7799496998

శ్రీ దత్తాత్రేయ జ్యోతిష్యాలయం హస్తరేఖ, జాతకం, ముఖ కవళికలను చూసి జీవిత భవిష్యత్తును చెప్పగలము. విద్య, విదేశీ ప్ర॥, పెళ్ళి, సంతానం, స్త్రీ ప్రేమ, ఆరోగ్యం ఇంకా మీ గుప్త విషయాలకు పరిష్కారం కలదు. 9849593592 హిమాయత్‌నగర్.

TAILORING

Setwin Govt of TG టైలరింగ్ బ్యూటిషియన్ ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్ కంప్యూటర్ కోర్స్ శిక్షణ Miracle Institute, Alwal w. venkatapuram ✆ 9394870091

MUSIC & DANCE CLASSES

డ్రాయింగ్, పెయింటింగ్, డాన్స్, మ్యూజిక్, అబాకస్ క్లాసులు నిర్వహించబడును. J.R. ఆర్ట్ అకాడమి, సాయినగర్, బాలాపూర్. ✆ 9440911124, 9290519596

LADIES HOSTEL

P Cube డీలక్స్ లేడీస్‌హాస్టల్: హోమ్‌లీ ఫుడ్ &అకామిడేషన్, స్టూడెంట్స్ &వర్కింగ్ ఉమెన్స్, HDFC బ్యాంక్‌పైన ఈస్ట్ మారేడ్‌పల్లి. ✆ 9949500463/ 040-40074169.

GUEST HOUSE

సుహాలేఖ గెస్ట్‌హౌజ్ :అతిథుల కొరకు, ఫంక్షన్స్ కొరకు ఇవ్వబడును. టీచర్స్ కాలనీ, ఈస్ట్ మారేడ్‌పల్లి - సికింద్రాబాద్. సంప్ర: 8008206482/ 040-48520182.

OLD AGE HOME

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

అంజన్న హోమ్‌కేర్/నర్సింగ్ / బేబికేర్ సర్వీసెస్. వృద్ధులు, మంచానున్నవారికి 24సం॥ మీఇంటివద్ద ఉండి సేవలు చేయుటకు నర్సులు / ఆయామ్మలు, వార్డ్‌బాయ్స్‌ను పంపగలము. కూకట్‌పల్లి. ✆ 9133833544 / 9000967963 / 9959933359 / 9704161063 / 9963489661 / 9966568882 www.anjannahomecare.in

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

మధర్ & ఫాదర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్. మా హోంనందు వృద్ధులకు, బెడ్‌పేషంట్స్‌కు, కోమాలో ఉన్నవారికి, అంతిమ స్థితిలో ఉన్నవారికి మంచి వాతావరణంలో రుచికరమైన భోజనం, 24 గం॥ డా॥, నర్సింగ్, ఆయా, ఫిజియోథెరపి సేవలు అందించబడును. బెడ్ పేషంట్స్‌కు ప్రత్యేక శ్రద్ధ. సరూర్‌నగర్. ✆ 9248580427/ 9676335813

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

డాక్టర్లతో With మెడిసిన్స్"శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్స్ వారికి 24 గం॥ కేర్ హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765

శివసాయిసంజీవని ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానున్నవారికి 24గం॥ సేవలు తుర్కయాంజాల్ ✆ 9603705539/ 9490536298.

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

REPAIRS

All A/c's, A/c Refrigirator, Washing Machine & Micron, Geezer at Home Service. Contact: 8686261610/ 9000241522.

TV REPAIR

SAMSUNG, LG, SONY, PANASONIC అన్ని కంపెనీల కలర్ టీవిలు, LCD, LED మీ ఇంటి వద్దనే రిపేర్ చేయబడును. 25సం॥ Exp. 9849694705.

SECONDS SALE

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, ప్లైఉడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

మల్కాజిగిరి

ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఆందోళన

అల్వాల్: ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపట్టిన మందకృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అల్వాల్‌లో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో ఈసేవ కూడలిలో ఎమ్మార్పీఎస్ కళామండలి రాష్ట్ర కార్యదర్శి బచ్చలకూర స్వామి, మండల అధ్యక్షుడు మురళి తదితరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారిని అరెస్టు చేసి బొల్లారం స్టేషన్‌కు తరలించారు.



సీఎంకు అభిమానుల అభినందనలు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి యువకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జీవీస్వీ సతీష్‌కుమార్, కన్నా.. సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లి కేసీఆర్‌ను స్వయంగా కలవాలని ప్రయత్నించారు. కుదరకపోవడంతో వారి ప్రయత్నాన్ని గమనించిన ఒకరు ఆ ఇద్దర్ని ముఖ్యమంత్రిని కలుకునేలా సహకరించారు. సీఎంకు వారు పుష్పగుచ్ఛం ఇచ్చి చేతులు కలిపి, శుభాకాంక్షలు చెప్పి తమ చిరకాల కోరికను నెరవేర్చుకున్నారు.

మంచి స్నే'హితులేనా'?

రామంతాపూర్, న్యూస్‌టుడే

రోజులు గడుస్తున్నాయి.. కాలం మారుతోంది.. మనిషిలో మాత్రం మార్పు కనిపించడంలేదు.. ఇది డిజిటల్ యుగం.. సామాజిక మాధ్యమాలదే ప్రస్తుత కాలం. పదేళ్ల వయసు ఉన్న చిన్నారుల నుంచి ఏడు పదుల వయసు ఉన్న తాత, బామ్మల వరకు అంతా ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, వాట్సప్ ఖాతాదారురులే. సామాజిక మాధ్యమాలు.. మరుగునపడిన స్నేహ బంధాలను పునరుద్ధరించడమే కాకుండా.. సరికొత్త స్నేహాలకూ బీజాలు వేస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులూ తప్పవు. ముఖ్యంగా మన స్నేహితుల జాబితాలో అపరిచితుల వల్ల కలిగే ముప్పు అంతా ఇంతా కాదు.. ఇందుకు నిదర్శనం ఇటీవల మేడ్చల్-మాల్కాజిగిరి జిల్లాలో చోటు చేసుకున్న ఓ ఉహదారణగా చెప్పవచ్చు. ఓ కార్పొరేటర్ కొడుకు నకిలీ ఫేస్‌బుక్, వాట్సప్ ఖాతాలను సృష్టించి పలువురు అమ్మాయిలు, గృహిణులను ముప్పుతిప్పలు పెట్టాడు. చివరకు ఓ యువతి ధైర్యం చేసి రాచకొండ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతగాడి గుట్టురట్టయింది. ఇది కేవలం ఓ ఉదాహరణ మాత్రమే. భాగ్యనగరంలో ఇలాంటివి ఇంకా అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో స్నేహితులను చేర్చుకునే విషయంలో విచక్షణతో కూడిన నిర్ణయాలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఎంపిక విషయాంలో..

సామాజిక మాధ్యమాలు అంటే కొత్త స్నేహాన్ని చిగురింపజేసే వేదికలు, మనకు తెలియని వ్యక్తులు స్నేహం చేయడానికి అభ్యర్థనలు పంపుతుంటారు. ఆమోదించకున్నా కొంతమంది పదేపదే పంపుతూనే ఉంటారు. అలా అని తొందరపడి చేర్చుకున్నారో ఇరుకునపడే అవకాశం ఉంది. అందుకే ఆపరిచితుల అభ్యర్థనలను సాధ్యమైనంత వరకు ఆమోదించకపోవడమే మేలు. వారితో మనకు ముఖ పరిచయం లేదు కాబట్టి ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాల్సిన అవసరముంది. అలానే అభ్యర్థనలు పంపిన వారి ప్రొఫైల్‌నూ పరిశీలించాలి.

అంతర్జాలం.. సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త

నకిలీ ఖాతాలకు చిక్కొద్దు



కొందరికే కనిపించేలా..

మీరు షేర్ చేసే ఫొటోలు, అభిప్రాయాలను మీ స్నేహితుల జాబితాలో ఉండే అపరిచితులు, ఇతరులూ చూసే అవకాశం ఉందని మరిచిపోవద్దు. ముఖ్యంగా అమ్మాయిలు ఈ విషయంలో జాగ్రత్తపడాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అందుకే ఇటువంటి వాటిని మీకు తెలిసిన స్నేహితులే చూసే విధంగా ఆప్‌లోడ్ చేయాలి. మీరు వాటిని షేర్ చేసేటప్పుడే సెట్టింగ్స్ చేయాలి. కొంతమందే చూడాలనుకుంటే కొత్త గ్రూప్‌ను ఏర్పాటు చేసుకోవడం మంచిది.

మాయలో పడొద్దు..

సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న కొద్దీ అపరిచితులు తెలివి మీరుతుంటారు. కొందరు యువకులే అమ్మాయిల పేర్లతో ఏకంగా నకిలీ ఖాతాలను తెరుస్తున్నారు. ఈ విషయాన్ని మనం తొందరగా గుర్తించలేం. అందుకే ఎవరిపైనైనా సందేహం కలిగితే వారితో స్నేహాన్ని కటీఫ్ చేసుకోవడమే ఉత్తమం. కొత్త స్నేహాన్ని పంచుకోవాలని అనుకుంటున్నామంటూ కొందరు సందేశాలతో అభ్యర్థనలు పంపుతుంటారు. ఇలాంటి వాటి విషయంలో విచక్షణ అవసరం. కొత్త వారితో వ్యక్తిగత విషయాలను పంచుకోకూడదు.

ఇతరుల పేర్లతో..

మనం నిత్యం చూస్తేనే.. వింటూనే ఉంటాం. కొంతమంది ప్రముఖుల పేర్లతో ఖాతాలను తెరిచి వారికి సంబంధించిన అభ్యంతకర ఫొటోలు, వ్యాఖ్యలు పోస్ట్ చేస్తుంటారు. ఏ సెలబ్రిటీ కూడా తనంత తానుగా మీకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపరనే విషయాన్ని గుర్తించుకోవాలి. ప్రముఖుల్లో చాలామంది ట్విట్టర్ వేదికగానే తమ అభిప్రాయాలను పంచుకుంటారు.

ఇవీ గుర్తుంచుకోండి..

➡ క్యాండీ క్రష్, ఫార్మ్ విల్లే తదితర ఆటలు ఆడటం కోసమూ అభ్యర్థనలు వస్తుంటాయి. ఒకవేళ మీకు వారితో ఆడాలనిపిస్తే యాక్సెస్‌ను ఇచ్చేటప్పుడు మీ ప్రొఫైల్‌కు సంబంధించి భద్రతా నియమాలు పాటించండి. ఆట పేరుతో పరిచయమైన వారిని అక్కడికే పరిమితం చేయాలి. వారిని స్నేహితుల జాబితాలో మాత్రం చేర్చుకోకండి.

➡ మీ ఖాతా పాస్‌పోర్ట్‌ను ఎవరితోనూ పంచుకోకూడదు. తరచూ పాస్‌పోర్ట్‌ను మారుస్తూ ఉండాలి. ఎక్కువగా సోషల్ మీడియాను వినియోగించే పిల్లలను తల్లిదండ్రులు అప్పుడప్పుడూ కనిపెట్టాలి. ఒకవేళ ఏదైనా జరగరానిది జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడం మంచిది.

ఇదీ వాస్తవం..

➡ అంతర్జాలంలో ఒక్కో భారతీయుడు రోజుకు సగటున వెచ్చించే సమయం: 3 గంటలు

➡ సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా వ్యవహరించే ఖాతాదారులు: 82 శాతం

➡ ఫేస్‌బుక్ ఖాతాదారులు రోజుకు కనీసం 8 నుంచి 10 సార్లు తమ ఖాతాను తెరుస్తారు.

➡ యాప్స్‌ను మొబైల్స్‌లో వాడుతున్నవారు 20 శాతం.

అయ్యప్ప పూజలతో మార్మోగిన మచ్చబొల్లారం



పడిపూజలో స్వాములు, కాంగ్రెస్ నేతలు

అల్వాల్, న్యూస్‌టుడే: మచ్చబొల్లారం ప్రాంతం అయ్యప్ప పూజలతో మార్మోగింది. గురుస్వామి శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పడిపూజకు పెద్దసంఖ్యలో దీక్షలో ఉన్న స్వాములు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అయ్యప్ప పూజలు, భజనలు, స్వాముల నృత్యాలతో పలువురు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. పూజల కోసం ఏర్పాటు చేసిన సెట్టింగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అన్నదానం నిర్వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నందికంటి శ్రీధర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ డోలిరమేశ్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

కోనేరు చుట్టూ వివాదాలు!

- నెలాఖరుకు పూర్తి చేస్తామంటున్న అధికారులు
- అడ్డుకుంటామంటున్న పర్యావరణవేత్తలు

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్‌లోని కొత్త చెరువులో చేపడుతున్న కోనేరు చుట్టూ వివాదాలు ముదురుతున్నాయి. చెరువు కబ్జాలపై ఇప్పటికే గాస (గ్రేటర్ అల్వాల్ అలీడ్ సర్వీసెస్ అసోయేషియన్) వంటి స్వచ్ఛంద సంస్థ పోరాటం చేస్తుండగా తాజాగా పర్యావరణ ప్రేమికులు అభ్యంతరాలు లేవనెత్తుతున్నారు. కోనేరు పేరుతో చెరువు నీటిలో మట్టిని నింపుతూ నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరముందా అంటూ ప్రశ్నిస్తున్నారు. పైగా భవనాల శిథిలాలతో పనులు కొనసాగుతుండడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. చెరువుల సుందరీకరణలో భాగంగా కోనేరు నిర్మాణాన్ని ప్రతిపాదించారు. ముఖ్యంగా గణేశ్ విగ్రహాలు, బతుకమ్మల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యాన్ని తగ్గించడానికి ఈ కోనేరును ప్రతిపాదించారు. ఈమేరకు 2017 జులైలో ఎమ్మెల్యే కనకారెడ్డి పనులు ప్రారంభించారు. రూ. 80 లక్షలతో చేపడుతున్న ఈ కోనేరు నిర్మాణ పనులు వివాదాల నడుమ ఆగుతూ కొనసాగుతున్నాయి. ఇటీవల ఊపందుకొన్న సమయంలో పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు.



ప్రారంభంలో వ్యర్థాలతో నింపారిలా.. (దాచిన చిత్రం)

పట్టణ నడిబొడ్డున..

కొత్త చెరువు పట్టణ నడిబొడ్డున సర్వేనెంబరు 93లో 18.39 ఎకరాల్లో విస్తరించి ఉంది. దశాబ్ద కాలంగా చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నాయి. కట్టను విస్తరించి నడకమార్గంగా మలచాలని భావించారు. బోట్లను ఏర్పాటు చేసి ఉద్యానవనాలను తీర్చిదిద్దాలని ప్రతిపాదించారు. ప్రభుత్వాలు మారాగానే ప్రతిపాదనలు మరుగున పడేవి. ఈక్రమంలో చెరువు పరిసరాల్లో అక్రమ కట్టడాలు పెరిగిపోతున్నాయి. రెండు దశాబ్దాల నుంచి ఎఫ్‌టీఎల్ పరిధిలో, బఫర్ జోన్ పరిధిలో కట్టడాలు పెరిగి ప్రస్తుతం చెరువు ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చివేశాయి. మరోవైపు ఎగువ ప్రాంతాల నుంచి చేరే మురుగు సమస్య జఠిలంగా మారింది. మురుగు కుంటగా మారి చెరువు పరిసరాలలోని కాలనీల భూగర్భజలాలను సైతం కలుషితమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గడిచిన పది సంవత్సరాలుగా గణేశ్ విగ్రహాలను ఇక్కడి చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. ఏటా ఈ నిమజ్జన విగ్రహాల సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం గణేశ్ నిమజ్జనానికి ముందు కట్టను ఆనుకొని మట్టిని నింపుతున్నారు. దీని వల్ల చెరువు ఎగువ భాగంలో ఉన్న కొంతమంది ఇప్పటికే కోర్టుకు వెళ్లారు. మట్టిని నింపడం వల్ల చెరువు నీరు తమ స్థలాల్లోకి వస్తుందని వాదిస్తున్నారు. తాజాగా కోనేరు నిర్మాణం కోసం టన్నుల కొద్దీ మట్టిని నింపుతున్నారు. చెరువు నీటిలో ఎలాంటి పూడ్చివేత ఉండరాదని కోర్టు నుంచి స్పష్టమైన ఆదేశాలున్నా కోనేరు నిర్మాణం చేయడాన్ని కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాలు తొలగించకుండా ఎఫ్‌టీఎల్ హద్దులను పూర్తిగా గుర్తించకుండా పనులు చేయడాన్ని ప్రశ్నిస్తున్నారు.



చెరువులో కొనసాగుతున్న కోనేరు నిర్మాణం

ఈ నెలాఖరుకు పూర్తి చేశాం

- శేఖర్‌రెడ్డి, ఎస్‌ఈ, నీటిపారుదల శాఖ

శివారులోని అన్ని చెరువుల్లో కోనేరు నిర్మాణం జరుగుతోంది. వ్యర్థాలతో కాదు.. మొరంతోనే నింపుతున్నాం. ఈ నెలాఖరు వరకు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకొంటున్నాం.

కోర్టు వద్దన్నా ఎలా చేపడతారు

- డాక్టర్ జీవీరావు, గాస

చెరువు నీటిలో ఎలాంటి కట్టడాలు వద్దని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయి. జీహెచ్ఎంసీలో కూడా చట్టం ఉంది. కానీ ఆ అధికారులే విస్తీర్ణం తక్కువగా ఉన్న చెరువలో కోనేరు నిర్మాణం చేపట్టడం ఏంటో. ప్రస్తుతం మా ఫిర్యాదుతో పనులు ఆగిపోయాయి. నిజంగా బతుకమ్మ నిమజ్జనం కోసమే అయితే గట్టును ఆనుకొని మెట్లు నిర్మిస్తే సరిపోయేది.

మల్కాజిగిరి

ఈనాడు కథనానికి స్పందన

లీకేజీకి మరమ్మతులు

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: నేరేడ్‌మెట్ కూడలి సమీపంలో మంచినీరు మట్టిపాలవుతుందని ఈనెల 2న ప్రచురితమైన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. మంచినీటి లీకేజీ ప్రాంతం వద్ద తవ్వకాలు జరిపి మరమ్మతులు చేశారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన ఇంటి యాజమాని అరెస్టు

మల్కాజిగిరి: కిరాయికి ఉంటున్న మహిళపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఇంటి యాజమానిని బుధవారం మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేశారు. సీఐ జానకిరెడ్డి కథనం ప్రకారం.. ఠాణా పరిధిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న వ్యక్తి తన భార్యతో కలిసి ఒక బస్తీలోని ఇంట్లో 3 నెలల నుంచి కిరాయికి ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం ఆయన విధులకు వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆ మహిళ (35) పట్ల యాజమాని కె.సురేష్ (42) అసభ్యకరంగా ప్రవర్తించి అవమానపర్చాడు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి దేవీనగర్ శ్రీ రామాలయంలో పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని బుధవారం సాయంత్రం సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితుల తమ మంత్రాలతో ఆలయ పరిసరాలను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. అనంతరం స్వామివారికి ఏకాంతసేవ నిర్వహించారు. కార్యక్రమంలో సైనిక్‌నగర్, దేవినగర్, సీతారాంనగర్, రామకృష్ణాపురానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకకు హాజరయ్యారు.

పరుశు రామావతారం

మల్కాజిగిరి: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని శివపురిలోని విష్ణుమూర్తి దేవాలయంలో స్వామివారు బుధవారం పరశురామావతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.


ప్రత్యేక అలంకరణలో సీతారాములు


శివపురి దేవాలయంలో స్వామి వారికి చేసిన పరశురామ అలంకరణ

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మహిళా హక్కులు, మహిళలకు విద్యా ఆవశ్యకత, సంఘ సంస్కరణల కోసం కృషిచేసిన సావిత్రి బాయి పూలే జయంతిని మల్కాజిగిరిలో ఘనంగా నిర్వహించారు. బాలుర ఉన్నత పరిషత్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయినులను సన్మానించారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలు డీఎస్ ప్రసన్న, ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్, దేవీజా నాయక్ తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను అందచేశారు. నూతన కాలమానిని ఆవిష్కరించారు.

అల్వాల్, న్యూస్‌టుడే: వెంకటాపురం, అల్వాల్ పాఠశాలల విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్ జడ్పీ పాఠశాలలో మల్కాజిగిరి ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు రామేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు ఆశ, శ్రీలత, విమల తదితరులు పాల్గొన్నారు.

Needs Response — CLASSIFIEDS

MONDAY TO FRIDAY

AUTOMOTIVE, BUSINESS, BEAUTY CARE, COMPUTERS, BORE WELLS, PERISHABLES, PHOTO GRAPHY, VIDEOGRAPHY, BACKERY, EXHIBITIONS, HOSPITALS, FINANCIERS, AUTOMOBILES, HOME NEEDS, HOTELS, HEALTH CARE, MUSIC, ELECTRONICS, ELECTRICALS, KENNELS

DRIVING SCHOOLS

2 రోజుల్లో టూవీలర్ (సైకిల్ రాకున్నా) 5 రోజుల్లో కారు డ్రైవింగ్ నేర్పబడును Rs.1900/- లకే 100 రూ॥లతో నడిపి చూసి నమ్మండి ✆ 8142189096/ 8374310921

PACKERS & MOVERS

Jai Hanuman Packers & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

Vijaya Packers & Movers. Local & all over India. DSNR: 9550879563, KP: 9491631356, ECIL: 9866689436, Uppl: 9951499356, Vjy, Vizag.

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 TARNAKA 9959789555 ECIL: 9000456555 SEC. 64539555 'B' VJA, VSP, GNT, NEL, BNG, CHE, DEL

WEBSITES

Website @ 499/- Mobile App, SEO@Low Price Call V&V (Training & Development) DSNR. Call ✆ 040 - 66639001/ 9052389001.

WATER PROOFING

శ్రీసాయిభవాని వాటర్‌ప్రూఫింగ్, సీలింగ్,వాటర్‌ట్యాంక్స్ సైడ్‌వాల్స్, సంపు, బాత్‌రూమ్స్ కెమికల్స్‌తో అనుభవం గల టెక్నీషియన్స్‌తో 10 సం॥ల గ్యారెంట్‌తో చేయబడును✆ 9948270898

COMPUTERS

Computer Laptop Service at Your Door Step A.S.Rao Nagar, ECIL, Sainikpuri, Moulali, Malkajgiri. Contact: 8008000212

SPOKEN ENGLISH

Maharshi Spoken English with Guarantee Results Business, All working people, Housewives, Students T/M, E/M. On sundays. 2-3hrs classes. ✆ 7993131239.

HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739

Nissi Home Tuitions I to X All Sub & Boards Inter(MPC), BE/B.Tech, Phy, Chem, Maths, Tutors Welcome No Reg. ✆ 8247393244.

Nlight Academy, New Batch starting Short Term-Inter MPC, Bi.PC, MEC& JEE-Mains'18, NEET-2018, 5-10th all sub. Tarnaka.✆ 9705539249.

HAND WRITING COURSE

పరీక్షల్లో మంచిమార్కులు రావడానికి, హ్యాండ్‌రైటింగ్ ముత్యాల్లా& వేగంగా వ్రాయాలి దానికి ఇంగ్లీష్, తెలుగు, లుసిడా, క్యాలిగ్రఫీలో 100%ట్రైనింగ్ గ్యారంటీ. ప్రతి ఆదివారం హోంట్యూషన్.✆ 7993131239.

JOB TRAINING

మహిళలకు డాటాఎంట్రీ, ఫొటోషాప్ మరియు ఆల్బమ్ డిజైనింగ్‌లలో ఉచితశిక్షణ. మీయొక్క ఆధార్‌కార్డుతో సంప్రదించండి. @RTC 'X' రోడ్. ✆ 9440003272.

AYURVEDIC

సంతాన లేమి, చర్మరోగములు, నడుము నొప్పి, క్యాన్సర్, మధుమేహము, అధికబరువు, ఆస్తమా, కామెర్లు, BP, HIV, మూర్ఛ మొ॥ ధీర్ఘవ్యాధులకు 40 సం.గా ఆయుర్వేదానుభవమున్న ప్రొఫెసర్, డా॥ ఉప్పలపాటి సుధాకరరావు. MD (Ay); Ph.D, రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ గారి ప్రత్యేక వైద్యముకై సంప్ర. ✆ 9866190200.

YOGA & MEDITATION

వ్యాధి వచ్చాకకాదు, రాకముందే వ్యాధి మూలాన్ని నిర్మూలించండి. అందుకు తగిన రోగనిరోధకశక్తిని యోగా ద్వారా పొందండి మీఇంటి వద్దనే పతంజలియోగా నేర్పించబడును. ✆ 9394028619.

OPTICAL STORES

Upto 70%Discount, Free Eye Testing. Sri Gurusai Optical & Eye Clinic, Lal Bazar & ECIL ✆ 9032073687, 8978519081.

MOSQUITO SCREENS

Mosquito Mesh for Your Doors & Windows Quality Nets. Save From Mosquitos. Clothes Dry Hangers ✆ 9000911269. Web: www.luckymosquitomesh.com.

Mosquito Mesh: MESH Windows & Doors, UPVC Windows, Welltech Cloth Hangers. ✆ 7569610019, www.welltechsystems.com

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

ప్రభుత్వ గుర్తింపుగల ప్రీమియర్ పెస్ట్ మేనేజ్‌మెంట్ చెదలు, 2 BHK-2000, 3 BHK-2500, 10 సం॥ గ్యారింటీ. నల్లులు, బొద్దింకలు, వాసనలేని జెల్ స్ప్రే 499/- ✆ 9666240511/ 33

వి.శారద పెస్ట్‌కంట్రోల్‌చే చెదలు, 2 BHK- 2000/-, 3 BHK- 2500/- 10 సం॥ల గ్యారెంటీ. బొద్దింకలు & బల్లులు వాసనలేని కెమికల్స్‌తో నివారణ. ✆ 7396112639, 8340980649.

Reddorkins Pest Control : కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనేటీగలు, దోమలు ✆ 9989956152

Biochem Pest కంట్రోల్ చెదలు, బొద్దింకలు, శాశ్వత నివారణ. వాసనరాని కెమికల్స్, ఫ్రీ ఇన్స్‌ఫెక్షన్ & ఎస్టిమేషన్ కొరకు సంప్ర॥ ✆ 9866773345

ASTROLOGY

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

అదృష్టం తలుపుతట్టేకాలం కలిసివచ్చేవారే నన్ను కలుసుకుంటారు. పరిష్కారంలేని సమస్యలు ఉండవు. సరియైన టైంలో సరియైన వ్యక్తుల్ని పూర్తినమ్మకంతో కలిసి వారిచ్చే పరిహారం పొందాలి. మీ జీవితం మీ నిర్ణయంపైనే ఉంటుంది. ముఖ్యమైన 50 వివరాలతో మీజాతకం కేవలం 500/- రూ॥లకే వ్రాసి ఇవ్వబడును. వారికి లైఫ్‌టైం ఫ్రీగా జాతకం చెప్పబడును. ఆర్థిక, ఆరోగ్య, వివాహ, దాంపత్య, విడాకులు, సంతాన, ఉద్యోగ, వ్యాపారం, చదువు, ఆస్తి, సినిమా, కోర్టు, విదేశీయానం వగైరా సమస్యలు పరిష్కరించబడును. 70సం॥ల వయస్సు, 50సం॥ అనుభవం కలిగి జంటనగరాలలో 1999నుండి సేవలందిస్తూ "భవిష్యశాస్త్ర విశారద, జాతక గ్రహదోష నివారణ రత్న, ప్రజాదరణ జ్యోతిష్య సామ్రాట్" బిరుదులు పొందిన కాకినాడ M.S.R.మూర్తి సిద్ధాంతి గారిని ఉ.9-సా 6వరకు సౌత్‌ఎండ్‌పార్క్ కాలని, L.B.నగర్, ఫోన్ చేసిరండి✆: 9391060189/ 7799496998

అందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు. దయచేసి పత్రాలు సరిగాలేని బండ్లు నడుపవద్దు. కండీషన్‌లేని బండ్లు నడుపవద్దు. ముఖ్యంగా హెల్మెట్ లేని బండ్లు నడుపవద్దు. పండిట్: రామకృష్ణ గురూజీ, (ECIL) చక్రసిద్ధి శ్రీహనుమాన్ జ్యోతిష్కులు (Most Popular Astrologer) ఎటువంటి ప్రశ్నలకైనా సమాధానం ఇస్తారు. మీ "రెండు" హస్తరేఖలు, ముఖ కవళికలు మనిషిలేని యెడల, ఫొటో, జన్మ తేదీ, జాతకచక్రం చూసి మీ సంపూర్ణ భవిష్యవాణి వెంటనే చెప్పగలరు. (గమనిక:) ఉద్యోగం, ప్రేమ వివాహం, శత్రుభయం, కోర్టు కేసులు, ఆస్తి తగాదాలు, మానసిక ఆందోళన, రియల్ ఎస్టేట్, ముఖ్యంగా (Deprotion)లో ఉన్న వాళ్ళు తప్పకుండా కలవండి. మరియు, వ్యక్తిగత స్త్రీ/పురుషుల ఎటువంటి మొండి సమస్యలకైనా ఖచ్చితంగా, పరిష్కార మార్గము చూపగలరు. సం॥ భవాని ప్లాజా F.No. 10, ECIL బస్టాండ్ ఎదురుగా, ECIL, Hyd. ✆ 9849601384/ 9849604719

శ్రీ దత్తాత్రేయ జ్యోతిష్యాలయం హస్తరేఖ, జాతకం, ముఖ కవళికలను చూసి జీవిత భవిష్యత్తును చెప్పగలము. విద్య, విదేశీ ప్ర॥, పెళ్ళి, సంతానం, స్త్రీ ప్రేమ, ఆరోగ్యం ఇంకా మీ గుప్త విషయాలకు పరిష్కారం కలదు. 9849593592 హిమాయత్‌నగర్.

TAILORING

Setwin Govt of TG టైలరింగ్ బ్యూటిషియన్ ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్ కంప్యూటర్ కోర్స్ శిక్షణ Miracle Institute, Alwal w. venkatapuram ✆ 9394870091

LADIES HOSTEL

P Cube డీలక్స్ లేడీస్‌హాస్టల్: హోమ్‌లీ ఫుడ్ &అకామిడేషన్, స్టూడెంట్స్ &వర్కింగ్ ఉమెన్స్, HDFC బ్యాంక్‌పైన ఈస్ట్ మారేడ్‌పల్లి. ✆ 9949500463/ 040-40074169.

GUEST HOUSE

సుహులేఖ గెస్ట్‌హౌజ్ :అతిథుల కొరకు, ఫంక్షన్స్ కొరకు ఇవ్వబడును. టీచర్స్ కాలనీ, ఈస్ట్ మారేడ్‌పల్లి - సికింద్రాబాద్. సంప్ర: 8008206482/ 040-48520182.

OLD AGE HOME

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

అంజన్న హోమ్‌కేర్/నర్సింగ్ / బేబికేర్ సర్వీసెస్. వృద్ధులు, మంచానున్నవారికి 24సం॥ మీఇంటివద్ద ఉండి సేవలు చేయుటకు నర్సులు / ఆయామ్మలు, వార్డ్‌బాయ్స్‌ను పంపగలము. కూకట్‌పల్లి. ✆ 9133833544 / 9000967963 / 9959933359 / 9704161063 / 9963489661 / 9966568882 www.anjannahomecare.in

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

డాక్టర్లతో With మెడిసిన్స్"శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్స్ వారికి 24 గం॥ కేర్ హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

ఆధరణ ఓల్డేజ్ హోమ్ మా హోమ్ నందు మంచానపడ్డవారికి అటెండర్స్ నర్సులు, ఆయాలచే 24గం॥ సర్వీసు చేయబడును. R.K.నగర్ రోడ్ నెం:4, ఆనంద్‌బాగ్ ✆ 9347210490.

TV REPAIR

SAMSUNG, LG, SONY, PANASONIC అన్ని కంపెనీల కలర్ టీవిలు, LCD, LED మీ ఇంటి వద్దనే రిపేర్ చేయబడును. 25సం॥ Exp. 9849694705.

SECONDS SALE

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, పెఉడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

ముషీరాబాద్

గోల్నాకలో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (బుధవారం నాటివి.. కిలో రూపాయలలో) ... టమాట-7, ఆలుగడ్డ-15, వంకాయ 30, క్యాబేజీ-30, బెండకాయ-35, దొండకాయ-25, కాకరకాయ-40, బీన్స్-35, దోసకాయ-25, సొరకాయ-15, బీరకాయ-35, క్యాప్సికం-30, చామగడ్డ-35, క్యారెట్ -40, పచ్చిమిర్చి- 30, ఉల్లిగడ్డ-35, వెల్లులి-50, అల్లం-40.

వ్యర్థాలు..వ్యాధులు

✦ నాలా ఆక్రమణ.. చెత్త, చెదారం వేస్తున్న స్థానికులు

న్యూస్‌టుడే, బాగ్‌లింగంపల్లి

ముషీరాబాద్ నియోజకవర్గంలో నాలాలో పేరుకుపోతున్న వ్యర్థాలు, చెత్త, చెదారంతో పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నాలా అడుగు భాగం నుంచి పూడిక తొలగించకపోవడంతో రోజురోజుకు చెత్త, చెదారం, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీంతో దోమలు వృద్ధి చెందుతుండడంతో నిత్యం నిద్ర కరవు అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దోమల కారణంగా వ్యాధులు ప్రబలుతున్నాయి. ఏటా వర్షాకాలంలో ముంపు ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తోంది. పాలకులు, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టడం లేదు. ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని చెప్పి తర్వాత విస్మరిస్తున్నారని లోతట్టుప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

దుర్వాసనతో సతమతం...

నాలా పరివాహక ప్రాంతాలైన నాగమయ్యకుంట, పద్మకాలనీ, చిక్కడపల్లి, అశోక్‌నగర్, ముషీరాబాద్, గణేష్‌నగర్, నారాయణగూడ, బర్కత్‌పుర, నల్లకుంట ఫీవరాసుపత్రి వెనుకభాగం, పార్శిగుట్ట, అరుంధతీనగర్, జెడ్‌బీగార్డెన్ తదితర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త, చెదారం వ్యర్థాలతో దుర్వాసన వెలువడుతోంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు సతమతమవుతున్నారు. దుర్గంధం వల్ల రాత్రి నిద్ర కరవు అవుతోందని పలువురు విచారం వ్యక్తం చేశారు.

ఆక్రమణలు..

కొందరు నాలాను ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నాలాకు ఇరువైపుల, పైన నిర్మించిన అక్రమ కట్టడాలని అధికారులు తొలగించడం లేదు. రాత్రి వేళల్లో ఇళ్ల నిర్మాణ వ్యర్థాలను తీసుకువచ్చి కంచె లేని చోట నాలాలో పోస్తున్నారు. జాలీ లేకపోవడంతో స్థానికులు సైతం నాలాలోనే చెత్తా, చెదారం పోస్తున్నారు. దీంతో వరద నీరు సాఫీగా వెళ్లడంలేదు.

కొన్ని ఉదాహరణలు

❒ శ్రీరాంనగర్ నాలాను కొందరు యథేచ్ఛగా ఆక్రమించారు. మెకానిక్ షెడ్లు నిర్మించి దందా నిర్వహిస్తున్నారు. వాటిని ఎంపీ కేశవరావు, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని తొలగించడం లేదు.

❒ నల్లకుంట ఫీవరాసుపత్రి పక్కనే ఓ వ్యక్తి నాలాను ఆక్రమించి అందులోనే చెత్త, చెదారం పోస్తున్నారు. దాన్ని పశువుల కొట్టంగా మార్చాడు.

❒ అచ్చయ్యనగర్, బృందావన్ కాలనీలో కొందరు నాలా జాలీ తొలగించి పశువుల పేడ, వ్యర్థాలను పోస్తున్నారు. ఇటీవల జీహెచ్ఎంసీ సెంట్రల్ జోన్ కమిషనర్ రఘుప్రసాద్ పరిశీలించారు. పశువుల పాక, షెడ్లను తొలగించాలని సంబంధిత అధికారిని ఆదేశించినప్పటికీ అమలుకు కావడంలేదు.



పద్మకాలనీ నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలు

❒ జెడ్‌బీగార్డెన్ ఎదురుగా నాలాను ఆనుకుని కొందరు భారీ వాహనాలకు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో నాలా స్థలం కబ్జాకు గురవుతోంది. ప్రతి గురువారం ఈ ప్రాంతంలో మార్కెట్ కొనసాగుతుంది. మార్కెట్ నిర్వాహకులు కుళ్లిన కూరగాయలను నాలాలో వేస్తున్నారు. ఇంజినీరింగ్ అధికారులు కనీసం జాలీ కూడా ఏర్పాటు చేయలేదు. జోనల్ కమిషనర్ రఘుప్రసాద్ ఈ ప్రాంతాన్ని సందర్శించారు. భారీ వాహనాలు రాకుండా రహదారికి ఇరువైపుల కంచె ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నెలలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

నాలా ఆక్రమణలను గుర్తించాం. వాటికి ఎర్ర రంగు వేశాం. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. నాలాలో చెత్త, చెదారం వేస్తే చర్యలు తీసుకుంటాం. చెత్తకుండీల్లోనే చెత్తను వేయాలి.

–లక్ష్మీనారాయణ, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ ఈఈ

సినీ నటుడు చలపతిరావుకు శోభన్‌బాబు పురస్కారం



చలపతిరావుకు పురస్కారం అందజేస్తున్న అతిథులు

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్లెల వసుంధర నిర్వహణలో బుధవారం త్యాగరాయగానసభ సదనంలో సుప్రసిద్ధ సినీ నటుడు దివంగత శోభన్‌బాబు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మధువు ఒలకబోసే నీ చిలిపికళ్లు శీర్షికతో సినీ సంగీత విభావరి సమర్పించారు. ప్రఖ్యాత సినీ నటుడు చలపతిరావుకి శోభన్‌బాబు-మల్లెల 2018 సంవత్సర పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రముఖ గాయకులు వైఎస్ రామకృష్ణ సంగీత పర్యవేక్షణలో నిర్వహించిన సినీ సంగీత విభావరిలో 31 మంది గాయనీగాయకులు పాల్గొన్నారు. వారు శోభన్‌బాబుపై చిత్రీకరించిన యుగళ గీతాలను ఆలపించారు. సంగీత సహకారం సూర్యతేజ, మోహన్, శివరామ్ ఇచ్చారు. రమణాచారి వ్యాఖ్యానం చెప్పారు. కార్యక్రమంలో అతిథులు వంశీరామరాజు,ఎ. విజయ్‌కుమార్, కళా జనార్దనమూర్తి, వై. రాజేంద్రప్రసాద్, సీహెచ్ త్రినాథరావు, కమలాశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ప్రజాభద్రతకు కృషి



నాయినికి శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్‌యాదవ్

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలో ప్రజాభద్రతకు ముఖ్యమంత్రి కేసీఆర్, హోంమత్రి నాయిని నర్సింహారెడ్డి విశేషంగా కృషిచేస్తున్నారని లక్ష్మీగణపతి దేవాలయం ఛైర్మన్ బీఎన్ శ్రీనివాసరావుయాదవ్ అన్నారు. బుధవారం శ్రీనివాసరావుయాదవ్ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన గాంధీనగర్‌లో మాట్లాడుతూ షీ బృందాలను ఏర్పాటు చేసి మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు పున్నా సత్యనారాయణ, పాశం రవి, జీవైగిరి, విఠల్, చంద్రశేకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరమే ఆయుధంగా పోరాటం



కవాడిగూడలో మాట్లాడుతున్న దశరథ్

కవాడిగూడ, న్యూస్‌టుడే: మూఢత్వానికి వ్యతిరేకంగా అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని టీ-మాస్ మహానగర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎం. దశరథ్ అన్నారు. బుధవారం కవాడిగూడ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండువందల ఏళ్ల క్రితం మహారాష్ట్రంలో ఆడపిల్లలు, దళితులు, వెనుకబడిన వర్గాల వారు చదువుకునే వీలు లేదనే కట్టుబాట్లు ఉండేవన్నారు. కట్టుబాట్లను తిరస్కరించి జ్యోతిబా పూలే దళితులు, వెనుకబడిన వారికి చదువు చెప్పారని పేర్కొన్నారు. ఆయనతో పాటు ఆయన సతీమణి సావిత్రిబాయి కూడా అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని పోరాటం చేశారన్నారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవదాసు, స్కూలు ప్రిన్సిపల్ పద్మమణి తదితరులు పాల్గొన్నారు.

గాంధేయమార్గంలో పోరాడితే అరెస్టు అప్రజాస్వామికం

బాగ్‌లింగంపల్లి: ఎమ్మార్పీఎస్ కేంద్ర కార్యాలయంలో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం గాంధేయమార్గంలో 48 గంటలపాటు దీక్షకు కూర్చుంటే ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడాన్ని తెలంగాణ ప్రజాఫ్రంట్ (టీపీఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నలమాస కృష్ణ, మెంచు రమేష్ ఒక ప్రకటనలో ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మాదిగ వర్గీకరణ కోసం పోరాటం చేసే వారిని ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయించి జైల్లో వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటం న్యాయమైందన్నారు. ఈ పోరాటానికి టీపీఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

ఆలయంలో హంపీ పీఠాధిపతి ప్రత్యేక పూజలు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: చారిత్రక ముషీరాబాద్ మహంకాళి ఆలయంలో బుధవారం సాయంత్రం హంపీ పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య- శ్రీవిద్యారణ్య భారతి స్వామిజీ ప్రత్యేక పూజలు చేశారు. స్వామిజీ భక్తులకు దైవ ప్రవచనాలను అందించారు. పలువురు భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ముషీరాబాద్ మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని స్వామిజీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బడుగు శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, నరేష్ గౌడ్, సత్యనారాయణ, పుష్ప, ఆలయ మేనేజర్ కె. రామిరెడ్డి, ఆలయ అర్చకుడు వై. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న విద్యారణ్య భారతి స్వామిజీ

వైభవంగా మల్లనస్వామి మైలపోలు కార్యక్రమం

ముషీరాబాద్, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భోలక్‌పూర్‌లోని బాకారం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే బ్రహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయశుద్ధి, స్వామివారి మైలపోలు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ రెనోవేషన్ కమిటీ సభ్యుడు నల్లవెల్లి అంజిరెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ నల్లవెల్లి ఉర్మిలాఅంజిరెడ్డి ఆధ్వర్యంలో ఒగ్గు పూజారి తరాల బాబుయాదవ్ బృందం మల్లన్న స్వామి మైలపోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తరాల బాబు యాదవ్ ఒగ్గు కథ చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ మాజీ ఛైర్మన్ నల్లవెల్లి ఉర్మిలా అంజిరెడ్డి, ఆలయ రెనోవేషన్ కమిటీ సభ్యులు అంజిరెడ్డి, ఆలయ ఈవో ఎం. రఘులు మాట్లాడారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా స్వామివారి బ్రహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.



కార్యక్రమంలో నల్లవెల్లి అంజిరెడ్డి తదితరులు

కార్యక్రమంలో సభ్యులు ఎల్లుభాయి, రవీందర్ గౌడ్, జె. సత్యనారాయణ, యం. రాజు, డి. సంజీవరెడ్డి, భాస్కర్, నరేందర్, రామానందరెడ్డి, రామకృష్ణ, జ్ఞానానంద యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండు చేసింది. ఎనిమిది నెలల నుంచి వెబ్ రేడియోలో పని చేస్తున్న యువతిని లైంగిక వేధింపులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా గజల్ శ్రీనివాస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

నోరి నర్సింహశాస్త్రి వర్ధంతి



ఆర్‌వీఎస్‌ఎస్ అవధానులును సన్మానించిన అతిథులు

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: పలు ప్రసిద్ధ చారిత్రక నవలలు రచించి చారిత్రక నవలాచక్రవర్తిగా బిరుదు పొందిన కవి సామ్రాట్‌గా ప్రఖ్యాతిగాంచిన నోరి నర్సింహశాస్త్రి అగ్రశ్రేణి రచయిత, కవి అని వక్తలు నివాళులర్పించారు. నర్సింహశాస్త్రి పేరిట స్థాపించిన ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం త్యాగరాయగానసభ సౌజన్యంతో కళాసుబ్బారావు కళావేదికలో నిర్వహించిన నర్సింహశాస్త్రి వర్ధంతి సభలో వారు మాట్లాడారు. వేదభారతి సంస్థను స్థాపించి వేదాల పరిరక్షణ, పరిశోధన, వ్యాప్తి కోసం సంస్కృత భాషా వికాసానికి గణనీయ కృషిచేస్తున్న డా. ఆర్‌వీఎస్ఎస్ అవధానులు నోరి స్మారకోపన్యాసం చేశారు. ఆయన వేద గణితం అనే అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో నిర్వహణ సంస్థల ముఖ్యులు నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి, కళానార్దనమూర్తి, నోరి శివసేనాని కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముషీరాబాద్

శ్యామ్‌మందిర్‌లో అయ్యప్పస్వామి పూజలు

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: బర్కత్‌పురలోని రత్నానగర్‌కు చెందిన అయ్యప్పస్వామి భక్తులు బుధవారం కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా గల శ్యామ్‌మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరారు. గురుస్వాములు ఎస్.లక్ష్మణ్‌గౌడ్, దూసరి శ్రీనివాస్‌గౌడ్, గుట్ట శ్రీనివాస్, సతీశ్‌చంద్రగౌడ్, వెంకటేశ్‌గౌడ్, మహేశ్, రాజు, ఎన్.కార్తీక్, నవీన్ తదితరులు శబరిమలకు వెళ్లారు.

మహిళలకు చదువు చెప్పిన ధీరవనిత సావిత్రిబాయి పూలే



నివాళులు అర్పిస్తున్న నేతలు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: మహిళలకు చదువు చెప్పించిన గొప్ప ధీరవనిత సావిత్రిబాయి పూలే అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర కార్యదర్శి కాడిగల్ల భాస్కర్ అన్నారు. రాంనగర్ డివిజన్‌లోని అచ్చయ్యనగర్ బస్తీలో టీమాస్ ఫోరం రాంనగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయురాలు గాయత్రిని శాలువాతో సత్కరించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాలు విద్య దూరంగా ఉందని భావించిన సావిత్రిబాయి పూలే వారి విద్య కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా

ఆమె బాలికల విద్య కోసం చేసిన పోరాటం మరవలేనిదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడుస్తున్నా మహిళలు చదువులో రాణించకపోవడానికి ప్రభుత్వమే కారణమన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు. సావిత్రిబాయి జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. మహిళలపై వివక్ష లేని సమాజం కోసం ప్రభుత్వాలు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి రాములు, రమేష్, వెంకటస్వామిగౌడ్, సత్తయ్యగౌడ్, మల్లయ్య, సిద్ధిరాములు, గీత, అనిత, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి

ముషీరాబాద్, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల క్యవేదిక (టి-మాస్ ఫోరం) గ్రేటర్ కన్వీనర్ ఎస్.సహదేవ్ ప్రభుత్వాన్ని కోరారు. భోలక్‌పూర్ డివిజన్ టీ-మాస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజుమన్‌సుల్తానా, అనిత తదితర సీనియర్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం సహదేవ్ మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే నాడు సనాతన బ్రాహ్మణవాద ఆధిపత్యాన్ని ఎదిరించి భర్త జ్యోతిరావు పూలేతో కలిసి పాఠశాలలను ఏర్పాటుచేసి స్త్రీ విద్యకు ఎంతో కృషిచేశారన్నారు. దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా ఖ్యాతి గాంచారన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు జాబేర్, సిద్దేశ్వర్, టీమాస్ ఫోరం నాయకులు ఆర్.ఇ.బాబు, కృష్ణస్వామి, మల్లేష్, జాకీర్, మహిళా నాయకురాళ్లు అరుణజ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



సన్మాన గ్రహీతలతో అతిథులు

● ఓం శివ గంగా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ముషీరాబాద్‌లోని పలు పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కాడబోయిన బాబురావు, టీటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.అశోక్‌మార్ తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని రాజపద్మ, సుల్తానా టీచర్లను సత్కరించారు. నగదు పారితోషికం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. మహిళల విద్యాభివృద్ధికి పూలే చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆమె స్ఫూర్తితో బాలికలు బాగా చదువుకుని రాణించాలని సూచించారు. అనంతరం ముషీరాబాద్‌లోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్, మార్టినేట్, మాడ్రన్ స్కూల్‌తోపాటు రాంనగర్‌లోని మదర్ స్కూల్‌లోని పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నేతలు టెంట్‌హౌజ్ శ్రీనివాస్, రాకేష్, ప్రభాకర్, శంకర్, నాగులు, కృష్ణంరాజు, వీరేష్, షేర్‌భాయి, ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ పాఠశాలలో మాట్లాడుతున్న సహదేవ్

సావిత్రిబాయి పూలే జయంతి

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే విద్యాజ్యోతి, సంఘ సంస్కర్త అని వక్తలు కొనియాడారు. ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం, ఆత్మీయ సాంస్కృతిక సమితి, త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో బుధవారం కళా దీక్షితులు కళావేదికలో నిర్వహించిన భారతదేశ ప్రప్రథమ ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జయంతి సభలో వారు ప్రసంగించారు. సావిత్రీబాయిపూలే విద్యాబోధనతో సమాజాన్ని చైతన్యపరిచిన, సంస్కరించిన కల్పవల్లి, మహామనీషి అని వక్తలు జోహార్లు అర్పించారు. మొదట డా.నాగేశ్వర్‌రావు గానం చేశారు. నిర్వహణ సంస్థల ముఖ్యులు బడేసాబ్, శంకర్ కార్యక్రమ నిర్వహణ, పర్యవేక్షణ చేశారు. సామాజికవేత్త ఆత్మీయ నిర్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు వకులాభరణం కృష్ణమోహన్‌రావు, ప్రముఖులు నోముల మల్లేష్, అల్లంపల్లి రామ్‌కోటి, జస్టిస్ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న బాబురావు తదితరులు

ఎన్నికల హామీలను 90 శాతం నెరవేరుస్తున్నాం: నాయిని



కుట్టు మిషన్లు అందజేస్తున్న నాయిని

రాంనగర్, న్యూస్‌టుడే: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 90 శాతం నెరవేరుస్తున్నామని, హామీ ఇవ్వని కల్యాణలక్ష్మి, షాద్‌ముబారక్ పథకాలను కూడా అమలు చేస్తున్నామని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి రాంనగర్ డివిజన్ హరినగర్‌లో అమెరికాలో ఓ కంపెనీలో ఐటీ మేనేజర్‌గా పనిచేస్తున్న వెంకట్ ఎక్కా ఆధ్వర్యంలో పేదలకు 15 కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాయిని మాట్లాడుతూ... విదేశాల్లో పనిచేస్తు తెలుగువాళ్లలో స్వగామంలో సేవలు చేయాలనే ఆలోచన చాలా మందికి వస్తోందన్నారు. తాను కూడా తన ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ.2 కోట్లను ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ఖర్చుచేశానని, మిగిలిన రూ.కోటిని సొంత గ్రామంలో అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు ఆయన చెప్పారు. అమెరికాలో స్థిరపడ్డ జ్యోతిరెడ్డి మాట్లాడుతూ... పేద కుటుంబానికి చెందిన తాను ప్రస్తుతం అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటు చేసి వందలాది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరానన్నారు. కుట్టుమిషన్‌తో ఉపాధి పొంది వచ్చిన డబ్బులతో చదువుకుని ఇంత స్థాయికి ఎదిగానన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...కుట్టు శిక్షణలో నైపుణ్యం పొంది డబ్బులు సంపాదించాలన్నారు. అంబేడ్కర్‌నగర్‌కు 5 కుట్టు మిషన్లు, హరినగర్‌కు 10 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఐదు కుట్టు మిషన్లు ఉచితంగా అందజేస్తానని ఆస్ట్రేలియాకు చెందిన రాజేశ్ ముందుకు వచ్చారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నిజాంపేట్ చెందిన సాయిబాబా దేవాలయం మేనేజింగ్ ట్రస్టీ లతాచౌదరి, వార్డుకమిటీ సభ్యులు ముదిగొండ మురళి, లలిత, లీలాదేవి, సుభద్ర, సిరిగిరి శ్యాం, వాహిద్ అలీ, ఖదీర్, పెంటారెడ్డి, కొండ మడుగు మధు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు: కిషన్‌రెడ్డి

నల్లకుంట, న్యూస్‌టుడే: ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సూచించారు. బుధవారం నల్లకుంట డివిజన్ గోల్నాక మార్కెట్‌లోని ఖార్ఖానగల్లిలో వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. స్థానికులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలపై తెలుసుకున్నారు. శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా మలేరియా అధికారి నిరంజన్ మాట్లాడుతూ జ్వరం వస్తే ఒకట్రెండు రోజుల్లో తగ్గకుంటే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పువాటిల్లే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యులు ఉమాపతి, అంజిలినా, రుక్మారెడ్డి, స్థానిక భాజపా నాయకులు పాల్గొన్నారు.

కమిషన్ నియామకంతో సమస్యలు పరిష్కారం


నల్లకుంట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ నియామకంతో దళితులు, గిరిజనుల సమస్యల పరిష్కారానికి మార్గం మరింత సులువైందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిషన్‌కు ఛైర్మన్, సభ్యులను నియమించినందుకు ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో దాడులు, కేసులు, జైళ్లతోనే సమయం గడిచిపోయిందని, మలిదశ ఉద్యమంలో మాదిగలకు అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి దిశగా సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో నేతలు సునీల్, రమేష్, శ్యామ్‌రావు, శంకర్, చందూ, అశోక్, నాగరాజు తదితరులు ఆపల్గొన్నారు.

ముగ్గుల అచ్చులు.. మెరుస్తున్న వాకిళ్లు



ముగ్గు వద్ద మహిళ

న్యూస్‌టుడే, కవాడిగూడ: సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. రకరకాల ముగ్గులతో ఇంటి ముందు వాకిళ్లు కొత్త శోభను సంతరించుకున్నాయి. మహిళలు ఇప్పటి నుంచే ఉత్సాహంగా వాకిళ్లను ముగ్గులతో తీర్చిదిద్దుతున్నారు. యువతులు, మహిళలు రోజుకో రకమైన ముగ్గు వేస్తున్నారు. చుట్టుపక్కల వారిని ఆకట్టుకుంటున్నారు. ముగ్గులు వేయడం అంతగా రాని యువతులు, మహిళల కోసం చిరు వ్యాపారులు రకరకాల అచ్చులను విక్రయిస్తున్నారు. ఒకప్పుడు ఇంటి ముందు మట్టి వాకిళ్లు ఉండేవి. నగరం కాంక్రీట్‌మయంగా మారింది. గుమ్మం ముందు



దుకాణంలో విక్రయానికి సిద్ధంగా అచ్చులు

సిమెంట్ ఫ్లోరింగ్ లేదా బండలు ఉంటున్నాయి. అయితేనేం చక్కగా నీటిని చల్లి ప్రావీణ్యం ఉన్నవారు ముగ్గులు వేస్తుంటే మిగిలిన వారు తాము తక్కువ లేమంటూ మార్కెట్‌లో లభించే అచ్చులతో ముగ్గులు వేస్తూ పోటీపడుతున్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో కొత్తబజార్, శివాజీచౌక్, జ్యోతినగర్, దోమలగూడ, రాంనగర్, చిక్కడపల్లి ప్రధాన దారి, చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి దేవాలయం చౌరస్తాలో ముగ్గుల అచ్చులు విక్రయించే దుకాణాలు వెలిశాయి. కొందరు సీజనల్‌గా వ్యాపారం చేసే వాళ్లు తాత్కాలికంగా తోపుడు బండ్లపై వాటిని విక్రయిస్తున్నారు.

ముగ్గుల అచ్చులు

ప్లాస్టిక్‌తో తయారు చేసిన పలు రకాల అచ్చులు మార్కెట్లో లభిస్తున్నాయి. ముగ్గునింపి నేలపైన కావలసిన తీరులో గీతలు వేసుకునేందుకు వీలుంది. పిండి జల్లెడ పట్టుకునే లాంటి జాలీలతో పలు రకాలు లభిస్తున్నాయి. ఓం, స్వస్తిక్, తామర పుష్పం, శుభ ఉదయం, పండుగ శుభాకాంక్షలు వేయగలిగే జాలీల అచ్చులు మార్కెట్లో అందుబాటులోఉన్నాయి. వివిధ సైజుల్లో రకరకాల డిజైన్ల అచ్చులు ఉన్నాయి. వాకిట్లో కావలసిన చోట జాలీ అచ్చు పెడతారు. ఒక్కో డిజైన్‌లో ఒక్కో రకమైన రంగులు పులిమితే చాలు నేలపైన అందమైన రంగుల ముగ్గు తయారవుతుంది. అందుబాటులోకి వచ్చిన జాలీలు, ప్లాస్టిక్ అచ్చులతో యువతులు, మహిళలు సంబరపడుతున్నారు.

కుత్బుల్లాపూర్





తొలగించిన ఓటర్లను వెంటనే జాబితాలో చేర్చాలి

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: సమగ్ర ఓటరు జాబితా సవరణ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల పేర్లను కావాలని తొలగింపు జాబితాలో చేర్చారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆరోపించారు. ఈ అవకతవకలను వెంటనే సవరించాలని, లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ఎదుట బుధవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సర్వే చేయాల్సిన సిబ్బంది ఎక్కడో హోటళ్లు, పార్కులు, సామాజిక భవనాల్లో కూర్చుని ఓటరు జాబితాలతో మార్పులు చేర్పులు చేయడం వల్ల నియోజకవర్గంలో 46 శాతం ఓటర్లను తొలగింపు జాబితాలో చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విచారణ జరిపించి బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను డిమాండ్ చేశారు. ఆనంతరం నియోజకవర్గం ఎన్నికల అధికారి ఎన్. సుధాంష్‌కు వినతి పత్రం సమర్పించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లులేని వారంతా ఈ నెల 10లోపు మళ్లీ దరఖాస్తు చేసుకుని నమోదు చేసుకునే అవకాశం కల్పించామని సుధాంష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి.శ్రావణ్‌కుమార్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ టి.లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఇందుకూరి సూర్యప్రభ, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్యామ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ ఎన్నికల అధికారికి వినతి పత్రం అందిస్తున్న కూన శ్రీశైలంగౌడ్











కుత్బుల్లాపూర్

రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్‌కు అభినందన

చింతల్, న్యూస్‌టుడే: తెలంగాణ మైనార్టీ కమిషన్ ఛైర్మన్‌గా నియమితులైన మహ్మద్ ఖమ్రుద్దీన్‌ను బుధవారం చింతల్ డివిజన్ తెరాస అధ్యక్షుడు మహ్మద్ రఫీ స్థానిక నేతలతో ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మహ్మద్ యాసిన్, అయ్యూబి, మహ్మద్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లను నియంత్రించాలి

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: అక్రమ లేఅవుట్లను నియంత్రించాలని కోరుతూ బుధవారం పట్టణ ప్రణాళిక అధికారి శ్రీనివాస్‌కు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందనం దివాకర్ వినతి పత్రం సమర్పించారు. గాజులరామారం సర్కిల్‌లోని దేవేందర్‌నగర్, బతుకమ్మ బండ, రావినారాయణరెడ్డినగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించి లేఅవుట్లు తయారు చేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. సూరారం పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి, శిఖం భూములను రాత్రిరాత్రే మట్టితో పూడ్చి లేఅవుట్లు చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయని ఆయన వాపోయారు. వీటిని వెంటనే నియంత్రించాలని కోరారు.



నేటి నుంచి ఆసరా పింఛన్‌దారుల పునర్విచారణ

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలో ఈ నెల 4 నుంచి ఆసరా పింఛన్ లబ్ధిదారుల పునర్విచారణ ప్రక్రియ చేపడుతునట్లు జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు ఎన్. సుధాంష్, విజయ్‌కుమార్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆసరా పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరు(వితంతవులు, వృద్ధులు, వికలాంగులు) విధిగా తమ ఒరిజినల్ ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం అందుబాటులో ఉంచుకుని విచారణ సిబ్బందికి చూపించాల్సి ఉంటుందని తెలిపారు. విచారణ సమయంలో సంబంధిత లబ్ధిదారులు తమ ఆధార్ కార్డుల్లోని చిరునామాల్లోనే అందుబాటులో ఉండాలని సూచించారు.





